సంపుటము–XIX
సమావేశము–X - 14వ శాసన సభ
నంబరు. 3

వెల : రూ. 19–00
28 నవంబరు, 2017
మంగళవారము (9వ రోజు)
(శక సంవత్సరము–1939
మార్గశిర – 10.)

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

విషయ సూచిక

| క్రమ సంఖ్య | విషయం | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు ) | ..... | 01–01 |
| 2. | వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు | ..... | 01–42 |
| 3. | సభా సమక్షంలో ఉంచిన పత్రములు<br>(వెనుకబడిన తరగతుల సంక్షేమ సమితి నివేదిక సభకు సమర్పణ<br>(నం. 2015–16 & 2016–17) | ..... | 42–43 |
| 4. | 74వ నియమం క్రింద<br>(నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి చెరువును రిజర్వాయర్‌గా<br>అభివృద్ధి చేయడం గురించి గౌ. నీటిపారుదల శాఖా మంత్రి గారి వివరణ) | .... | 43–46 |
| 5. | నిబంధన – 344 క్రింద చర్చ<br>(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇంధన పరిస్థితి గురించి విద్యుత్ శాఖమంత్రిగారి వివరణ) | ..... | 46–69 |
| 6. | శూన్య గంట (జీరో అవర్) | .... | 69–84 |
| 7. | స్వల్పవ్యవధి చర్చ<br>(వైద్య, ఆరోగ్య శాఖలో చేపట్టిన సంస్కరణల గురించి) | ..... | 84–109 |
| 8. | ప్రభుత్వ బిల్లు ఉపసంహరణ<br>(Right to Fair Compensation and Transparency in Land Acquisition,<br>Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill, 2017) | ..... | 109–110 |
| 9. | స్వల్పవ్యవధి చర్చ కొనసాగింపు<br>(వైద్య, ఆరోగ్య శాఖలో చేపట్టిన సంస్కరణల గురించి) | ..... | 110–144 |
| 10. | సభ వాయిదా (సాయంత్రం గం. 3.51 ని.లకు) | ..... | 144–144 |

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | : | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | : | శ్రీ ఎం. విజయరాజు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి |
| | | శ్రీ కె.రాజకుమార్ |
| | | శ్రీమతి ఆర్.వనితారాణి |
| | | శ్రీమతి డా.వై.కామేశ్వరి |
| | | శ్రీ ఇ. సంజీవరావు |
| | | శ్రీ కె.వెంకటేశ్వరరావు |
| | | శ్రీ డి.జగన్‌మోహన్‌రావు |
| | | శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

14వ శాసనసభ 10వ సమావేశం

మంగళవారం, 28వ తేది, నవంబర్ 2017

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR. SPEAKER: Now, Question Hour. Question No. 3480

## రాష్ట్రంలో ఔటర్ రింగ్‌రోడ్లు, బైపాస్ రోడ్లు

ప్రశ్న నంబర్: 3480 (81)

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే

గౌరవనీయులైన రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ఔటర్ రింగ్ రోడ్లు, బైపాస్ రోడ్లు నిర్మితమవుతున్న ప్రదేశాల సంఖ్య ఎంత;

ఆ) అనంతపురం రింగు రోడ్డు ప్రతిపాదన ప్రస్తుతం ఏ దశలో ఉంది;

ఇ) సదరు రింగు రోడ్డును త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవ రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్.అయ్యన్న పాత్రుడు) గారి సమాధానం:

అ) రాష్ట్రంలోని ఈక్రింది 10 ప్రాంతాలలో రింగు రోడ్లు మరియు బైపాస్ రోడ్లను చేపట్టడానికి ప్రతిపాదించడమయింది, మంజూరు చేయబడినవి. వాటిల్లో -

| వరుస సంఖ్య | జిల్లా | బైపాస్/ రింగు రోడ్డు పేరు |
|---|---|---|
| 1. | తూర్పు గోదావరి | తూర్పు గోదావరి జిల్లాలోని ద్వారపూడి – యానం రోడ్డు (తాపేశ్వరం బైపాస్) |

| | | |
|---|---|---|
| 2. | తూర్పు గోదావరి | ఎడిబి రోడ్డు మరియు జాతీయ రహదారి 216 ను అనుసంధానించడానికి బైపాస్ రోడ్డు (కాకినాడ బైపాస్) |
| 3. | పశ్చిమ గోదావరి | పశ్చిమ గోదావరి జిల్లాలోని తణుకు - భీమవరం రోడ్డు (వేల్పూరు బైపాస్) |
| 4. | అనంతపురం | కళ్యాణ్‌దుర్గ్ రింగు రోడ్డు |
| 5. | ప్రకాశం | కందుకూరు పట్టణానికి బైపాస్ రోడ్డు |
| 6. | ప్రకాశం | పామూరు - సి.ఎస్.పురం రోడ్డు పై బైపాస్ రోడ్డు |
| 7. | కర్నూలు | బనగానపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు |
| 8. | చిత్తూరు | కుప్పం పట్టణానికి ఇన్నర్ రింగు రోడ్డు |
| 9. | అనంతపురం | మడకశిర రింగు రోడ్డు |
| 10. | అనంతపురం | అనంతపురంనకు బైపాస్ రోడ్డు |

ఆ ) అనంతపురంనకు పిపిపి నమూనాలో రెండు రింగు రోడ్లను చేపట్టాలని ప్రతిపాదించడమయింది. ప్రభుత్వం రూ. 129.302 కోట్లకు పరిపాలక మంజూరును ఇచ్చింది.

ఇ ) కన్సల్టెంట్ సాంకేతిక – ఆర్థిక సాధ్యాసాధ్యత నివేదికను రూపొందించడం జరిగింది. ఆర్.ఎస్.క్యూ మరియు ఆర్.ఎఫ్.పి. డాక్యుమెంట్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటి సమీక్షించాల్సి ఉంది. డాక్యుమెంటులను ఆమోదించిన మీదట బిడ్‌లను ఆహ్వానించడమవుతుంది.

***

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపురం ): అధ్యక్షా, మంత్రి గారు వారి సమాధానంలో రూ. 129.00 కోట్లతో ఒక రింగ్‌రోడ్డు ప్రతిపాదన ఉందని చెప్పడం జరిగింది. కానీ, చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉంది. అందులో భాగంగా 27 కిలోమీటర్ల రింగ్ రోడ్డు ఉంది. మొట్టమొదట గౌరవ మంత్రి గారిని మరియు గౌరవ ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అనంతపురం పట్టణానికి ఆ రింగ్ రోడ్‌ను మంజూరుచేయడం, అధిక రద్దీవల్ల మాకు వచ్చే అనర్థాలకు, ఇబ్బందులకు

అదొక ప్రత్యామ్నాయ రోడ్డుగా ప్రజలకు ఉపయోగపడుతుంది. కాకపోతే దీంట్లో ఒక చిన్న సమస్య ఉంది. ఈ రింగ్ రోడ్డు వల్ల 27 కిలోమీటర్ల రోడ్డును మనం ఇవ్వడం అందులో భాగంగా నేషనల్ హైవే అథారిటీ వాళ్లు ఇప్పుడు N.H. 44 నుంచి అమరావతి ఎక్స్‌ప్రెస్ రోడ్డుకు లింక్ చేయడానికి 10 కిలోమీటర్లకు సంబంధించిన ఒక ప్రతిపాదనను సిద్ధం చేశారు. అందులో ఓరిజినల్ అలైన్‌మెంట్ ఉంది. ఆ 10 కిలో మీటర్లు ఈ 27 కిలోమీటర్ల నుండి డిలీట్ చేసిన తరువాత మిగిలిన 17 కిలోమీటర్ల రోడ్ వస్తుంది. తద్వారా రూ. 30.00 or Rs.40.00 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనేదే నా సలహా మరియు నా అభ్యర్థన.

అధ్యక్షా, రెండవది మొన్న ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికల్లో కథనం వచ్చింది. ఈ అలైన్‌మెంట్ కూడా ఈ ఎక్స్‌ప్రెస్ హైవే గిద్దలూరు అమరావతి రోడ్డుకు లింకప్ చేసేదేదైతే ఉందో దాని అలైన్‌మెంట్ ఈ పది కిలోమీటర్లు రాజకీయ ఒత్తిళ్ల వల్ల మారుస్తున్నారు అని కథనం క్రింద వార్త వెలువడింది. రాజకీయ ఒత్తిళ్ల వల్ల కాకుండా ఒరిజినల్‌గా అధికారులు డ్రోన్ ద్వారా ఏ విధంగానైతే అలైన్‌మెంట్ 360 డిగ్రీస్ ప్రకారం చేశారో, ఎవరి ప్రయోజనాల కోసం లేదా ఇతర రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా దయచేసి ప్రజల సౌకర్యార్థం ఎందుకంటే చాలా మంది డిమార్క్ చేసినటువంటి ప్రాంతాన్ని మళ్లీ అలైన్‌మెంట్ చేస్తే వాళ్లు నష్టపోయేదే కాకుండా ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు వచ్చే పరిస్థితి వచ్చింది. అట్లాకాకుండా దాన్ని ఒరిజినల్‌గా ఎక్కడైతే అధికారులు సూచించారో ఆ సూచనలకు అనుగుణంగా దిల్లీకి ఎలాగైతే ప్రతిపాదనలు పంపారో ఆ ప్రతిపాదనల మేరకు అలైన్‌మెంట్‌ను అట్లాగే ఉంచితే ఆ రింగ్ రోడ్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డుకు లింక్ చేయడం వల్ల భవిష్యత్తులో ప్రజలకు ఉపయోగపడుతుందని మీద్వారా మంత్రి గారిని అభ్యర్థిస్తున్నాను. దీనిపైన తక్షణ చర్యలు తీసుకోవల్సిందిగా కూడా నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): స్పీకర్ సార్, ఈ రింగ్ రోడ్లు నిర్మాణం జరిగేటప్పుడు గానీ లేదా రింగ్ రోడ్లకు సంబంధించినటువంటి ప్రాసెస్ చేసేటప్పుడు అటు నేషనల్ హైవే క్రింద దగ్గర ఉన్నటువంటి రోడ్లు గానీ, ఇటు రాష్ట్రానికి సంబంధించినటువంటి రోడ్ల విషయంలో స్థానికంగా ఉన్నటువంటి అధికారులు గానీ, స్థానికంగా ఉన్నటువంటి గ్రామ పంచాయతీలను గానీ, గ్రామాల్లో ఉన్నటువంటి ఏ అధికారిని గానీ, దగ్గర ఉన్నటువంటి తహసీల్దార్‌ను గానీ సంప్రదించకుండా కేవలం వాళ్లకు వాళ్లుగా కొన్ని రింగ్ రోడ్లను వేసుకొనిపోతున్నారు. ఉదాహరణకు మా దగ్గర ఉన్న వశిష్ట నదిని ఆనుకుని 214 హైవే రహదారి వెళ్తోంది. వెళ్లేటప్పుడు శివకోడు, రాజోలు, తాటిపాక, నగరం మరియు మామిడికుదురు ఐదు రోడ్లు గ్రామాలను మొత్తం కంప్లీట్‌గా dismantling చేసే పరిస్థితులు వచ్చే సందర్భంలో నేను కేంద్ర మంత్రివర్యులు శ్రీ నితిన్ గడ్కరి గారికి ఒక రెప్రజెంటేషన్ ఇవ్వగా, ఆయన ఎంతో పెద్ద మనస్సుతో దాన్ని అంగీకరించి ఒక బైపాస్ రోడ్డు వేయడానికి ప్రయత్నించండి అని అధికారులను కోరారు. అందు నిమిత్తం ఒక ఆర్డర్ కూడా ఇచ్చారు. ప్రతిపాదనలు తయారుచేసేటప్పుడు కనీసం అక్కడ స్థానికంగా ఉన్న వాళ్లను గానీ, పోనీ మాతో

కాకపోయినా అక్కడ ఉన్నటువంటి స్థానిక అధికారులను కూడా సంప్రదించకుండా, స్థానిక ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ అధికారులను కూడా సంప్రదించకుండా వాళ్లు ముందువైపున ఒక రింగ్ రోడ్డును ప్లాన్ చేశారు. ఇవాళ సుమారు అక్కడకు వచ్చే సరికి **10, 15** కిలోమీటర్ల రింగ్‌రోడ్‌ను మేం చేయాలని అనుకుంటుంటే, ఏదో ఒక కారణం పెట్టి రోడ్డు యొక్క ఫార్మేషన్‌కు వాళ్లకు వాళ్లే ఆటంకాలు సృష్టించుకుంటున్నారు. నేను మంత్రి గారిని మీద్వారా అడుగుతున్నాను. కాస్తా మనకున్నటువంటి లోకల్ అథారిటీస్ ఎవరైతే జిల్లా స్థాయిలో ఆర్ అండ్ బి అధికారులున్నారు, అదే విధంగా నేషనల్ హైవే క్రింద పనిచేస్తున్నటువంటి ప్రాజెక్టు డైరెక్టర్ ఉంటారు. వారు మచిలీపట్నం నందు ఉంటారు. వారు వచ్చినప్పుడు వీళ్లిద్దరినీ కోఆర్డినేట్ చేసుకుని ఇలాంటి చిన్న చిన్న సమస్యలున్నటువంటి ప్రాంతాల్లో త్వరితగతిన ఆ సమస్యను డిపార్ట్‌మెంట్‌పరంగా పరిష్కరించుకుంటే ఈ రోడ్ల నిర్మాణం కూడా చాలావరకు పూర్తి అయ్యే అవకాశం ఉంటుంది. అందుచేత ఇక్కడ రాజోలు నియోజకవర్గం క్రాస్ చేసుకుని వెళ్తున్నటువంటి శివకోడు దగ్గర ఉన్నటువంటి ఏదైతే రింగ్ రోడ్ ఫార్మ్ చేసుకోవాలని ప్లాన్ వేశారో దాని వల్ల ప్రజలకు అభ్యంతరం ఉంది. అభ్యంతరం ఉంది కాబట్టి ఒకటి, రెండు నెలలు కాదు, ఏడెనిమిది నెలల నుంచి అధికారులు వస్తున్నారు గానీ స్థానికులు అడ్డుకుంటున్నారు. నాకు ఇంత సమయం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. దయచేసి అధికారులు ప్రత్యేకంగా శివకోడు దగ్గర ఉన్నటువంటి హైవే రోడ్డుకు సంబంధించిన స్థానిక సమస్యలను పరిగణనలోకి తీసుకుని త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): ధన్యవాదాలు అధ్యక్షా, ఇప్పుడు గౌరవ మంత్రి గారు ఔటర్ రింగ్ రోడ్ల మీద, బైపాస్ రోడ్ల మీద ఎక్కడెక్కడ ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్నారనే విషయాన్ని చెప్పారు. చాలా సంతోషం. చాలా చోట్ల ఈ ఔటర్ రింగ్ రోడ్స్ పనులను మొదలుపెట్టడమనేది సంతోషకరం. అయితే, కనీసం విజయవాడ నగరం ఇవాళ క్యాపిటల్ సిటి అయింది. క్యాపిటల్ సిటి అయిన తరువాత ఇవాళ అందరు కూడా క్యాపిటల్‌కు రావాలంటే అటు హైదరాబాద్ నుంచి గానీ, ఇటు చెన్నై నుంచి గానీ, మరోవైపు శ్రీకాకుళం నుంచి గానీ విజయవాడ మీద నుంచే అమరావతికి వచ్చే పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితుల్లో విజయవాడ నగరంలో ఒక ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులకుసంబంధించిన ప్రక్రియ మొదలుపెట్టి ఎనిమిది, తొమ్మిది సంవత్సరాలైంది. ఇంతవరకు ఆ ఇన్నర్ రింగ్ రోడ్డును కంప్లీట్ చేయకపోవడం గానీ ఔటర్ రింగ్ రోడ్డు పైన అసలు సంబంధిత అధికారులు దృష్టి పెట్టకపోవడం వల్ల చాలా ట్రాఫిక్ సమస్యలు తీవ్రతరమవుతున్నాయి. తమరి ద్వారా గౌరవ మంత్రివర్యులను వెంటనే ఉన్నటువంటి ఇన్నర్ రింగ్ రోడ్డు పనులను ఎవరికైతే కాంట్రాక్ట్‌కు ఇచ్చారో వాళ్లచేతే దాన్ని పూర్తిచేయించడం అలాగే ఔటర్ రింగ్‌రోడ్డును కూడా తక్షణమే విజయవాడ నగరం యొక్క ప్రాముఖ్యతను, ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని వెంటనే పూర్తిచేయమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. అయన్న పాత్రుడు: అధ్యక్షా, ఈ ఔటర్ రింగ్ రోడ్స్ గానీ, బైపాస్ రోడ్స్ కానివ్వండి అక్కడ ఉన్నటువంటి లోకల్ పరిస్థితులను బట్టి, అక్కడ ఉన్నటువంటి ట్రాఫిక్‌ను బట్టి వేయాలా, వద్దా అనేది ఆలోచన చేసిన తరువాతే రింగ్ రోడ్ అయితే రింగ్ రోడ్ ఎక్కడ వేయాలనే ప్రక్రియ మొదలవుతుందనే విషయం తమరికి తెలుసు. అయితే, రింగ్ రోడ్డు ప్రక్రియ అనేది ఈ అలైన్‌మెంట్ కోసం సర్వే చేయబడుతుంది. వాటి నిర్మాణం చేపట్టే ముందు రెండు దశలుగా ప్రతిపాదనలను తయారు చేయడం జరుగుతుంది. Stage I, Stage II. స్టేజ్ I లో భూ సేకరణ అదే విధంగా కరెంటు స్థంభాలు, టెలిఫోన్ స్థంభాలు ఇతర ప్రజాసౌకర్యం కొరకు నిర్మించబడిన కట్టడాలు తొలగించుటకొరకు, ఆ యా కట్టడాలకు సంబంధించి తగిన పరిహారం చెల్లించుటకు, పునరావాసం కల్పించడానికి ప్రతిపాదించబడిన మొత్తాలను మంజూరు చేయడం ఉంటుంది. స్టేజ్ II లో sanctions ఇవ్వబడుతుంది. స్టేజ్ II లో కూడా రోడ్డు పొడవు, వెడల్పు మరియు ఇతర సౌకర్యాలతో సహా కల్వర్ట్స్ గానీ, డ్రైన్స్ గానీ, బ్రిడ్జిలు గానీ నిర్మించుటకు అవసరమయ్యే అన్నిటితో కూడినటువంటి ఎస్టిమేట్స్ వర్క్ కూడా మంజూరు చేయడం జరుగుతుంది. అయితే ఈ బైపాస్ రింగ్ రోడ్ నిర్మాణంలో వెసులుబాటును బట్టి అక్కడ ఉన్నటువంటి ఆర్థిక పరిస్థితులను బట్టి ఎం.డి.ఆర్. స్కీమ్‌లో గానీ, స్టేట్ హైవేస్‌లో గానీ, కరెంట్ ప్లాన్‌లో గానీ నిధులను మంజూరు చేయడం జరుగుతుంది. అది కాకుండా నిధుల కొరత ఉన్నప్పుడు అక్కడున్న అవకాశాలను బట్టి, ట్రాఫిక్ నిబంధనలను బట్టి, ట్రాఫిక్‌ను బట్టి పిపిపి మాడల్‌లో గానీ, బిఓటి మాడల్‌లో గానీ రింగ్‌రోడ్లు, బైపాస్ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. అయితే, నేను ఇందాకే చెప్పాను. బైపాస్ రోడ్ల నిర్మాణం వరకు పనులు జరుగుతున్నాయి. తరువాత మరొక పది బైపాస్ రోడ్లను నిర్మించాలనే విషయంలో ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. ప్రజాప్రతినిధులు కొంత మంది ప్రభుత్వానికి అందు నిమిత్తం రెప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. వాటిని కూడా పరిశీలిస్తున్నాం. అందులో భాగంగా గౌరవ సభ్యులు శ్రీ ప్రభాకర్ చౌదరి గారు గానీ, శ్రీ సూర్యారావు గారు గానీ అదే విధంగా శ్రీ ఉమామహేశ్వరరావు గారు గానీ కొన్ని సూచనలు చేయడం జరిగింది.

9.10 AM

అక్కడ అవసరాన్ని బట్టి మాకు రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. దానిని కూడా పరిశీలిస్తున్నాం. గౌరవ సభ్యులు ప్రభాకర చౌదరి గారు, సూర్యారావు గారు కొన్ని సూచనలు చేయడం జరిగింది. ప్రభాకర రావు గారు వారి సూచన ఏమిటంటే ఇప్పటికే రూ.129కోట్లతో 27 కి.మి. ల నిర్మాణానికి బైపాస్ రోడ్ శాంక్షన్ అయింది అక్కడ ఇదివరకే రోడ్ ఉంది కాబట్టి ప్యారలల్‌గా ఆ రోడ్డునే కంటిన్యూ చేస్తే బాగుంటుంది. దీనివలన ప్రభుత్వానికి రూ.10-15కోట్లు ఆదాయం వస్తుందని వారు సూచించడం జరిగింది. తప్పనిసరిగా పరిశీలిస్తాం. ఎందుకంటే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంటే ఆర్థిక ఇబ్బందులున్న పరిస్థితుల్లో సేవ్ చేయడానికే మేము ప్రయత్నం చేస్తాం. తప్పనిసరిగా అలైన్‌మెంట్

చేసినవాళ్లతో నేను మాట్లాడుతాను. రాజకీయ ఒత్తిడులు అంటున్నారు. దీనిలో రాజకీయ ఒత్తిడులు ఏమి ఉండవు. రాయకీయ ఒత్తిడులు ఉన్నా వినే అవసరం లేదు. ఎందుకంటే అక్కడ మాకు ముఖ్యంగా అలైన్‌మెంట్ కావాలి. రాజకీయ ఒత్తిడులతో అక్కడ బైపాస్‌ను అటు ఇటూ త్రిప్పడం మంచిది కాదు. అది యాక్సిడెంట్ జోన్‌గా తయారు అవుతుంది. అలైన్‌మెంట్ ప్రకారం ఎవరు ఏమి చెప్పినా వినకుండా గవర్నమెంట్‌ను సేవ్ చేసే విధంగా అలైన్‌మెంట్ తీసుకువచ్చి ఆ రోడ్ నిర్మాణం చేయడం జరుగుతుందని ప్రభాకర్ చౌదరి గారికి మనవి చేస్తున్నాను. అలైన్‌మెంట్‌పై డిస్కషన్ జరిగినప్పుడు స్థానిక శాసనసభ్యులను భాగస్వాములను చేయడం జరుగుతుంది, ప్రభాకర చౌదరి గారిని పిలిపించి మాట్లాడటం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

రెండవది మన సూర్యారావు గారు మాట్లాడారు.. వారు చెప్పినదాని ప్రకారం ఇది నేషనల్ హైవే అథారిటీది. ఎక్కడున్నా రింగ్ రోడ్ వేయాలంటే రింగురోడ్ ఏవిధంగా వెయ్యాలనో ప్లాన్స్ కోసం కన్సల్టెంట్స్‌కు ఆ ప్లాన్ పనులను అప్పగిస్తాం. కన్సల్టెంట్ నుండి రిపోర్టు అందిన తరువాత అప్పుడు భూ సేకరణ మొదలు పెడుతాం. ఆ సమయంలో స్థానిక తహసీల్దారు, రెవెన్యూ డివిజనల్ అధికారు లేకుండా భూ సేకరణ జరుగదు. భూసేకరణకు రైతులకు నోటీసులు ఇవ్వాలి పేమెంట్స్ ఇవ్వాల్సి ఉంటుంది. కాబట్టి తప్పని సరిగా స్థానిక రెవెన్యూ అధికారులు రంగంలో ఉండాల్సిందే. రిపోర్టు వచ్చిన తరువాత భూ సేకరణ చేసినప్పుడు ఫైనల్ రిపోర్టు వచ్చిన తరూవాత స్థానిక శాసనసభ్యులను కూడా ఇందులో భాగస్వాములనుచేయాల్సిందే. తమద్వారా డిపార్టుమెంట్‌కు స్పష్టంగా చెబుతున్నాను, నేను కూడా మాట్లాడుతాను. నేషనల్ హైవే వారితోనూ మాట్లాడుతాను. ఏదైనా రింగురోడ్డు కాని బైపాస్ కాని వేయవల్సివచ్చినప్పుడు స్థానిక శాసనసభ్యులతో కలిసి మాట్లాడిన తరువాతనే ఈ కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం ఉంది. కారణం ఏమిటంటే స్థానికంగా వారికి అవగాహన ఉంటుంది అక్కడ ఎవరన్నా రైతులు అభ్యంతరం వ్యక్తం చేసినా కూడా వారిని ఒప్పించి రోడ్డుకు అభ్యంతరం లేకుండా చేసే అవకాశం శాసనసభ్యులకు ఉంటుంది. కాబట్టి తప్పనిసరిగా శాసనసభ్యులకు కూడా ఇందులో భాగస్వాములను చేస్తాం. అలాగే ఉమా మహేశ్వరరావు గారు విజయవాడ బైపాస్ గురించి అడిగారు నేను వారితో మాట్లాడి త్వరితగతిన రింగ్ రోడ్డు పూర్తి అయ్యే విధంగా ప్రయత్నం చేస్తానని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రాధాకృష్ణ గారు..

శ్రీఎ.రాధాకృష్ణ (తణుకు)ః ధన్యవాదాలు అధ్యక్షా.. ముఖ్యంగా ఈరోజు మంత్రి వర్యులు తెలియజేసినట్లుగా తణుకు భీమవరం రోడ్డులో ఉన్నటువంటి వేల్పూరు బైపాస్ రోడ్డు శాంక్షన్ చేసినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ముఖ్యమంత్రి గారు 2015 జన్మభూమిలో వేల్పూరు గ్రామం విచ్చేసిన సందర్భంలో దానికి హామీ ఇవ్వడం జరిగింది. 2016 సెప్టెంబర్‌లో దీనికి రూ.18 కోట్లుతో పరిపాలనా అనుమతులు ఇవ్వగా ఇప్పటి వరకు కూడా పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ కూడా మొదలు కాలేదు. దీనిపై మంత్రి గారు చర్యలు తీసుకుని త్వరితగతిన ఈ రోడ్డు నిర్మాణ కార్యక్రమాలను ప్రారంభించేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందికా కోరుతున్నాను. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ను కూడా తగ్గించారు. అయినప్పటికీ టెండరు ప్రక్రియనుండి గ్రౌండ్ కావడానికి చాలా టైం పడుతుంది. ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి ఉంది. చాలా హర్డిల్స్.. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్, టెక్నికల్ శాంక్షన్ అయినప్పటి నుండి డిజైన్స్ ఈ ప్రాసెస్‌ను సరళతరం చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే శాసనసభ్యులుగా మేము చేపట్టే పనులన్నీ ప్రజలకు చేరాలంటే దీనికి కూడా టైం బౌండ్ ప్రోగ్రాం ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే దీనికి ప్రతి పనిలోనూ విపరీతమైన కాలయాపన.. పరిపాలనా అనుమతులు వచ్చినప్పటినుండి టెక్నికల్ బిడ్లు వేసి, టెండర్లు ఓపన్ చేసిన తరువాత మరలా అగ్రిమెంట్స్ చేసుకునేంతవరకు కూడా అంటే దీనిమీద కాంట్రాక్టర్లు కూడా అగ్రిమెంట్ చేసుకునేందుకు చాలా ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. ఈ పనులన్నింటిని మొదలు పెట్టేందుకు నేను కూడా చాలా ఎక్కువగా ఫాలోఅప్ చేయాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని మంత్రి వర్యులు చర్యలు తీసుకోవాల్సిందిగా తమద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వెంకటేశ్వర రావు గారు..

శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు (కాకినాడ నగరం) : అధ్యక్షా మంత్రి వర్యులు ఈ రాష్ట్రంలోని కొన్ని బైపాస్, రింగు రోడ్లు వేసేందుకు అవకాశం కల్పిస్తూ, కాకినాడకూ కూడా బైపాస్ రోడ్డు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారికి మీద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది గత 20 సంవత్సరాల కోరిక కాకినాడకు పోర్టు ఉంది. కాకినాడలో ఉన్న ఎన్.ఎఫ్.సి.ఎల్. జి.ఎఫ్.సి.ఎల్. పట్టణ నడిబొడ్డున ఉండటం వలన నగరంలో భారీ వాహనాల సంచారంతో ట్రాఫిక్ విపరీతంగా ఉండి జాం అయ్యే పరిస్థితులుంటాయి. గత 20 సంవత్సరాల క్రిందట కోరాం. ఆనాడు 1999-2004 కాలంలో ఆనాటి ముఖ్యమంత్రి గారిని కోరాము. ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ఆ తరువాత 10 సంవత్సరాలు అధికారం లేకపోవడం ఎవరూ పట్టించుకోకపోవడం వలన ఈరోజు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా కాకినాడకు బైపాస్ రోడ్డును ఇచ్చినందుకు కాకినాడ ప్రజల తరఫున

(ప్రభుత్వానికి ముఖ్యమం(త్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా.. రాధాకృష్ణ గారు చెప్పినట్లుగా ఆర్అండ్బి డిపార్టుమెంట్లో చాలా జాప్యం జరుగుతుంది. ఆలస్యం జరుగుతుంది. ఆలస్యం కాకుండా త్వరితగతిన పూర్తి చేయాలని తమద్వారా మం(త్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : విష్ణుకుమార్ రాజు గారు..

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం ఉత్తరం) : అధ్యక్షా.. ఇవాళ్ల మా సహచర ఎం.ఎల్.ఏ విశాఖపట్నం వెస్ట్ పి.జి.వి.ఆర్ నాయుడు (గణబాబు) గారు నూతనంగా విప్ పదవిలో మొట్టమొదటి సారిగా సభకు వచ్చినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నాను.

(ఈ దశలో సభలో సభ్యులచే చప్పట్లు )

ఆయన విశాఖ పశ్చిమం, మేము ఉత్తరం అధ్యక్షా అప్పడప్పుడు మా వైపు ఆయన చూడాలి. విశాఖపట్నంలో ఉడా మాస్టర్ ప్లాన్ ఒకటి తయారు చేశారు.

( ఈ దశలో సభలో సభ్యులచే నవ్వులు )

సర్వేశ్వరరావు గారికి కూడా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. విశాఖపట్నంలో ఉడా మాస్టర్ ప్లాన్ ఒకటి తయారు చేశారు. లాస్ట్టైం తయారు చేసిన మాస్టర్ ప్లాన్లో ఫ్యూచరిస్టిక్ రోడ్స్ ఏ విధంగా ఉండాలనేది మాస్టర్ ప్లాన్లో విశాఖపట్నం డెవలప్మెంట్ గురించి వాళ్లు దాంట్లో రూపొందించడం జరిగింది. కాని 10–15 సంవత్సరాలుగా మాస్టర్ ప్లాన్ రోడ్లు ప్లాన్ మీదనే ఉంటున్నాయి తప్ప (గౌండ్ మీద లేవు. విశాఖపట్నంలో ఇదివరకు 1980–85వ సంవత్సరంలో 8.00లక్షల జనాభా ఉండేది, ఈనాటి పాపులేషన్ 26 లక్షలు అయింది. సిటీ రోడ్స్ ఏదైతే సిటీ డెవలప్ అవుతుందో మాస్టర్ ప్లాన్లో ఉన్న రోడ్లు ఉడా ఆధీనంలో ఉన్న మూలంగా ఉడా వారు చేస్తారని అనుకున్నప్పటికీ అది రకరకాల కారణాల వలన జరగుటం లేదు. ఉదాహరణకు మధురవాడ నుండి బీచ్ రోడ్ కనెక్షన్ దొరతోట రోడ్డు, వై జంక్షన్ .. ఎప్పటి నుండో పెండింగ్ ఉన్నాయి. గౌరవ మం(త్రి వర్యులు గంటా శ్రీనివాసరావు గారు కూడా తమ సమీక్షా సమావేశంలో అధికారులకు రకరకాల ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ కూడా రోడ్స్ వేయలేదు. ఒక వేళ ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయనుకుంటే కూడా అలైన్మెంట్ ఫిక్స్ చేసి ల్యాండ్ అక్విజిషన్ చేసి పైన కేవలం (గ్రావెల్ వేసినా (ప్రజలు వెళ్లడానికైనా అవకాశం ఉంటుంది. ఎప్పుడైనా రోడ్లు బాగుంటే సిటీ డెవలప్ అవుతుంది. సిటీ డెవలప్ అయితే లోపల రద్దీ తగ్గుతుంది రేట్లు కూడా తగ్గుతాయి. బయట చూసేందుకు కూడా బాగుంటుంది. దయచేసి గౌరవ మం(త్రి వర్యులు ఆర్

అండ్ బి శాఖ కాని ఉడా వారుగాని రోడ్స్‌ను త్వరితగతిన చేయాల్సిందిగా తమద్వారా వారికి విన్నవించుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మోహన్ రెడ్డి గారు..

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి (కర్నూలు)ః అధ్యక్షా, కర్నూలు పట్టణంలో ఆరు లక్షల జనాభా ఉంది. హైదరాబాద్ నుండి చిత్తూరు, తిరుపతి వెళ్లాలన్నా కర్నూలు పట్టణం మీదుగానే వెళ్లాలి, లారీలు కూడా పోతున్నాయి. బెంగళూరు నుండి వచ్చేటివి కూడా తిరుపతికి వెళ్లాలన్నా ఆత్మకూరు, శ్రీశైలం వెళ్లాలన్నా కర్నూలు పట్టణంలోనుండి వెళ్లాలి, కర్నూలు పట్టణం లోనుండి హెవీ లారీలు పోతున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు కర్నూలు పట్టణానికి రింగ్ రోడ్డు శాంక్షన్ చేస్తామని కర్నూలులో హామీ ఇవ్వడం జరిగింది. కర్నూలు పట్టణంకు రింగు రోడ్డు వేసేందుకు డి.పి.ఆర్స్ ఏమన్నా మొదలు పెట్టారా పంపించారా ఇంకా డి.పి.ఆర్స్ ప్రతిపాదనలు పంపకపోతే ఎప్పుడు ఆర్డర్స్ ఇస్తారు. రింగురోడ్డు పనులు ఎప్పటిలోగా మొదలుపెడుతారో తెలియజేయాల్సిందిగా తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః జోగేశ్వరరావు గారు..

9.20 AM

శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు (మండపేట)ః నమస్కారం అధ్యక్షా, మా నియోజకవర్గంలో తాపేశ్వరం బైపాస్ రోడ్డు కావాలని చెప్పి సుమారు 25 సంవత్సరాలనుంచీ ఉన్న డిమాండ్, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు 2004 ఎన్నికల్లో అనౌన్స్ కూడా చేయడం జరిగింది. కానీ తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని పక్కన పెడితే మరలా మన ముఖ్యమంత్రిగారు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి రాగానే ఇది శాంక్షన్ చేసినందుకు, అదేవిధంగా శాంక్షన్ చేయించినందకు మంత్రివర్యులు శ్రీ యనమల రామకృష్ణుడుగారికి కూడా మీద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము. కానీ, దేవుడు వరమిచ్చినా పూజారి వరము ఇవ్వడు అన్నట్టుగా దాదాపు సంవత్సరం క్రితం శాంక్షన్ అయినప్పటికీ మన సోదరులు రాధాకృష్ణగారు చెప్పినట్లుగా ఏదో ప్రాసెస్ అంటూ చెప్పి బాగా ఆలస్యం అవుతూ ఉంది. దానిని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుకుతున్నాను.

అదేవిధంగా, మండపేట–కపిలేశ్వరం రోడ్డు సుమారు రూ.20 కోట్లతో చాలా బాగా చేశారు. దానికి పక్కనున్న డ్రెయిన్‌కి ఒక గోడను కట్టేందుకు రూ.2 కోట్లతో ప్రతిపాదనలు పంపడం జరిగింది.

శాంక్షన్ ఇచ్చారు కానీ సుమారు గత 6 నెలల నుంచి దానికి టెండరు పిలవట్లేదు. వెంటనే టెండరు పిలిపించాలని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ బండారు సత్యనారాయణమూర్తిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి): అధ్యక్షా, సభ్యులు రాధాకృష్ణగారు, జోగేశ్వరరావుగారు వారి అభిప్రాయాలు చెప్పారు. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ మినిష్టరుగారు శ్రీ సిహెచ్ అయ్యన్నపాత్రుడుగారు మొన్నే వచ్చారు. అధ్యక్షా, మా నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారు ఒక రోడ్డు కోసం టూరిజం కింద రూ.4.50 కోట్లు గత నవంబరులో శాంక్షన్ చేశారు. ఇప్పుడు మళ్లీ నవంబరు వచ్చేసింది. మినిష్టరుగారు కూడా రెండు మూడు సార్లు interfere అయ్యారు. మా మినిష్టరు గారు కూడా రెండు మూడు సార్లు ఫోన్ చేసి చెప్పారు. ఇప్పటికీ ఇంకా టెండర్లు ఫైనలైజ్ కాలేదు. ఒక ప్రాజెక్టుకు ఇంత కష్టపడి ముఖ్యమంత్రిగారు కేంద్రం దగ్గరకు వెళ్లి డబ్బులు తీసుకొస్తూ ఉంటే ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌లో ఒక రూ.4.50 కోట్లు, నిన్ననే ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వాళ్లు ఆరు నెలల్లో వాళ్ల భవనాన్ని ఓపెన్ చేశారు. పట్టిసీమను ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో పెద్ద ప్రాజెక్టును ఇన్ టైం కంటే ముందే, సంవత్సరం లోపనే పని పూర్తి చేసి ప్రారంభించారు. టెండరు పిలిచేందుకు ఒక సంవత్సరం పడితే, మళ్లీ SSR Rates మారతాయి. దయచేసి తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరేదేమంటే మన ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్‌లో time bound programme ను ఫిక్స్ చేయమని తమరి ద్వారా కోరుతున్నాను. లేకపోతే ఏమవుతుందంటే, అంచనాలు పెరిగిపోతాయి. ఇలాగైతే కాంట్రాక్టర్లు ఎవరూ రారు. ఇది డిపాజిట్ అమౌంట్. మా జిల్లాకు మొన్నే మినిష్టరుగారు వచ్చారు. మా దగ్గర ఎస్.ఇ. పోస్టు ఖాళీ, ఇ.ఇ. పోస్టు ఖాళీ, డి.ఇ. పోస్టు ఖాళీ. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వరకు ఎందుకో, మినిష్టరుగారు కొత్తగా వచ్చారు గనుక.. నేను మినిష్టరుగారిని కోరేదేమంటే, దయచేసి ఈ డిపార్ట్‌మెంట్‌ని శుద్ధి చేయాలి, ఎందుకు, ఎందుకింత, ఒక సంవత్సరం వరకూ రూ.4.50 కోట్లకు మనం టెండర్ పిలవలేకపోతే, ఒక సంవత్సరం లోపు రేపు వేల కోట్లు ఎక్కడ మనం ఖర్చు పెడతాము. దయచేసి తమరి ద్వారా మినిష్టరుగారిని కోరేదేమంటే time bound programme ను ఫిక్స్ చేయాలి, ఈరోజు టెండర్, టెక్నికల్ బిడ్, లేకపోతే CoT పేరున, Technical Bid పేరున, Financial Bid పేరున సంవత్సరాల తరబడి తాపత్రయం చేస్తే మనం ఈ అభివృద్ధిని చూడలేము. మినిష్టరుగారు దీనిని సీరియస్‌గా తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. సభ్యులు చాలామంది చెప్పిన అభిప్రాయాల్ని పరిగణలోకి తీసుకోవాలని మినిష్టరుగారిని కోరుతున్నాను.

మిష్టరు స్పీకర్‌: మినిష్టరుగారు.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, గౌరవ సభ్యులు రాధాకృష్ణగారు, వెంకటేశ్వరరావుగారు, విష్ణుకుమార్‌రాజుగారు, మోహన్‌రెడ్డిగారు, మండపాటి ఎమ్మెల్యే జోగేశ్వర రావుగారు, బండారు సత్యనారాయణమూర్తిగారు చాలా విషయాలు చెప్పారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను దాంట్లో అనుమానం లేదు. ఎందుచేతంటే ఆర్ అండ్ బి లో (పొసిజర్ చాలా ఎక్కువగా ఉంది. పంచాయతీరాజ్‌లో కూడా సేమ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంటే. మరి పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో చాలా తక్కువ (పొసీజర్. చాలా థిక్‌గా పనులు అయి.. నేను వచ్చినప్పటినుంచి ఆర్ అండ్ బిలో చూస్తున్నాను, రివ్యూ చేసుకుంటున్నాను. చాలా పెద్ద (పొసిజర్. అంతా పెద్ద (పొసెస్. (పైన మాట్లాడిన సభ్యులనుద్దేశించి) వాళ్లది అంతా మేధావి వర్గం కాబట్టి వాళ్లు చెప్పిన (పొసెస్ అంతా ఫాలో అవ్వాలి.

(ఈ సందర్భంలో సభలో నవ్వులు)

అంత ఫాలో కావలసిన అవసరం లేదు, కట్ చేసుకోవచ్చు. టెండర్ 45 రోజులు అంటున్నారు, టెండర్‌కు 45రోజులు ఎందుకు అధ్యక్షా, మార్చుకోవచ్చు. ఇవన్నీ మార్చడానికి (పయత్నం చేస్తున్నాము. ఇప్పుడు సభ్యులు బండారు సత్యనారాయణమూర్తిగారు ఖాళీ పోస్టుల గురించి మాట్లాడారు. ఉదాహరణకు విశాఖపట్నంలో ఎస్.ఇ. పోస్టు ఖాళీ, డి.ఇ. పోస్టు ఖాళీ, ఇ.ఇ. పోస్టు ఖాళీగా ఉంది, ఆఖరికి మా సె(కటరీ పోస్టు కూడా ఖాళీగానే ఉంది.

(ఈ సమయంలో సభలో నవ్వులు)

ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. కొన్నింటిని సెట్‌రైట్ చేయాల్సిన అవసరం ఉంది. తప్పకుండా చేయడానికి (పయత్నం చేస్తున్నాము. స్పీడప్ చేసి ఈ వర్క్స్ అన్నీ కూడా, ఎందుకంటే ముఖ్యమం(తి గారు ఇచ్చిన శాంక్షన్స్ కూడా డిలే అయ్యే పరిస్థితి ఉంది. ఇవన్నీ కూడా సెట్‌రైట్ చేసి స్పీడప్ చేస్తామని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, బైపాసు రోడ్లు, రింగురోడ్లు మరో 10 కొత్తగా కావాలని (పతిపాదనలు పెట్టడం జరిగింది. అది కూడా గౌరవ సభ్యులకు రెండు నిమిషాల్లో తెలియజేస్తాను. తూర్పు గోదావరి జిల్లాలో ద్వారపూడి–యానాం రోడ్డు మీదగా రాంచెర్ల పట్టణానికి బైపాస్ రోడ్డు ఒకటి శాంక్షన్ అయింది, దీని పొడవు 4.40 కిలోమీటర్లు, అదేవిధంగా తూర్పు గోదావరి జిల్లాలో మండపేట–కపిలేశ్వరం రోడ్డు నుండి

ద్వారపూడి, యానాం రోడ్డును కలుపుతూ మండపేట పట్టణానికి బైపాస్ రోడ్డు ఒకటి శాంక్షన్ అయింది. ఇది కూడా ప్రభుత్వం దగ్గర administrative sanction లో ఉంది. తూర్పు గోదావరి జిల్లా అనపర్తి గ్రామం పరిధి నుండి పాలమూరు గ్రామం పరిధి మీదుగా రాజానగరం, పెదపర్తి రోడ్డుకి బైపాస్ రోడ్డు కూడా శాంక్షన్ అయింది. ఇది కూడా administrative sanction ఇవ్వడం జరుగుతుంది. తూర్పు గోదావరి జిల్లాలో ఎ.వి.నగరం గ్రామానికి బైపాస్ రోడ్డు కూడా ప్రతిపాదన ఉంది. అలాగే చిత్తూరు జిల్లాలో పుత్తూరు, సత్యవేడు రోడ్డుగా ఉన్న ఉత్తికోట పట్నానికి బైపాస్ రోడ్డు ఒకటి పెట్టడం జరిగింది. అలాగే చిత్తూరు జిల్లాలో పుత్తూరు నుంచి సత్యవేడు పట్టణానికి బైపాస్, అలాగే అనతంపురంలో అనంతపురం, రాయదుర్గం, కల్యాణదుర్గం రోడ్డు మీదగా రాయదుర్గం పట్టణానికి బైపాస్ రోడ్డు, అలాగే అనంతపురం జిల్లాలో దామోజీపల్లి, తాడిపత్రి రోడ్డు మీదుగా పెదపప్పూరు పట్నానికి బైపాస్ రోడ్డు, అలాగే కర్నూలు జిల్లాలో పాణ్యం నియోజకవర్గంలో గడివేముల గ్రామానికి బైపాస్ రోడ్డు. ఇవన్నీ కూడా.. ఈ తొమ్మిదికి కూడా నూతనంగా ప్రతిపాదనలు రావడం జరిగింది. ఇవన్నీ administrative sanction కొరకు ప్రభుత్వానికి రావడం జరిగింది. వెంటనే వీటిని శాంక్షన్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

అదేవిధంగా మూడు రింగు రోడ్లుకు కొత్తగా ప్రతిపాదనలు వచ్చాయి. తూర్పు గోదావరి జిల్లాలో ద్రాక్షారామం చుట్టూ ఒక రింగురోడ్డు, అలాగే కర్నూలు నగరానికి అవుటర్ రింగురోడ్డు, ఇన్నర్ రింగురోడ్డుకు కూడా ప్రతిపాదనలు రావడం జరిగింది. వీటిని వెంటనే ప్రాసెస్ చేసి, వెంటనే శాంక్షన్ ఇచ్చి, త్వరితగతిన పూర్తిచేయడం కోసం ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: Question No.3404, Minister for Irrigation.

## హంద్రీ నీవా కింద ఆయకట్టుకు నీరు

**ప్రశ్న నెం.3404 (82)**

సర్వశ్రీ శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి – ఎమ్మెల్యే.

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

ఎ) అనంతపురం జిల్లాలోని హంద్రినీవా క్రింద ప్రతిపాదించిన ఆయకట్టుకు నీటిని అందించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

బి) అయితే, నీటిని సమకూర్చాలని ఉద్దేశించిన ఆయకట్టు (ఎకరాలలో) విస్తీర్ణం ఎంత? మరియు ఎప్పటిలోగా సమకూర్చడమవుతుంది?

**గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు) గారి సమాధానం**

ఎ) అవునండి

బి) హంద్రీనీవా సుజల స్రవంతి 1వ దశ కింద 2018, మార్చి ఆఖరు నాటికి 1,18,000 ఎకరాలు విస్తీర్ణానికి మరియు 2018, డిసెంబరు ఆఖరునాటికి 2వ దశ కింద 2,27,000 ఎకరాలు విస్తీర్ణానికి నీటిని సమకూర్చడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ః సూర్యనారాయణగారు.

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, మా ధర్మవరం నియోజకవర్గంలో మారాల రిజర్వాయరు కింద దాదాపు 15,000 ఎకరాలు, హంద్రీనీవా కింద ఆయకట్టు ఉంది. దానికి సబ్‌కెనాల్స్ కొరకు ఎప్పటిలోగా డీపీఆర్ తయారుచేసి టెండరు పిలుస్తారు? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఏ సంవత్సరం నుంచి నీళ్లు ఇస్తారో గౌరవ మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ పల్లె రఘునాథరెడ్డిగారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః రఘునాథరెడ్డిగారు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, హంద్రీనీవా ప్రాజెక్టు అనంతపురం జిల్లాకు వరప్రసాదం. దక్షిణ భారతదేశంలోనే అనంతపురం చాలా వెనుకబడిన ప్రాంతం. రాజస్థాన్‌లోని జైసల్మేరు తర్వాత అత్యల్ప వర్షపాతం కలిగిన ప్రాంతం. 1,000 అడుగులు లోతుకు పోయిన తర్వాత కూడా ఒక్క చుక్క నీరు లభించని పరిస్థితి. ఈ దుర్భిక్షమైన పరిస్థితులను గమనించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు హంద్రీనీవాను పూర్తిచేయాలి, అనంతపురం జిల్లాలో ఉండే చెరువులన్నింటినీ పూర్తిగా నింపాలి, రైతుల పంటలు పండించాలనే ఆలోచనతో

హంద్రీనీవాను పూర్తి చేస్తున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని అనంతపురం జిల్లా ప్రజల తరఫున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

అదే సమయంలో బుక్కపట్నం చెరువును హంద్రీనీవాతో నింపాలని గౌరవ ముఖ్యమంత్రిగారు బుక్కపట్నం పర్యటనకు వచ్చినప్పుడు హామీ ఇచ్చారు. ఆ బుక్కపట్నం చెరువు అనేది అనంతపురం జిల్లాలోని అతి పెద్ద చెరువు. మూడు మండలాల మధ్యలో ఉంది. ఆ చెరువు గాని నిండితే 10,000 బోర్లు రీచార్జ్ అవుతాయి. 40,000 మంది రైతులకు తాగునీరు, సాగునీరు అందుతుంది. గౌరవ జల వనరుల శాఖామాత్యులు కూడా ఎంతో ఉదారంగా ఆ చెరువులు నింపాలని, ముఖ్యమంత్రిగారి హామీ నిలబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. ఆ చెరువును నింపే పరిస్థితిలో తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది tail-end లో ఉంది. పైన ఉండే చెరువులన్నింటికీ గండ్లు పెట్టి తెంపడం వల్ల బుక్కపట్నం చెరువుకు నీళ్లు రాకుండా ఉండే పరిస్థితి ఉంది. సాధారణంగా అందరి రైతులకూ ఒకటే ఆలోచన ఉంటుంది. మా చెరువులు నిండాలి, మా పంటలు పండాలని అని అనుకోవడం వాస్తవం. కాకపోతే tail-end లో ఉంది కాబట్టి దీనికి ఒక కమిటీని ఏర్పాటుచేసి, ఒక విధానమైన నిర్ణయం తీసుకుని ఏ చెరువు దేనికి నింపాలనే ప్రాధాన్యతతో ఒక కమిటీని ఏర్పాటుచేయాలని మంత్రిగారిని కోరటమే కాకుండా, ఏవైతే చెరువుల్లో వర్షానికి ఒక్క చుక్క కూడా నీరు రాలేదో, ఇంతకుముందు నింపలేదో వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

అదే సమయంలో పట్టిసీమ నిర్మాణం పూర్తయింది. దానివల్ల హంద్రీనీవాకు నీళ్లు వస్తున్నాయి. ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ఉభయ గోదావరి జిల్లాలకు వెళ్లి ఈ పట్టిసీమ వలన నీళ్లు అన్నీ అనంతపురం జిల్లాకు వస్తున్నాయి, రాయలసీమకు వస్తున్నాయని రెచ్చగొట్టినా కూడా, ఉభయ గోదావరి జిల్లాల ప్రజలు ఎంతో ఉదారంగా మాకు నీళ్లు ఇస్తున్నందుకు వాళ్లందర్నీ శాసనసభ ద్వారా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని, ఆత్మ గౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని యావత్ భారతదేశానికే చాటిచెప్పిన మహోన్నతమైన మానవతా వాది మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావుగారిని ఈరోజు మనం గుర్తు పెట్టుకోవాలి.

9.30 AM

ఆ మహానుభావుడు హంద్రీ–నీవా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఈ మహానుభావుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈవాళ నీళ్లు ఇస్తున్నారు, కాబట్టి అనంతపురం జిల్లాలో ఉండే ప్రతి ఒక్కరు ఈ హంద్రీ–నీవా వల్ల చెరువులు నిండుతున్నాయి.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

పంటలు పండుతున్నాయి. వారి కళ్లలో ఆనందం వస్తోంది. ఈ సందర్భంగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి పాదాభివందనం చేస్తున్నాను. అదేవిధంగా జల శాఖామాత్యులు, అధికారులకందరికీ కూడా, Chief Secretary, Principal Secretary లకు అందరికీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మంత్రి గారికి తమరి ద్వారా కోరేదేమంటే ఎటువంటి పరిస్థితులలో కూడా.. ఎందుకంటే రైతులలో జల జగడాలు వస్తాయి, నాయకుల మధ్య అభిప్రాయ భేదాలు వస్తాయి, ఎందుకంటే అన్నదమ్ములవలే ఉన్నాం. ఏ చెరువుకు ఎంత నీరు నింపాలి, ఏవిధంగా నింపాలి, అందరికి ఏవిధంగా న్యాయం చేయాలి, ఒక విధానమైన నిర్ణయం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటుచేసి త్వరగా అన్ని చెరువులను నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జల వనరుల శాఖామాత్యులను కూడా అభినందిస్తూ మీ దగ్గర సెలవుతీసుకుంటున్నాను అధ్యక్షా.

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం) : ధన్యవాదాలు అధ్యక్షా, మా పార్వతీపురం నియోజకవర్గంలో ప్రధానమైన జంఝావతి, వెంగలరాయ సాగర్, అడారు మినీ రిజర్వాయర్స్ కోసం గత సంవత్సరం అపర భగీరథుడు అయిన మన ముఖ్యమంత్రి గారి దయవల్ల, జలవనరుల శాఖ కృషి వల్ల జంఝావతికి రూ.39 కోట్లు మంజూరు చేశారు. అయితే పార్వతీపురంలో ఉన్న గిరిజన గ్రామాలు, అడారు మిని రిజర్వాయర్‌కు అప్పటి కాలిపోయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ద్వారా అడారు మిని రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను ప్రారంభోత్సవం చేశారు. అయితే 80 శాతం పనులు పూర్తి చేసి మిగిలిన 20 శాతం పనులకు కూడా భూసేకరణ లేక, కాలువలు పూర్తిచేయలేక మిగిలిన గ్రాంటును నిలుపుదల చేశారు. గతంలో జలవనరుల శాఖామాత్యులు తప్పనిసరిగా దానికి గ్రాంటు ఇస్తామని అన్నారు కాబట్టి, ఈ బడ్జెట్‌లో వారి దయవల్ల గౌరవ ముఖ్యమంత్రి గారి దయతో తప్పనిసరిగా అడారు మిని రిజర్వాయర్‌కు నిధులు మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మనవిచేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : హనుమంతరాయ చౌదరి గారూ..

శ్రీ ఉన్నం హనుమంతరాయ చౌదరి (కళ్యాణదుర్గం) : నమస్కారం సార్. హంద్రీ–నీవా మొదటి దశ కూడా మాకు రాలేదు. BTP కి కుందు బ్రాంచ్ కెనాల్ దాకా ఇస్తే ఎన్టీ రామారావు గారి ఫోటోతోపాటు చంద్రబాబు నాయుడు గారి ఫోటోను, అలాగే ఉమా మహేశ్వర రావు గారి ఫోటోను కూడా ప్రతి ఇంట్లో పెట్టుకొనే పరిస్థితి ఉంది.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మేము పూర్తి స్థాయిలో బీదరికంలో ఉన్నాం. చాలా ఇబ్బందుల్లో ఉన్నాం. అనంతపురంలో నీళ్లు బాగా పడ్డాయని అంటారు గానీ, పంట పండేంతవరకు పడింది గానీ, చెరువులకు మాత్రం నీరు లేవు సార్. దయచేసి అడిగినవి ఇస్తే ఉమా మహేశ్వర రావు గారి ఫోటోను కూడా ప్రతి ఇంట్లో పెట్టించే బాధ్యతను తీసుకుంటానని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ..

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం)ః అధ్యక్షా, గౌరవసభ్యులు సూరి గారూ, రఘునాథ రెడ్డి గారూ, చిరంజీవులు గారూ, హనుమంతరాయ చౌదరి గారూ అందరూ కూడా హంద్రీ–నీవా కాలువలు, బుక్కపట్నం చెరువు గానీ, ధర్మవరం చెరువు గానీ, అదేవిధంగా Bhairavanitippa Lift Irrigation గానీ, పెరూరు డ్యాం పరిటాల రవి గారి ప్రాంతంలో ఆ లిఫ్టులు గానీ, ఇవన్నీ కూడా ఈ హంద్రీ–నీవా సుజల స్రవంతి, మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు, మీకు కూడా తెలుసు అధ్యక్షా, కె.యి.కృష్ణమూర్తి గారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు, అలాగే మీరు కూడా ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు, ఆ మహానుభావుడు ఏ మీటింగ్‌లోనైనా సరే హంద్రీ... నీవా... అని దీర్ఘాలు తీసి మాట్లాడుతుంటే, ఆ పేరు చెబుతూ ఉంటే అందరికి ఒళ్లు జలదరించేది. ఆ మహానుభావుడు హంద్రీ–నీవా గాని, గాలేరు–నగరి గానీ.. గుంటూరు జిల్లా వాస్తవ్యులు ఇంజనీరు, మహానుభావుడు శ్రీరాం కృష్ణయ్యను కూడా మనం గుర్తుపెట్టుకోవాలి. రామారావు గారిచే మహామేధావి ఇంజనీరు అని పిలవబడేవాడు. అటువంటి వ్యక్తితో హంద్రీ–నీవా ఎత్తిపోతల పథకాన్ని రామారావు గారు ఆరోజు ప్రారంభం చేస్తే, ఆలోచన చేస్తే, కార్యరూపంలో తీసుకొనివస్తే, ఆనాటి కాంగ్రెస్ నాయకులు ఆయనకు అడ్డం పడి, సెక్రెటరియేట్‌కు వెళుతుంటే కూడా.. మీకు తెలుసు అధ్యక్షా మీరు కూడా రామారావు గారితోపాటు మీరు కూడా ఉన్నారు, ఆయన కారుకు అడ్డంగా కూర్చొని మాకు నీళ్లు వస్తాయా.. లేదా అని చాలా కార్యక్రమాలు చేశారు. ముఖ్యమంత్రి గారి ఇంటికి వచ్చి ధర్నాలు చేయడం, అసెంబ్లీలో సభ జరగకుండా అడ్డం పడడం, ఎన్ని దుర్మార్గాలు చేయాలో తెలుగుగంగా విషయంలో గానీ, హంద్రీ–నీవా విషయంలో గానీ, గాలేరు–నగరి విషయంలో గానీ, ఆ మహానుభావుడు ప్రారంభం చేసిన ఆ ప్రాజెక్టులకు అడ్డుకోడానికి, అడ్డుపడడానికి ఎన్ని విమర్శలు, ఎన్ని తిట్లు, ఎన్ని ఆటంకాలు కల్గించారు. అయినప్పటికి కూడా ఈరోజు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా, ఆయన పట్టుదలతో ప్రాజెక్ట్ దగ్గరే నిద్ర చేసి, అధికారులందరినీ పరిగెత్తించి, ఈవాళ హంద్రీ–నీవా నీళ్లు కర్నూలు జిల్లాలో మెట్ట ప్రాంతాలలో పత్తికొండ, డోన్ ప్రాంతాలన్నీ సస్యశ్యామలం

అయిపోయి, కృష్ణగిరి రిజర్వాయర్ గానీ, పత్తికొండ రిజర్వాయర్ గానీ, జీడిపల్లి, ఉరవకొండ దగ్గర ఆ రిజర్వాయర్లు అన్నీ కూడా .1 టీఎంసీ, పత్తికొండ 1.1 టీఎంసీ, జీడిపల్లి 1.6 టీఎంసీ, సుమారు 2.9 టీఎంసీలతో ఆ రిజర్వాయర్లు అన్నీ కూడా కళకళ లాడుతుంటే, భూగర్భ జలాలు దగ్గరదగ్గర 5 మీటర్ల దాకా పైకి వచ్చాయి. వందలాది చెరువులు, వేలాది బోర్లు, హంద్రీ–నీవా సుజల స్రవంతి కృష్ణా జలాలతో కర్నూలు జిల్లా, అనంతపూర్ జిల్లా ఈవాళ Horticulture Hub అయ్యింది.

రేపు కూడా ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా మారాల రిజర్వాయర్, చెర్లోపల్లి రిజర్వాయర్ ప్రారంభం కాబోతున్నాయి. కొరియా దేశస్తులు వచ్చి గుజరాత్‌లో పరిశ్రమ పెట్టాలా, మద్రాసులో పెట్టాలా, లేకపోతే వేరే రాష్ట్రానికి వెళ్లాలని నాలుగు రాష్ట్రాలు వారి వెంటపడుతూ ఉంటే వారిని గొల్లపల్లి రిజర్వాయర్ చూసిరమ్మని అనంతపురం జిల్లా కలెక్టర్‌తో పంపితే, ఇన్ని వందల అడుగుల్లో నీళ్లు ఎక్కడ వస్తాయి, నీళ్లు ఉంటే తప్ప కార్ల పరిశ్రమ పెట్టమని చెబితే, మూడు నెలలు ఆగి రండీ అని ముఖ్యమంత్రి గారు చెబితే, గొల్లపల్లి రిజర్వాయర్ జాతికి అంకితం చేసిన తరువాత, ఆ నీళ్లు చూసిన తరువాత ఈవాళ రూ.15,000 కోట్లతో పరిశ్రమ పెట్టాలని, వేలాదిమందికి ఉపాదీ అవకాశాలు, కియా మోటార్ కంపెనీ ముఖ్యమంత్రి గారి చేతులపై శంఖుస్థాపన అవ్వబోతుంది. డిసెంబర్ 18 కల్లా.. కియా కారు కూడా కొత్త సంవత్సరం 2019 లో మన రాష్ట్రంలో.. కృష్ణా జలాలు, హంద్రీ–నీవా నీళ్లతో గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి Kia Motor Factory కి నీళ్లు ఇవ్వడం వల్ల, ఇటు తాగు నీరు, అటు సాగు నీరు, Horticulture Hub, Industry, ఉపాధి, ఇన్ని అవకాశాలు ఆ మహానుభావుడు 30 ఏళ్ల క్రితం వేసిన విత్తనం, ఈరోజు చంద్రబాబు నాయుడు గారి చేతుల మీద చెట్టుగా, బ్రహ్మాండంగా ఆ ప్రాంతం అంతా సుభిక్షం అయ్యింది. కర్నూలు జిల్లాలో కె.యి.మాదన్న గారు, మీకు తెలుసును అధ్యక్షా, ఎన్నో దశాబ్దాలు నీళ్ల కోసం ఆయన పోరాటాలు చేశారు.

ఆరోజు కె.యి.కృష్ణమూర్తి గారు, ఎన్టీ రామారావు గారు శంఖుస్థాపన చేసిన పత్తికొండ, కృష్ణగిరి రిజర్వాయర్లు ఈరోజు ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా, రెవెన్యూ మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా కె.యి.కృష్ణమూర్తి గారి చేతుల మీదుగా ప్రారంభం చేశాం. ఆ ప్రాంతంలో Distributary Canal works కూడా.. 106 చెరువులు ..

మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను అధ్యక్షా, హంద్రీ–నీవా కాలువల పక్కన పచ్చటి పొలాల మధ్యలో, పాదయాత్ర పేరుతో మమ్ములను వారు విమర్శిస్తున్నారు. ఎంత దుర్మార్గమంటే ఆ ప్రాంతాలలో చెరువులకు నీళ్లు తీసుకొవెళ్లడం గానీ, లిఫ్టుల ద్వారా నీళ్లు తీసుకొవెళ్లడం గానీ, భూగర్భ జలాలు పెరిగి ఆ ప్రాంతమంతా కూడా పచ్చగా, ఈవాళ కర్నూలు జిల్లా గానీ, అటు అనంతపురం జిల్లా

గానీ, పెద్దయెత్తున నీళ్లు వెళ్లి, బోర్లు చార్జ్ అయ్యి, శ్రీ కృష్ణదేవరాయల కాలంలో [తవ్విన చెరువులు ధర్మవరం, బుక్కపట్నం, బుక్కసముద్రం లలో ఉన్నాయి. వచ్చిన వర్షపు నీరును ఒడిసిపట్టుకున్నాం, గొలుసుకట్టు చెరువులను అభివృద్ధి చేశాం, దేశంలోనే అత్యధికంగా అనంతపురం జిల్లాలో పంటకుంటలను [తవ్వాం. దానివల్ల ఈ సంవత్సరం పడ్డ వర్షపాతం అంతా కూడా చెరువులకు వెళ్లింది, భూగర్భ జలాలుగా మార్చుకున్నాం. హం[దీ–నీవా నీళ్లతో పచ్చటి పొలాలతో ముందుకు వెళుతున్నాం.

గౌరవసభ్యులు చెప్పిన బుక్కపట్నం, ధర్మవరం చెరువులను నింపితే, లక్షమంది [పజలు ఆ [పాంతానికి చం[దబాబు నాయుడు గారిని ఆహ్వానించారు. రేపు రిజర్వాయర్ల [పారంభోత్సవం మొదటి వారంలో ఉన్నాయి. అప్పుడు తప్పకుండా మొదటి దశలో [పతిపాదించిన మూడు లక్షల నలభై ఐదు ఎకరాలు, అలాగే ఎనభై ఎకరాలు కర్నూలు జిల్లాలో గానీ, పత్తికొండ, డోన్, జీడిపల్లి 216 కిలోమీటర్ల వరకు ఆయకట్టు వస్తోందో ఆ డిస్ట్రిబ్యూటరీల [కింద, 106 చెరువుల [కింద అన్నీ Detailed Project Report తయారుచేపిస్తున్నాం. కర్నూలు జిల్లాలో [పతి ఒక్క ఎకరానికి హం[దీ–నీవా [కింద నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. Main Canal, Distributors [కింద అనంతపురం జిల్లాకు ఇస్తాం. చిత్తూరు జిల్లాలో మదనపల్లిలో, పుంగనూరు, కుప్పం, మడకశిర [పాంతాలకు నీళ్లు వెళ్లే అవకాశం ఉంది. డిసెంబర్ 2018కి నీళ్లు తీసుకొవెళ్లాలనే పట్టుదలతో అధికార యం[తాంగం అంతా కూడా పనిచేస్తోంది. కాలవ శ్రీనివాసులు, హనుమంతరాయ చౌదరి గారు, చం[దబాబు నాయుడు గారిని భైరవానితిప్ప [పాజెక్ట్‌కు తీసుకొవెళ్లి, అక్కడ నీటి అవసరాన్ని, భైరవానితిప్ప [పాజెక్ట్ అవసరాన్ని కూడా ముఖ్యమం[తి గారి దృష్టికి తీసుకొరావడం జరిగింది.

9.40 AM

టోటల్ డిటేయిల్డ్ [పాజెక్టు రిపోర్టు టెండర్ల దశలో ఉంది. దానికి సంబంధించి హై[డాలాజీకల్ క్లియరెన్సూలన్నీ క్లియర్‌చేసి టెండర్లు పిలిచి, రాయదుర్గం గానీ, కల్యాణదుర్గం గానీ ఆ [పాంతాల్ని సస్యశ్యామలం చేయడానికి పేరూర్ డ్యాం ద్వారా పరిటాల రవిగారు ఆరోజుల్లో కలలు కన్నారో దాన్ని కూడా ముఖ్యమం[తిగారు పూర్తి చేయబోతున్నారు. ఆవిధంగా హం[దీనీవాతో ఇటు కర్నూలు గానీ, కడప గానీ, చిత్తూరు, అనంతపురం జిల్లాలు నాలుగు జిల్లాలు కూడా పెద్ద ఎత్తున సస్యశ్యామలం కాబోతున్నాయి. ఆ మహానుభావుడు ఎన్టీ రామారావుగారు [పారంభం చేసిన హం[దీనీవా చం[దబాబునాయుడు గారి చేతుల మీదుగా 2018వసంవత్సరం డిసెంబర్‌లోపు అన్ని పనులు కూడా పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ : ది క్వశ్చన్ నెం 3399 మినిస్టర్ ఫర్ స్పోర్ట్స్.**

## ప్రతి శాసనసభ నియోజకవర్గంలో క్రీడా ప్రాంగణం

**ప్రశ్ననెం.3399 (83)**

సర్వశ్రీ డా. అప్పలనాయుడు కొండపల్లి,

అరిమిల్లి రాధాకృష్ణ,

గోనుగుంట్ల సూర్యనారాయణ,

కె. ఈరన్న, ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన న్యాయ, యువజన, క్రీడల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం ప్రధాన కార్యస్థానంలోనూ క్రీడా స్టేడియాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, నియోజకవర్గ ప్రధాన కార్యస్థానాల సంఖ్య ఎంత, ఇప్పటివరకు వాటిని ఎక్కడెక్కడ నిర్మించడమయింది.

ఇ) గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

## న్యాయ, క్రీడా, యువజన సర్వీసులు, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖా మంత్రి, (శ్రీ కొల్లు రవీంద్ర) గారి సమాధానం

అ) అవునండీ, ఎన్‌టిఆర్ క్రీడా వికాస కేంద్రం పేరిట ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం ప్రధాన కార్యస్థానంలో క్రీడా స్టేడియాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఆ) 2017-2022 ఆంధ్రప్రదేశ్ క్రీడల విధానం ప్రకారంగా, 2018, డిసెంబరు నాటికి ప్రతి అసెంబ్లీ నియోజకర్గంలోనూ ఎన్‌టిఆర్ క్రీడా వికాస కేంద్రాలను పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడమయింది.

| | | |
|---|---|---|
| పూర్తిచేసిన కెవికెలు | : | 24 |
| పురోగతిలో ఉన్న కెవికెలు | : | 61 |

మిగిలిన 90 కేవికెలు సంబంధించి : ఒక్కొక్కటి సమారు 6 ఎకరాలుగా ఉండే విధంగా భూమిని సమకూర్చవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరడమవుతున్నది. వీటిని 2018–19 లో చేపట్టడమవుతుంది.

ఇ)

1. అనేక మండలాల్లో నైవాసిక వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం.
2. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కార్యక్రమం క్రింద 3000 ఆట స్థలాలను అభివృద్ధి చేయడం.
3. పూర్తి చేసిన ప్రతి ఆట స్థలానికి రూ. 1 లక్ష విలువైన పరికరాలు సమకూర్చడం.
4. పరకరాలు మరియు శిక్షణా సదుపాయాలు సమకూర్చడం ద్వారా 303 ప్రభుత్వ పాఠశాలలు/జిల్లా పరిషత్తు (జెడ్పి) పాఠశాలలను దత్తత తీసుకోవడం.
5. అన్ని మండలాలలో క్రమం తప్పకుండా మండల, జిల్లా స్థాయి క్రీడల పోటీలు నిర్వహించడమవుతున్నది.

(ఆ సందర్భంలో శ్రీ పల్లె రఘునాథ రెడ్డి గారు వారి స్థానంలో నిలబడి మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని గౌరవసభాపతి గారిని అడిగారు)

దయచేసి కూర్చోండి రఘునాథ రెడ్డిగారూ. ప్లీజ్..

డా.కొండపల్లి అప్పల నాయుడు (గజపతినగరం) : ధన్యవాదములు అధ్యక్షా, మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు క్రీడలను ప్రోత్సహించాలని రెండు సంవత్సరాల కిందట పెద్దలు అచ్చెన్నాయుడు గారు మంత్రిగా ఉన్నప్పుడు ప్రతి నియోజకవర్గానికి ఒక క్రీడా ప్రాంగణం ఇవ్వాలని ఆలోచించడం, శాంక్షన్‌లు కూడా ఇవ్వడం జరిగింది. మా జిల్లాలో ఇప్పటివరకు ఏ ప్రాంగణం కూడా మొదలు పెట్టలేదు. అధికారుల్ని అడిగితే వివిధ కారణాలతో ఒకరోజు టెండర్లు అవలేదని, లేకపోతే జీఎస్‌టి అని వివిధ కారణాలతో ఇప్పటివరకు ఏ నియోజకవర్గంలో కూడా పనులు అయితే మొదలు పెట్టడం జరగలేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఈ స్టేడీయంలు అభివృద్ధి చేయగలిగితే, మన గ్రామీణ ప్రాంతంలో చదువుకుంటున్న పిల్లలకి చాలా టాలెంట్ సమర్థత ఉన్న పిల్లలు చాలామంది ఉన్నారు. ఉదాహరణకి చూస్తే మా జిల్లాలోనే వెయిట్ లిఫ్టింగ్‌లో ఒక గ్రామీణ ప్రాంతంలో ఒకమారుమూల పల్లెటూరులో మినిమమ్ సౌకర్యాలతో మత్స సంతోషి అన్న అమ్మాయి జాతీయ స్థాయిలోనే స్థానం లభించడం కూడా

జరిగింది. అలాగే పి.వి సింధు గానీ, కిరణ్ గానీ బ్యాడ్మింటన్‌లో మంచి మంచి స్థానాల్లో తీసుకురావడం జరిగింది. ఏదైతే గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం జరిగితే అనేకమైన సదుపాయాలతో మనం ఈ క్రీడా మైదానాలను ప్రోత్సహించాలి, త్వరితగతిన వీటిని పూర్తి చేయగలిగితే గ్రామీణ ప్రాంతంలో కూడా విద్యార్థులకు సదుపాయంగా ఉంటుందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను.

అలాగే స్టేడియాలు మనం ఇస్తున్నామో సదుపాయాలతోబాటు అక్కడ జిమ్ ఎక్విప్‌మెంట్స్ కూడా కంపల్సరిగా ఉంచాల్సిన అవసరం ఉందని మీద్వారా మంత్రిగారికి తెలియజేసుకుంటున్నాను. అలాగే ఇటీవల మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్‌గారి సూచనల మేరకు ప్లే ఫీల్డ్‌లు అయితే ప్రతీ స్కూల్‌లోనూ, మండలాల్లోనూ కూడా చాలా వరకు ఇచ్చారు. ప్లే ఫీల్డ్‌లో మాత్రం చాలా పనులు చక్కగా జరిగాయి. దానివలన విద్యార్థులు క్రీడల్లో రాణించడానికి మంచి అవకాశాలు వచ్చాయి. ఈ నియోజకవర్గాల్లో స్టేడియాలు త్వరితగతిన పూర్తి చేయాలని, జిమ్ ఎక్విప్‌మెంట్స్ కూడా అక్కడ ఉంచాలని మీద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : వేణుగోపాల రెడ్డి గారూ.

శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి (గుంటూరు పశ్చిమం): గుంటూరు పశ్చిమ నియోజవర్గానికి అసెంబ్లీ వర్గాల కింద స్టేడియానికి దాదాపు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. ఇంతవరకు పనులు అయితే మొదలు కాలేదు. ఎందుకంటే, గుంటూరు క్రీడాకారులు గర్వించదగ్గ శ్రీకాంత్ గానీ అనేకమంది క్రీడాకారులు గుంటూరు పట్టణం నుంచి ఈరోజు అంతర్జాతీయ స్థాయిలో ఆడుతున్నారు. ముఖ్యంగా గుంటూరుకు తూర్పున ఉన్న ఈబ్రహ్మానందరెడ్డి స్టేడియం 19ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఇది గుంటూరులో నడిబొడ్డున ఉంది. ఆ స్టేడియం ఈరోజు నిరుపయోగంగా తయారైంది, కనీసం దానిని 5శాతం కూడా వాడుకోలేని పరిస్థితిలో ఉన్నాం. విద్యార్థులనే వాళ్లు మార్కులకి చదువులకి మాత్రమే పరిమితం చేసే ఈ వ్యవస్థలో కనీసం ఆటలాడి, కొంత శారీరకంగా, దృఢంగా ఉంచవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది. ఈ అసెంబ్లీ వర్గాలకి సంబంధించి ఈ స్టేడియాల్ని మంజూరు చేసిన నిధులు నిరుపయోగంగా మారకుండా ఎప్పటిలోపు కంప్లీట్ చేస్తారు? దానికి ఏమైనా టైమ్ బౌండ్ ప్రాజెక్టు ఉందా? ఆ స్టేడియాన్ని ఎప్పుడు మొదలు పెడతారు, ఎప్పుడు పూర్తిచేస్తారనే విషయం గుంటూరు పట్టణీకులకు తెలియజేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉందని మీ ద్వారా మంత్రిగారి ఈ రెండింటిపైన స్పష్టమైనటువంటి వైఖరీతో అసెంబ్లీ వర్గాలుగా ఉన్న ఈ స్టేడియాల్ని, ఇండోర్

స్టేడీయాలు ఏమైనా ఉన్నాయా? ఒకవేళ వాటికి రెండు కోట్ల రూపాయలు కాకుండా ఆరెడుకోట్లు పెంచగలుగుతారా అనేది మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు గారూ.

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) (విశాఖపట్నం పశ్చిమం): అధ్యక్షా, క్రీడలు అభివృద్ధి కావాలంటే ప్రధానంగా నాలుగు అంశాలు ఉన్నాయి. ఒకటి ఆడే క్రీడాకారులు, వాళ్లకు శిక్షణ ఇచ్చే కోచ్‌లు, అదేవిధంగా క్రీడా ఎక్విప్‌మెంట్ గానీ, స్టేడియాలు గానీ, ఈ మూడు ఉన్నా simultaneous గా ఈవెంట్స్ కూడా జరగాలి. వీటికి సంబంధించి దేశంలో చూస్తే ఎన్నో ఏళ్లు క్రీడలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. 1982వ సంవత్సరంలో ఏషియన్ గేమ్స్ జరిగితే ఒక సుదీర్ఘమైన గ్యాప్ తరువాత 2010వ సంవత్సరంలో కామన్ వెల్త్ గేమ్స్ జరిగాయి. అవి ఎట్లా జరిగాయని కూడా మనందరికీ తెలుసు. అయితే దీనికి ఒక ఇంపార్టెన్స్ ఉండి ఇదొక ఎకనమిక్ యాక్టివిటీ ఏదో హెల్త్‌కి సంబంధించి శరీరదారుఢ్యానికి సంబంధించి ఒకవైపు ఉన్న దీనిని ఒక ఎకనమిక్ యాక్టివిటీగా గుర్తించి మన ముఖ్యమంత్రిగారు గతంలో 2002వ సంవత్సరంలో నేషనల్ గేమ్స్‌ని హైదరాబాదు అలాగే విశాఖపట్నంలో జరపడం తద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయబడటం, వాటి ద్వారా కొన్ని మెడల్స్ మనం సాధించుకోవడం జరిగింది. ఇప్పటికీ ఒలంపిక్స్ స్థాయిలో జరిగేటువంటి ఈవెంట్స్‌తో ట్యాలీ చేసుకున్నప్పుడు మనం మెడల్ స్థాయిలో చాలా వెనుకంజలో ఉండటానికి అనేక కారణాలున్నాయి. క్రీడల విషయంలో చాలా చొరవ తీసుకొనేటువంటి మన దేశంలోనే ముఖ్యమంత్రిగారు ఎక్కువ కొనియాడుతుంటారు. అందుకని ఈ ప్రభుత్వం మరలా కొత్త రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత మళ్లీ నేషనల్ గేమ్స్ 2019వసంవత్సరంలో మనం బిడ్ వేసినట్టుగా అది ఏ స్టేజ్‌లో ఉందో మన మంత్రిగారు తెలియజేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు నేను చెప్పినట్టుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని క్రియేట్ చేసుకోవడమేకాకుండా క్రీడాకారుల్ని తయారు చేయాలంటే అది school age నుంచే రావాల్సినటువంటి అవసరం ఉంది కాబట్టి మనకున్న ట్రైనింగ్ methods ఎవరైతే కోచ్‌లు ఉన్నారో, వాళ్లు సరిపోరు. మన రాష్ట్రంలో ప్రత్యేకంగా ఏ క్రీడా అంశాల్ని ఫోకస్ చేస్తున్నాం. ఆ క్రీడా అంశానికి సంబంధించినటువంటి పీఈటీలను (బెల్) ఎవరినైనా ట్రైయిన్ చేసి, ఒక కోచ్ క్లీనిక్ లాంటిది కండెక్టు చేసే ఆలోచన ఉండి వాళ్ల ద్వారా ఏదైనా సర్టిఫైడ్ కోర్సు ఇచ్చి, ఆ ప్లేస్‌ని తయారు చేసే ఆలోచన ఉందా? అదేవిధంగా ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయబడిన తరువాత మరలా ఈ క్రీడల సదుపాయాల ఏర్పాటులో ఉదాహరణకి ఏజెన్సీలో archery కి మెడల్స్ వచ్చేదాంట్లో చాలా ప్రాధాన్యత ఉంది.

9.50 AM

ఈ రకంగా ఎక్కడైతే అవసరముందో అక్కడ చేయాలి. రోలార్ స్కేటింగ్‌కు దేశంలోనే మన రాష్ట్రానికి అత్యధికంగా పతకాలు వస్తున్నాయి. 2002 సంవత్సరంలో ఆనాడు మన ముఖ్యమంత్రిగారు విశాఖపట్నంలో పెట్టిన రోలార్ స్కేటింగ్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సమకూర్చి అక్కడ ఒక సెంటర్ పెట్టడం వల్ల ఇప్పటికీ అనేక నేషనల్ ఈవెంట్స్ అక్కడే జరుగుతుండడం, ఎక్కువ మందికి పతకాలు రావడం జరుగుతోంది. ఆ రకంగా ఏదైనా ఆలోచన చేసి ప్రత్యేకమైన ఈవెంట్స్‌ను ప్రమోట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం): అధ్యక్షా, మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు ఒక దశ, దిశ నిర్దేశించి క్రీడలకు ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో క్రీడాపాలసీను ప్రవేశపెట్టడం జరిగింది. 2017-2022 సంవత్సరాలకు ఈ పాలసీని ఏర్పాటుచేసుకుని ఒక ఆరోగ్యకరమైన, సంతోషకరమైనటువంటి ఆంధ్రప్రదేశ్ కావాలని, ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములు కావాలని ప్రభుత్వం ఆలోచన చేసింది. దానిలో భాగంగా 175 నియోజకవర్గాల్లో క్రీడా వికాసకేంద్రాలు ఏర్పాటుచేయాలని, అవి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి పేరుమీద చేయాలని కూడా నిర్ణయించడం జరిగింది. దానిపై ఇదివరకే జిల్లా కలెక్టర్లందరికీ ఆదేశాలివ్వడం కూడా జరిగింది. అక్కడ స్థలాల లభ్యత ప్రకారం పనులు వెంటనే ప్రారంభించాలని చెప్పాము. కొన్నిచోట్ల టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ఆ పనులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. సభ్యులు శ్రీ అప్పలనాయుడు గారు చెప్పినట్లు విజయనగరం జిల్లాలో ఏదైనా ఆలస్యం ఉంటే వెంటనే తగిన చర్యలు తీసుకుని అక్కడ పనులు ప్రారంభిస్తామని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సభ్యులు శ్రీ మోదుగుల వేణుగోపాల రెడ్డి గారు మాట్లాడుతూ, గుంటూరు జిల్లాలోని ఆయన నియోజకవర్గంలో ఒక పని పెండింగ్‌లో ఉందని చెప్పారు. జి.ఎస్.టి. వల్ల కొన్నిచోట్ల కొంత ఆలస్యం జరుగుతోంది. దాని గురించి కూడా చర్యలు తీసుకుని వెంటనే పనులను ప్రారంభిస్తాము. బ్రహ్మానందరెడ్డి స్టేడియం గురించి కూడా సభ్యులు చెప్పారు. దానిని కూడా అభివృద్ధి చేయాలి. అది ఎంతో పురాతనమైన ప్రాంతం. పబ్లిక్ ప్రయివేటు భాగస్వామ్యంలో ఆ ప్రాజెక్టును తీసుకుని దానిని అభివృద్ధి చేయడం కోసం ఆలోచిస్తున్నాము. దానికోసం ఒక కమిటీని కూడా నియమించడం జరిగింది. ఒక బెస్ట్ కన్సల్టెంట్‌ను తీసుకువచ్చే విధంగా ఆ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది.

అధ్యక్షా, సభ్యులు శ్రీ గణబాబు గారు కోచ్‌ల గురించి అడిగారు. దానికోసం మొన్న వంద మంది కోచ్‌లను ఔట్‌సోర్సింగు ద్వారా పూర్తి అర్హతలు ఉన్నవారిని మేము తీసుకోవడం జరిగింది.

గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో దాదాపు 3 వేల ఆటస్థలాలను అభివృద్ధి చేయడం జరుగుతోంది. పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారి సహకారంతో ఒక్కొక్కటి రూ. 5 లక్షలతో దాదాపు 3 వేల ఆటస్థలాలను అభివృద్ధి చేయడం జరుగుతోంది. స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్ కోసం రూ. 1 లక్షలు క్రీడల శాఖ నుంచి ఇవ్వడం కూడా జరుగుతోంది. లాంగ్‌టర్మ్‌లో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడాలంటే వారికి ఎప్పటికప్పుడు శిక్షణనివ్వాలి. దానికోసం 6 అకాడమీలు వివిధ ఈవెంట్ల కోసం ఏర్పాటుచేసుకున్నాము. 4 వాటర్ స్పోర్ట్స్ ఈవెంట్ల కోసం కూడా అకాడమీలను ఏర్పాటుచేసుకోవడం జరిగింది. ఈరోజు ఎవరైతే పతకాలు సాధించారో వారిని ప్రోత్సహించడం కోసం రూ. 25 లక్షల నుంచి రూ. 75 లక్షల వరకూ ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతోంది. అసోసియేషన్ల ద్వారా వివిధ ఈవెంట్లను నిర్వహించడం కోసం క్రీడాకారులను మనం ఎంపిక చేసుకోవడానికి అవకాశముంటుంది. ఆ అసోసియేషన్లకు రూ. 4 లక్షల నుంచి రూ. 1 కోట్లు వరకూ సపోర్ట్ చేస్తున్నాము. దాదాపు 642 వేసవి శిబిరాలను ఏర్పాటుచేయడం జరిగింది. దాదాపు 23366 మంది వచ్చి వివిధ ఈవెంట్లలో పాల్గొనడం జరిగింది. 15 రెసిడెన్షియల్ క్యాంపులను కూడా ఏర్పాటుచేయడం జరిగింది. 1126 మంది వచ్చి ఆ క్యాంపుల్లో పాల్గొనడం జరిగింది. ఈ రకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మనం క్రీడలపరంగా ముందుకు తీసుకువెళ్లడం కోసం నేడు స్పోర్ట్స్ సిటీలను కూడా అభివృద్ధి చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన ఆదేశాల ప్రకారం అమరావతి, విశాఖపట్నం మరియు తిరుపతి ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఏర్పాటుచేసి జాతీయ, అంతర్జాతీయ క్రీడలను నిర్వహించడం కోసం ఆలోచన చేస్తున్నాము. ప్రతి జిల్లా కేంద్రంలో కూడా భవిష్యత్తులో ఒక మంచి స్టేడియంను అభివృద్ధి చేసి క్రీడల్లో ముందుకు తీసుకువెళ్లడానికి ఆలోచన చేస్తున్నాము.

అధ్యక్షా, ఆనాడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు హైదరాబాదులో శ్రీ పుల్లెల గోపీచంద్ గారికి అకాడమీ ఏర్పాటుచేయడం కోసం స్థలం ఇవ్వడం వల్ల నేడు భారతదేశానికే గుర్తింపు వచ్చే విధంగా ఆ అకాడమీలో శిక్షణ పొందిన కుమారి పి.వి.సింధుకు ఈరోజు అంతర్జాతీయ పతకాలు వచ్చాయంటే, ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న చొరవ వల్లనే అది సాధ్యమైందని మనమంతా కూడా భావించాలి. అదే విధంగా, కిడాంబి శ్రీకాంత్ కూడా నేడు అద్భుతంగా రాణిస్తూ, ఫ్రెంచ్ ఓపెన్‌లో, ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పతకాలు సాధించడం జరిగింది. భారతదేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా నిలబెడుతున్న క్రీడాకారులను నేడు మనం తయారుచేసుకోగలిగాము. ఈ రకంగా మనం మౌలిక సదుపాయాలను అన్ని స్టేడియంలకు కల్పించి

వాటిని అభివృద్ధిచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ క్రీడల్లో భాగస్వాములై ఒక ఆనందకరమైన, సంతోషకరమైన, ఆరోగ్యకరమైన ఆంధ్ర రాష్ట్రాన్ని తయారుచేయడం కోసం ముఖ్యమంత్రిగారు చేస్తున్నటువంటి ఈ క్రీడా పాలసీని ఇంకా పెద్దఎత్తున ముందుకు తీసుకువెళ్లి భవిష్యత్తులో క్రీడలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తామని నేను సభకు తెలియజేస్తున్నాను.

## విద్యుత్ ఛార్జీల పెంపు

**ప్రశ్న నెం. 3323 (84)**

సర్వశ్రీ మేకపాటి గౌతంరెడ్డి, ఆదిమూలపు సురేష్, ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) విద్యుత్ చార్జీలను పెంచే ప్రతిపాదనలు ఏవైనా ప్రభుత్వం వద్ద ఉన్నాయా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

**గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు (శ్రీ కిమిడి కళా వెంకటరావు):**

అ & ఆ) రెండు డిస్కాంలకు సంబంధించి మొత్తం రాబడి ఆవశ్యకత (ఎఆర్ఆర్) రూపకల్పనలో ఉన్నది. దానిని ఎపిఇఆర్సి సంస్థకు సమర్పించడమవుతుంది. కమీషను పరిశీలించి, రాష్ట్రంలో తగు విధంగా ప్రజా విచారణలు నిర్వహిస్తూ ఎఆర్ఆర్ ప్రతిపాదనలను అధ్యయనం చేసి, ఆ తరువాత 2018-19 సంవత్సరానికి వినియోగదారులకు విద్యుత్తు ఛార్జీలను 31-03-2018 తేదీ నాటికి నిర్ణయించడమవుతుంది. ఈ దశలో విద్యుత్తు ఛార్జీలను పెంచడం / తగ్గించడానికి సంబంధించిన వివరాలను నిర్ధారించడం వీలుకాదు.

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (అద్దంకి): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాల్లో రెండు, మూడు విద్యుత్ సమస్యలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా ఎస్సీ కాలనీల్లో లోఓల్టేజి సమస్య చాలా పెద్దఎత్తున ఉంది. అదనపు సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫారమ్‌ల కోసం కూడా చాలాసార్లు అడుగుతున్నాము. ప్రత్యేకమైన దృష్టి పెట్టి సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫారమ్‌లను కూడా ఇప్పించవలసిందిగా నేను కోరుతున్నాను. ముఖ్యంగా, వ్యవసాయానికి సంబంధించి ప్రకాశం జిల్లాలో ఈసంవత్సరం వర్షపాతం చాలా తక్కువగా నమోదైంది. వ్యవసాయ బోర్లు కోసం దాదాపు 13 వేల కనెక్షన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఎందుకంటే,

ఈ సంవత్సరం కరెంటు కనెక్షన్లు ప్రభుత్వం ఇస్తుందని రైతులందరూ పంటలు వేసుకున్నారు. చాలాచోట్ల విద్యుత్ స్తంభాలు, కరెంటు వైర్లు ఇచ్చారు కానీ, ట్రాన్స్‌ఫారమ్‌ల కొరత అని వాటిని ఇవ్వడం లేదు. దీనిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి పెండింగ్‌లో ఉన్న 13 వేల విద్యుత్ కనెక్షన్లను ఈసంవత్సరం ఇవ్వాలని నేను తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, మన రాష్ట్రం 24/7 విద్యుత్ సరఫరా చేస్తోంది. బయట రాష్ట్రాల నుంచి తెచ్చుకోవడం మరియు మనం ఉత్పత్తి చేస్తోన్న విద్యుత్ తక్కువేమీ రావడం లేదు. అయినప్పటికీ, మంత్రిగారు మాట్లాడినపుడు మార్చి, 31 తర్వాత ఏదైనా రేట్లు పెంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఉన్నట్లుగా నాకర్థమైంది. మన రాష్ట్రంలో విద్యుత్ ధరలు దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఎక్కువగానే ఉన్నాయి. ఆ విషయాన్ని కూడా మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరముంది.

అధ్యక్షా, రాష్ట్రంలో ఒక పరిశ్రమను పెట్టాలంటే భూసేకరణ, అప్రూవల్స్ మరియు విద్యుత్ శాఖకు దరఖాస్తు చేసుకున్న తర్వాత మనకు అధికారులు మూడు నెలలు సమయం ఇస్తూ, 10 శాతం ఛార్జీలను మనల్ని చెల్లించాలని వారు మనకు అనుమతినిస్తారు. ఈ టర్న్‌కీ ప్రాసెస్‌లో వారు శాంక్షన్ ఇస్తున్నారు. ఒకవేళ 3 నెలల్లో విద్యుత్ కనెక్షను తీసుకోకపోతే అప్పటి నుంచి మనకు బాధలు మొదలవుతాయి. ఈ 3 నెలల తర్వాత Unconnected minimum demand charges అని ఛార్జ్ చేయడం జరుగుతుంది. మనం కనెక్షన్ తీసుకోకుండానే 80 శాతం డిమాండ్ ఛార్జీలు మనం చెల్లించవలసిన పరిస్థితి వస్తోంది. 100 కె.వి.ఎ. కోసం మనం దరఖాస్తు చేసుకుని తీసుకుంటే, 80 కె.వి.ఎ.కు మనకు డిమాండు ఛార్జీలు వస్తాయి. ఏదైనా పరిశ్రమను పెట్టాలంటే అంత సింపుల్ విషయం కాదు. కొంత సమయం కూడా పట్టవచ్చు. కాబట్టి ఈ 3 నెలల తర్వాత కూడా Unconnected minimum demand charges (UCM charges) దయచేసి waive చేయవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాక, మనం విద్యుత్ కనెక్షన్ తీసుకున్న తర్వాత, ఉదాహరణకు మనం 100 కె.వి.ఎ. కనెక్షన్ తీసుకుంటే, ప్రొడక్షన్ బాగోక, ఆర్థికపరమైన ఇబ్బందులు వచ్చి, climatic conditions బట్టి మనం విద్యుత్‌ను వాడకపోతే, వాడకపోయిన దానికి కూడా 80 శాతం వరకూ వారు మనకు ఛార్జీలు వేస్తున్నారు. మాగ్జిమం డిమాండు ఛార్జీలు 80 శాతం, అంటే మనం 50 కె.వి.ఎ. వాడినా సరే 80 కె.వి.ఎ.కు ఎం.డి. ఛార్జీలు వేస్తున్నారు. ఈ ఎం.డి. ఛార్జీలను కనీసం 50 శాతం వరకూ తగ్గించవలసిందిగా నేను తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.00

శ్రీ పెందుర్తి వెంకటేశ్ (రాజానగరం): అధ్యక్షా, మన ముఖ్యమంత్రి గారు ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్‌ను నెలకు 50యూనిట్లనుంచి 75యూనిట్లకు పెంచడం గొప్ప విషయం. ఎస్సీ, ఎస్టీలు తాము ఎస్సీ, ఎస్టీలమని నమోదుచేసుకున్నవారికి మాత్రమే ఉచిత విద్యుత్ పరిధిలోకి వస్తారని డిపార్టుమెంట్ అధికారులు చెబుతున్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా ఇచ్చిన కనెక్షన్లను ప్రభుత్వం గుర్తించి వారికి నెలకు 75యూనిట్లవరకు ఉచిత విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్ల కొరత ఉందని డిపార్టుమెంటు అధికారులు చెబుతున్నారు. దానికి కూడా ప్రజాప్రతినిధుల నుంచి లేఖలు తీసుకురావలసిన అవసరం వస్తుంది కాబట్టి దానిమీద కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పీలా గోవింద సత్యనారాయణ (అనకాపల్లి): అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు చరిత్రాత్మకంగా 24X7 కరెంటు ఇస్తున్నందుకు, అదే విధంగా రైతులకు రోజుకు 7 గంటలు వ్యవసాయానికి విద్యుత్ అందిస్తున్నందుకు నేను కూడా ఒక రైతుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రస్తుతం మిగులు విద్యుత్ ఉన్నందున మెట్టప్రాంతంలోని రైతులకు రోజుకు 9 గంటలు విద్యుత్ ఇస్తే రైతాంగం అంతా చాలా సంతోషంగా ఉంటారు. రైతులకు అవసరమైన విత్తనాలు అందించడం, రైతుల రుణమాఫీతో బాటు రోజుకు 7 గంటలు వ్యవసాయ విద్యుత్ ఇస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నారు. కాబట్టి మెట్ట ప్రాంతాలకు 9 గంటల వ్యవసాయ విద్యుత్ అందిస్తే వ్యవసాయరంగంలో హార్టీకల్చర్‌కు ఎక్కువ ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుంది. శీతాకాలం, వర్షాకాలంలో మెట్ట ప్రాంతాలలోని రైతులకు రోజులకు రోజుకు 9 గంటలు వ్యవసాయ విద్యుత్ అందిస్తే ముఖ్యమంత్రిగారు ఆశిస్తున్నట్లుగా ఆంధ్రప్రదేశ్ హార్టీకల్చర్ హబ్‌గా ఎదగాలని ఆశిస్తున్నారు. ఎందుకంటే శీతాకాలం, వర్షాకాలంలో రాష్ట్రంలో కూరగాయలు బాగా సాగుచేస్తారు. అనంతపురంతోబాటు ఉత్తరాంధ్ర జిల్లాలలో హార్టీకల్చర్‌మీద ఎక్కువ శ్రద్ధ చూపడంతో కూరగాయల సాగు బాగా ఎక్కువగా ఉంది. కాబట్టి మన రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలలో వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ అందిస్తే దేశంలో కూరగాయల సాగులో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం వస్తుంది కాబట్టి 9 గంటల విద్యుత్ అందించాలని మీద్వారా మంత్రిగారిని కోరతుఉన్నాను.

శ్రీ కిమిడి కళావెంకటరావు (ఎచ్చెర్ల): అధ్యక్షా, విద్యుత్‌కు సంబంధించి రాబోయే సంవత్సరానికి విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయా, తగ్గుతాయా అనేది అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రభుత్వం వద్దనున్న మూడు, నాలుగు రకాల విద్యుదుత్పత్తి ఖర్చులు, అందుబాటులో ఉన్న విద్యుత్, దానిని కొనుగోలు చేసేందుకు, ఉత్పత్తి చేసేందుకు అయ్యే ఖర్చులు చూసుకుంటే యూనిట్ రూ.5.54పై. పడుతుంది. దానిని వినియోగదారులకు పంపిణీ చేయడం జరుగుతుంది. సభ్యులు శ్రీ వెంకటేశ్‌గారు

చెప్పినట్లు ఎస్సీ, ఎస్టీలకు 75 యూనిట్లవరకు, రైతులకు వ్యవసాయం కోసం విద్యుత్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. విద్యుదుత్పత్తి సంస్థలు ఉత్పత్తి చేసే కరెంటుతోబాటు ప్రైవేట్ థర్మల్ పవర్ స్టేషన్ల నుంచి కొనుగోలు చేసే విద్యుత్, సోలార్ విద్యుత్, పవన విద్యుత్‌తోబాటు పాత అగ్రిమెంట్లు అంటే 10 నుంచి 25 సంవత్సరాల క్రితం చేసుకున్న వాటి ప్రకారం కూడా లెక్కించాల్సి ఉంటుంది. అందువలన అన్నింటినుంచి వస్తున్న విద్యుదుత్పత్తి ఖర్చులను అగ్రిగేట్ చేస్తే మనకు యూనిట్ రూ.5.54పై పడుతుంది. దానిని పంపిణీ చేసినపుడు పంపిణీ నష్టాలు కూడా కలుపుకొని వాటిని కూడా దృష్టిలో పెట్టుకొని నిర్ణయించడం జరుగుతుంది. దానితోబాటు ఎపిఈఆర్‌సీకి విద్యుత్ పంపిణీ సంస్థలు లెక్కలు సమర్పిస్తే రెండు మూడు నెలలు వారు ప్రజలతో మమేకమై వారి అభిప్రాయం కూడా తెలుసుకొని ఎపిఈఆర్‌సీ నిర్ణయం తీసుకుంటుంది. ఆ తరువాత విద్యుత్ ఛార్జీలు పెంచడమా, తగ్గించడమో నిర్ణయం తీసుకుంటుంది. విద్యుత్ ఛార్జీలు ఇక ముందు పెరగవు అని ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. కాబట్టి ఛార్జీలు పెరగమని ఈ సభద్వారా ప్రజలకు హామీ ఇస్తున్నాను. సభ్యులు విష్ణుకుమార్‌రాజుగారు పరిశ్రమలకు డిమాండ్ ఛార్జీల గురించి చెప్పారు. పరిశ్రమలకు విధిస్తున్న ఛార్జీలలో దేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చాలా తక్కువగా ఉంది. డిమాండ్ ఛార్జీలున్నాయని వారు చెప్పారు కాబట్టి వాటిని కూడా పరిశీలించడం జరుగుతుంది. సభ్యులు గోవింద సత్యనారాయణగారు మెట్టప్రాంతంలో బాగా కూరగాయల సాగవుతుందని చెప్పారు. గోవింద సత్యనారాయణలాంటి పెద్ద మనిషి కొంచెం ఎక్కువ ధర చెల్లిస్తే పేద రైతులకు ఉచితంగా ఎక్కువగా ఇవ్వవచ్చునని సరదాగా అంటున్నాను. వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ ఇవ్వాలంటే వాటికోసం అదనంగా కొన్ని లైన్లు వేయాల్సిఉంటుంది కాబట్టి వాటి గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది. సభ్యులు గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో వ్యవసాయ కనెక్షన్లు ఎక్కువగా అవసరం ఉందని చెబుతున్నారు కాబట్టి వాటిని కూడా ఆలోచించడం జరుగుతుంది. ఎస్సీ, ఎస్టీలు తాము ఆ తరగతికి చెందినవారమని తమకు రాయితీ అందించాలని వారు కోరకపోతే మిగతావారు కూడా క్లెయిం చేసే అవకాశం ఉంది కాబట్టి వారు మేం ఆయా తరగతులకు చెందినవారమని తమ ఆధార్ కార్డుతో దరఖాస్తు చేసుకుంటే వారికి తప్పకుండా ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.3497 (85) is postponed at the request of the Member.

Now Question No.3281.

### సోమశిల ఉత్తర కాలువ పనుల పురోగతి

ప్రశ్న నెం.3281 (86)

శ్రీ పోతుల రామారావు, ఎం.ఎల్.ఎ.,

గౌరవనీయులైన జలవనరుల నిర్వహణ శాఖ మం[తిగారు దయచేసి ఈ [కింది సమాచారం తెలియజేస్తారా;

అ) [పకాశం జిల్లాలోని రాళ్లపాడు [పాజెక్టుకు నీళ్లను సమకూరుస్తున్న సోమశిల నార్త్ కెనాల్ నిర్మాణం మరియు [పాజెక్టు ఎడమ కాలువ విస్తరణ పనుల పురోగతి వివరాలేమిటి;

ఆ) సదరు పనులను [పారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం ఎంత, పనులను పూర్తి చేయడానికి ఇంకా అవసరమయ్యే నిధుల మొత్తం ఎంత;

ఇ) ఈ పనులను ఎప్పటిలోగా పూర్తి చేసి, రైతులకు సాగునీటిని ఎప్పటిలోగా సమకూర్చడమవుతుంది.?

**గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మం[తి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు):**

అ) జి.కె.ఎన్ కాలువ వాస్తవ కాలువ పొడవు 73.920 కి.మీ. గా ఉంది. తదనుసారంగా నెల్లూరు (58,500 ఎకరాలు) & [పకాశం (40,000 ఎకరాలు) జిల్లాలలోని 98,500 ఎకరాల ఆయకట్టును ఏర్పాటుచేయడం కోసం రాళ్లపాడు రిజర్వాయరు నీటిని అందించేందుకు కాలువ విస్తరణను 104,500 కి.మీ.(మన్నేరు వాగు) వరకు [పతిపాదించడమయింది. అందుమూలంగా రూ. 258.60 కోట్ల (ప్యాకేజి–11 & 32 : రూ.239.10 కోట్లు + పికప్ ఫైర్ నిర్మాణం మరియు ఆర్.ఎ.ఎఫ్.ఎఫ్.సి పనులు : రూ.19.50 కోట్లు) మొత్తం పైకంతో 380 సి/ఎస్ నుండి 772 సి/ఎస్ వరకు కాలువ [పవాహ సామర్థ్యాన్ని పెంచడానికి ప్యాకేజి –11 మరియు ప్యాకేజి– 96 [కింద అంటే 0.00 కి.మీ. నుండ 73.92 కి.మీ. వరకు మరియు ప్యాకేజి –32 [కింద 73.920 కి.మీ. నుండి 99.925 కి.మీ. మరియు రాళ్లపాడు రిజర్వాయరుకు నీటిని అందించేందుకు మన్నేరు వాగువరకు పికప్ వెయిర్ నిర్మాణం మరియు మన్నేరు వాగు వరకు రాళ్లపాడు వరద [పవాహ కాలవను నిర్మించడం వంటి వాటిని ఇపిసి విధానంలో జికెఎస్ కాలువపై ఆధునీకరణ పనులను చేపట్టడమయింది. పనులు పురోగతిలో ఉన్నాయి. వివరాలను అనుబంధం – I లో జత చేయడమయింది.

ఆ) ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తాల వివరాలను అనుబంధం –II లో పేర్కొనడమయింది.

ఇ) 31–12–2018 నాటికి అంటే, ఆమోదం పొందడానికి [పభుత్వం వద్ద ఉన్నట్టి ప్యాకేజి నెం.32ను పూర్తి చేయడానికి తుది ఇటటి తేదీ నాటికి పనులను పూర్తి చేయడమవుతుంది. ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, కొండాపురం మండలంలోని చింతలదేవి [గామంలో రాళ్లపాడు వరద [పవాహ కాలువ [తవ్వకం [కింద భూవివాదాలను పరిష్కరించిన తరువాత రైతులకు సాగునీటిని సరఫరా చేయడమవుతుది. ఈ వివాదం

సంప్రదింపుల ప్రక్రియలో ఉన్నది. ఎల్.ఎ అంశాన్ని పరిష్కరించిన తరువాత కాలువ ౮౦౦మీ. అంతరాన్ని త్రవ్వి నీటిని సరఫరా చేయడమవుతుంది.

**అనుబంధం- I**

**1. ప్యాకేజి పనులు :**

| వరుస సంఖ్య | ప్యాకేజి సంఖ్యలు | ఒప్పంద విలువ (కోట్లలో) | ఒప్పందం సంఖ్య | ఈ తేదీ వరకు చేసిన పని విలువ (కోట్లలో) | చేయవలసిన పని మిగులు విలువ (కోట్లలో) | చేసిన పని శాతం | పూర్తి / తుది ఇఓటి సంభావ్య తేదీ |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ప్యాకేజి నెం. -11 | 34.23 | 1 ఎస్.ఇ/ 2009-10 | 30.18 | 4.05 | 88.17% | 31.10.2017 (ప్రభుత్వం ఇచ్చిన తుది ఇఓటి) |
| 2 | ప్యాకేజి నెం..96 | 104.72 | 14ఎస్.ఇ/04-05 3ఎస్.ఇ/ 07-08 | 79.00 | 25.72 | 75.55% | 30.11.2017 (మంజూరు చేసిన తుది ఇఓటి అయితే, ఏజెన్సీ పని ముగింపుకు ప్రతిపాదించి, ప్రభుత్వానికి కూడా సమర్పించింది.) |
| 3 | ప్యాకేజి నెం.32 | 100.15 | 2ఎస్.ఇ/ 2007-08 & జి.ఓ.ఎం.ఎస్.నెం. 22 & 63 ప్రకారం | 54.80 | 45.35 | 54.72% | 31.12.2018 (అంతేగాక, తుది ఇఓటిని ప్రభుత్వం ఇంకా ఇవ్వవలసివుంది.) |
| మొత్తం | | 239.10 | | 163.98 | 75.12 | 68.58% | |

**2. ప్యాకేజీయేతర పని :**

| వరుస సంఖ్య | పని పేరు | ఒప్పందం నెం. & విలువ (కోట్లలో) | చేసిన పని దశ & విలువ (%) | రిమార్కులు |
|---|---|---|---|---|
| 1 | రాళ్ళపాడు రిజర్వాయరు ఆయకట్టుకు సాగునీటి సౌకర్యాలను పెంపొందించడానికి ఉప్పుటేరు నది మరియు రాళ్ళపాడు వరద ప్రవాహ కాలువ పికప్ వెయిర్ నిర్మాణం. | 13ఎస్.ఇ/2015-16, తేదీ:21.01.2016 రూ.19.50 కోట్లు | 17.50 కోట్లు (90%) | పని పురోగతిలో ఉంది. |

**అనుబంధం- II**

| వరుస సంఖ్య | ప్యాకేజి/ ప్యాకేజియేతర పని పేరు | ఒప్పందం మొత్తం (కోట్లలో) | ఖర్చు చేసిన మొత్తం (కోట్లలో) | | అవసరమైన నిధులు (కోట్లలో) |
|---|---|---|---|---|---|
| | | | పనులు | పెరుగుదల | |
| 1 | ప్యాకేజి నెం.11 | 34.23 | 29.86 | 6.66 | 4.37 |
| 2 | ప్యాకేజి నెం. 96 | 104.72 | 78.55 | 7.51 | 26.17 |
| 3 | ప్యాకేజి నెం.32 | 100.15 | 54.80 | 6.59 | 45.35 |
| 4 | పికప్ వెయిర్ & ఆర్.ఎఫ్.ఎఫ్.సి నిర్మాణం | 19.50 | 17.50 | - | 2.00 |
| | మొత్తం | 258.60 | 180.71 | 20.76 | 77.89 |

**10.10 AM**

శ్రీ పోతుల రామారావు (కందుకూరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. మంత్రిగారు సి ప్రశ్నకు సమాధానం చెబుతూ 800 మీటర్ల పని మాత్రమే బ్యాలెన్స్ ఉందని చెప్పారు. ఈ 800 మీటర్ల వలన సుమారు 16,000 ఎకరాల పంట చెడిపోయే పరిస్థితి అక్కడ ఉన్నది. ఈ 800 మీటర్ల పని పూర్తి చేయడానికి రెండు రోజుల సమయం సరిపోతుంది. ఇది కేవలం ఎర్త్ వర్క్ మాత్రమే. 100 కిలోమీటర్ల కాలువలో మిగిలింది 800 మీటర్ల పని మాత్రమే. అందుకు రెండు రోజుల సమయం సరిపోతుంది. దయచేసి మంత్రి గారిని స్పెసిఫిక్‌గా అడిగేది ఏమిటంటే రైతులతో మాట్లాడి వీలైనంత తొందరలో హాఫ్ టిఎంసీ వాటర్ ఇస్తే.... అక్కడ ప్రాజెక్టులో 20 1/2 అడుగులకు గాను 13 అడుగులు నీళ్లు మాత్రమే

ఉన్నాయి. ఈ 7 అడుగులు నీళ్లు ఇస్తే 16,000 ఎకరాల పంట చేతికి వస్తుంది. కాబట్టి ఈ రెండు రోజుల పని పూర్తి చేసి ఈ సీజనులోనే రైతులకు 16,000 ఎకరాలకు నీళ్లొచ్చే చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అది ఎప్పటిలోపల చేపడతారో చెప్పాలని మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈ 32 ప్యాకేజీ గురించి మంత్రి గారు సమాధానం చెబుతూ 73.920 కిలోమీటర్లకు వచ్చే సరికి హెడ్ వర్క్స్‌లో 770 క్యూసెక్కుల డెలివరీ ఉంటే, ఇక్కడకి వచ్చేసరికి 400 క్యూసెక్కులు, మా దగ్గరకి వచ్చే సరికి 150 క్యూసెక్కులకే ప్రవాహం తగ్గిపోతుంది. 2006లో ఈ పని మొదలైంది. దాంట్లో మాకు 1.5 టిఎంసీల నీటిని సోమశిల నుంచి రాళ్లపాడుకు ఇచ్చినట్లుగా జి.ఒ..లో ఉంది. ఈ 1.5 టిఎంసీల నీళ్లు మాకు రావాలంటే అక్కడ 150 క్యూసెక్కుల ప్రవాహం సరిపోదు. 400 క్యూసెక్కులు వస్తేనే మాకు 1.5 టిఎంసీ నీరు వస్తుంది. కాబట్టి ఆ క్యారీయింగ్ కెపాసిటీని పెంచడానికి చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ దానికి అంచనాలు కూడా తయారైనట్లుగా తెలుస్తోంది, ఎప్పటిలోపల అవి శాంక్షన్ చేసి, క్యారీయింగ్ కెపాసిటీని పెంచడానికి చర్యలు తీసుకుంటారు? ఈ కాలువ వచ్చే దారిలో రాజవోలు ట్యాంకు అక్కడ ఉంది. అది అవుట్‌ఫ్లో దగ్గర కేవలం 90 క్యూసెక్కుల కెపాసిటీని పెట్టారు. 400 క్యూసెక్కులని వాళ్లే అంచనాల్లో పెట్టి ఆ ట్యాంకు దగ్గర 90 క్యూసెక్కులు అని పెట్టారు కాబట్టి దానిని కూడా బైపాస్ చేసి వచ్చే విధంగా ఎస్టిమేట్ చేసినట్లుగా తెలుస్తున్నది. ఈ రెండు చర్యలు ఎప్పటిలోపల శాంక్షన్ చేసి, ఎప్పుడు పని మొదలు పెడతారో చెప్పాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, కందుకూరు నియోజక వర్గం మీకు కూడా తెలుసు, గౌరవ శాసనసభ్యులు పోతుల రామారావు గారు, మాజీ శాసనసభ్యులు శ్రీ దివి శివరాం గారు దశాబ్దాల కాలం అక్కడ ప్రజా పోరాటాలు చేసుకున్నారు. ఎన్నికల్లో గెలుపులు, ఓటములున్నాయి. ఇవేళ ఈ రాళ్లపాడు ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి, ఈ కాలువ ప్రవాహ సామర్థ్యం పెంచాలనే ఉద్దేశంతో రాజకీయాలన్నీ పక్కనబెట్టి రామారావు గారు, దివి శివరాం గారు ఇద్దరూ కలిసి రైతాంగాన్ని కలుపుకుని చాలా పెద్ద యెత్తున పక్కన నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి నియోజక వర్గంలోని రైతాంగాన్ని అక్కడ శాసనసభ్యులు రామారావు గారు అందరూ కలిసి ఏదైతే కొద్దిపాటి ల్యాండ్ ఎక్విజిషన్ చేయాల్సిన భూమి ఉందో అవన్నీ రెండు జిల్లాల కలెక్టర్లకు బాధ్యత పెట్టాం. గౌరవ సభ్యులు కూడా దీనిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వివరాలు తీసుకు వస్తున్నారు. ఇది చాలా అత్యంత వెనుకబడ్డ ప్రాంతం, వర్షాలు చాలా తక్కువగా పడటం లాంటి కారణాల వలన ప్రకాశం జిల్లాలోని చిట్ట చివరి ప్రాంతం కందుకూరుకు సంబంధించి ఇది అత్యవసరమైన పని. అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఈ కాలువ ప్రవాహం ఏదైతే డిజైన్‌లో ఉందో దానికి అనుగుణంగా చేయడంలో గానీ, extension of time ఇచ్చి మిగతా పనులు చేయించడంలో గానీ, ఈ ల్యాండ్ క్లియరెన్సులో కూడా స్వయంగా నేను బాధ్యత తీసుకుని రెండు జిల్లాల కలెక్టర్లతోమాట్లాడి  స్వయంగా వచ్చే నెలలో ఫీల్డుకి వెళ్లి ఎట్టి పరిస్థితుల్లోనూ రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ పనులు పూర్తి చేస్తామని మీద్వారా రైతాంగానికి అందరికీ తెలియచేస్తున్నాను.

MR.SPEAKER: Question No.3248 (87) is postponed at the request of the Member. Question No.3378 Minister for Irrigation.

## సుద్ధ వాగుకు రక్షణ గోడ

**ప్రశ్న నెం.3378 (88)**

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) కర్నూలు పట్టణంలోని సుద్ధవాగు కారణంగా నేలకోత వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడమయిందా ;

ఆ) సుద్ధవాగు పొడవునా రక్షణ గోడను నిర్మించాలని ప్రతిపాదించారన్న విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

## జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు)ః

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) "కర్నూలు పట్టణంలో 0.000 కి.మీ నుండి 1.900 కి.మీ.ల వరకు సుద్ధవాగుకు వరద పరిరక్షణ పనులకు" సంబంధించిన ప్రతిపాదన ప్రభుత్వ క్రియాశీల పరిశీలనలో ఉంది.

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి (కర్నూలు)ః అధ్యక్షా, ఇది పరిశీలనలో ఉండి దాదాపుగా ఒకటిన్నర సంవత్సరమైంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆఫీసు నుండి తేది.26.05.2016 న ఒక ఆర్డర్ ఇచ్చారు. "Please find enclosed a representation, dt.15.05.2016 received from Sri S.V.Mohan Reddy, MLA Kurnool District, Hon'ble Chief Minister has directed that this be sanctioned" అని గత సంవత్సరం మే నెలలో ఇచ్చారు. అప్పటి నుండీ ఇప్పటికి రెండు వర్షాకాలాలు

వచ్చాయి. మా టౌన్‌లో ఇది దాదాపుగా మూడు కిలోమీటర్లుంది. చిన్న వర్షం వచ్చినా సరే ఇళ్లల్లోకి నడుము లోతు నీళ్లొస్తున్నాయి. వాళ్లకు పోయిన సంవత్సరం మే నెలలోనే ముఖ్యమంత్రి గారు శాంక్షన్ చేశారని చెప్పాం. తరువాత రెండు సార్లు వర్షాల వలన ఇళ్లు మునిగిపోయాయి. దాదాపుగా 9 వార్డుల్లో ఈ సమస్య ఉంది. 12,000 ఇళ్లల్లో నడుము లోతు నీళ్లొస్తున్నాయి. కాబట్టి ఇది చాలా సీరియస్ అంశం. ఇప్పటికి ఒకటిన్నర సంవత్సరం నుంచి ఫైలు ముందుకూ, వెనక్కూ తిరుగుతోంది. కాబట్టి ఇప్పటికైనా మంత్రి గారు దీనిమీద దృష్టి పెట్టి తొందరగా దీనిని పూర్తి చేయవలసిన అవసరముంది. ఇందాకే హంద్రీనీవాకు దాదాపుగా రూ.1000 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి గారు చెప్పారు. మాకు దీని డిపిఆర్‌లో రూ.23 కోట్లు అంచనా వేశారు. మాకు రూ.23 కోట్లు ఇవ్వడానికి మంత్రి గారికి ఇంకా మనస్సు రాలేదు. తమరి ద్వారా నేను మంత్రి గారిని అడిగేదేమంటే దాదాపుగా 50,000 మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. చిన్న వర్షం వచ్చినా వాళ్లు తట్టా, బుట్టా సర్దుకుని ఇల్లు వదిలిపెట్టి పోయే పరిస్థితి ఉంది కాబట్టి నిర్దుష్టమైన సమయాన్ని నిర్ధారించి ఎప్పటిలోపల టెండర్ పిలుస్తారో సభ ద్వారా హామీ ఇవ్వాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు మోహన్ రెడ్డి గారు చెప్పింది తప్పకుండా నేను ఏకీభవిస్తున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా దీనిమీద వెంటనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి చేయమని ఆదేశాలు కూడా ఇచ్చారు. తప్పకుండా ఏదైతే 0 నుంచి 1.9 కిలోమీటర్లను దాదాపుగా రూ.39.80 కోట్లతో 2016-17 ఎస్ఎస్ఆర్‌తో వచ్చింది. వెంటనే అవన్నీ క్లియరెన్స్ ఇచ్చి 18, జూన్ లోపు అంటే రేపు వర్షాకాలం వచ్చేలోపే ఆ పనులు పూర్తి చేస్తాం. ఎందుకంటే అక్కడ 9 వార్డుల్లో 15,000 మందికి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. గౌరవ సభ్యులు కూడా దీనిని ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నారు. తప్పకుండా 18, జూన్ లోపు ఈ కార్యక్రమాలు పూర్తి చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No.3449 (89)& 3237 (90) are postponed at the request of the Members.

Now Short Notice Question No.189, Minister for Irrigation.

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.189**

డా.డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎం.ఎల్.ఎ.,

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ప్రకాశం జిల్లా, కొండేపి శాసనసభ నియోజకవర్గంలోని పాలైన్ నదిపై మధ్య తరహా రిజర్వాయరు నిర్మాణ పనులను నిలిపివేసిన విషయాన్ని ప్రభుత్వం గమనించిందా ;

ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి ;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు) ః**

అ) అవునండీ.
2017, జూన్ నుండి ఏజెన్సీ పనులను నిలిపివేసింది.

ఆ) కాంక్రీటు పనులలో ఏజెన్సీ, 2016-17 ఎస్ఎస్ రేట్ల కోసం అభ్యర్థిస్తున్నది. ఇది ఆమోదయోగ్యం కాదు.

ఇ) పూర్తి చేయకుండా, అసలు ఏజెన్సీ పనిని ఆపి వేసినందున, ఏపిడిఎస్ఎస్‌లోని 60(సి) ఖండం ప్రకారం అసలు ఏజెన్సీ పని పరిధి నుండి తొలగించిన కొంత భాగాన్ని మరొక సంస్థ (మెస్సర్స్ సాయి బాలాజి కన్‌స్ట్రక్షన్స్) కు అప్పగించడమయింది. ఆ పని పురోగతిలో ఉన్నది.

డా.డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి (కొండేపి)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఈ ప్రాజెక్టు చేపట్టినప్పటి నుంచి చాలా నిర్లక్ష్యానికి గురైంది. ఈ ప్రాజెక్టుకి 2007, మే 26వ తేదీన ఫౌండేషన్ వేశారు. ఇప్పటికి సుమారుగా 10 సంవత్సరాల 6 నెలలవుతోంది. ఈ ప్రాజెక్టు నత్తనడకన జరుగుతోంది. ఈ ప్రాజెక్టు మొదలు పెట్టినప్పటి నుంచి చాలా వివాదాల్లో ఉంది. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జల సంరక్షణ చేయాలి, నీటి వనరులను పెంచాలి, రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నారు. మన నీటిపారుదల శాఖ మంత్రి ఉమామహేశ్వర రావు గారు కూడా చాలా కష్టపడుతున్నారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు. ఈ ప్రాజెక్టు చేపట్టినప్పుడు రూ.54 కోట్లతో బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. కానీ ఇప్పటి వరకూ ఖర్చు పెట్టింది కేవలం రూ.8 కోట్లు మాత్రమే. అది కూడా ల్యాండ్ ఎక్విజిషన్‌కు కేటాయించారు. ఎర్త్ వర్క్‌కు రూ.5 కోట్లు కేటాయించారు. ముంపు గ్రామాలు 3 ఉంటే, ఆ మూడింటికి పునరావాస కాలనీలకు ఒక్క రూపాయి కూడా బడ్జెట్‌లో కేటాయించలేదు. వాళ్లు ఈ ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు నెలల తరబడి ఎన్నో ఉద్యమాలు చేపట్టినా గానీ అది అరణ్యరోదనగా

మిగిలిపోయింది. ఈ [ప్రాజెక్టు కూడా ఎవరికి ఇచ్చారంటే [ప్రభాకర్ రెడ్డి, కోరమాండల్ [ప్రెస్ట్[కెట్ అనే కంపెనీ, హైదరాబాద్‌కు ఇచ్చారు.

**10.20 *AM***

అతను ఆ కంపెనీ వాళ్లు ఇప్పటివరకు ఏడుగురు సబ్–కాం[ట్రాక్టర్లను మార్చారు. ఒక జేసీబీని రెండు టిప్పర్లను పెట్టి పనులు జరుగుతున్నాయని [ప్రొ[గెస్‌లో చూపిస్తున్నారు. కానీ వాస్తవంగా అక్కడ పురోగతి లేదు. ఏదైతే లాభాలు ఉన్నాయో మట్టికట్టకు సంబంధించిన పనులను 75 శాతం పూర్తి చేశారు. అక్కడ మన్నేరు, పాలేరు, నేరేళ్ల వాగు పవి[త సంగమం ఉంది. పురాతమైన సంగమేశ్వర స్వామి ఆలయం కూడా ఉంది. అది పుణ్యక్షే[తం. ఈ [పాంత [పజల మనోభావాలు తీ[వంగా దెబ్బతిన్నాయి. ఆ దేవాలయ [పాంగణంలో ఈ నిర్మాణాలను చేపడుతూ, ఆ [పాంత రైతులకు 9,500 ఎకరాల ఆయకట్టుకు నీళ్లు ఇస్తూ 15 [గామాలకు సంబంధించిన 30 వేల మంది [పజలకు మంచి నీళ్లను ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ [ప్రాజెక్టును ఏర్పాటు చేయడం జరిగింది. కందుకూరు శాసన సభ్యులు శ్రీ పోతుల రామారావు గారు [పస్తుతం సభలో ఉన్నారు. వారు కొండేపి నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈ [ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇప్పటికి ఏడుగురు సబ్–కాం[ట్రాక్టర్లు మారారు. మన మం[తిగారు మొన్న జూన్‌లో పనులను ఆపేశారు. ఎందుకు ఆపేశారంటే, కాం[ట్రాక్టర్‌ని బ్లాక్ లిస్ట్‌లో పెట్టమని ఒత్తిడి చేసినందువల్ల, ఈ అండ్ సి గారు స్టేట్ లెవల్ కమిటీలో ఉన్నప్పుడు ఆ కమిటీ రీటెండర్ పిలవమని చెప్పింది. కానీ మా జిల్లాలో ఉన్న ఇంజనీరింగ్ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. వాళ్లు ఏకాడికి 60–సి ఉపయోగించి ఈ పనులను వాళ్లకు అనుకూలమైన కాం[ట్రాక్టర్లకు అప్పగించాలనే ఉద్దేశంతో ఒత్తిడి చేస్తున్నారు. ఎస్ఎల్ఎస్ఇ కమిటీ రీ–టెండర్‌ను పిలవమని చెప్పి రెండు నెలలు అయినా కూడా వాళ్లు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇక్కడ మరొక విషయమేమంటే, కాలువ పనులు మా[తమే [పస్తుతం జరుగుతున్నాయి. అది బాలాజీ కన్[స్ట్రక్షన్ వారికి ఇచ్చారు. వారు కాలువకు రెండు వైపులా సర్వే మా[తమే చేశారు. అక్కడ ఎటువంటి వర్కు కూడా జరగడం లేదు. నేను గౌరవ మం[తి గారిని ఒక్కటే కోరుతున్నాను. ఒక పవి[త ఆశయంతో మన ముఖ్యమం[తి గారు చెబుతున్న 'పారిపోయే నీళ్లను ఒడిసిపట్టుకోవాలి' అనే ఉద్దేశంతో మనం చేస్తున్న చర్యల్లో భాగంగా బడ్జెట్ కేటాయింపులు జరిగినాయి, వర్కు జరుగుతున్నది. ఇటువంటి [ప్రాజెక్టును మన హయాంలో పూర్తి చేయాలని గౌరవ మం[తి గారిని నేను కోరుతున్నాను. గౌరవ ముఖ్యమం[తి గారు కొండేపి నియోజకవర్గానికి రెండు సార్లు రావడం జరిగింది. అప్పుడు, ఈ [ప్రాజెక్ట్‌ని మన [పభుత్వ హయాంలోనే పూర్తి చేస్తామని రైతులకు హామీని ఇవ్వడం కూడా జరిగింది. ఇక్కడ

కారణాలను చూస్తే 2009 నుంచి ఇప్పటి వరకు ఒక చిన్న కారణంతో ప్రాజెక్ట్ పనుల పురోగతి ఆగిపోయింది. స్పిల్ వే దగ్గర వర్క్స్ కోసం కంట్రోల్ బ్లాస్టింగ్ చేయాలా? ఓపెన్ బ్లాస్టింగ్ చేయాలా? అనే దాని కోసం పని ఆగిందని వాళ్ల ఇంజనీర్లు చెబుతున్నారు. కంట్రోల్ బ్లాస్టింగ్‌కి 25 క్యూబిక్ మీటర్ల పర్మిషన్ ఇచ్చారు. మిగిలిన దానికి పర్మిషన్ ఇవ్వలేదంటే ఈ మధ్య కాలంలో ఆర్‌డిఓగారు కూడా విజిట్ చేసి, కంట్రోల్ బ్లాస్టింగ్‌కి రెకమండ్ చేశారు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఇది మూడు మండలాల ప్రజలకు సంబంధించిన సమస్య. మూడు మండలాల సాగు నీరు త్రాగు నీరు నిమిత్తం మా ప్రాంతంలో ఉన్న ప్రాజెక్టు. మీకు కూడా తెలుసు అధ్యక్షా, కొండేపి ప్రాంతం పూర్తిగా సర్ఫేస్ వాటర్‌తోటి ఉన్నది. ఈరోజు ఎన్ని ప్రాజెక్టులను తీసుకున్నా, వెలిగొండ ప్రాజెక్టు వచ్చినా కూడా మా ప్రాంతానికి నీళ్లు రావు. మా ప్రాంత ప్రజలు, నదుల అనుసంధానం వల్ల గానీ, మాకు దగ్గరగా ఉన్న వంశి, పాలేరు నదులకు నీళ్లు వస్తే లబ్ధి పొందాలని ఎంతో ఎదురు చూస్తున్నారు. దయచేసి మంత్రిగారు దీని మీద ప్రత్యేక చొరవ తీసుకొని, ప్రతి సోమవారం ముఖ్యమంత్రి గారు ఏదైతే పోలవరం ప్రాజెక్టు మీద సమీక్ష చేస్తున్నారో ఆ ప్రాజెక్టులో చేసే రివ్యూ వర్క్స్‌లో దీనిని కూడా చేర్చి త్వరితగతిన ఈ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిందిగా తమరి ద్వారా అపర భగీరథుడిలాగా కష్టపడుతున్న మన ముఖ్యమంత్రి గారిని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ బాల వీరాంజనేయస్వామి గారు ఏదైతే సభ దృష్టికి తీసుకొచ్చారో అది చాలా ప్రాధాన్యత గల ప్రాజెక్టు. ఎందుకంటే దగ్గర దగ్గర పాయింట్ ఫైవ్ టిఎంసిల నీటిని మనం నిలబెట్టుకున్నట్లయితే, నాలుగు మండలాల్లో 9500 ఎకరాలు, 15 మండలాల్లో 30 వేల మందికి త్రాగు నీరు వస్తుంది. దాదాపు రూ.50 కోట్ల అంచనా వ్యయంతో ఉన్న ఈ ప్రాజెక్టులో, ఇప్పటికే రూ.13.43 కోట్లను ఖర్చు చేయడం కూడా జరిగింది. అలాగే 120 ఎకరాలను ల్యాండ్ అక్విజిషన్‌కి తీసుకోవాల్సి ఉంది. దానికి దాదాపు రూ.8.5 కోట్లు ఖర్చవుతుంది. కావాల్సిన 2500 భూమిలో కూడా దాదాపు 2299 ఎకరాలకు ప్రతిపాదనలను పంపించారు. ఈ పాక్షిక ముంపు మండలాలైన బాలిరెడ్డిపాలెం మరియు అయ్యప్పరాజు పాలెం ఉన్నాయి. తప్పకుండా ఈ ప్రాజెక్టుని అత్యంత ప్రాధాన్యతనిచ్చి పూర్తి చేస్తాం. గౌరవ శాసనసభ్యులు కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి మా దృష్టికి ఎప్పటికప్పుడు ఈ ప్రాజెక్టు మీద అక్కడి రైతాంగం అధికారులందరూ శ్రద్ధ పెట్టి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయమని కోరుతున్నారు. తప్పకుండా, జూన్ 2018 లోపే ఎట్టి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తాం. శాసనసభ్యులు అడుగుతున్నారు కాబట్టి వచ్చే నెలలో నేను స్వయంగా మా అధికార యంత్రాంగాన్నంతా ఆ ప్రాజెక్టు దగ్గరకు తీసుకువెళ్లి, అక్కడ ఉన్న సమస్యలన్నీ

పరిష్కరించి ప్రాజెక్టును రేపు జూన్ 2018 నాటికి నీరు నిలబెడతామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు రైతాంగానికి తెలియజేస్తున్నాను.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.209 (90-బి) శ్రీ అత్తర్ చాంద్ బాషా, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురం జిల్లా కదిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఎన్‌పి కుంట మండలంలో సోలార్ పార్కును ఏర్పాటు చేయడంలో వారి భూములకు నష్టపరిహారం చెల్లింపుకు సంబంధించి రైతులలో అసంతృప్తి ఉన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా?

ఆ) అయితే, చెల్లించినట్టి పరిహార వివరాలేమిటి?

ఇ) 1000 మెగావాట్ల ఔట్‌లేలో 250 మెగావాట్లను మాత్రమే సాధించినట్లు ప్రభుత్వం గుర్తించిందా?

ఈ)సోలార్ పార్కును పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి (శ్రీ కిమిడి కళా వెంకటరావు)**

అ) లేదండీ.

ఆ) అనంతపురం జిల్లా కలెక్టరు వద్ద ఏపీ సోలార్ పవర్ కార్పోరేషన్ రూ.60.4 కోట్లను జమ చేశారు. ఆ మొత్తం నుండి అసైన్డ్ భూములను కలిగి ఉన్న రైతులకు నష్ట పరిహారం నిమిత్తం రూ.42.32 కోట్లను రెవెన్యూ శాఖ పంపిణీ చేసింది.

ఇ) అవునండీ.

ఈ)మిగిలిన 750 మెగావాట్లకు సంబంధించి తిరిగి బిడ్లను పిలవడానికి ప్రభుత్వం ఎన్‌టిపిసికి అనుమతిని ఇచ్చింది.

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి) : ధన్యవాదాలు అధ్యక్ష. రాష్ట్ర విభజనకు ముందు రైతులు ఉచిత విద్యుత్ కొరకు ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ పొలాల్లో పడుకొని పాము కాటుకు గురైన సందర్భాలను మనం చూశాము. రాష్ట్ర విభజన అనంతరం ముఖ్యమంత్రి గారు విండ్ సోలార్ పవర్‌ని తీసుకొచ్చి పెద్దయెత్తున దేశవిదేశాల్లో ఉండే కంపెనీలన్నీ ఆంధ్రప్రదేశ్‌కి రావడం జరిగింది. ఆ కంపెనీలకు అవసరమైన ప్రభుత్వ భూములను ఇస్తూ త్వరితగతిన అవసరమైన ఎన్‌ఓసిని కూడా అధికారులు ఇవ్వడం వలన ఈ ప్రాజెక్టులు పూర్తవుతున్నాయని తెలియజేస్తున్నాను. అన్నీ రాష్ట్రాలు అన్ని దేశాల

నుండి కూడా మన రాష్ట్రానికి రావడం ముఖ్యమంత్రి గారి మీద నమ్మకంతో వారు వచ్చారు. అందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నాను.

కదిరి నియోజక వర్గంలో ఎన్‌పి కుంట మండలంలో 1000 మెగావాట్ల సోలార్ పార్కును పెట్టాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అక్కడ భూములను తీసుకోవడం జరిగింది. అందులో మొత్తం భూములు 6,720 ఎకరాలను తీసుకుంటే, దాంట్లో ప్రభుత్వ భూములు 4427 ఎకరాలు ఉంది. మిగిలిన భూములు, 2,295 ఎకరాలు అసైన్డ్ పట్టా భూములు ఉన్నాయి. వారందరికీ కూడా దాదాపు 741 మందికి రూ.44 కోట్లను శాంక్షన్ చేయడం జరిగింది. కానీ ఆ 741 మందికి ఇచ్చినప్పుడు కూడా, ప్రభుత్వం తరఫున గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి మీరందరూ అసైన్డ్ పట్టా భూములను కలిగి ఉన్నారు, మీ భూములకు డబ్బులిస్తామని ప్రభుత్వం ఒక్కసారి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత, అందులో 637 మందికి మాత్రమే రూ.37 కోట్ల 50 లక్షలను ఇవ్వడం జరిగింది. మిగిలిన 104 మంది రైతులకు దాదాపు రూ.7 కోట్లను ఇవ్వకుండా పెండింగ్ పెట్టారు. దానికి కారణం ఏమి చెబుతున్నారంటే, ఆనాడు ఏదైతే 741 మందికి ఆరోజు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి పేపర్లను తీసుకున్న తర్వాత, ఆ రోజు రైతులందరి దగ్గర కూడా, ఆ భూములకు సంబంధించిన పాస్ బుక్కులు అయితేనేమి, ఒన్‌బి అయితేనేమి ఇవన్నీ తీసుకుంటూ వారి అకౌంటులో డబ్బు వేస్తామని ఆరోజు వారికి చెప్పి, కేవలం 637 మందికి మాత్రమే ఇచ్చారు. మిగిలిన 104 మందికి ఇవ్వకపోవడం వలన, ఆ 104 మంది ఎన్నోసార్లు కలెక్టర్ దగ్గరకు ఆర్‌డీఓ దగ్గరకు ఎమ్మార్వో దగ్గరకు తిరిగారు. మేము కూడా చెప్పాము. తర్వాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి మేము తీసుకువెళ్లిన తర్వాత తక్షణమే ఆ డబ్బును చెల్లించమని కలెక్టర్ గారిని ఆదేశించడం జరిగింది. కానీ ఇంతవరకు ఆ 104 మందికి డబ్బు చెల్లించలేదు. గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్లను ఇచ్చిన తర్వాత వాళ్ల దగ్గర పాస్ పుస్తకాలు, ఆ పొలాలకు సంబంధించిన ఒన్‌బి గానీ, ప్రభుత్వానికి శిస్తు కట్టిన రసీదులు అవన్నీ తీసుకుని మీ బ్యాంకు ఖాతాలో డబ్బులు వేస్తామని బ్యాంకు ఖాత నెంబర్లను తీసుకుని ఆ 104 మంది రైతులకు డబులు ఇవ్వలేదు. కాబట్టి ఆ రైతులందరూ చాలా ఆందోళన చెందుతున్నారు. కాబట్టి ప్రభుత్వానికి నేను ఒక్కటే విన్నవిస్తున్నాను. ఆ రోజు మనం వాళ్ల దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయి కాబట్టి వారికి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, పేపర్లో పేర్లను వేసి, ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పి తీసుకున్న తర్వాత, కేవలం ఒక్క దానికి మాత్రం కోర్టు కేసు ఉంది. మిగతా 103 మందికి కోర్టు కేసులు ఏమి లేవు. కానీ కొన్ని పాస్ పుస్తకాలు విషయంలో ఏమి చెబుతున్నారంటే, అసైన్‌మెంటు కమిటీలో పట్టాను ఇవ్వలేదు కాబట్టి ఇవ్వలేదని కొంత మంది చెప్పారు. అసైన్‌మెంటు కమిటీలో పట్టా ఇవ్వకపోతే

పాస్‌బుక్ ఎట్లా ఇస్తారు? రెవెన్యూ వాళ్లు తప్పు చేసి, ఈరోజు రైతులకు మేము డబ్బులు ఇవ్వలేమంటే ఎట్లా? ఈరోజు రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. కాబట్టి నేను గౌరవ మంత్రివర్యులకు ఒకటే తెలియజేస్తున్నాను. ఏదైతే 104 మందిలో ఒకళ్లకు మాత్రమే కోర్టు కేసు ఉంది. మిగిలిన 103 మంది దగ్గర ఏదైతే అసైన్డ్ భూములు పట్టా భూములను తీసుకున్నామో, ఆ 103 మందికి వెంటనే డబ్బులను చెల్లించాలని ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

10.30 AM

104 మందికి గానూ ఒక కోర్టు కేసు ఉంది. అది పోను మిగతా 103 మందికి కూడా ఎవరి దగ్గరైతే మనం అసైన్డ్ భూములు, పట్టా భూములను తీసుకున్నామో, ఆ 103 మందికి పరిహారం క్రింద డబ్బులు చెల్లించాలని ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను. అంతేకాదు, ఇంకా అక్కడ సాగు రైతులు చాలా మంది భూమిని సాగుచేసుకుంటున్నారు. ఎందుకంటే, ఆ భూములు పెడవలి ప్రాజెక్టు క్రింద మరియు వెలిగల్ ప్రాజెక్టు క్రింద ఉండే భూములు కాబట్టి రైతులందరు కూడా మొత్తం 2200 నుంచి 3000 ఎకరాల వరకు భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. కానీ, సోలార్ ప్రాజెక్టు అక్కడ వచ్చినట్లైతే అందరికి ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం తరపున చెప్పిన తరువాత దాదాపు 40, 50 సంవత్సరాలుగా సాగుచేసుకుంటున్న సాగు రైతులు తమ భూమిని ప్రభుత్వానికి అప్పగించారు. ప్రభుత్వం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తుందని చెప్పిన తరువాత ప్రభుత్వం ఫైనల్ లిస్ట్ తయారుచేసి 1156 మందికి ఒక్కొక్కరికి రూ.1.00 లక్ష చొప్పున మొత్తం రూ. 11.56 కోట్లు ఎన్.టి.పి.సి. ద్వారా రైతులకు చెల్లించడానికి నిర్వాసితుల బ్యాంక్ అంకౌంట్లను తీసుకుని వారి వారి ఖాతాల్లో సొమ్ము వేసిన తరువాత అందులో కొంత మంది రైతులు మిగతా జిల్లాలకు సంబంధించిన వాళ్ల పేర్లను 1156 మందితో కూడిన ఫైనల్ లిస్ట్‌లో చేర్చడం జరిగింది. స్థానికంగా భూములు కోల్పోయిన నిర్వాసితులకు రేషన్ కార్డు, ఆధార్ కార్డులుంటేనే పరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. వేరే వేరే మండలాలకు చెందిన వాళ్లు కూడా అప్పటికప్పుడు సంబంధిత మండలానికి వచ్చి పేర్లను ఎక్కించుకున్న పరిస్థితి ఉంది. అందు నిమిత్తం అక్కడ నిర్వాసితులు ఆందోళన చేయగా, పరిహారం క్రింద చెల్లించాల్సిన రూ.11.56 కోట్లు బ్యాంకు ఖాతాలోనే ఉన్నాయి. ఇంత వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. నేను ఈ సందర్భంగా ఒకటే గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. అక్కడ ఒక మంచి పరిశ్రమ వస్తుందనే ఉద్దేశంతో, ఉద్యోగావకాశాలు వస్తాయనే ఉద్దేశంతో 40, 50 సంవత్సరాలుగా అక్కడ సాగుచేసుకుంటున్న భూమిని గౌరవ ముఖ్యమంత్రి గారి మీద ఉన్న నమ్మకంతో రైతులు భూములను ప్రభుత్వానికి అప్పగించడం జరిగింది. ప్రభుత్వం చెప్పినట్టుగానే ఒక్కొక్కరికి రూ.1.00 లక్ష చొప్పున పరిహారం సత్వరమే చెల్లించాల్సిన అవసరముంది. ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఆ మండలంలో ఉన్నవాళ్లకు మాత్రమే పరిహారం అందిస్తామని ప్రభుత్వం

చెబితే బయటి మండలాల నుంచి, జిల్లాల నుంచి వచ్చిన వాళ్లంతా ప్రక్కకు పోయే అవకాశం ఉంటుంది. అదే కోవలో మరో వెయ్యి నుంచి రెండు వేల మంది సాగుదైతులున్నారు. లక్ష రూపాయల చొప్పున వాళ్లకు కూడా పరిహారం క్రింద ప్రభుత్వం సొమ్ము చెల్లిస్తే నిర్వాసితులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇదే అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా రెండు సార్లు తీసుకువెళ్లి విన్నవించడం జరిగింది. సాగుదైతుల్లో ఉండే ఇబ్బందులను, వాళ్లు పడుతోన్న బాధలను ముఖ్యమంత్రి గారికి చెప్పిన తరువాత సదరు అంశంపైన వారు జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి పరిహారం అందేట్టుగా చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించడం జరిగింది. ఆ ప్రకారంగా సాగుదైతులకు పరిహారం క్రింద లక్ష రూపాయలను సత్వరమే రేషన్ కార్డు, ఆధార్ కార్డులను పరిశీలించి ఆ ప్రకారంగా చెల్లించాలని, బయటి జిల్లాల నుంచి వచ్చి అప్పటికప్పుడు ఫైనల్ లిస్ట్‌లో చేరిన వాళ్లకు కాకుండా వాస్తవంగా భూములు కోల్పోయిన వాళ్లకు పరిహారం సత్వరమే అందేలా చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి, సంబంధిత శాఖ మంత్రి గారికి తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: పల్లె రఘునాథరెడ్డి గారూ............

శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, ఇది కదిరి ప్రాంతంలోని ఎన్.పి.కుంట, తూంకుంట ప్రాంతానికి సంబంధించిన వేలాది మంది రైతులకు సంబంధించిన అతి ప్రధానమైన సమస్య. ఈ ఎన్.పి.కుంట, తూంకుంట ప్రాంతంలో 1500 మెగావాట్ల విద్యుత్తు సామర్థ్యంతో ఒక మెగా సోలార్ ప్రాజెక్టును ఏర్పాటుచేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని, ఈ ప్రభుత్వాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ ఎన్.పి.కుంట ప్రాంతంలో 7,688 ఎకరాల భూ సేకరణ జరిగింది. అదే విధంగా తూంకుంట ప్రాంతంలో మొత్తం 3,400 ఎకరాల భూ సేకరణ జరిగింది. అందులో ఎన్.పి.కుంట మండలంలో చూస్తే పట్టా ల్యాండ్ క్రింద 318 ఎకరాలుంది.

MR SPEAKER: Raghunatha Reddy garu, all the details are mentioned by the Member. ఏదైనా additional గా ఉంటే, ఏదైనా ambiguous గా ఉంటే మీరు చెప్పండి.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: ఓ.కె. అధ్యక్షా, దీంట్లో సూటిగా మూడు క్వశ్చన్లను గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా అడుగుతున్నాను. 1) 1156 మంది రైతులకు రూ. 11.56 కోట్లు బ్యాంకులో ప్రభుత్వం డిపాజిట్ చేసి వాళ్లకు ఇంతవరకు పరిహారం క్రింద చెల్లించాల్సిన లక్ష రూపాయలను చెల్లించనటువంటి మాట వాస్తవమా? ఎంత లోపల పరిహారం చెల్లిస్తారు? 2) మిగిలిన పట్టా ఉండే 103 మంది రైతులకు చెల్లించాల్సి మొత్తం రూ. 7.50 కోట్లు ఎప్పటిలోగా చెల్లిస్తారు? తూంకుంట ప్రాంతంలోని ఏ మేరకు భూ సేకరణ జరిగింది. ఎంత మంది రైతులకు పరిహారం క్రింద సొమ్ము చెల్లించాల్సి ఉంది. ఇంతవరకు చెల్లించిన సొమ్ము ఎంత? ఇంకా ఎంత మంది రైతులకు సొమ్ము చెల్లించాల్సి ఉంది? అంతేకాకుండా ఆ ప్రాంత రైతులకు ఆ భూమే ఆధారం. కాబట్టి వాళ్లకు జీవనోపాధి కల్పించడానికి గానూ ఏమైనా ఉద్యోగావకాశాలు కల్పిస్తారా? రేషన్ కార్డుకు రూ. 50 వేల చొప్పున ఇవ్వాలని చెప్పి యాక్ట్‌లో ఏమైనా

రూపొందించారా? దాన్ని ఎప్పటిలోగా ఇస్తారో గౌరవ మంత్రి గారు చెప్పాల్సి ఉంది. తమరి ద్వారా గౌరవ మంత్రి గారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER: O.K. Minster for Engery.

శ్రీ కిమిడి కళా వెంకటరావు: అధ్యక్షా, ఎన్.పి.కుంట మరియు తూంకుంట ఈ రెండు గ్రామాలకు సంబంధించి ఆ యా మండలాల్లో రూ. 60,39,91,750.00 లు 3,321.95 ఎకరాలకు పరిహారం చెల్లించేందుకు గానూ ప్రభుత్వం బ్యాంకులో ఆ సొమ్మును డిపాజిట్ చేయడం జరిగింది. అందులో కొంత గవర్నమెంట్ ల్యాండ్ కూడా ఉంది. అది పోగా మిగిలిన భూమి అది. దీంట్లో మొదటి ఐటమ్ క్రింద 02.03.2015 వ తేదీన రూ. 48,83,91,750.00 లు assigned lands కోసమని మొదటి విడతగా గవర్నమెంట్ బ్యాంకులో డిపాజిట్ చేయడం జరిగింది. అంటే, సోలార్ పవర్ కార్పొరేషన్. రెండవది 16.09.2015 వ తేదీన రూ. 11.56 కోట్లు సివయ జెమెదార్స్ క్రింద మళ్లీ అక్కడ ఉన్నటువంటి ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్, కలెక్టర్, అనంతపురం వారు అడిగేటప్పుడు రూ. 11.56 కోట్లు బ్యాంకులో జమ చేయడం జరిగింది. రెండు కలిసి రూ. 60,39,91,750.00 లు 3,321.95 ఎకరాల కోసం జమ చేయడం జరిగింది. కాకపోతే సభ్యులు చాంద్‌బాషా గారు గానీ, పల్లె రఘునాథరెడ్డి గారు గానీ అడినటువంటి ప్రశ్నలకు సంబంధించి ఇంతవరకు ఈ ల్యాండ్ అక్విజిషన్ ఆఫీసర్స్ ఎవరైతే రెవెన్యూ డిపార్ట్‌మెంట్ అధికారులు ఉన్నారో వాళ్లు పే చేసినటువంటిది రూ. 42,31,90,000.00 లు పే చేశారు. మిగతా సొమ్ము కూడా పే చేయాల్సినటువంటి పరిస్థితి ఉంది. నేను అనేదేమిటంటే, un encroachable lands ఏవైతే చట్ట ప్రకారం encroach చేసినా కూడా payment కు అర్హత కానటువంటి ల్యాండ్స్ ఏవైతే ఉన్నాయో వాటి కి ఇవ్వకూడదనేటటువంటిది సెంట్రల్ మరియు స్టేట్ గవర్నమెంట్స్‌లో యాక్ట్స్‌లో ఉన్నాయి కాబట్టి వాటికి పరిహారం ఇవ్వాలా, లేదా అనేటటువంటి అంశంపైన అక్కడ చర్చ జరుగుతోంది. దాని గురించి జిల్లా కలెక్టర్‌తో పాటు అందరూ చూస్తున్నారు. దాంట్లో liberal గా encroach చేసినటువంటి రైతులకు పరిహారం క్రింద డబ్బు చెల్లించేందుకు ప్రయత్నం చేయండని ప్రభుత్వం తరపున కూడాఒక మాటగా మేం చెబుతామని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, Question Hour is over.

Papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

## PAPERS LAID ON THE TABLE

1) A copy in each of the Andhra Pradesh electricity Regulatory Commission Regulations Nos. 1 & 2 of 2016, as required under Section 181 of the Electricity Act, 2003.

2) A copy of the 1st Annual Report of Swachha Andhra Corporation Limited, for the year 2015-2016, as required under Section 7 (2) of the Companies Act, 2013.

3) A copy in each of the Memo No.151, Municipal Administration and Urban Development (UBS) Development, dated 15th June, 2016 and GO MS No.137, Municipal Administration and Urban Development (UBS) Development, dated 31st March, 2017, as required under Section 36 (4) of the Street Vendors (Protection of Livelihood and Regulation of Street Vending) Act, 2014.

MR.SPEAKER: Committee's report on welfare of Backward Classes to be laid on the table by the Member, Ashok Bendalam.

## REPORTS PRESENTED TO THE HOUSE

శ్రీ బగ్గు రమణమూర్తి (నరసన్నపేట): స్పీకర్ సార్, On behalf of the Chairman of the Committee on welfare of Backward Classes, I beg to present the reports of the Committee on welfare of Backward Classes (2015-16 and 2016-17).

MR.SPEAKER : The "Reports of the Committee on Welfare of Backward Classes for the years 2015-2016 and 2016-2017 have been presented to the House.

**Now, Calling Attention under Rule 74 to a matter of urgent public importance.**

**Statement to be made by the Minister for Irrigation.**

10.40 AM

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి చెరువును 1990లో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేయడం అయినది. కలువాయి చెరువు జోలికి పోకుండా దక్షిణ ఫీడర్ ఛానెల్ వ్యవస్థనుండి కలువాయి చెరువును విడదీసి 8.02 కి.మిల నుండి 11.4 కిమి.ల మధ్య south Feeder Channel ప్రత్యామ్నాయ అలైన్‌మెంట్ కోసం ఎన్‌టిఆర్ టిజిపి తిరుపతిలోని ఇంజనీర్‌కు సవివరమైన దర్యాప్తును చేపట్టేందుకు అనుమతి ఇవ్వడం జరిగింది. కలువాయి మండలంలోని కొంతమంది గ్రామస్తులు రిట్‌పిటీషన్ నం.15243, 2017న దాఖలు

చేశారు. గౌరవ హైకోర్టు 19-9-2017న తన ఆదేశంలో ఫిర్యాదు దారుల తరఫున గౌరవ న్యాయవాది సమర్పించిన పిటీషన్‌లో ఫిర్యాదు దారులకు హక్కు లేనప్పటికీ భూములు దీర్ఘ కాలంగా వారి ఆధీనంలో ఉన్న దృష్ట్యా వారి హక్కును గుర్తించాలని కోరారని అయితే ఎఫ్‌టిఎల్ ప్రాంతంలో ఉన్న భూములకు సంబంధించి అట్టి వాదన ప్రశంసదగినది కాదని అభిప్రాయపడింది. పై పరిస్థితుల దృష్ట్యా గౌరవ హైకోర్టు ప్రస్తుత రిట్ పిటీషన్‌ను విచారణకు తీసుకోడానికి ఎటువంటి ఆధారం లేదని ఆదేశించి ఈ పిటీషన్‌ను కోర్టు కొట్టి వేయడమయినది.19-09-2017తేది గల రిట్ పిటీషన్ నం.1524, 2017లో జారీ చేసిన ఉత్తర్వులపై ఫిర్యాదు దారులు డబ్ల్యు పి. నం.1665, 2017 ను దాఖలు చేశారు ఇది పరిష్కారం కోసం గౌరవ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సమక్షంలో ఉంది. పంటల కోసం నష్ట పరిహారం చెల్లించడానికి సంబంధించి ఆ భూములలో ఎటువంటి పంటలు వేయలేదు. పంటల నష్టానికి గాను చెల్లించాల్సిన నష్టపరిహారానికి ఎటువంటి నిబంధన లేదు. ఆభూమిలో రైతులు ఎటువంటి సాగు చేయలేదు. అందువలన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా కలువాయి చెరువును మార్పు చేసిన పర్యావసానంగా ఎఫ్‌ఆర్‌ఎల్ వరకు నీటిని నిల్వ చేస్తున్నందున నష్ట పరిహారాన్ని చెల్లించనవసరం లేదు.

మిస్టర్ స్పీకర్ : రామకృష్ణగారు. .

శ్రీ కురుగొండ్ల రామకృష్ణ (వెంకటగిరి): ధన్యవాదాలు అధ్యక్షా.. అవన్నీ కూడా అధికారులు ప్రక్కదోవ పట్టిస్తున్నారు. వీళ్లకు సంబంధం లేకపోతే 1901లోనే పట్టాలు ఇచ్చారు. అయితే వాటిపై లోన్స్ తీసుకున్నారు, ఎంజాయ్ చేస్తున్నారు. అయితే మీ భూములను నీట మునగకుండా చూస్తామనిచెప్పి అధికారులే చెప్పారు. దానికి మామూలుగా రైతులకు నష్టపరిహారం ఇస్తే రూ.1.70కోట్లు అవుతుంది, నీట మునగకుండా చేయాలంటే రూ4.00 కోట్లు అవుతుంది. అందుకని వదిలేసి ఆలస్యం చేసిన దానివలన అప్పుడున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాలు, వీళ్లందరూ కూడా కావాలని ఆ గ్రామాలు.. అవి అయిదు గ్రామాలు అవి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన గ్రామాలు అవి. తమరు పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా పనిచేసిన కాలంలో మీరు తుమ్మల నాగేశ్వరరావు గారు ఆ ఊరికి వెళ్లారు. ఆగ్రామంలో మీకు కూడా చెప్పారు. మీరు కూడా నోట్ చేసుకుని వచ్చారు. అయితే లేట్ అయినందున కోర్టుకు వెళ్లారు. కోర్టులో ఇటీవల వారు పంటకు నష్టపరిహారం అడిగారు దానికి రాదనిచెప్పి ఇచ్చింది కోర్టు అంటే కాని 305 మంది రైతులు 542 ఎకరాలు. అంతే కాని సంబంధం లేదు అనేది ఎక్కడా లేదు. అప్పటి కలెక్టర్, ఎస్‌ఈ గారు ఈ రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కూడా రిపోర్టు ఇచ్చారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి అధికారులే తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆ రైతులు 305 మందికి గాను 75 మంది చనిపోయారు. ఇంకా 200 మంది ఉన్నారు. వారు ఆ గ్రామంలో కాపురాలు ఉంటూ బయటకు వెళ్లి కూలి చేసుకుంటు జీవిస్తున్నారు. అందుకని మొన్ననే వాళ్లు ఈ నీళ్లను కూడా ఆ చెరువులకు పోనియ్యకుండా 100 చెరువులకు నీళ్లు ఇస్తున్నారు. అయితే

ప్రభుత్వ భూమి 900 ఎకరాలు రైతుల భూములు 500 ఎకరాలు ఈరోజు ఆ రిజర్వాయర్ 1400 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మరి నీరు లేదంటున్నారు. 900, 500 ఎలా వచ్చాయి అధ్యక్షా.. 1400 ఎకరాల్లో ఈరోజు నీరు అందిస్తున్నారు. ఇది అంతా పచ్చి అబద్ధం వాళ్లు ఇచ్చిన రిపోర్టు. రైతులకు తప్పకుండా న్యాయం చేయాలి వారంతా పేదవారు. మనం ఎంతో చేస్తున్నాం. ఈరోజు పట్టాలు లేనటువంటి అసైన్‌మెంట్‌కు కూడా డబ్బులు ఇస్తున్నాం. 1901లోనే వాళ్లకు పట్టాలున్నాయి. బ్యాంకుల నుండి అప్పులు తీసుకున్నారు. ఎంజాయ్ చేస్తున్నారు. ఇవన్నీ ఆధారాలున్నాయి ఎక్కడా చెప్పేది కాదు కాబట్టి మంత్రి గారు ఆ రైతులకు న్యాయం చెయ్యాలి. 200 మంది ఉన్నారు అధికారులు ఇచ్చిన సమాచారం అంతా అబద్ధమే. ఆరోజు ఇచ్చారు కాబట్టి దానిని బేస్ చేసుకుని 19-09-2017లో కొట్టేశారు అని చెప్పారు. అది పచ్చి అబద్ధం అది పంటకు, పొలాలకు కాదు. పట్టాలు అన్నీ ఉన్నాయి. అవన్నీ మీ ముందు ఉంచుతాం , ఆ రైతులకు కచ్చితంగా న్యాయం చెయ్యాల్సిందిగా కోరుతున్నాం.

మిస్టర్ స్పీకర్ ః శ్రీనివాసరెడ్డి గారు..

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా గత 27 సంవత్సరాల క్రితం ఆనాడు ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం సుమారుగా 300 మంది రైతులు తల రాతలను మార్చేస్తుందనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి గౌరవ మంత్రి గారికి ఈ సందర్భంగా మనవి జేసుకుంటున్నాను. ఈ రోజు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని రైతులకు సంబంధించి నటువంటి 542 ఎకరాలు భూమిని ఆనాడు స్వాధీనపరుచుకుని వాళ్లకు ఎటువంటి కాంపెన్‌జేషన్ ఇవ్వకుండా సుమారు 300 మంది రైతులకు గాను ఇప్పటికే 72మంది రైతులు చనిపోయినటువంటి పరిస్థిల్లో తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేసుకునేది ఏమనగా 1990వ సంవత్సరంలోనే వారు హైకోర్టును ఆశ్రయించారు. అప్పుడే రైతులకు కాంపెన్‌జేషన్ పే చెయ్యమని చెప్పినటువంటి పరిస్థితుల్లో ఇప్పుడు గౌరవ మంత్రి గారు వారిచ్చేటువంటి సమాధానంలో పంట పరిహారం కోసం వారు కోర్టులో వ్యాజ్యం వేసిన దానిని కోర్టునుండి తీర్పు వచ్చింది.. ఆ తీర్పు వచ్చింది కాబట్టి మేము ఎటువంటి పరిహారం ఇవ్వమని చెప్పడం సమంజసం కాదు. అధ్యక్షా.. తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే మానవతా ధృక్పథంతో ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. ఈనాడు ఎయిర్‌పోర్టులు గానీ, ముంపు ప్రాంతాలు కానీ, అనేక ప్రాంతాల్లో కనీసం పట్టాదార్లు కానటువంటి వారు. వాళ్ల 1901వ సంవత్సరం నాటికే పట్టాదారులు. బ్యాంకుల్లో అనేకసార్లు రుణాలు పొంది కూడా ఉన్నారు. తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమనగా మానవతా ధృక్పథంతో ఆలోచన చేయాలని కోరుతున్నాను. చనిపోయిన 72 మంది 300 కుటుంబాలు వీధిన పడి సంవత్సరం నుండి ఆందోళన చేస్తున్నారు. దీనిద్వారా ప్రభుత్వానికి కూడా అప్రతిష్టపాలు వచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి మంచి హృదయంతో గౌరవ మంత్రి గారు ఆలోచన చేసి రైతాంగాన్ని ఆదుకోమని తమద్వారా గౌరవ మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అధ్యక్షా గౌరవ సభ్యులు రామకృష్ణ గారు, శ్రీనివాసులు రెడ్డి గారు కూడా అక్కడ పేద రైతులు ఎవరైతే అక్కడ గతంలో పట్టాలు ఉండి లోన్స్ పొంది భూమి సాగుచేసుకుని త్యాగాలు చేసి ఇబ్బందులు పడి కష్టాలు బాధలన్నీ కూడా తెలియజేశారు. గౌరవ హైకోర్టు కూడా దానిపై తీర్పులు ఇచ్చింది. దానిపై రైతులు కూడా కోర్టుకు వెళ్లడం జరిగింది. కేసు కోర్టు పరిశీలనలో ఉంది. మొన్న నేను నెల్లూరు జిల్లాకు వెళ్లిన సందర్భంలోనూ గౌరవ సభ్యులు రామకృష్ణ గారు, శ్రీనివాసులు రెడ్డి గారు నన్ను కలిసి నా దృష్టికి తీసుకువచ్చారు. గౌరవ శాసనసభ్యులు రైతులతోటి కూడా మాట్లాడుతామన్నారు. ఈ కోర్టు కేసులను కూడా ఏవిధంగా ఒక అవగాహనకు రావాలనేది కూడా ప్రజా ప్రతినిధులు రైతులు అందరూ కూడా కూర్చొని మాట్లాడుతున్నారు. గత దశాబ్ద పాపాలు మమ్మల్ని వెంటాడుతున్నాయి. గతంలో సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం వలన... గతంలో మీరు కూడా పంచాయితీ రాజ్ శాఖా మంత్రిగా ఆ ప్రాంతానికి వెళ్లిన సందర్భంలో కూడా ఆ ప్రాంతం రైతాంగం వారి సమస్యలను తెలియజేశారు. గౌరవ సభ్యులు చెప్పిన రైతాంగం యొక్క కష్టాలు బాధలను మానవతా ధృక్పథంతో ఆలోచించి ఏ విధంగా ఎలా న్యాయం చేయాలో ప్రభుత్వం తప్పకుండా న్యాయం చేస్తుంది రైతులను తప్పకుండా కాపాడుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

**మిస్టర్ స్పీకర్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇంధన పరిస్థితి గురించి ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియమావళిలోని 344 నియమం కింద శ్రీ డా. కె.అప్పలనాయుడు మరియు మరో నలుగురు శాసనసభ్యులు ఇచ్చిన 60వ నోటీసుకు గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రి ( శ్రీ కె. వెంకటరావు ) గారు చేయు వివరణ**

**శ్రీ కిమిడి కళావెంకటరావుః అధ్యక్షా,**

ఆర్థిక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి విద్యుత్ రంగం ఒక కీలక మౌలికసదుపాయాల అంశం. వృద్ధి, పేదరికం తగ్గింపు కోసం ఒక సమర్థ, చురుకైన, ఆర్థికంగా ఆరోగ్యకరమైన విద్యుత్ రంగం అత్యవసరం. రాష్ట్ర శీఘ్ర వ్యవసాయ, పారిశ్రామిక, సమగ్ర ఆర్థికాభివృద్ధిలో నమ్మకమైన, నాణ్యమైన, భరించదగిన విద్యుత్ లభ్యత తోడ్పడుతుంది.

1998 సంవత్సరంలో దేశంలో విద్యుత్ రంగ సంస్కరణలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదట ప్రవేశపెట్టింది. సంస్కరణల ఫలితంగా ఎపిఎస్ఇబిని ఎపిజెన్‌కో, ఎపిట్రాన్స్‌కో మరియు ఏపి డిస్కంలుగా విభజించడమయింది. స్వతంత్ర ఎపిఇఆర్‌సిని ఏర్పాటుచేయడమయింది. 1998 నుండి 2004 వరకు అనేక చర్యలను చేపట్టడమయింది. అయితే, 2014 నాటికి విద్యుత్ లోటు విపరీతంగా పెరిగింది.

జూన్, 2014లో రాష్ట్ర అవతరణ సమయంలో రాష్ట్రం తీవ్ర ఇంధన లోటు (రోజుకు 22 ఎంయు)ను ఎదుర్కొంటున్నది. ప్రభుత్వం తీసుకున్న వివిధ చర్యల వల్ల ప్రస్తుతం విద్యుత్ లోటు లేదు. రాష్ట్రం విద్యుత్ లోటు రాష్ట్రం నుండి విద్యుత్ మిగులు రాష్ట్రంగా రూపొందింది. అన్ని 6,510 వ్యవసాయ ఫీడర్లకు 7 గంటలు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయడం జరుగుతున్నది. గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదార్లకు షెడ్యూల్డ్ విద్యుత్ కోతలు లేవు. 24X7 విద్యుత్ సరఫరాను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరింపచేయడం జరుగుతున్నది. నాణ్యమైన విద్యుత్ సరఫరా నిర్వహణకు అన్ని 12,480 ఫీడర్లను రియల్‌టైమ్ పర్యవేక్షణ చేయడం జరుగుతున్నది.

కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం అయిన అందరికి విద్యుత్ (24X7)ను అమలుచేయడానికి దేశంలో ఎంపికైన మొదటి మూడు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. గృహ, వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులందరికీ 24X7 నాణ్యమైన, నమ్మకమైన, భరించదగిన విద్యుత్‌ను సరఫరా చేయడం మరియు వ్యవసాయ వినియోగదారులకు 7 గంటల విద్యుత్ సరఫరాను దశలవారీగా 9 గంటలకు పెంచడం పై కార్యక్రమం ఉద్దేశం.

గత మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రంలో స్థాపిత సామర్థ్యం రెండింతలయింది. ఇది 8,307 మె.వా నుండి 16,612 మె.వా.కు పెరిగింది. ఆ కాలంలో ఎపిజెన్‌కో 1650 మె.వా.ను చేర్చింది. కృష్ణపట్నం సూపర్ క్రిటికల్ థర్మల్ స్టేషన్ (2X800 మె.వా.) మరియు నాగార్జున సాగర్ టైల్ పాండ్ హైడల్ స్టేషన్ (2X25 మె.వా.)ను ప్రారంభించడమయింది. సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్ల నుండి 636 మె.వా. సామర్థ్యాన్ని మరియు ప్రైవేటు రంగం నుండి 1050 మె.వా.ను సామర్థ్యాన్ని

ప్రారంభించడమయింది. జూన్, 2014 నుండి 3038 మె.వా. పవన విద్యుత్ సామర్థ్యాన్ని మరియు 2052 మె.వా. సౌర విద్యుత్ సామర్థ్యాన్ని చేర్చడమయింది.

విద్యుత్ వినియోగం 2013-14లో 43,810 మె.వా. నుండి 2016-17 లో 55,160 ఎంయుకు పెరిగింది. వార్షికంగా 8.7 శాతం పెరుగుదల నమోదయింది. పీక్ డిమాండ్ 22 శాతం పెరుగుదలను నమోదుచేస్తూ 6549 మె.వా. నుండి 8000 మె.వా.కు పెరిగింది. ఆ కాలంలో విద్యుత్ తలసరి వినియోగం 957 యూనిట్ల నుండి 1101 యూనిట్లకు పెరిగింది. అన్ని గృహాలకు విద్యుత్ ఇచ్చిన దేశంలోని రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మూడోవది. 16.95 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడమయింది.

జూన్, 2014 నుండి ప్రసార, పంపిణీ అంశాలలో భారీగా రూ.9235 కోట్ల పెట్టుబడి పెట్టడమయింది. ఎపిట్రాన్స్‌కో ఇహెచ్‌టి సబ్‌స్టేషన్ల సంఖ్య 243 నుండి 291కు పెరిగింది. కాగా , 2014 నుండి ఏపి డిస్కాంల 33/11 కెవిలు 2453 నుండి 2811 కు పెరిగాయి.

విదేశీ సహాయ ప్రాజెక్టుల క్రింద కెఎఫ్‌డబ్ల్యు నుండి నిధులతో మొత్తం మంజూరైన రూ.777.76 కోట్ల వ్యయంతో పవన మరియు సౌర ప్రాజెక్టుల నుండి విద్యుత్ ఎవాక్యుయేషన్ కోసం గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను ఏపి ట్రాన్స్‌కో చేపట్టింది. అదే విధంగా, విశాఖపట్టణం చెన్నై పారిశ్రామిక కారిడార్ (విసిఐసి) క్రింద విద్యుత్ ఎవాక్యుయేషన్ కోసం ఇహెచ్‌టి సబ్‌స్టేషన్లు మరియు లైన్లను చేపట్టడానికి ఏపిట్రాన్స్‌కోకు రూ.637 కోట్లను ఎడిబి మంజూరు చేసింది. వివిధ ప్రసార, పంపిణీ ప్రాజెక్టులను చేపట్టడం కోసం అందరికీ విద్యుత్ కార్యక్రమం క్రింద ఏపిట్రాన్స్‌కో కు మరియు డిస్కాంలకు ప్రపంచబ్యాంకు రూ.3520 కోట్లను మంజూరు చేసింది. అదే విధంగా రూ.265 కోట్ల అంచనా వ్యయంతో జెఐసిఎ క్రింద 49,319 వ్యవసాయ సర్వీసులకు హెచ్‌విడిఎస్ సిస్టంను సమకూర్చే ప్రాజెక్టును డిస్కంలు పూర్తి చేశాయి.

గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వివిధ కార్యకలాపాలను చేపట్టడం కోసం వరుసగా కేంద్ర ప్రభుత్వం డిడియుజిజెవై క్రింద రూ. 922 కోట్లు, ఐపిడిఎస్ క్రింద రూ. 650 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. పై ప్రాజెక్టులన్నీ అమలులో ఉన్నాయి.

రాష్ట్రంలో గల అపారమైన హరిత ఇంధనాన్ని వాడుకలోకి తేవడానికి, కార్బన్ ప్రభావాన్ని తగ్గించడానికి పునర్ వినియోగ ఇంధనాన్ని ప్రత్యేకించి సౌర మరియు పవన ఇంధన వినియోగాన్ని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నది. పునర్ వినియోగ ఇంధన రంగంలో పెట్టుబడులను ఆకర్షించడానికి, ఇంధన భద్రతను సమకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2015లో నూతన పవన మరియు సౌర విధానాలను తీసుకొచ్చింది 2022 నాటికి రాష్ట్రంలో 10,000 మె.వా. సౌర ఇంధనాన్ని, 8,000 మె.వా. పవన ఇంధనాన్ని చేర్చాలని ప్రణాళిక రూపొందించడమయింది. పెంపుదల ఫలితంగా గత

మూడున్నర సంవత్సరాలలో రాష్ట్రం 2,052 మె.వా. సౌర మరియు 3038 మె.వా. పవన ఇంధనాన్ని చేర్చింది. 3,769 మె.వా. పవన, 2,120 మె.వా. సౌర ఇంధనంతో సహా రాష్ట్రంలోని సంచిత పునర్ వినియోగ ఇంధన సామర్థ్యం 6,459 మె.వాకు చేరింది. 3

కేంద్ర ప్రభుత్వ నూతన, పునర్ వినియోగ మంత్రిత్వ శాఖ సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు, అనంతపురము, కడపలలో 4,000 మె.వా. సామర్థ్యంతో 4 అల్ట్రామెగా సోలార్ పార్కులను చేపట్టింది. 1,250 మె.వా. సామర్థ్యాన్ని ఇప్పటికే ప్రారంభించడమయింది. ఒకే స్థలంలో 1,000 మె.వా సామర్థ్యంగల ప్రపంచ అతిపెద్ద సోలార్ పార్కును కర్నూలులో ప్రారంభించడమయింది. మిగిలిన సోలార్ పార్కులలో పనులు పురోగతిలో ఉన్నాయి.

ఎన్ఇసిఐ మరియు ప్రపంచ బ్యాంకు సహాయంతో ఇంధన స్టోరేజితో 160 మె.వా పవన సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టును రాష్ట్రం చేపడుతున్నది. మొత్తం ప్రపంచంలో ఇది అతిపెద్ద ఇంధన స్టోరేజి గల పవన సోలార్ హైబ్రిడ్ ప్రాజెక్టు గా ఉంటుంది. ఇది 2019 మధ్య కాలానికి పూర్తి అవుతుంది.

రాష్ట్రంలో నూతన వ్యవసాయ కనెక్షన్ల కోసం రాష్ట్రం సోలార్ పంప్ సెట్లను కూడా ప్రోత్సహిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం మరియు డిస్కంల నుండి 89 శాతం వాటా విరాళంతో ఇప్పటికే 17,759 సోలార్ పంప్ సెట్లను ప్రారంభించడమయింది. రైతులు పగటి సమయంలో విద్యుత్ సరఫరాను వాడుకోవడానికి ఇది వీలుకల్పిస్తుంది.

2014, జూన్ నుండి పునర్ వినియోగ ఇంధనంలో రాష్ట్రంలో సుమారు 30,000 కోట్లు పెట్టుబడి పెట్టడమయింది. రాష్ట్రం యొక్క ప్రోత్సాహకర విధానాల వల్ల మెస్సర్స్ సుజ్లాన్, మెస్సర్స్ గమేసా మరియు మెస్సర్స్ రేజిన్ వంటి అగ్రగామి తయారీదారులు రాష్ట్రంలో వారి తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకొన్నారు. దేశంలోని పునర్ వినియోగ ఇంధన ప్రోత్సాహంలో ప్రధాన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉంది. ప్రస్తుత సంవత్సరంలో పునర్ వినియోగ వనరుల ద్వారా రాష్ట్రం 19.75 శాతం విద్యుత్‌ను వినియోగించింది. ఇది 2013-14 లో 3 శాతంగా మాత్రమే ఉంది.

భారీగా సామర్థ్యం చేర్పు, సాంకేతిక మెరుగుదలలు మరియు సోలార్ ప్యానెళ్ల ధరలు బాగా పడిపోవడం వల్ల 2013-14లో ఉన్న రూ.6.50 యూనిట్ ధర సుమారు రూ.2.50 ల నుండి రూ.3.00 వరకు తగ్గింది.

రాష్ట్రం పట్టణ స్థానిక సంస్థలలో వ్యర్థాల నుండి ఇంధనాన్ని ఉత్పత్తి చేసే 10 ప్లాంట్లకు కూడా రాష్ట్రం ఆర్డర్లు ఇచ్చింది. వీటిని 2018-19 నాటికి ప్రారంభించడమవుతుంది.

ఇంధన సంరక్షణ మరియు సమర్థత చర్యలను రాష్ట్రం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నది. ప్రభుత్వం/మునిసిపాలిటీలు/డిస్కంలు/వినియోగదారులు/రైతుల నుండి ఎటువంటి ముందస్తు పెట్టుబడి లేకుండా ఎనర్జీ ఎఫిషియెంట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఇఇఎస్ఎల్- ప్రభుత్వ రంగ సంస్థ) సహకారంతో గృహ సంబంధ, మునిసిపలు వీధి దీపాలు మరియు వ్యవసాయ పంపుసెట్ల విషయంలో డిమాండ్ సైడ్ మేనేజ్‌మెంట్ (డిఎస్ఎం) ప్రోత్సాహక చర్యలను అమలుపరిచింది. ఈ పథకం క్రింద,

i) ఇన్‌కాండిసెంట్ బల్బుల స్థానంలో 2.17 కోట్ల ఎల్ఇడి బల్బులను గృహాలకు పంపిణీ చేయడమయింది.

ii) పట్టణ స్థానిక సంస్థలలో 6.18 లక్షల వీధి దీపాల స్థానంలో ఎనర్జీ ఎఫిసియెంట్ దీపాలను ఏర్పాటు చేయడమయింది.

iii) 2.61 లక్షల ఇంధన సమర్థత గల ఫ్యాన్‌లను 56,330 ఇంధన సమర్థత ట్యూబ్ లైట్లను గృహాలకు పంపిణీ చేయడమయింది.

iv) 2073 ఐఎస్ఐయేతర పంపుసెట్ల స్థానంలో ఇంధన సమర్థత గల ఐఎస్ఐ పంపు సెట్లను ఏర్పాటు చేయడమయింది. సంవత్సరంలో ఒక లక్ష సమర్థతలేని పంపు సెట్ల స్థానంలో ఇంధన సమర్థతగల ఐఎస్ఐ పంపుసెట్లను ఏర్పాటుచేయాలని ప్రతిపాదించడమయింది.

అదే విధంగా, రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలన్నింటిలో అన్ని వీధి దీపాల స్థానంలో ఇంధన సమర్థతగల వీధి దీపాలను ఏర్పాటు చేయాలనే కార్యక్రమం అమలులో ఉంది. వచ్చే సంవత్సరంలోపు పూర్తి చేయాలని కార్యక్రమం రూపొందించడమయింది.

ఇంధన సమర్థత కార్యకలాపాలలో ప్రపంచ బ్యాంకు రాష్ట్రానికి మొదటి స్థానాన్ని ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ, ఎనర్జీ ఎఫిషియెన్సీ సర్వీసుల సంస్థలు ఇచ్చే దాదాపు అన్ని అవార్డులను గెలుచుకుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2016, జూన్‌లో కేంద్ర ప్రభుత్వం యొక్క ఉదయ్ పథకంలో చేరింది. ఈ పథకం ప్రకారం 30-09-2015 నాటికి ఉన్న రూ.8892 కోట్ల విలువగల 75 శాతం ఆంధ్రప్రదేశ్ డిస్కంల నష్టాలను రాష్ట్ర ప్రభుత్వం భరించి, మిగిలిన 25 శాతం నష్టాలకు రాష్ట్ర ప్రభుత్వ హామీతో డిస్కం బాండ్‌లను జారీచేస్తున్నది. దీని ఫలితంగా మరియు ఇంధనరంగం ఉపయోగితాలు చేపట్టిన మెరుగైన పలు ఇతర వ్యయం తగ్గింపు, సమర్థత చర్యల వల్ల సంచిత నష్టాలు గణనీయంగా తగ్గాయి. ఏపిఇపిడిసిఎల్ రేటింగ్స్ 'బి+' నుండి 'ఎ'కు మెరుగయింది. పిఎఫ్‌సి ద్వారా 2016-17 కాలంలో ఎపిఎస్‌పిడిసిఎల్ 'బి' నుండి 'బి+' కి మెరుగయింది. ఉదయ్ పథకం అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉన్నది. ప్రస్తుత సంవత్సరం కాలంలో ఉచిత విద్యుత్తు సరఫరా నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.3700 కోట్ల సబ్సిడీని సమకూరుస్తున్నది.

ప్రసార మరియు పంపిణీ నష్టాలను 2013-14లో 13.91 శాతం నుండి 2017 అక్టోబరు నాటికి 9.77 శాతానికి తగ్గించడమయింది. దేశంలో ఆంధ్రప్రదేశ్‌లోనే అతి తక్కువ ప్రసార పంపిణీ నష్టాలు ఉన్నాయి. నిల్వ తోసహా పవన, సౌర హైబ్రిడ్ విద్యుత్‌తో స్థానిక స్మార్ట్ గ్రిడ్‌ను చేపట్టడం ద్వారా ప్రసార మరియు పంపిణీ నష్టాలను దాదాపు 4 శాతానికి తీసుకురావాలని ప్రణాళిక చేయడమయింది.

ఆంధ్రప్రదేశ్ ఫైబర్ నెట్ అనుసంధానతను వినియోగిస్తూ వినియోగదారులందరికి రాష్ట్రం స్మార్ట్ మీటర్లను సమకూరుస్తుంది. వినియోగదారుల కోసం త్వరలోనే టైమ్ ఆఫ్ డే (టిఒడి)ని కూడా ప్రవేశ పెట్టనున్నది.

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు విద్యుత్తు రంగ సంస్కరణల రెండో దశను ప్రారంభించింది. లభ్యత, నాణ్యత, విశ్వసనీయత మరియు జవాబుదారీతనంను గణనీయంగా మెరుగుపరుస్తూ వినియోగదారుని టారిఫ్‌ను తగ్గించడం రెండోదశ సంస్కరణల లక్ష్యంగా ఉన్నది. 'ఇంధన నిల్వతో స్మార్ట్ లోకల్ సోలార్ గ్రిడ్‌లను' జోడించడం ద్వారా విద్యుత్తు కొనుగోలు వ్యయాన్ని తగ్గించడం సంస్కరణల దృష్టికోణంగా ఉంటుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా భవిష్యత్తులో ప్రస్తుతం 9.77 శాతంగా ఉన్న ప్రసార, పంపిణీ, నష్టాలను దాదాపు 4 శాతానికి తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. నెల్లూరు, విజయనగరంలో 'ఇంధన నిల్వతో సౌర విద్యుత్' రెండు పైలట్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం ప్రభుత్వం ఇప్పటికే ఆర్డర్లను ఉంచింది.

రాష్ట్రం, విద్యుత్ వినియోగాన్ని పెంచే దృష్టితో మరియు కాలుష్యాన్ని తగ్గించడానికి కూడా నూతన విధానంగా రవాణాలో ఎలక్ట్రిక్ వాహనాలపై రాష్ట్రం పెద్ద ఎత్తున దృష్టి సారించి, ఎలక్ట్రిక్ వాహనాలను రూపొందిస్తున్నది. మొదటి దశలో 2017, డిసెంబరుకు ముందు ఇఇఎస్ఎల్ రాష్ట్రానికి 1500 ఎలక్ట్రిక్ వాహనాలను సమకూరుస్తుంది.

ఎటి&సి నష్టాల తగ్గింపు పునర్ వినియోగ ఇంధన సామర్థ్యం జోడింపు, ఇంధన సామర్థ్య చర్యలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నేడు దేశంలోనే అగ్రగ్రామిగా గుర్తించబడినది. రాష్ట్రంలోని వినియోగదారులందరికి నాణ్యమైన, విశ్వసనీయమైన భరించదగు విద్యుత్తు సరఫరాను అందించడం ద్వారా రెండో దశ విద్యుత్తు రంగ సంస్కరణల అమలులో దేశానికంతటికీ రాష్ట్రం ఆదర్శప్రాయంగా ఉంటుంది. ఇది ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలలో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి వేగవంతం కావడానికి దారితీసి రాష్ట్రం సమ్మిళితంగా అభివృద్ధి చెందుతుంది.

దేశంలో విద్యుత్తు రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శప్రాయమైనదిగా తీర్చిదిద్దడానికి ఈ ప్రతిష్ఠాత్మక సభలోని గౌరవ సభ్యులందరి సహకారం కోరుతున్నాను.

MR. SPEAKER : Appala Naidu garu…

డా. కె. అప్పల నాయుడు (గజపతినగరం) : అధ్యక్షా… ఈరోజు మన రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ మీద మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను.

(బెల్ )

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు బిల్స్ కూడా ఉన్నాయి కాబట్టి దయచేసి క్లుప్తంగా మాట్లాడితే ఎక్కువ మంది సభ్యులకు మాట్లాడే అవకాశం వస్తుంది. సమాధానం కూడా వస్తుంది.

10.50 AM

డా.కె. అప్పలనాయుడు: అలాగే సర్, రాష్ట్ర విభజన జరిగినప్పుడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతి రోజూ 22.5 మిలియన్ యూనిట్లు కొరత ఉన్న సంగతి మనందరికీ తెలిసిందే. అలాగే థర్మల్ విద్యుత్‌లో కూడా బొగ్గు నిల్వలు లేకుండా ఆ విద్యుత్ ఇండస్ట్రీలు కూడా నడపలేని పరిస్థితిలో గత ప్రభుత్వాలు ఉన్నాయి. అలాగే విద్యుత్ కొరత 17.6 శాతం ఉంటే, peak deficit లో కూడా 6.5 శాతం ఉండేది. నాణ్యత లేని విద్యుత్, వినియోగదార్లకు సక్రమంగా, సకాలంలో సరఫరా లేని పరిస్థితులు కూడా మనం చూశాము. 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో విద్యుత్ రంగానికి ఎటువంటి అభివృద్ధి పరిచే కార్యక్రమం లేకుండా అప్పట్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చీకటి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన సంఘటనలు కూడా మనందరికీ తెలిసిన సంగతే. ఒకప్పుడు ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ రీఫార్మ్స్ తీసుకుని వచ్చి విద్యుత్ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారే అన్నది కూడా మనందరికీ తెలిసిందే. గత పాలకులు, గత 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పరిశ్రమలకు వారానికి మూడు రోజులు పవర్ హాలిడే ఇచ్చినది కూడా మనం చూశాం. ఆరోజు పరిశ్రమల్లో ఉత్పత్తి తగ్గిపోవడమే కాకుండా కార్మికులు రోడ్లు మీద పడి వాళ్ల కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడిన సంఘటనలు కూడా మనం చూశాము. ముఖ్యంగా ఆ 10 సంవత్సరాల్లో కార్మికుల వలసలు కూడా మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లడం అందరం చూశాము.

ముఖ్యంగా పరిశ్రమలకు, ఆ రోజుల్లో పరిశ్రమలు 40 శాతమే విద్యుత్‌ను వినియోగించాలని APERC కూడా పరిశ్రమల మీద ప్రెజర్ పెట్టడం కూడా మనకు తెలుసు. అలాగే విద్యుత్ కోతలు ఒకప్పుడు చూసుకుంటే, కార్పోరేషన్స్‌లో 4 గంటలు, మున్సిపాలిటీల్లో 6 గంటలు, మండల కేంద్రాల్లో 8

గంటలు, గ్రామీణ ప్రాంతాల్లో 12 గంటలు కోత ఉండేది. విద్యార్థుల పరీక్షా సమయాల్లో అయితే ఎన్నో ఇబ్బందులు పడేవారు. ఎప్పుడో చాలా దశాబ్దాల క్రితం గ్రామీణ ప్రాంతంలో hurricane lantern పెట్టుకుని విద్యార్థులు, గ్రామీణవాసులు కరెంటు లేని సమయంలో ఉంటే, కాంగ్రెస్ పాలనలో మరలా ఈ hurricane lantern తీసుకొచ్చే దౌర్భాగ్య పరిస్థితిని ఆరోజు కాంగ్రెస్ పార్టీవాళ్లు తీసుకొచ్చారని మీకు తెలియజేసుకుంటున్నాను.

ఇలాంటి పరిస్థితుల్లో మరలా మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు "Power for all" States ను కేంద్రప్రభుత్వం ఎంపిక చేస్తే, ఆ "Power for all" States లో మన రాష్ట్రం ఉండేటట్లుగా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి మన రాష్ట్రంలో ప్రతీ ఒక్క కుటుంబానికి కూడా విద్యుత్ ఉండాలి, విద్యుత్ sufficient గా ఉండాలనేవిధంగా చర్యలు చేపట్టడం, ఆ చేపట్టిన చర్యలలో కేంద్ర ప్రభుత్వం కూడా మన రాష్ట్రాన్ని "Power for all" లో include చేయడం వల్ల రాష్ట్రంలో విద్యుత్తు కోతలు లేని రాష్ట్రంగా మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు తీసుకున్న చొరవ వల్ల జరిగిందని మీకు తెలియజేస్తున్నాను.

అలాగే థర్మల్ పవర్ ప్రాజెక్టులకైతే, మహానంది కోల్ గాని, వెస్టన్ కోల్ కంపెనీల నుంచి మనం కోల్ అత్యధికంగా తీసుకొని వచ్చి ఒకప్పుడు ఒకటి రెండు రోజులు కూడా థర్మల్ యూనిట్ నడపలేని పరిస్థితి ఉంటే, ఈరోజు 15 నుంచి 20 రోజులకు సరిపడా స్టాక్స్ మనం పెట్టుకుని థర్మల్ విద్యుత్‌ను కూడా మనం ప్రోత్సహించడం జరిగింది. అలాగే హిందూజ మరియు కృష్ణపట్నం ప్లాంట్లను త్వరితగతిన పూర్తిచేయడానికి మన ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టడం జరిగిందని మీకు తెలియజేసుకుంటున్నాను.

అలాగే థర్మల్ ప్రాజెక్టును మనం ఒక పద్ధతిలో తీసుకొస్తున్నట్లుగానే, రాష్ట్ర అవసరాలు తీరాలంటే wind powerను, solar energy ని కూడా అభివృద్ధి చేయాలని చెప్పి మన ప్రియతమ ముఖ్యమంత్రిగారి ఆలోచన వలన ఈరోజు మన రాష్ట్రంలో wind power గాని, solar power గాని చాలా అభివృద్ధి జరుగుతోంది. విండ్ పవర్ ఒకసారి చూసుకుంటే మనం 5 సంవత్సరాల్లో 4,000 మెగా యూనిట్లు మనం ప్రొడక్షన్‌కు ప్లానింగ్ చేసుకుని, భారతదేశంలోనే విండ్ పవర్‌కు అత్యధికంగా the best rate గా మనం తీసుకురావడానికి..

మిస్టర్ స్పీకర్‌: అప్పలనాయుడుగారూ, మినిష్టరుగారు చెప్పాల్సినవన్నీ మీరు చెబుతున్నారు. Now, you tell what do you want? Status of Energy in the State, production, generation అవన్నీ

మినిస్టరుగారు చెబుతారు. మీరు problems of the people, position of energy in the State గురించి చెబితే బాగుంటుంది.

డా.కె. అప్పలనాయుడుః అలాగే చెబుతాను సర్. అలాగే అనేకరమైన విండ్ పవర్ గాని, సోలార్ పవర్‌ను గాని మనం అభివృద్ధి చేసుకుంటూ వచ్చాము. ఇటీవలె కేంద్రప్రభుత్వం నుంచి కూడా మనం అనేకమైన అవార్డులను కూడా విద్యుత్‌శాఖలో తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ఇటీవలె "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంలో అన్ని గ్రామాలు అందరం కూడా తిరగటం జరిగింది. ఏ గ్రామంలోకి వెళ్లినా సరే, గ్రామస్థులందరూ ముఖ్యంగా చెప్పినది ఈ distribution line complaints. మన రాష్ట్రం ఏర్పడిన తర్వాత in production, the best State గా మనం తీసుకుని వచ్చి "Power for all" అని మనం అందరికీ కరెంటును ఒకవైపు ఇస్తూ ఉంటే distribution line లో మాత్రం చాలా ఇబ్బందులు ఉన్నాయి. ప్రతీ గ్రామానికి మేము వెళ్లినప్పుడు ప్రజల నుంచి తెలుసుకున్న సమస్యలు చాలా ఉన్నాయి. ఒకసారి చూసుకుంటే LT lines అయితే 440 వాట్స్ ఉండే లైన్స్ మనం street lights, across the street అయితే 5.8 మీటర్ల height ఉండాలి. అలాగే along the street అయితే 5.5మీటర్లు ఉండాలి. అలాగే 11 కెవిలో కూడా 6.1 గాని, 5.8 మీటర్ల హైట్‌లో మనం కండక్టర్‌ను నడపాల్సిన అవసరం ఉంటే, ఈరోజు గ్రామీణ ప్రాంతంలో గాని, మున్సిపాలిటీల్లో గాని మేము చూసిందేమంటే ఎక్కడా కూడా ఒక నిర్ణీతమైన ఎత్తులో కండక్టరును నడపలేదనే సంగతిని మేము ప్రతీ గ్రామంలో కూడా చూశామని మీకు తెలియజేసుకుంటున్నాను.

అలాగే కండక్టర్ తాలూక కాల పరిమితి, ఒక కండక్టర్ వేస్తే 10 నుంచి 15 సంవత్సరాలు కండక్టరు లైఫ్ ఉండాల్సిన కాల పరిమితి ఈరోజు చూస్తే, కొన్ని దశాబ్దాలుగా కండక్టరు మార్చుకుండా ఉండడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోనే కాదు, మండల హెడ్‌క్వార్టర్‌లో కూడా అనేకమంది అక్కడక్కడ ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా మా దృష్టికి వచ్చాయి. అందుకనే మీద్వారా మంత్రివర్యులను ఒకటే అడుగుతున్నాము. ఏదైతే మీరు distribution lines లో కండక్టరు గ్రౌండ్ నుంచి ఎంత వరకు హైటు ఉండాలనేది మీరు నార్మ్స్ పాటిస్తున్నారు? తర్వాత రెండు పోల్స్ మధ్యన span కూడా ఎంతవరకు మీరు మెయింటెన్ చేస్తున్నారని మీద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

అలాగే నిర్ణీతమైన సమయంలో కూడా ఆ కండక్టరును మార్చవలసిన అవసరం ఉంది. కండక్టరు మార్చకపోవడం వలన అవి short circuit అయి ఎన్నో ప్రమాదాలు మనకు జరుగుతూ ఉన్నాయి. ఇటీవలె మా నియోజకవర్గంలో ముగ్గురు చనిపోయారు. ఆ ముగ్గురు చనిపోవడానికి

కారణం... 18 సంవత్సరాల బాలిక ఇంటి మేడమీదకు వెళితే సర్వీసు వైరు తగిలి అక్కడికక్కడే చనిపోయింది. ఇంకా ఇద్దరు అయితే పొలాల్లో చనిపోయారు. దానికి కారణం అక్కడ short circuit. ఆ కండక్టరు తాలూక మధ్యలో ఉండే strings అవుట్ అయిపోవడం వలన అక్కడ ఏర్పడిన short circuit వలన వాళ్లు చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. అలాగే మన ఫిషర్‌మెన్ విలేజెస్‌లో కూడా ఇలాంటివి ఎన్నో ఇన్సిడెంట్లు జరుగుతూ ఉన్నాయి. అలాగే ఈ కండక్టర్లను మాత్రం నిర్ణీతమైన సమయంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని మీకు తెలియజేసుకుంటూ గ్రామీణ ప్రాంతంలోనే కాదు, మున్సిపాలిటీలోనే కాదు, కచ్చితంగా ఈ లైన్స్ వేసినప్పుడు హైట్ అయితే మాత్రం కచ్చితంగా మెయింటెన్ చేయాల్సిన అవసరం ఉంది. అలాగే transformers maintenance కూడా చూసుకుంటే రైతులకు ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చేదాంట్లో కూడా ఏవిధమైన నార్మ్స్ పాటిస్తున్నారనేది కూడా ఎక్కడా తెలియడం లేదు.

11.00 AM

ట్రాన్స్‌ఫార్మర్లను నిర్ణీత సమయంలో మార్చకపోతే అక్కడ కూడా యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయని మీకు తెలియజేసుకుంటూ, Conductors, height of the lines maintain చేయాల్సిన అవసరం ఉందని కోరుకుంటూ ఈ చక్కటి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : గణేశ్ గారూ..

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): ధన్యవాదాలు అధ్యక్షా, అసాధ్యాన్ని సుసాధ్యం చేయడంలో చంద్రబాబు నాయడు గారిని మించిన రాజకీయ నాయకుడు లేరని అందరికీ తెలిసిందే. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో పట్టుపట్టి 13 నెలలలో హైటెక్ సిటీని నిర్మించడంలో గానీ, కృష్ణా నీటిని హైదరాబాదుకు తరలించడంలో గానీ, ఇటు రాయలసీమకు, అటు కృష్ణా నదికి మధ్యలో గోదావరిని పట్టుపట్టి పట్టిసీమను నిర్మించడంలో గానీ, ముఖ్యమంత్రి గారు ప్రస్తుతం పోలవరం మీద.. అలానే విద్యుత్ రెండవ సంస్కరణలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని భారతదేశంలో ప్రథమ స్థానంలో నిల్పోబెట్టిన విద్యుత్ రంగంలో సుమారు 57 అవార్డులు భారతదేశం ప్రకటిస్తే అందులో 37 అవార్డులు మన రాష్ట్రానికి వస్తున్నాయి. దానిని నిరంతర ప్రక్రియా ఉంచేందుకు, ప్రపంచంలో ఒక నెంబర్ వన్ స్థానంలో తీసుకొవెళ్లేందుకు ముఖ్యమంత్రి గారు శ్రమిస్తున్నారని చెప్పేందుకు చాలా ఆనందిస్తున్నాను.

ఒక ఉదాహరణ చెప్పాలంటే విశాఖపట్టణానికే రావాలి. 2014లో హుదూద్ తుపాను వస్తే, దానివల్ల కొన్ని వేల ఎలక్ట్రిసిటీ పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్స్ నేలమట్టం అవ్వడం, సంక్షోభాలను ఒక అవకాశంగా తీసుకోవాలని ఎప్పుడూ చెప్పే నాయకుడు చంద్రబాబు నాయుడు గారు. ఆరోజు 90,000 sodium lamps ను వెంటనే ఎల్ఈడీ ల్యాంప్స్‌గా మార్చి, వారం రోజుల్లోనే కంప్లీట్ సిటీకి విద్యుత్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిదే అని చెప్పకతప్పదు. ఈరోజు GVMC కి 40 శాతం power saving వచ్చింది. ఒక నెలకు సుమారు రూ.4.23 కోట్ల ఆదాయం కూడా జరిగిందని చెప్పడానికి చాలా సంతోషిస్తున్నాను. రైతులకు సుమారు రూ.3,700 కోట్లు ఖర్చు చేసే పంపుసెట్లను ఇస్తామని గతంలో APSPDCL చెప్పారు. దానిపై ఎటువంటి చర్యలు చేపట్టారో మంత్రి గారిని కోరుతున్నాను. వీటి వల్ల సుమారు 30 శాతం విద్యుత్ ఆదా చేయవచ్చుని మనందరం తెలుసుకోవాల్సిన విషయం. ఇప్పటికి 2,000 పంపుసెట్లను తూర్పు గోదావరి జిల్లాలో రాజానగరంలో ఇచ్చారు. దాని ద్వారా ఎంత ఆదా అయ్యిందో మంత్రి గారు తెలియజేస్తే బాగుంటుంది.

అదేవిధంగా రాష్ట్రంలో ప్రతి ఇంటికి కూడా ఎల్ఈడీ బల్బులు, ట్యూబ్‌లైట్లు ఇస్తామని చెప్పారు. ఫ్యాన్లు కూడా అందించి పవర్ సేవింగ్‌పై సంస్కరణలు తీసుకొస్తామని చెప్పడం జరిగింది. దానిపై కూడా మంత్రి గారు ఈ సభకు తెలియజేయాలి.

అలాగే Zero Energy efficiency Directorate కూడా మనకు ఒక నివేదిక కూడా ఇవ్వడం జరిగింది. భారతదేశంలో ఎక్కువగా పవర్ సేవింగ్ రాష్ట్రం ఉందంటే అది ఆంధ్ర రాష్ట్రమని, ముఖ్యమంత్రి గారు మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చి, current production, current purchasing, current distribution కొన్ని సంస్కరణలు తీసుకొచ్చి మరింత మెరుగుపర్చాలని చెప్పడం జరిగింది. ఆవిధంగా సుమారు 13,000 గ్రామాలలో 40 లక్షల ఎల్ఈడీ బల్బులు అవసరం వస్తుంది. దానిపై మంత్రివర్యులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో అడుగుతున్నాను.

Smart grids ను తయారుచేయమని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ముఖ్యంగా Thermal Power Production కలుషితమైంది కాబట్టి దానిని రాష్ట్రంలో తగ్గించేవిధంగా Green Electricity ఎక్కువగా పెంపొందే దానికి చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది. దానిపై తీసుకొనే చర్యలేమిటో సభకు చెప్పాల్సి ఉంది.

అలాగే world best methodologies ని, ముఖ్యంగా మొన్న Switzerland వాళ్లు వచ్చి, అమరావతి ఒక గ్రీన్ సిటీగా తయారుచేయడం కోసం Indo-Swiss Technology ని ఉపయోగిస్తున్నట్లు ముఖ్యమంత్రి గారు చెప్పారు. వాటిపై చేపట్టిన చర్యలను తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

(బెల్)

ముఖ్యంగా మండలాల్లో battery storage specialty ఉండే సెంటర్స్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. దీనివల్ల పవర్‌ను ఆదా చేసుకోవడం, పవర్ సేవింగ్ చేసుకోవడం, పవర్‌ను నిల్వ ఉంచుకోవడం మనకు తెలుస్తోంది. శ్రీకాకుళంలోని కొవ్వాడలో అణు విద్యుత్ కేంద్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. అందులో మనకు ఎంత షేర్ వస్తుందో మంత్రి గారు తెలపాలని అడుగుతున్నాను.

విశాఖపట్నంలో హిందుజా 1,040 మెగావాట్ల ప్లాంటును నిర్మాణం చేశారు. ఆ మెగావాట్లను కూడా మనకు అందిస్తే power surplus గా వచ్చేవిధంగా ఉంది కాబట్టి, ఆ power surplus ని మనం ఏయే రాష్ట్రాలకు అమ్ముతున్నాం, అందులో మనకు ఎంత లాభం వస్తుంది, దానివల్ల మనకు విద్యుత్తు రేట్లు తగ్గించవచ్చునని ముఖ్యమంత్రి గారు మొన్ననే  చెప్పారు. ఈరోజు రూ.6,800 కోట్లు నష్టం ఉన్నాగానీ రేట్లు పెంచబోమని ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు చెప్పారు. ఇంకా ఏమైనా తగ్గిస్తారా, లేదా ఇప్పుడు ఉండే రేట్లే ఉంచుతారా అనేది మంత్రివర్యులు సభకు తెలియజేయాల్సిందిగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను. జైహింద్.

మిస్టర్ స్పీకర్ : బొండా ఉమా గారూ..

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్) : ధన్యవాదాలు అధ్యక్షా, విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థిక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి గానీ విద్యుత్ రంగం ఒక కీలకమైంది. ఈ రాష్ట్రం విడిపోయినపుడు 22.500 Million లోటు కరెంట్‌తో మన రాష్ట్రం మొదటి ప్రస్థానం ప్రారంభమైన విషయాన్ని ఎప్పుడూ మర్చిపోలేం. గత పది సంవత్సరాలలో ఈ రంగాన్ని పూర్తిగా భ్రష్టుపట్టించి, ఆరోజు అన్ని రకాలుగా పట్టణాల్లో 12 నుంచి 13 గంటలు కరెంటు కోతలు ఉండేవి. అదే పల్లెల్లో అయితే 20 గంటలు  కరెంటు కోతలతో అంధాంధ్రప్రదేశ్‌గా మార్చిన ప్రభుత్వాల నుంచి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న చర్యల వల్ల కరెంటు కోతలు లేకుండా 24 గంటలు, 24X7 కరెంటును అన్ని రకాలుగా, అన్ని రంగాలకు ఇస్తున్నారు. అటు వ్యవసాయ రంగానికి ఏడు గంటలు, అలాగే పరిశ్రమలకు 24X7, గృహ అవసరాలకు, కమర్షియల్‌కు, అన్ని రకాలుగా ఇస్తున్నారు.

విద్యుత్ ప్రాజెక్ట్స్, హైడల్ ప్లాంట్స్, థర్మల్ పవర్, విండ్ పవర్ అన్ని రకాలుగా అన్ని వ్యవస్థలను, అన్ని ప్రాజెక్టులను గాడిలో పెట్టిన పరిస్థితిని ఈ సందర్భంగా ఒకసారి గుర్తుచేస్తున్నాను.

సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే 1998లో ఈ పవర్ సెక్టార్‌లో సంస్కరణలు తీసుకొరాబట్టే, ఆరోజు దేశంలో మొట్టమొదటిసారిగా ఈ రిఫామ్స్ తీసుకొచ్చి Distribution Losses, construction of sub-stations, transformers అన్ని వ్యవస్థలను పక్కాగా గాడిలో పెట్టినందున ఆరోజు అన్ని రకాలుగా ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు కోతలు లేకుండా ఉన్నాయి.

ఈవాళ మరలా ఈ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అవే చర్యలు చేపట్టడం వల్ల వ్యవసాయ రంగానికి, అన్ని రంగాలకు కరెంటు ఇస్తున్నారు. గతంలో మీరు కూడా చాలాసార్లు రైతు ఇష్యూలపై యాత్రలు చేశారు అధ్యక్షా. అప్పుడు ఏడు గంటలు కరెంటు ఇస్తామని మూడు, నాలుగుసార్లుగా రోజుకు ఇవ్వడం వల్ల, కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు పొలాల్లో పడుకొని, కరెంటు అర్థరాత్రికో, రెండింటికో, మూడింటికో వచ్చే కరెంటు కోసం..

11.10 AM

ఆ మోటర్ల పక్కన పడుకొని పాము కాట్ల వల్ల వేలాదిమంది రైతులు చనిపోయే దశ నుంచి ఈవాళ విద్యుత్ రంగం ఇంట్లో కూర్చొని సెల్‌ఫోన్ ద్వారా మోటార్లు ఆన్‌చేసే స్థితికి తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిదని ఈ సందర్భంగా ఒప్పుకోవలసిన పరిస్థితి ఉంది. అట్లాగే ఆరోజు కరెంట్ చార్జీలు కూడా విపరీతమైన గృహావసరాలకు గాకుండా అన్ని రకాలుగా సర్‌చార్జీల పేరు మీద ప్రతీ మూడునెలలకి కరెంటు చార్జీలని విపరీతంగా పెంచడం వల్ల మహిళలు అల్లాడిపోయే వాళ్లు, సామాన్య గృహిణి గత నెల 400రూపాయలు, 500రూపాయలు వచ్చిందని ఈనెల కూడా పెట్టుకుంటే ఒకేసారి 1200రూపాయలు, 1500రూపాయలు, రెండువేల రూపాయలో వస్తే, కరెంటు బిల్లు పట్టుకుంటేనే షాక్ కొట్టే పరిస్థితి ఆనాటి ప్రభుత్వానిది. ఇవాళ ఈ మూడున్నర సంవత్సరాల్లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి తెలుగుదేశం ప్రభుత్వంలో ఇంతవరకు ప్రజలమీద గానీ, పరిశ్రమలమీద గానీ, కమర్షియల్ వాడకం మీద గానీ, ఒక్క రూపాయి కూడా కరెంటు చార్జీలు పెంచకపోవడం వలన చాలా సంతోషంగా ఉన్నారు. నాణ్యమైన కరెంటు ఇవ్వడమేగాకుండా డిస్ట్రిబ్యూషన్ లాసెస్ లేకుండా చూడడమేగాకుండా, ప్రజల మీద భారం పడకుండా నిన్న గౌరవ ముఖ్యమంత్రిగారు ఏదో ఒక సందర్భంలో భవిష్యత్తులో కరెంటు చార్జీలు కూడా పెంచబోమని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం అనేది ఈ రాష్ట్ర ప్రజలకి చాలా శుభవార్త. ఎందుకంటే, ఏ రాష్ట్ర ప్రగతి అయినా, ఏ దేశ ప్రగతి అయినా సరే

కీలకమైనటువంటి విద్యుత్ రంగంమీదే ఆధారపడిన సందర్భంలో ఇది చాలా ముఖ్యం. గత ప్రభుత్వాలను పదిసంవత్సరాలపాటు మనం చూశాం. చిన్నతరహా పరిశ్రమలు, మధ్యతరహా పరిశ్రమలు, పెద్ద తరహా పరిశ్రమలు కరెంటు కోతల వల్ల పరిశ్రమలు మూతలు పడితే, లక్షలాదిమంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయి రోడ్ల మీద పడి చిన్నాభిన్నం అయిన వ్యవస్థల్లో మనం గతంలో చూశాం. ఇవాళ ఉన్న పరిశ్రమలు కాకుండా ఇతర దేశాల నుంచి భారతదేశంకి అతిపెద్ద పరిశ్రమల్ని ఆంధ్రప్రదేశ్‌కి తీసుకురావడం చాలా సంతోషం. నేను ప్రజలను గానీ ప్రతిపక్షాలను గానీ అడుగుతున్నాను.

(బెల్)

ఎక్కడైనా సరే ఇవాళ ఒక్క నిమిషం ప్రభుత్వ హయంలో కరెంటు ఎక్కడైనా పోతుందా అనే ఆలోచించవలసి అవసరం ఉంది.

ఇవాళ రైతులకి ఏడు గంటలు కరెంటు ఇస్తున్నామంటే ఒక టైమ్ షెడ్యూల్, కరెక్టుగా ఆ టైంకి కరెంట్ వస్తే ఆఫ్ ఏడు గంటల తరువాత ఆఫ్ అవుతుంది. ఇంకా ఈ ఏడు గంటల నుంచి మెట్ట ప్రాంత రైతులకి తొమ్మిది గంటలకు ఇవ్వాలనేది కూడా ఈ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. త్వరలో 9గంటలు కరెంటు ఇస్తే, ఈరాష్ట్ర రైతాంగానికి మేలు జరుగుతుంది. అంతేకాదు, ఇవాళ కరెంటు రంగంలో ఎంత బాధ్యత తీసుకుంటున్నారంటే, ఇవాళ కరెంటు ఉత్పత్తి చేయడమే కాదు, ఆదా చేసిన కరెంటుని సద్వినియోగం చేయడం, డిస్ట్రిబ్యూషన్ లాస్‌లు గానీ, అలాగే వినియోగదారులకి ఎనర్జీ ఎఫిషియంట్ లాంటి ఫ్యాన్లు గానీ, అలాంటివి ఎన్నో ఈ ప్రభుత్వం సప్లై చేయడం వల్ల ఇవాళ కరెంటు ఉత్పత్తి చేయడం ఎంత కష్టమో, వచ్చిన కరెంటుని ఆదా చేసినా కూడా ఉత్పత్తి చేయడం అవుతుంది, ఎనర్జీ ఎఫిషీయంట్ ఫ్యాన్లు ఇచ్చారు. గ్రామ స్థాయిలో కూడా ఎల్ఈడి బల్బులు ఏర్పాటు చేయడం వల్ల ఈ కరెంటు రంగం మీద పూర్తిగా ప్రభుత్వం ఎంత శ్రద్ధ పెడుతుందో అర్థం అవుతుంది. అలాగే పూర్తి స్థాయిలో ఈరాష్ట్రంలో కరెంటుని అన్ని రకాల బాధ్యతలు తీసుకొని ఎక్కడా కూడా కరెంటు చార్జీలు పెరగకపోవడం గానీ, నాణ్యమైన కరెంటు ఇవ్వడం గానీ, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి అగ్రికల్చర్ రైతన్నలకి కరెంటుని అందుబాటులోకి తీసుకురావడం.

ఇంతకుముందు డిస్ట్రిబ్యూషన్ లాసెస్ చాలా విపరీతంగా ఉండేవి. దానిని 9.7శాతానికి తగ్గించడం. అట్లాగే ఈరాష్ట్రంలోని చాలా గృహాలకు కరెంటు ఉండేది కాదు. 100శాతం విద్యుత్‌లో సాధించిన మూడురాష్ట్రాల్లో భారతదేశంలో మన రాష్ట్రం ఉండటం కూడా ఈ ప్రభుత్వం ఈ విద్యుత్‌రంగం మీద చేసిన దూరదృష్టి. విద్యుత్ రంగంలో తీసుకువచ్చిన రిఫార్మ్‌ల వల్ల అది

సాధ్యమైంది, దీనికి అధికారుల సహకారం గానీ, ముఖ్యమంత్రిగారి రిఫార్మ్‌ల వల్ల గానీ, గౌరవ మంత్రివర్యులు చేసిన కార్యక్రమాలు వల్ల గానీ పూర్తిగా ఇవాళ అన్ని రకాలుగా రాష్ట్ర ప్రజలు సంతోషంతో ఉన్నారు.

(బెల్)

గత మూడున్నర ఏళ్లలో విద్యుత్ స్థాపిత సామర్థ్యాన్ని రెట్టింపు చేయడం వల్ల, ఈరాష్ట్రంలో కరెంటు లోటు నుంచి మిగులులోకి వెళ్లాం. ఈరాష్ట్రంలో అన్నిరకాల సమస్యలను అధిగమించగలిగాం. కృష్ణపట్నం సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ స్టేషన్, నాగార్జునాసాగర్ టైల్ పాండ్ హైడల్ స్టేషన్ మళ్లీ ప్రొడక్షన్‌లోకి రావడంఈ రాష్ట్రంలో కష్టాలు తీరడం సంతోషం. అట్లాగే భవిష్యత్తులో ఎటువంటి కరెంటు చార్జీలు పెరగకుండా, నాణ్యమైన కరెంటు ఇచ్చే విధంగా చూడటం. అట్లాగే ఆంధ్రప్రదేశ్‌కి ఎప్పుడూ లేని విధంగా భారత జాతీయ స్థాయిలో Energy Efficient Management System కి అవార్డు రావడం చాలా సంతోషం. చాలా అవార్డులు వచ్చాయి. ఈరాష్ట్రంలోని ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో.. ఒక్క అవార్డు కాదు సర్, దాదాపు 16 అవార్డులు వచ్చాయి. మొదటిస్థానంలో Energy Electricity Management LED Bulbs , అలాగే 16 అవార్డులు సాధించడం అంటే, ఇవాళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైపు ఇక్కడ ఆచరించిన తీరుని దేశం మొత్తం గమనించి, ఇక్కడ ఎల్ఈడి బల్బులని విశాఖపట్నంలోగానీ, రాష్ట్ర వ్యాప్తంగా ఏవిధంగా ఐతే పెట్టారో, అలాగే గ్రామస్థాయిలో కూడా పెట్టాలని మన ఐటి మంత్రి శ్రీ నారా లోకేష్ గారు ఆలోచన విధానం కూడా రేపు రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ని పూర్తిగా వెలుగు ఆంధ్రప్రదేశ్‌గా గతంలో అంధ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న ఈ రాష్ట్రాన్ని మరి పూర్తిగా కరెంటు మిగులుల్లోకి తీసుకెళ్లడం సంతోషం. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ః విష్ణుకుమార్ రాజుగారూ.

శ్రీ పి. విష్ణుకుమార్‌రాజు ః అధ్యక్షా, ఈరాష్ట్రంలో చాలాముందుచూపుతో గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయాల మూలాన కేంద్రప్రభుత్వం సహాయసహకారాలు మూలాన పరిశ్రమలు గానీ, గృహాల్లో ఉండే లైట్స్ గురించి గానీ ఈరాష్ట్రంలో బ్రహ్మాండంగా అభివృద్ధి చెందినది ముఖ్యంగా విద్యుత్ విభాగం. అట్లాగే విద్యుత్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసే అధికారులు కూడా విద్యుత్ లాస్‌ల గురించి తీసుకున్న నిర్ణయాలను బట్టి, అట్లాగే ఎన్నో అవార్డులు సాధించిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇదివరకు పరిశ్రమలు పెట్టుకుంటే, ఆ పరిశ్రమలకు ఎప్పుడు కరెంటు వస్తుందో తెలియని పరిస్థితి ఉండేది. దారుణమైన పరిస్థితి నుంచి

అత్యద్భుతంగా తీర్చిదిద్దిన గౌరవ ముఖ్యమంత్రిగారికి, మంత్రివర్యులకి, అధికారులకి నేను హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎప్పుడైతే ఒకపక్కన రాష్ట్రం వెలుగులతో నిండిపోతుందో, రెండో పక్కన అంధకారంలో పోకుండా ఉండేందుకు కొన్ని జీవితాలు సుమారు 25వేల మంది కుటుంబాలు అంధకారం అయ్యే పరిస్థితి ఉంది. దానిని కూడా ప్రస్తావించడానికి తమరు రెండు మూడు నిమిషాలు టైం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈ వీటిపిఎస్ అంతకు ముందు Dr Narla Tata Rao Thermal Power Station (NTPPS) కింద వాడుతున్నామో ఆ పేరుతో 800 fly ash bricks manufacturers దాని ఆధారంతో జీవితం గడుపుతున్నారు. సుమారు 25వేల మంది ఆ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకి వాళ్లకి కరెంటు ఉంది గానీ, జీవితంలో చీకటి వచ్చే పరిస్థితి వచ్చింది. ఈ NTPPS నుంచి ఉత్పత్తి అయ్యే fly ash మాత్రం వాళ్లకి సరఫరా చేయడం లేదు. దీంట్లో ఒక కుట్ర దాగి ఉందేమో అని నా డౌట్. నిన్న విజయవాడ ఎమ్మెల్యే వంశీ గారు చెప్పడం జరిగింది. కానీ ఎందుకు fly ash supply చేయడం లేదో అనేది అర్థం కావడం లేదు.

11.20 AM

కానీ, ఫ్లై యాష్ సరఫరా చేయడం లేదనేది అర్థం కావడం లేదు. వారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సిమెంటు తయారీదారులకే సరఫరా చేస్తున్నారు. కానీ, 800 ఫ్లై యాష్ చిన్నచిన్న యూనిట్లున్న వారికి సరఫరా చేయడం లేదు. గత 6 నెలల నుంచి ఈ కంపెనీ వారు ఇంతకుముందు చెప్పినట్లుగా సిమెంటు తయారీదారులకే చేస్తున్నారు తప్ప ఆంధ్రాలోని పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం ఈ నాలుగు జిల్లాల్లో ఎవరైతే 25 వేలమంది ఉపాధి పొందుతున్నారో, ఆ 800 యూనిట్లకు ఫ్లై యాష్‌ను సరఫరా చేయడం లేదు. వారిని అడిగితే, మీరు గౌరవ ముఖ్యమంత్రి గారికే చెప్పుకోండి, మా చేతుల్లో ఏమీ లేదని మేనేజింగ్ డైరక్టరు గారు సమాధానం చెబుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారులు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి ఏవిధంగానైనా వారికి ఫ్లైయాష్‌ను సరఫరా చేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తమరిద్వారా నేను మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, మొన్న 15వ తేదీన సుమారు 1500 మెట్రిక్ టన్నుల ఫ్లైయాష్‌ను 1.50 కోట్ల లీటర్ల నీటితో 4 కిలోమీటర్లు పంప్‌చేసి ఫ్లైయాష్ పాండ్స్‌ను నింపారు తప్ప ఈ ఫ్లైయాష్ బ్రిక్స్ తయారీదారులకు మాత్రం ఫ్లైయాష్ ఇవ్వలేదని మావద్ద సమాచారముంది. దీనిలో ఏదైనా కొద్దిగా తేడా ఉంటే ఉండవచ్చు. అధికారులు దీనిపై చర్యలు తీసుకోవలసిన అవసరముంది. జి.ఓ.నెం.127 తేది. 29.09.2006 ప్రకారం ఎస్.ఎస్.ఐ. యూనిట్లకు 50 శాతం తక్కువ కాకుండా ఫ్లైయాష్‌ను సరఫరా

చేయవలసిన అవసరముంది. కానీ, ఆ విధంగా వారు చేయడం లేదు. కావున రోజుకు కనీసం 2 వేల టన్నుల ఫ్లైయాష్‌ను వారికిచ్చి మిగిలినది ఏదైనా ఉంటే బయటకు పంపించవలసిన అవసరముంది. దానిప్రకారం గౌరవ మంత్రిగారు, ఉన్నతాధికారులు కూడా తగిన చర్యలు తీసుకోవాలని తమరిద్వారా మంత్రిగారిని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, రెండు దశాబ్దాలకు పైగా విద్యుత్ శాఖలో పనిచేస్తోన్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయవలసిందిగా మేము కోరుతున్నాము. ఎందుకంటే, కాంట్రాక్టు వర్కర్లు ఎప్పుడు పనిచేస్తే అప్పుడే జీతం తప్ప పర్మినెంట్‌గా వారికి జీతం లేదు. కాబట్టి గత 25 సంవత్సరాల నుంచి పనిచేస్తోన్న వారిపై సానుభూతితో వారిని పర్మినెంట్ చేసి వారి జీవితాల్లో కూడా విద్యుత్‌శాఖ తప్పనిసరిగా వెలుగులు నింపాలని మీద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ): అధ్యక్షా, రాష్ట్ర అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ ఆవశ్యకత ఎంతో ఉంది. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో నాణ్యమైన విద్యుత్ సరిగా సరఫరా చేయనందువల్ల అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. దానివల్ల లక్షలాదిమంది నిరుద్యోగులుగా మారారు. అందువల్లనే నేడు శ్రీ చంద్రబాబు నాయుడుగారు విద్యుత్ రంగంలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టారు. నేడు రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారు. గతంలో 22 వేల యూనిట్ల కొరత ఉండేది. కానీ, ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగు నెలల్లోనే రాష్ట్రంలో 24 గంటల విద్యుత్‌ను ఇవ్వగలిగారు. అలాగే, 22 వేల యూనిట్ల కొరతను చక్కదిద్ది నాణ్యమైన విద్యుత్‌ను ప్రజలకు అందజేయడం జరుగుతోంది. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చేయలేకపోయింది? ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీనిచ్చి ఆనాడు కనీసం ఎస్సీ, ఎస్టీలకు కూడా ఉచిత విద్యుత్‌ను ఇవ్వలేకపోయారు. అలాగే, గ్రామాల్లో రోజుకు 12 గంటలు కరెంటు కోత ఉండడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందిపడ్డారు. పిల్లలు రాత్రిళ్లు చదువుకుంటున్నా, ఆడవారు మిక్సీ వేసుకున్నా కరెంట్ పోయేది. విద్యార్థులు నుంచి వ్యవసాయదారుల వరకూ అన్ని రంగాలకు చెందిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో చాలా ఇబ్బందిపడ్డారు. రాష్ట్రం కూడా ఎంతో నష్టపోయింది. కానీ, నేడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులన్నీ చక్కదిద్దడం వల్ల ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి అనేక పరిశ్రమలు నేడు మన రాష్ట్రానికి వస్తున్నాయి. ఈ రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్ ఉంటుందని, 24 గంటలు అస్యూర్డ్ కరెంటు ఉంటుందని, విద్యుత్ ఛార్జీలు కూడా ఇతర రాష్ట్రాల కంటే తక్కువగా ఉంటాయనే ఒక నమ్మకంతో నేడు మన రాష్ట్రానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. దానివల్ల మన రాష్ట్రంలో అనేక ఉద్యోగ, ఉపాధి

అవకాశాలు కూడా పెరుగుతున్నాయి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో లోఓల్టేజి సమస్యలు, విద్యుత్‌ను అధిక ధరలకు కొనుగోలు చేయడం జరిగింది. ఆ కొనుగోలులో వారు లంచాలు తీసుకోవడం కూడా జరిగింది. ఆ విధంగా ప్రజల సొమ్మును వారు దోచుకున్నారు. కాంగ్రెస్ పరిపాలనలో అవినీతి జరిగింది. గత మూడున్నర సంవత్సరాలలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు గృహావసరాలు మరియు ఇతర అవసరాలకు విద్యుత్ ఛార్జీలను పెంచలేదు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కరెంటు ఛార్జీలు పెంచడం జరగదని చెప్పి వారు అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు ఛార్జీలు పెంచిన విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలి. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం పేద ప్రజలకు ఉచిత విద్యుత్ ఎందుకు ఇవ్వలేకపోయింది? 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 22 వేల యూనిట్లు కొరత ఉంటే ఆ పరిస్థితిని ఎందుకు ఆనాడు చక్కదిద్దలేకపోయింది? దానికి కారణం ఒక్కటే, క్రాప్ హాలిడే మరియు పవర్ హాలిడేను చూశాము కానీ, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి సొమ్ము సంపాదించడానికి మాత్రం ఒక్కరోజు కూడా హాలిడే లేదు. ఆనాడు కాంగ్రెస్ నాయకులు అవినీతి సంపాదనపై పెట్టిన ధ్యాస ఒక్క శాతమైనా ఈ రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు, ప్రజల సమస్యలు పరిష్కరించడానికి పెట్టి ఉంటే ఈ సమస్యలు ఆ విధంగా ఉండేవి కావు.

అధ్యక్షా, సోలార్ పవర్, విండ్ పవర్ ప్రవేశపెట్టడం రాష్ట్రంలో ఒక విప్లవం. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుదుత్పత్తిని చేపట్టి ప్రజల యొక్క అవసరాలకు, రైతుల యొక్క అవసరాలకు, పరిశ్రమల యొక్క అవసరాలకు నేడు విద్యుత్ నిరంతరంగా సరఫరా చేయడం ఒక గొప్ప పరిణామం. భవిష్యత్తులో ఇంకా పెద్దఎత్తున విప్లవం తీసుకురావలసిన అవసరముంది. 2.17 కోట్ల మంది ప్రజలకు ఎల్.ఇ.డి. బల్బులు ఇచ్చినందుకు విద్యుత్ వినియోగంలో చాలా మార్పు వచ్చింది. విద్యుత్‌ను ఆదా చేయడంలో కూడా చాలా మార్పు వచ్చింది. మునిసిపాలిటీలలో, పట్టణాలలో 6.18 లక్షల వీధుల్లో ఎల్.ఇ.డి. బల్బులు ఏర్పాటుచేయడం వల్ల విద్యుత్ ఆదా గణనీయంగా పెరిగింది. ఆ విధంగా 22 వేల మిలియన్ యూనిట్ల కొరతను మనం తగ్గించుకోవడం జరిగింది. ఎక్కువ ఇంధనం తీసుకునే వాటి స్థానంలో తక్కువ ఇంధనంతో బ్రహ్మాండంగా పనిచేసే 2073 పంపుసెట్లు రైతులకు ఇవ్వడం జరిగింది. సోలార్ పంపుసెట్లు రైతాంగానికి అందజేసే కార్యక్రమం ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టింది.

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌ను అందజేస్తోన్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారికి నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎన్నికలకు ముందు హామీలు

ఇవ్వకపోయినా నేడు ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్‌ను అందజేస్తున్నందుకు ఈసభ ద్వారా ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ ఆఫీసుల్లో విద్యుత్ వినియోగం 25 శాతం వరకూ తగ్గించగలిగారు. డిస్ట్రిబ్యూషన్ అండ్ ట్రాన్స్‌మిషన్ లాసెస్ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో 16.8 శాతం ఉంటే, నేడు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దానిని 9.8 శాతానికి తగ్గించడం జరిగింది. ఆ విధంగా, ఈ ప్రభుత్వం 42 శాతం ట్రాన్స్‌మిషన్ లాసెస్ తగ్గించడం జరిగింది. ఈసభ ద్వారా మంత్రిగారికి నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. అనేక సంవత్సరాల నుండి కాలం చెల్లిన విద్యుత్ లైన్లు ఉన్నాయి. 30 నుండి 50 సంవత్సరాల క్రితం వేసిన విద్యుత్ లైన్లు బాగా దెబ్బతిన్నాయి. అటువంటి విద్యుత్ లైన్లను వెంటనే మార్చవలసినటువంటి అవసరముంది.

**ఉ.11.30**

చాలా సంస్కరణలు తీసుకొచ్చారు. ట్రాన్స్‌ఫార్మర్స్ కొత్తవి బిగించి లోవోల్టేజ్ సమస్యను తగ్గించారు. అయినప్పటికీ అక్కడక్కడ లోవోల్టేజి సమస్యలున్నాయి కాబట్టి వాటిని సరిదిద్దవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రైతులు బ్రహ్మాండంగా ఆర్థికప్రగతి సాధించాలని ముఖ్యమంత్రిగారి ఆశయం. అందుకోసం వ్యవసాయంకోసం రైతులకు అందిస్తున్న 7 గంటల విద్యుత్‌ను 9 గంటలు అందించాలి. సోలార్ పంపుసెట్లు విరివిగా ఇచ్చినట్లయితే రైతులు బాగా పంటలు పండించుకోవడానికి అవకాశముంటుంది. ఎస్సీ, ఎస్టీలకు 75యూనిట్లవరకు ఉచితంగా ఇస్తున్నా దాని అమలులో కొన్ని ఇబ్బందులున్నాయి. ప్రభుత్వమే అర్హులైన ఎస్సీ, ఎస్టీలను గురించి ఉచితంగా విద్యుత్ ఇవ్వాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీలు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేయాలంటే వారికి ఇబ్బంది కాబట్టి వారిని ప్రభుత్వాధికారులే గుర్తించాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీలకు కరెంటు మీటర్లు కూడా ఉచితంగా ఇచ్చేందుకు పరిశీలించాలి. ఈరోజు కరెంటు వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి ఈ సభద్వారా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. రానున్న కాలంలో రాష్ట్రంలో పరిశ్రమలు పెద్దయెత్తున అభివృద్ధి చెందబోతున్నాయి కాబట్టి ఉద్యోగావకాశాలు ఇంకా మెరుగుపడే అవకాశాలున్నాయి కాబట్టి ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కిమిడి కళావెంకటరావుః అధ్యక్షా, విద్యుచ్ఛక్తి రంగంలో రాష్ట్రంలో ఈరోజు మిగులులో ఉందంటే దానికి కారణం గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారు. రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే ఈరోజు మన రాష్ట్రంలో మిగులు విద్యుత్ ఉన్నదంటే గతంలో వాజ్‌పేయ్‌గారు ప్రధానమంత్రిగా ఉండగా విద్యుత్‌రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి ఈ దేశంలో మన రాష్ట్రం మిగులు రాష్ట్రంగా ఉండాలనే ఆలోచనతో అప్పుడు కేంద్ర ప్రభుత్వంలో మిత్రపక్షంగా ఉండి భారతదేశంలోనే మొట్టమొదటిగా మన రాష్ట్రంలోనే సంస్కరణలు తీసుకొచ్చారు. అప్పటివరకు

ఏపిఎస్ఈబీగా ఉన్న విద్యుత్ సంస్థను విభజించి విద్యుదుత్పత్తి సంస్థలను జనరేషన్ కంపెనీలుగా, ట్రాన్స్‌మిషన్ కంపెనీలుగా, డిస్కంలుగా తీసుకొచ్చి వాటికి ఆర్థిక పరిపుష్టిని తీసుకురావడంవలన అప్పటివరకు విద్యుత్ లోటు 11.6శాతం ఉంటే దానిని 1.5శాతానికి తగ్గించడం, నేషనల్ డెఫిసిట్ 7శాతం ఉంటే దానిని మన రాష్ట్రంలో ఒక్క శాతానికి తగ్గించిన ఘనత మన ముఖ్యమంత్రిగారికి దక్కింది. విద్యుత్ ట్రాన్స్‌మిషన్, పంపిణీ నష్టాలు అంతకు ముందు అంటే 1999 నుంచి 2004వరకు 36శాతం ఉంటే వాటిని 2004వరకు 23శాతానికి తగ్గించడం జరిగింది. అంటే ఇంచుమించు 13శాతం నష్టాలను తగ్గించగలిగాం. విద్యుత్ పంపిణీ నష్టంఒక్క శాతం తగ్గితే మనకు రూ.305కోట్లు మిగులుతుంది. అంతే 1999 నుంచి 2004వరకు ఒక్కో శాతం తగ్గితే రూ.305కోట్లు లెక్కన 13శాతానికి సుమారు రూ.4000కోట్లు వారు తీసుకొచ్చిన సంస్కరణవల్ల రాష్ట్రానికి మిగిలింది. అలాగే పిఎల్ఎఫ్ గతంలో 68శాతం ఉంటే దానిని 86శాతానికి మెరుగుపరచారు. ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఇంప్రూవ్ చేయడం 90శాతం వరకు ఉంది. వారు మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఇన్‌స్టాల్డ్ కెపాసిటీని 90శాతానికి మెరుగుపరిచారు. మనకున్న జనరేషన్‌ను ఎక్కువ చేయడంవలన అది 90శాతానికి చేరింది. 1999లో 5634 మె.వా. నుంచి 2004కు 10695 మె.వా. పెంచడంవలన అందులో 90శాతం ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది. కానీ 2004 నుంచి 2014వరకు కేవలం 56శాతం మాత్రమే ఇంప్రూవ్ చేయగలిగారు. 10,695 మె.వా. నుంచి 16,915 మె.వా. వరకే 2004నుంచి 2014వరకు వారు జనరేషన్ కెపాసిటీని పెంచారు. 2014కు వచ్చేసరికి మరలా విద్యుత్ కొరత ఏర్పడింది. దానితో పరిశ్రమలకు కోతపడడంతోబాటు వ్యవసాయానికి, గ్రామాలలో విద్యుత్ కోతలు రోజుకు పది నుంచి పన్నెండు గంటలు విధించారు. రాత్రి సమయంలో కూడా ఆరు నుంచి పది గంటలు విద్యుత్ కోతలు విధించారు. 2014కు వచ్చేసరికి రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్ర వాటాగా 8,307 మె.వా. వచ్చింది.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఆ తరవాత ముఖ్యమంత్రిగారు తీసుకొన్న చర్యల వలన ఇప్పుడు మన రాష్ట్రంలో 16,612మె.వా. మొన్న జూన్‌వరకు మనకు ఉంది. ఆ విధంగా ప్రస్తుతం మనం విద్యుత్‌లో మిగులు రాష్ట్రంగా ఉన్నాం. 8,300 మె.వా.నుంచి 16,612మె.వా.కు పెంచడం భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా పెంచిన పరిస్థితి లేదు. అది కేవలం మన ముఖ్యమంత్రిగారికే సాధ్యమైంది. పవన విద్యుత్‌నుంచి 3,038 మె.వా. సోలార్ విద్యుత్ నుంచి 2,052 మె.వా. వస్తున్నది. రెండూ కలిపితే 5,090మె.వా. వస్తుంది. అందుకోసం గత మూడు సంవత్సరాలలో వివిధ ఆర్థిక సంస్థలనుంచి రూ.30వేల కోట్లు వెచ్చించడంవలన విద్యుత్‌ను రాష్ట్రంలో రెట్టింపు చేయగలిగాం. రాష్ట్రం విడిపోయేనాటికి మన రాష్ట్రానికి 8,307మె.వా. ఉంటే దానిని 16,612మె.వా. పెంచడానికి రూ.30వేల కోట్ల రూపాయలు వెచ్చించడం జరిగింది. అందువలనే మనం మిగులు విద్యుత్‌లో ఉన్నాం. రెండో విడత సంస్కరణలు ప్రారంభించేటపుడు విద్యుత్‌ను మిగల్చాలి. విద్యుత్ మిగలాలంటే పంపుసెట్లను ఐఎస్ఐ పంపుసెట్లుగా మార్చడంకోసం ఇప్పటికే 2000 పంపుసెట్లను మార్చడం జరిగింది. మిగిలినవి కూడా మార్చడానికి

ప్రయత్నం చేస్తున్నాం. ఆ ప్రయత్నంలో సఫలీకృతం అవుతాం. అదే విధంగా 2కోట్ల 17లక్షల ఎల్ఈడీ బల్బులను అందరికీ అందించడం జరిగింది. అదే విధంగా వీధి దీపాలను కూడా మార్చి ఎల్ఈడీ బల్బులను అమర్చడం జరుగుతుంది. పంచాయతీరాజ్ శాఖ, మునిసిపల్ శాఖలు ఆ దిశలో పనిచేస్తున్నాయి. 2,61,000 ఎనర్జీ సేవింగ్ ట్యూబ్‌లైట్లను కూడా అందించడం జరిగింది.

***11.40 AM***

అట్లాగే ఫ్యాన్స్‌ని కూడా మార్చాలనే ప్రతిపాదన ఉంది. దానిని కూడా ప్రారంభిస్తున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేపట్టిన ఉదయ్ స్కీమ్‌లో 2016లో జాయినై 75 పర్సెంట్ ప్లస్ 25 పర్సెంట్ క్రింద ఈ ఫండ్స్‌ని రెయిజ్ చేసుకుంటూ, బాండ్స్‌ని కూడా రెయిజ్ చేసి, వీటన్నింటికీ సెల్ఫ్ సఫీషియన్సీ వచ్చే విధంగా డిస్కంసు అన్నింటినీ, ట్రాన్స్‌కోని ముందుకు తీసుకువెళుతున్నామని మీకందరికీ నేను తెలియజెస్తున్నాను. ఇదే కాకుండా సేవింగ్స్‌లోకి వచ్చేటప్పటికీ swapping system లో అంటే ఏదైతే రూ.16 వేల కోట్లలో బ్యాంక్స్‌లో గానీ వేరియస్ డిపార్ట్‌మెంట్స్‌లో ట్రాన్స్‌కోలో గానీ డిస్కంసుకి గానీ వీటికి ఉండే లోన్స్ ఏవైతే ఉన్నాయో, వీటన్నింటినీ swap system క్రింద percentage of interest, అధిక వడ్డీల నుంచి తక్కువ వడ్డీకి మార్చుకోవడానికి ఫైనాన్స్ డిపార్ట్‌మెంటు నుంచి వాళ్లకు అవకాశం ఇస్తున్నాం. అవి కూడా జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. ఆ విధంగా లాసెస్‌ని కూడా వెనక్కు తీసుకొచ్చి మరికొంత తగ్గించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను. ఈ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ లాసెస్ విషయంలో మనం ఇప్పుడు 9.77 పర్సెంటులో ఉన్నాము. ఇపిడిసిఎల్ అయితే ఇంకా తక్కువగా ఉంది, ఎస్‌పిడిసిఎల్‌లో ఎక్కువగా ఉంది. ఈ రెండింటినీ కలుపుకుంటే 9.77 లాసెస్ క్రింద ఉన్నాము. ఇది దేశంలోనే అత్యల్పం. మిగతా రాష్ట్రాలకన్నా మన లాసెస్‌ని మనం తగ్గించుకోగలిగాము. మనం కంట్రోల్ చేయగలుగుతున్నామని తమరి ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఇంటర్ నేషనల్ స్థాయిలో 4 పర్సెంట్ ఉంది. మన దగ్గర కూడా 4 పర్సెంటుకు తీసుకురావాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. దాని ప్రకారం మేము ముందుకు వెళుతున్నాము. ఇప్పుడైతే 9.77 పర్సెంటులో ఉన్నాము. రాబోయే రోజుల్లో దానిని 4 పర్సెంటుకు తగ్గించాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఉందని తమరి ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

ఇదే కాకుండా ఎలక్ట్రికల్ కార్స్‌ని అదర్ వెహికల్‌ని కూడా ఉపయోగించినట్లయితే 25 పర్సెంటు తగ్గుతుంది. ఇప్పుడు ఉండే వెహికల్స్‌కి బదులు ఎలక్ట్రికల్ వెహికల్స్‌ని వాడినట్లయితే 25 పర్సెంటు తగ్గుతుంది. తద్వారా పొల్యూషన్, సౌండ్ పొల్యూషన్ కూడా తగ్గుతుంది. ఇవన్నీ కలిసి వస్తాయి కాబట్టి దానిని కూడా ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశంతో సెకెండ్ రిఫార్మ్స్‌లో ముఖ్యమంత్రిగారు దీనిని కూడా చాలా

ప్రాముఖ్యతనిచ్చి ముందుకు సాగాలని ఆదేశాలిచ్చారు. తదనుగుణంగా డిపార్ట్‌మెంటు పరంగా మేము ముందుకు వెళుతున్నామని తమరి ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. చివరిగా, సెకెండ్ రిఫార్మ్స్ వచ్చిన తర్వాత, మొన్న రెండు మూడు నెలల క్రితం అమెరికాకి వెళ్లినప్పుడు స్టోరేజీ కెపాసిటీ బ్యాటరీస్ చూశాము. మన ఇంట్లో ఏదైతే ఒక బ్యాటరీని పెట్టుకొని, నాలుగు ఫ్యాన్లకు మూడు ట్యూబ్‌లైట్లకు ఒక స్టోరేజీని పెట్టుకుంటున్నామో, అదే విధంగా ఒక మండలంలో చేస్తే ఏ విధంగా ఉంటుంది? పగలు సోలార్ ఎనర్జీ తరంగాలు వస్తాయి. ఒక మండలానికి కావాల్సిన సోలార్ తరంగాలను స్టోర్ చేసుకుంటే ఎట్లా ఉంటుందనేది రీసెంట్లీ అమెరికాలో చేస్తున్నారని తెలిసి, ఆ ట్రిప్‌లో వెళ్లేటప్పుడు దానిని కూడా మన రాష్ట్రానికి తీసుకురావాలనే ఉద్దేశంతో, నెల్లూరులో ఒక మండలం, అదే విధంగా విజయనగరం జిల్లాలో ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, ఈ స్టోరేజ్ కెపాసిటీ బ్యాటరీలను పెట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. యూనిట్‌కి రూ.7 కావచ్చనే అంచనాలు ఉన్నాయి. దాని ప్రకారం మోడల్‌గా ఈ రెండింటినీ కూడా, విజయనగరం జిల్లాలో ఒకటి, ఇక్కడ నెల్లూరులో ఒకటి మొత్తం రెండు మండలాలను ఎంపిక చేసి వాళ్లకు ఇవ్వడం జరిగింది. ఇది కూడా టేకప్ చేసిన ప్రభుత్వం భారతదేశంలో మొట్టమొదటి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి హయాంలో అని తమరి ద్వారా సభ్యులకు ప్రజలందరికీ తెలియజేస్తున్నాము.

ముఖ్యమంత్రి గారి ఉద్దేశం ఒక్కటే, ఎట్లాగు సర్‌ప్లస్‌కి వచ్చింది. నాణ్యమైన విద్యుత్‌ని ఇవ్వాలి. నమ్మకమైన విద్యుత్‌ని, ఎన్ని గంటలైతే చెబుతున్నామో అన్ని గంటలు కచ్చితంగా ఇవ్వాలి. అదేవిధంగా **affordable prices** ప్రకారం, వీలైనంతవరకు తక్కువ ధరకు కరెంటును ఇవ్వాలి అనే ఈ మూడు ఉద్దేశాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెకెండ్ రిఫార్మ్స్‌ని తీసుకొచ్చి చంద్రబాబు నాయుడు గారి హయాంలో ముందుకు వెళుతున్నాము. రాబోయే రోజులో కరెంటు ఛార్జీలను పెంచడం అనేది ఉండదు. ఎప్పుడైనా ఛార్జీలను తగ్గించడం ఉంటుంది గానీ పెంచడమనేది ఉండదని ముఖ్యమంత్రిగారు క్యాటగారికల్‌గా చెప్పారు. కాబట్టి రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగడమంటూ ఉండదని ప్రజలకు తెలియజేస్తున్నాను. ఫస్ట్ రిఫార్మ్స్‌లో గానీ సెకెండ్ రిఫార్మ్స్‌లో గానీ, ఈ భారతదేశం మొత్తం మీద ఒక ఆదర్శవంతమైన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్ది విడిపోయిన తర్వాత కూడా, మూడు సంవత్సరాల్లో దీనికి ఒక దిశా నిర్దేశం చేస్తూ, ఎలక్ట్రిసిటీకి సంబంధించి దేశంలో 48 అవార్డులను ఇస్తే, 38 అవార్డులను సాధించాము. ఇంటర్ నేషనల్ లెవల్లో, వరల్డ్ బ్యాంక్ లెవల్లో, ఏషియన్ బ్యాంక్స్ ద్వారా, జపాన్ వాళ్లు గానీ ఎవరు ఇచ్చినా ఆ 48 అవార్డుల్లో 38 అవార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించి పెట్టిందంటే దీనికి కారణం గౌరవ ముఖ్యమంత్రి గారు చేస్తున్న కృషి, ఆయన పరిపాలనా విధానం ఏ

విధంగా ఉంటుందనేది ఇది ఒక్కటి ఆలోచించుకుంటే మనకు అర్థమవుతుంది. ఎలక్ట్రిసిటీలో ఎక్కడా సాధ్యం కానిది ఇక్కడ సాధ్యమైయ్యిందని ఈ సభ ద్వారా ప్రజలకు తెలియజేసుకుంటూ నేను సెలవుతీసుకుంటున్నాను.

డా.కొండపల్లి అప్పల నాయుడు : అధ్యక్షా, ఈ విద్యుత్ లైన్ల మీద అలాగే గ్రామాలలో వీధి దీపాలు కంటిన్యువస్‌గా వెలగడం మీద కాస్త సమాధానం చెబితే బాగుంటుందని అనుకుంటున్నాము. విద్యుత్ లైన్స్‌ని నిర్ణీతమైన హైట్‌లో నడపాల్సిన అవసరం ఉంది. అలాగే కండక్టర్ తాలుకు నిర్ణీతమైన పరిధిలో కండక్టర్‌ని కూడా మార్చాలి. ముఖ్యంగా ఫిషర్‌మెన్ ఏరియాలో ఇందాక నేను మాట్లాడినప్పుడు కూడా చెప్పాను. ఫిషర్‌మెన్ ఏరియాలో రస్టు పట్టి ఆ స్టింగ్స్ కూడా కండక్టర్‌లోకి పోవడం వలన యాక్సిడెంట్లు ఎక్కువ జరిగి మరణాలు కూడా సభవిస్తున్నాయి. కాబట్టి దయచేసి తమరి ద్వారా తెలియజేయాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కిమిడి కళా వెంకటరావు : అధ్యక్షా, కొన్ని పాత లైన్స్ ఉన్నాయి. వాటిని దశల వారీగా మార్చాల్సిన అవసరం ఉంది. ఎక్కడైతే గాలులు తోలినప్పుడు వైర్లు యాలబడి ఉన్నాయో, వాటిని స్థానికంగా ఉండే అఫీషియల్స్ క్రమపరుస్తారు. గౌరవ సభ్యులకు సంబంధించి ఎక్కడైనా అటువంటి గ్రామలు ఉంటే వారు లిఖితపూర్వకంగా ఇచ్చినట్లయితే చర్యలు తీసుకుని రెక్టిఫై చేయడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ : అధ్యక్షా, మనకు ఏపీఇపిడిసిఎల్‌లో 5 జిల్లాలు వస్తున్నాయి. దాంట్లో సగటున మనకేమో 2600 మెగావాట్స్‌ని మనం కన్సిడర్ చేస్తాము. కానీ మొన్న వేసవి కాలంలో ఏసీల వాడకం గానీ, వేడి పెరగడం వల్ల గానీ ఎక్కువగా విద్యుత్ వాడకం జరిగింది. ఇంచుమించు నెలకు 3200 మెగావాట్లను ఒక్క సమ్మర్ సీజన్లో వాడాము. అంటే అదనంగా 800 మెగావాట్లు లేక 600 మెగావాట్ల వాడకం పెరిగింది. దీని వల్ల ట్రాన్స్‌ఫార్మర్స్‌ని అదనంగా ఏమైనా అప్‌గ్రేడ్ చేస్తున్నామా? లేదనుకుంటే కొన్ని సందర్భాల్లో ట్రాన్స్‌ఫార్మర్లు ఈ సమ్మర్‌లో పేలిపోయిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి ఈ ఫోర్‌సెస్‌తో వచ్చే వేసవి కాలానికి మనమేమైనా సరే, రిఫార్మ్స్‌ని తీసుకువస్తున్నామా? తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాము.

శ్రీ కిమిడి కళా వెంకటరావు : అధ్యక్షా, ఎప్పుడైతే కనెక్షన్స్ పెరుగుతాయో, అగ్రికల్చర్ గానీ, ఇండ్రస్ట్రియల్ గానీ, డొమిస్టిక్ గానీ ఈ కనెక్షన్లు పెరిగేటప్పుడు దానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్స్‌ని, ట్రాన్స్‌ఫార్మర్స్ తర్వాత సబ్–స్టేషన్స్, సబ్–స్టేషన్స్ తర్వాత 220 కెవి సబ్ స్టేషన్స్ ఇవన్నీ పెట్టాల్సి

ఉంటుంది. అట్లాగే ఇయర్ బై ఇయర్ పెరిగిన డిమాండ్ అనుగుణంగా తీగలను కూడా స్ట్రీట్స్‌లో గానీ, రోడ్డు ప్రక్కగా గానీ వేయాల్సిన పరిస్థితి ఉంటుంది. వీటన్నింటికీ ఈ మధ్యనే ఏదైతే డిమాండ్ పెరుగుతుందో జనరేషన్ ఏ విధంగానైతే పెంచుతున్నామో, అదే విధంగా లోకల్ డిస్ట్రిబ్యూషన్‌కి సంబంధించి పరిపరి విధాలుగా మేము బడ్జెట్‌ని వేసుకుంటూ కొంత వరల్డ్ బ్యాంకు నుంచి, అదే విధంగా బ్యాంకుల నుంచి తీసుకొని ఈ యాడాది చేయాలనేది ఉంది. ఏపీ ట్రాన్స్‌కో అండ్ డిస్కాం పోర్షన్ క్రింద రూ.1150 కోట్లు, అదే విధంగా టోటల్ Investment and World Bank Funding నుంచి రూ.3550 కోట్లను తీసుకొని ఇంప్రూవ్ చేయాలని చూస్తున్నాము. ప్రొడక్షన్ మాత్రమే కాకుండా డిస్ట్రిబ్యూషన్ లైన్స్‌ని గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. సెకెండ్ రిఫార్మ్స్‌లో ఇది కూడా ఒక పార్ట్ అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## జీరో అవర్

11.50 AM

మిస్టర్ డిప్యూటి స్పీకర్: జీరో అవర్.......... ప్రభాకర్ చౌదరి గారూ..........

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపురం): అధ్యక్షా, ఇదే సభలోనే గతంలో మా అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200.00 కోట్ల విలువైన మిస్సమ్మ బంగళా అనేటటువంటి ఒక క్రిస్టియన్ ప్రాపర్టీ ఆస్థిని ఆనాటి రాజకీయ నాయకులు పోలీసుల బలంతో అధికారమదంతో ఆరోజున దాన్ని అన్యాకాంత్రంగా ఆక్రమించుకుని అక్కడ ఉన్నటువంటి పేదవాళ్లు వేసుకున్న గుడిసెలను పీకేసి, దౌర్జన్యంగా చట్టానికి వ్యతిరేకంగా అక్కడ ఉన్నటువంటి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నటువంటి విషయాన్ని సభ దృష్టికి తాను గతంలో కూడా తీసుకురావడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ప్రత్యేక శ్రద్ధతో ఆరోజున ప్రతిపక్షనాయకుడిగా ఆ ప్రాంతంలో పర్యటించేటప్పుడు వారిచ్చిన హామీ మేరకు వెంటనే సి.ఐ.డి.కి ఆ కేసును బదలాయించి ఇన్వెస్టిగేషన్ చేయించారు. సి.ఐ.డి. దర్యాప్తులో మద్రాస్ నగరానికి పోలీస్ అధికారులు పోయి అక్కడ ఉన్నటువంటి క్రిస్టియన్ ప్రాపర్టీ ఏదైతే ఉందో, ఆ క్రిస్టియన్ ప్రాపర్టీకి సంబంధించిన మిషనరీతో వాళ్లు రహస్యంగా, అదే విధంగా సీక్రెట్‌గా అనేక విషయాలను, సమాచారాన్ని సేకరించారు. అందులో భాగంగానే క్రిస్టియన్ ప్రాపర్టీకి సంబంధించిన రూ.200.00 కోట్ల విలువైన ఆస్థికి సంబంధించిన డాక్యుమెంట్లను fabricate చేశారు, cheat చేశారు, forgery చేశారని చెప్పి అనేక సెక్షన్లతో కేసు కూడా నమోదై చార్జ్‌షీట్ ఫైల్ అయింది. ఆరోజు వై.ఎస్.ఆర్.సి.పి. అనంతపురం మాజీ శాసనసభ్యుడు శ్రీ గుర్నాథరెడ్డి గారి కుటుంబం, ఆ బి.ఎన్.ఆర్. కుటుంబాన్ని అంతా కూడా ముద్దాయిలుగా నిర్ధారించి సి.ఐ.డి. దర్యాప్తులో చూపించడం జరిగింది. అగ్రిగోల్డ్, అభయగోల్డ్, అక్షయగోల్డ్ పట్ల ప్రభుత్వం ఏ విధంగా సి.ఐ.డి.ద్వారా దర్యాప్తు చేసి, ఆస్థులు అటాచ్‌మెంట్ ఇచ్చి

ప్రభుత్వం స్వాధీనం చేసుకుని దాన్ని ఏ విధంగా ప్రజలకు అప్పగిస్తున్నారో, డిపాజిట్‌దారులకు, ఏజెంట్లకు, అదే రీతిన ఈ ప్రాపర్టీని కూడా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నేను ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. ఏమిటంటే, తక్షణమే మిస్సమ్మ బంగళాకు సంబంధించిన ఆస్థిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదప్రజలకు ఆ ఆస్థిని పంపిణీ చేయవల్సిందిగా, అక్కడున్నటువంటి నిర్వాసితులు అనేక సంవత్సరాలుగా ఉన్నటువంటి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాల్సినటువంటి బాధ్యత మన మీద ఉంది. గతంలో ఇచ్చిన హామీ మేరకు, ప్రజాప్రతినిధు లందరూ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ శిద్దా రాఘవరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. సదరు అంశంపైన సంబంధిత మంత్రివర్యుల ద్వారా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: జయనాగేశ్వరరెడ్డి గారూ........

(ఆ సందర్భంగా సభ్యులు శ్రీ బి.జయనాగేశ్వరరెడ్డి గారు సభలో లేరు)

శ్రీనివాసులు రెడ్డి గారూ..............

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కొవ్వూరు): థ్యాంక్యూ అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన అంశం. మా నెల్లూరు జిల్లా కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో కమ్యూనిటి హెల్త్ సెంటర్స్ ఉన్నాయి. ఈ కమ్యూనిటి హెల్త్ సెంటర్స్‌ను వైద్య విధాన పరిషత్ నందు కలుపమని చెప్పి గతంలో అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది. కాబట్టి నేను ఈ సందర్భంగా గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారిని కోరేదేమిటంటే, ఈ కమ్యూనిటి హెల్త్ సెంటర్స్‌ను వైద్య విధాన పరిషత్ నందు కలిపారా, లేదా? ఈరోజున కమ్యూనిటి హెల్త్ సెంటర్స్ నందు ఉన్నటువంటి ముఖ్యంగా కొవ్వూరు నందు గానీ, బుచ్చిరెడ్డిపాలెం నందు గానీ, ఇందుకూరుపేట నందు గానీ ఏర్పాటైన కమ్యూనిటి హెల్త్ సెంటర్స్ పూర్తిగా ఎటువంటి అభివృద్ధికి నోచుకోకుండా, అక్కడున్నటువంటి ప్రజలు చాలా ఇబ్బందులు వైద్యపరంగా పడుతోన్న పరిస్థితులున్నాయి. గ్రామీణ ప్రాంతాల గురించి మీకు తెలియనిది కాదు. పెద్దయెత్తున అనేకరకమైనటువంటి వ్యాధులతో, ఇబ్బందులతో ప్రజలు వైద్యపరంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి తమరి ద్వారా నేను ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే, ఈ కమ్యూనిటి హెల్త్ సెంటర్స్‌ను వైద్య విధాన పరిషత్‌లో కలపడం, కలుపడంతో పాటు వాటి అభివృద్ధికి కావల్సినటువంటి నిధులను మంజూరు చేసే విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాల్సినటువంటి అవసరముంది. తమరి ద్వారా నేను ఆ విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజున ఒకసారి చూస్తే కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి మైపాడు పి.హెచ్.సి. సెంటర్ పూర్తిగా

అధ్వాన్నమైనటువంటి పరిస్థితిలో ఉండి, భవనాలు శిథిలావస్థకు చేరడమేగాకుండా భవనం పైకప్పు, లోపల పెచ్చులు ఊడిపోతోన్న పరిస్థితి ఉంది. ఆ విధంగా భవనం శిథిలావస్థకు వచ్చినప్పటికి కూడా ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎట్లా అనే సందేహంతో నేను మీద్వారా ప్రశ్నిస్తున్నాను. కాబట్టి తక్షణమే మైపాడు పి.హెచ్.సి. సెంటర్ అభివృద్ధికి కావల్సినటువంటి నిధులను మంజూరు చేయవల్సిందిగా కోరుతున్నాను. ఇప్పటికే అనేకసార్లు ఆ అంశంపై ప్రభుత్వానికి అభ్యర్థన చేసిన సందర్భాలున్నాయి. కాబట్టి తప్పనిసరిగా ఈ పి.హెచ్.సి. సెంటర్‌కు నిధులు మంజూరు చేయడంతో పాటు జొన్నవాడ పి.హెచ్.సి.కి సంబంధించి కూడా చుట్టూ కాంపౌండ్ వాల్ లేదు. అక్కడ వైద్యుల కొరత కూడా ఉంది. ప్రభుత్వం చొరవ తీసుకుని, గౌరవ మంత్రి గారు దీని మీద దృష్టిని కేంద్రీకరించి కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించినటువంటి కమ్యూనిటి హెల్త్ సెంటర్స్‌ను, పి.హెచ్.సి. ల విషయంలో గానీ ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని వాటి అభివృద్ధికై తక్షణమే నిధులు మంజూరుచేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ శిద్దా రాఘవరావు (దర్శి): అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. సదరు అంశంపైన సంబంధిత మంత్రివర్యుల ద్వారా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: మాధవనాయుడు గారూ........

శ్రీ బి.మాధవనాయుడు (నరసాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, మా నరసాపురం నియోజకవర్గంలో ఒక బీచ్ ఉంది. పేరుపాలెం బీచ్ అనేది ఉంది. పశ్చిమ గోదావరి జిల్లా మొత్తానికి ఆ పేరుపాలెం బీచ్ అనేది చాలా famous beach. ఎందుకంటే, అక్కడ మంచి ప్రకృతితో పాటు మరొక విశేషం కూడా ఉంది. సన్‌రైజ్ మరియు సన్‌సెట్ రెండు కూడా ఒకే ప్రాంతంలో మనం చూడగల్గేటటువంటి ప్రాంతం అది కాబట్టి చాలా పేరొందిన బీచ్. రోజు అక్కడకు వేలాది మంది టూరిస్ట్‌లు వచ్చి వెళ్తుంటారు. ప్రత్యేకంగా కార్తీక మాసంలోనైతే average న ప్రతిరోజు యాభై వేల మంది టూరిస్ట్‌లు అక్కడకు వచ్చి వెళ్తుంటారు. అదే వారాంతమైన శని, ఆదివారాలోనైతే ఆ సంఖ్య లక్షకు పైగానే ఉంటుంది. అయితే, ఆ బీచ్ దగ్గర కొంత కాలం నుంచి చూస్తే, అక్కడకు నిత్యం అంతమంది టూరిస్ట్‌లు వస్తున్నప్పటికి కూడా అక్కడ సరైన precautions ఏమి లేవు. అక్కడ ఏవైతే సౌకర్యాలు గానీ, రద్దీ కారణంగా అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసేందుకు అవసరమైన precautionary measures ఏమి అక్కడ లేవు. దీనికి సంబంధించి గత కొన్ని సంవత్సరాల నుంచి కూడా సంవత్సరానికి పది మంది టూరిస్ట్‌లకు పైగానే, విద్యార్థులు గానీ, టూరిస్ట్‌లు గానీ అక్కడ చనిపోతున్నారు. పిల్లలు ఆ బీచ్‌కు వెళ్తామని అడిగితే తల్లిదండ్రులు ఆ విషయంలో చాలా ఆందోళన చెందుతోన్న పరిస్థితులు అక్కడ కనబడుతున్నాయి. నిజంగానే చాలా ఆందోళనతో పిల్లల

తల్లిదండ్రులుంటున్నారు. బీచ్‌కు వెళ్లే పిల్లలు తిరిగి ఇంటికి వచ్చే వరకు వాళ్ల ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఆ తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఈ మధ్యకాలంలో తరుచూ అటువంటి యాక్సిడెంట్స్ జరిగిన సంఘటనలున్నాయి. దయచేసి మన ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, అక్కడ ఉన్న రిస్క్ ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాలకు టూరిస్ట్‌లు వెళ్లకుండా ఉండేట్టుగా అవసరమైన చోట్ల బోర్డ్స్‌ను ఏర్పాటుచేసి, స్నానాల నిమిత్తం కూడా ఆ restricted areas కు వెళ్లనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అదే బీచ్‌లో safe zones కూడా ఉన్నాయి. యాక్సిడెంట్స్ కానటువంటి జోన్స్ ఉన్నాయి. ఆ జోన్స్‌ను గుర్తించి ఎంత వరకు టూరిస్ట్‌లను వెళ్లనీయొచ్చో, అంతవరకు ఒక ఫెన్సింగ్‌ను ఏర్పాటుచేసి, ఆ బీచ్ నందు టూరిస్ట్‌లకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి దృష్టికి అంశాన్ని తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు): ధన్యవాదాలు అధ్యక్షా, ఇది రాష్ట్రంలో Self Help Groups కు సంబంధించిన అంశం. ప్రభుత్వం గతంలో sand quarries ను self help groups తో run చేయడం జరిగింది. వాటిని రన్ చేసే ముందు వాళ్లకు ప్రభుత్వం చెప్పిందేమిటంటే, వచ్చే ప్రాఫిట్‌లో 25% self help groups కు ఇస్తామని చెప్పి హామీ ఇవ్వడం జరిగింది. అయితే, మా నియోజకవర్గంలో ఒక క్వారీని ఆ విధంగా రన్ చేయడం జరిగింది. అయితే, ఆరోజున self help groups దానిలో 25% క్రింద రూ.18.00 లక్షలుగా వస్తుందని చెప్పి చెప్పడం జరిగింది. అయితే, ఆ మొత్తాన్ని groups accounts నందు డిపాజిట్ చేశారు కానీ ఆ మొత్తాన్ని సీజ్ చేసి ఉంచడం జరిగింది. ఆ మొత్తాన్ని ఇంతవరకు రిలీజ్ చేయలేదు. అదే విధంగా స్థానిక సంస్థలకు వచ్చేసి క్యూబిక్ మీటర్ ఇసుకకు నలభై రూపాయల చొప్పున ఇస్తామని చెప్పి చెప్పడం జరిగింది. దానిలో కూడా స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన మొత్తాన్ని ఇంకా ఇవ్వలేదు. అయితే, ఆ విషయమై అధికారులను అడిగితే, ప్రభుత్వం నుంచి ఆ విషయమై ఎలాంటి ఉత్తర్వులు లేవు, అందువల్ల మేం సొమ్ము ఇవ్వలేకపోతున్నాం, మాకు క్లారిటీ రాలేదని చెబుతున్నారు. అయితే, మీద్వారా గౌరవ మంత్రివర్యులకు నేను విజ్ఞప్తిచేస్తున్నాను. ఏమిటంటే, డ్వాక్రా మహిళా గ్రూపులకు అదే విధంగా స్థానిక సంస్థలకు మనం ముందు ఇసుక క్వారీలను ప్రారంభించే ముందు ఇచ్చిన హామీ మేరకు, సత్వరమే వాళ్లకు చెల్లించాల్సిన సొమ్ము విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని నేను మీద్వారా గౌరవ మంత్రి గారిని అదే విధంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి అంశాన్ని తెలియజేసి, తగు చర్యలు ప్రభుత్వపరంగా తీసుకునేట్టుగా చూడటం జరుగుతుంది.

12.00 Noon

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వి. జోగేశ్వర రావు గారు..

శ్రీ వి.జోగేశ్వరరావు : అధ్యక్షా మన రాష్ట్రంలో ముఖ్యంగా వ్యవసాయం మీద మనందరం ఆధారపడి ఉన్నాం. దానికి కావల్సినటువంటి పుంత రోడ్లు అంటే వారు పండించిన పంటను బయటకు తీసుకురావాలంటే పుంత రోడ్లు చాలా అవసరం. అది గమనించినటువంటి ఆనాటి మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 2004వ సంవత్సరం వరకు ఉన్నటువంటి పుంత రోడ్లన్నీ పునర్నిర్మాణం చేయడం జరిగింది. కాని దురదృష్ట వశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రోడ్లను ప్రక్కన పెట్టి ఒక్క గంప మట్టి కాని, గ్రావిల్ కాని, కంకర కాని పోయని విషయాన్ని మనందరం గమనించాం. మరళా మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాగానే మరళా పుంత రోడ్లకు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చిన ఆదాయంలో 20 శాతం ఇచ్చి దానికి ఎన్‌ఆర్‌ఈజిఎస్ టై అప్ పెట్టి చాలా వరకు ఈ పుంత రోడ్లను బాగు చేశారు. కాని మా నియోజకవర్గంలో ఇంకా చేయాల్సిన రోడ్లు చాలా ఉన్నాయి. వాటిని కూడా బాగు చేయాలని తమద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ఒక గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లే లింకు రోడ్లు కూడా పూర్తిగా పాడైపోయి ఉన్నాయి వాటిని కూడా బాగు చేయాలని తమద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిష్టర్ గారు..

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి చెప్పి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : హనుమంత రాయ చౌదరి గారు..

శ్రీ వి. హనుమంతరాయ చౌదరి : ధన్యవాదాలు అధ్యక్షా, మా నియోజకవర్గంలో దొమ్మర అనే ఒక కులం ఉంది. అక్కడ వృతికుంట గ్రామంలో బి.సీలు గా ఉన్నారు. అదే కుటుంబంలో కొంతమంది ప్రక్కమండలం కె. కొత్తూరుకు వెళ్లారు. అక్కడ... అప్పుడున్నటువంటి ప్రభుత్వం, అప్పుడున్నటువంటి మంత్రివర్యులతో ఎస్.సీ సర్టిఫికేట్ తీసుకున్నారు. తీసుకుని ఉద్యోగం పొందారు. ఉద్యోగం పొందితే మాకు అంత వరకు ఇబ్బంది లేదు. కాని అక్కడ చిన్నచిన్న గలాటల్లో కూడా.. వారు గలాటలు పెట్టుకుని ఆ సర్టిఫికేట్‌ను పెట్టుకుని ఇతరులపైన బి.సీ కులంపైన దానిని ఉపయోగించి పూర్తి స్థాయిలో 20మందిపైన ఎస్.సీ కేసులో ( కులం పేరుతో దూషించిన కేసులో ) ఇరికించడం జరిగింది. దయచేసి మీరు విచారణ చేపించాలి. ఒక్క దురుతు కుంటలోనే కాదు, దొమ్మరాటనే మడకశిర నియోజకవర్గం

రూరల్‌లో కూడా ఉన్నారు. ఉరవ కొండ నియోజకవర్గంలో కూడా ఉన్నారు. వారంతా, వాళ్ల బంధువులంతా బి.సీ లే వాళ్లు మాత్రం ఆనాటి రెవెన్యూ మినిస్టర్‌తో లబ్ధిపొంది ఈనాడు ఈ విధంగా చేస్తున్నారు. కాబట్టి ఆ సర్టిఫికేట్‌ను తప్పకుండా సంబంధిత మంత్రి గారు అంటే రెవెన్యూ మంత్రి గారు లేదా హోం మంత్రి గారి కిందకు వస్తుందో కాని వారితో ఖచ్చితంగా విచారణ చేపట్టి ఆ సర్టిఫికేట్‌ను రద్దు చేయమని తమద్వారా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్ గారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆంజనేయులు గారు..

శ్రీ జి.వి.ఆంజనేయులు : ధన్యవాదాలు అధ్యక్షా.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారియొక్క ఆశయం ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధించాలని. ఈ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌ను సాధించాలంటే చిన్న మున్సిపాలిటీలలో కూడా అక్కడ అవసరాన్ని గుర్తించి ఆ సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ఆనందాంధ్రప్రదేశ్ సాధించాలంటే ఆరోగ్యం కావాలి. దానికోసం ప్రతి మున్సిపాలిటీలో కూడా త్రాగునీటి ఆవశ్యకత చాలా ఉంది. అందుకోసం తమద్వారా మంత్రి గారిని కోరేదేమంటే అనేక సంవత్సరాలుగా వినుకొండలో మంచినీటి సమస్య ఉంది. దానికోసం శాశ్వత మంచినీటి పథకంను ఇవ్వాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. దానితోపాటు డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. 10 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సరిగా పట్టించుకున్న పాపాన పోలేదు. అందువలన డ్రైనేజ్ పునర్‌నిర్మాణానికి అండర్ గ్రౌండ్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం అమృత స్కీమ్ కిందకు చిన్నచిన్న మున్సిపాలిటీలను పరిగణన లోకి తీసుకోవడం లేదు. కాబట్టి చిన్నచిన్న మున్సిపాలిటీలను కూడా అమృత్ స్కీమ్ లోకి తీసుకోవాల్సిందిగా కోరుతూ సంబంధిత మంత్రి గారిద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించాల్సిందిగా తమరిద్వారా కోరుతున్నాను. అలాగే హ్యాపి సండే వంటి కార్యక్రమాలను చేసుకునేందుకు ఒక చక్కని పార్కు అవసరం. ఆడిటోరియం కూడా అవసరం కాబట్టి ప్రతి మున్సిపాలిటీలోనూ ఒక పార్కును, ఆడిటోరియంను ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను. ఎన్‌ఆర్‌ఈజిఎస్ సహకారంతో గ్రామస్థాయిలో స్మశానాల అభివృద్ధి చాలా చక్కగా జరుగుతున్నాయి. అదేవిధంగా పట్టణాల్లోని స్మశానాలను కూడా చక్కగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉంది. తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమనగా

ప్రతీ మున్సిపాలిటీల్లోనూ హిందు, ముస్లీం, క్రిష్టియన్స్ స్మశానాలను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్ గారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఈరన్న గారు..

శ్రీ కె. ఈరన్న (మడకశిర): అధ్యక్షా, మడకశిర నియోజకవర్గం అనేది కర్నాటకకు అతి సమీపంలో ఉంటుంది. మడకశిర నియోజకవర్గంలో దాదాపు 1.80 లక్షల ఓటర్సు ఉంటే అందులో 60 నుండి 75వేల మంది ఓటర్లు ఒక్కలిగ కులస్తులు ఉన్నారు. ఆ ఒక్కలిగ కులం గతంలో ఓ.సీల్లో ఉండగా, గత ప్రభుత్వం ఆ కులంను బి.సీల్లో చేర్చారు. మడకశిర నియోజకవర్గం కర్నాటకు సమీపంలో ఉంది కాబట్టి ఉన్నత చదువులకు గాను కర్నాటకు వెళితే అక్కడ బి.సీని ఓ.సీగా చూస్తున్నారు కాబట్టి ఈ విషయంపై హైదరాబాద్ అసెంబ్లీలో కూడా చెప్పాను. ఇది రెండవ సారి చెబుతున్నాను. కాని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మా నియోజకవర్గంలో ఒక్కలిగలు ఎక్కువ శాతం ఉన్నారు కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒక్కలిగ.. బి.సీలను ఓ.బి.సీల జాబితాలో చేర్పిస్తే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టర్ గారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : పిల్లి అనంత లక్ష్మి గారు...

శ్రీమతి పిల్లి అనంతలక్ష్మి (కాకినాడ రూరల్): ధన్యవాదాలు అధ్యక్షా.. మా కాకినాడ రూరల్ మండలం తమ్మవరం గ్రామం ఉంది. ఎపిఐజీసి 300 ఎకరాలు తీసుకున్నారు. 1999వ సంవత్సరంలో తీసుకున్నారు. ఎకరం రూ.80,000/- చొప్పున రేటు కట్టారు. కాని అది కోర్టులో ఉంది. ఆనాటి నుండి ఇప్పటి వరకు రైతులు సాగు చేసుకుంటున్నారు. తరువాత చంద్రబాబు నాయుడు గారు అక్కడకు రావడం జరిగింది. అక్కడ రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన

తరువాత రైతులకు న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. ఇంటింటికీ తెలుగుదేశం వెళ్లిన సందర్భంలో వారు మాకు చంద్రబాబు నాయుడు గారు న్యాయం చేస్తారని చెప్పడం జరిగింది. చంద్రబాబు నాయుడు గారు అప్పట్లో అక్కడకు వచ్చినప్పుడు ...

( ఈ సందర్భంలో గౌరవ సభ్యురాలు శ్రీమతి పిల్లి అనంత లక్ష్మి గారు తమ చేతిలోని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజలతో కలిసి, ప్రజల మధ్య ఉన్న ఫొటోను సభాపతి గారికి చూపించారు.)

రైతులతో మీకు న్యాయం చేస్తామంటూ మాట్లాడిన ఆధారాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. మా కాకినాడ నియోజకవర్గంలో పి.వెంకటాపురంలో ఎస్.సీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ 10వ తరగతి వరకు ఉండగా అప్పుడు మంత్రి రావెల కిశోర్ బాబు ఆ స్కూల్‌ను సందర్శించిన సందర్భంలో ఆ స్కూల్ జూనియర్ కళాశాల స్థాయికి పెంచేందుకు హామీని కూడా ఇవ్వడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా ఆ స్కూల్‌ను జూనియర్ కళాశాల స్థాయి వరకు పెంచాల్సిందిగా కోరుతూనే ఉన్నాం. కానీ ఆఫైలు అక్కడే ఉంది, ఇంటికి వెళితే మేము చదువుకోలేము, మాకు ఇక్కడ కాలేజి ఏర్పాటు చేస్తే మేము చదువుకుంటామని ఆ స్కూల్ విద్యార్థులందరూ అడుగుతున్నారు. కాబట్టి అక్కడ ఆ స్కూల్ జూనియర్ కళాశాల స్థాయి వరకు అనుమతి ఇవ్వాల్సిందిగా తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మినిస్టర్ గారు..

శ్రీ నక్కా ఆనందబాబు (వేమూరు)ః గౌరవ సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః సత్యప్రభ గారు..

శ్రీమతి డి.ఎ. సత్యప్రభ (చిత్తూరు)ః మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాల అధ్యక్షా.. మా చిత్తూరులో గ్రౌండ్ వాటర్ చాలా తక్కువుగా ఉంటుంది. Ground water లో Dangerous elements ఉంటాయి ఇవి చాలా అపాయకరంగా మారి Cancer లాంటి జబ్బులకు .. Mercury లాంటిది కూడా ఉంటుంది. ఇది blindness కు brain damages.. చాలా అనువుగా ఉంటుంది. తరువాత అంతకంటే అపాయకారి Titanium. ఇది అన్నింటికంటే అపాయకారి. చాలా ఘోరంగా ఉంది. ఈరోజు ఆవుపాలల్లో DDT Traces కూడా కనపడుతున్నాయి. రాబోయో కాలంలో

పిల్లలకు తల్లిపాలు పట్టడంలో కూడా కష్టంగా ఉంటుంది. వీటినన్నింటిని అరికట్టాలంటే మన ముఖ్యమంత్రి గారి వల్లే సాధ్యమౌతుంది. ఇటువంటి సమయంలో మన ముఖ్యమంత్రి గారు తీసుకున్న హంద్రీ-నీవా, గాలేరు నగరి, పట్టిసీమ నీళ్లు వస్తే కాని దీని నివారణకు దారిలేదు. వీలైనంత త్వరలో మా చిత్తూరుకు ఆ నీళ్లిచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఇంతవరకు ఉన్నతమైన ఉద్దేశంతో త్రాగునీరు, సాగునీరు చిత్తూరుకు ఇస్తుంటే మాకు 14 గ్రామాలున్నాయి, ఆ చెరువులను అన్నింటిని కార్పోరేషన్‌లో కలిపారు. ఇవే కాకుండా చిత్తూరులో 62 చెరువులు ఉన్నాయి. వీటిని గతం 20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేసిన దిశగా అక్కడ కెనాల్స్ కాని, కట్టలు తెగిపోవడం చాలా వరకు ఉన్నాయి. ఈ సారి మంచి వర్షాలు వచ్చాయి. ఈసారి చాలా మంచి వర్షాలు వచ్చాయి.

12.10 PM

ఈసారి చాలా మంచి వర్షాలు వచ్చాయి. ముఖ్యమంత్రిగారు మొదటి నుంచీ హెచ్చరిస్తూనే వస్తున్నారు. ప్రొక్లైయిన్లు తీసుకుని, జె.సి.లు పెట్టుకుని చెరువులన్నీ శుభ్రం చేసుకుని నీళ్లు అన్నీ భద్రంగా కాపాడుకోండి అని చెప్పారు. ఇరిగేషన్ వాళ్లు ఊహించని విధంగా వర్షాలు రావడం వల్ల చెరువుల్లో నీరు నింపకపోవడం వల్ల చాలా అనర్థాలకు దారితీసే విధంగా ఈరోజు ప్రతీ చెరువులో ఎక్కడ ఏ దిశలో వెళ్లినా కూడా కొన్ని చెరువులు పక్కనే ఉన్న పల్లెలు మురుగునీటిని బాగా వదిలేస్తున్నారు. ఆ మురుగు నీటిని ట్రీట్‌మెంట్ చేసి అన్ని చెరువులకూ వదలాలని, ఎందుకంటే ఇప్పుడు కర్ణాటకలో కూడా మనమంతా పేపర్లో, టీవీల్లో చూడటం జరిగింది. చెరువులు పాడైపోతున్నాయి. So many of chemicals, fertilizers, bio medical chemicals వేసిన దానివల్ల అటువంటి పరిస్థితి మనకు రాకుండా, ఏ చిన్న చెరువు అయినా కూడా, నీటిని వదిలేటప్పుడు ఆ మురికి నీటిని శుద్ధి చేసిన పిమ్మట చెరువులను నింపాలని, ఎక్కడ ఏ పల్లెలో కూడా, కార్పోరేషన్‌లో నీటిని శుద్ధి చేయకుండా అలాగే వదులుతున్నారు. మా చిత్తూరు జిల్లాలో కూడా అదేవిధంగా చేస్తున్నారు.

అదేవిధంగా మాకు ఇప్పుడు గాలేరునగరి, హంద్రినీవా వస్తున్నాయంటే చాలా సంతోషంగా ఉంటే, దానికి కూడా మా దగ్గర శుద్ధి చేసే యంత్రాలు లేవు, దానిని మీ దృష్టిలో పెడుతున్నాము, అదేవిధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం మీద యాక్షన్ చేయమని Ministry of Environment & Forests, Government of India కు ప్రతిపాదించాలని మిమ్మల్ని దయచేసి కోరుతున్నాను. అలాగే United Nations Industrial Development Organization లో ఆంధ్రప్రదేశ్‌ను కూడా include చేస్తే బాగుంటుందని మీ దృష్టికి తెస్తున్నాము. ఇప్పటికే గుజరాత్, బిహార్, ఒడిశా, పంజాబ్‌లలో ఉన్నది. మనకు కూడా Model District Programme చాలా అవసరం. నీరు, న్యూట్రిషన్, ఆరోగ్యం,

మౌలికవసతుల్లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కూడా include చేయాలని మిమ్మల్ని కోరతున్నాను. అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుః గౌరవ సభ్యురాలు చెప్పినది నోట్ చేసుకున్నాము. తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః డా. కిమిడి మృణాళినిగారు.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తోటపల్లి ప్రాజెక్టును పూర్తిచేసి, ప్రజలకు అంకితం చేసిన శుభ సందర్భంలో మాప్రాంతంలోని ప్రజలు, రైతులందరూ కూడా చాలా ఆనందంగా ఉన్నారు. పంట ఉత్పత్తి పెరగటమే కాకుండా రెండు పంటలు కూడా వేసుకుని, అన్ని చెరువులూ కూడా నీటితో నిండి కలకలాడుతూ, కెనాల్స్‌లో నీళ్లు ప్రవహించి ఆనందంగా ఉన్న సందర్భం. అయితే చిన్న సమస్య ఏంటంటే, ఆ కెనాల్స్ తీసేటప్పుడు గ్రామంలోని ప్రజలు ఈ కెనాల్ తీస్తే గనుక అటువైపు మా పొలాలు ఉంటాయి, అటువైపు వెళ్లటానికి మాకు ఇబ్బందిగా ఉంటుంది, అదేవిధంగా పశువులు పశుగ్రాసం కొరకు వెళ్లటానికి ఇబ్బందిగా ఉంటుందని అక్కడ నిరోధించే సందర్భంలో మేమందరం కూడా ముఖ్యమంత్రిగారికి చెబుతాము, మీరు అడ్డగించకండి, మీరు కెనాల్ అడ్డగిస్తే గనుక మనకు తోటపల్లి ప్రాజెక్టే పూర్తి కాదు, కెనాల్ సిస్టం రాదు, నీళ్లు రావని వాళ్లకి సర్దిచెప్పి, foot over bridges ఇస్తామని చెప్పిన సందర్భంలో, 2015, ఫిబ్రవరి 9వ తేదీన గౌరవ ముఖ్యమంత్రిగారు చీపురుపల్లి వచ్చేటప్పుడు కూడా ఈ సమస్య చెప్పేటప్పుడు ఇమ్మీడియట్‌గా ఆ కెనాల్స్‌లో ఎక్కడైతే అవసరమో, అక్కడ foot over bridges ఇస్తామని కూడా మాట ఇవ్వడం జరిగింది. గౌరవ మంత్రివర్యులకు నిన్ననే నేను సభలో కూడా చెప్పాను. వారికి కూడా అవగాహన ఉంది. అయితే ప్రజల్లో తీవ్రమైన ఇబ్బంది ఉంది. మాకు ఈ కెనాల్స్‌కు foot over bridges ఇస్తామన్నారు. Foot over bridges ఇవ్వడం లేదని ప్రతీసారి అడుగుతున్నారు. గౌరవ మంత్రివర్యులకు కూడా దీనిమీద అవగాహన ఉంది, కానీ జీరో అవర్లో అడిగితే గనుక దానికి importance ఇంకా ఎక్కువగా పెరిగి మంత్రిగారు ఇమ్మీడియట్‌గా శాంక్షన్ చేస్తారనే ఉద్దేశంతో ఇప్పుడు నేను అడగటం జరుగుతోంది. కనుక ఇది ఒక ఇంపార్టెంట్ ఇష్యూగా తీసుకుని ఇమ్మీడియట్‌గా ఏదైతే మా నియోజకవర్గంలో foot over bridges అవసరమో, వాటి వివరరాలన్నీ కూడా గౌరవ

మంత్రివర్యులకు ఇస్తాను. సుమారు 15 వరకూ ఉంటాయి. అవి మంజూరు చేయవలసిందిగా మీద్వారా గౌరవ ఇరిగేషన్ శాఖామంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుగారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి ప్రాజెక్టు గురించి తెలియజేశారు. తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః లలిత కుమారిగారు.

శ్రీమతి కోళ్ల లలిత కుమారి (శృంగవరపుకోట)ః ధన్యవాదాలు అధ్యక్షా, ఆర్ అండ్ బి మరియు ఆర్‌డబ్ల్యుఎస్‌కు సంబంధించి ప్రధాన సమస్య నా నియోజకవర్గమైన ఎస్.కోటలో ఉంది. ఏదైతే విశాఖపట్నం, అరకు రోడ్డు నేషనల్ హైవేను ఆనుకుని ఆర్ అండ్ బి ఒక రహదారి ఎస్.కోట– బీమ్‌సింగ్ రోడ్డు ఉంది. మరి ఆరోడ్డులో 40 సంవత్సరాలుగా మంచినీటి పైపులైన్ రిపేరు కారణంగా రోడ్డు కూడా మరమ్మతులకు గురవ్వడం జరిగింది. దయచేసి ఇరు శాఖల మంత్రివర్యులను 25,000 జనాభా ఉన్న మేజర్ పంచాయతీలో మంచినీటి సమస్యకు రూ.2 కోట్లు, 40 సంవతసరాల క్రితం వేసిన పైపులైన్ పురాతనమైనది కారణంగా, రిపేర్లు కారణంగా పైపులైన్స్ కోసం రూ.2 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతు కోసం రూ.2 కోట్లు కావాలని తమరిద్వారా గౌరవ మంత్రివర్యులు ఇరువురూ ఈ సమస్యను పరిష్కరించి నిధులు మంజూరు చేయమని కోరుకుంటూ, సెప్టెంబరు 12వ తేదీన గౌరవ మంత్రివర్యులు శ్రీ లోకేష్ బాబుగారు కూడా మా నియోజకవర్గానికి వచ్చేటప్పుడు రూ.2 కోట్లు మంచినీటి పైపులైన్ మరమ్మతులకు కేటాయిస్తామని చెప్పడం జరిగింది. సత్వరమే ఇరువురు మంత్రులూ ఈ సమస్యను పరిష్కరించే దిశగా నిధులు మంజూరు చేయమని సుమారు రూ.4 కోట్లు, మంచినీటికి రూ.2 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డుకు రూ.2 కోట్లు నిధులు అవసరం గనుక ఇరువురి మంత్రులు నిధులు మంజూరు చేసి ఈ సమస్యను పరిష్కరించి మండల ప్రజలను ఆదుకోమని చెప్పి తమరి ద్వారా కోరుతున్నాను, ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ నక్కా ఆనందబాబుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాము, సంబధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కెఎస్‌ఎన్‌ఎస్ రాజుగారు.

శ్రీ కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజు (బాబు) (చోడవరం): ధన్యవాదాలు అధ్యక్షా, రెండు సమస్యలు, రెవెన్యూ శాఖకు సంబంధించినవే.. మా గ్రామీణ ప్రాంతంలో సుదీర్ఘ కాలంగా రైతాంగం, ప్రభుత్వ భూముల్లో వ్యవసాయం చేసుకుంటూ, మామిడి తోటలు, జీడి తోటలు వేసి పెంచుకుంటున్నారు. వాళ్లకి సుమారు ఈ మూడున్నర సంవత్సరాల్లో మన ప్రభుత్వ హయాంలో అసైన్‌మెంట్ కమిటీలు లేకపోవడం వలన పట్టాలు ఇవ్వడానికి ఇబ్బందిగా ఉంది. కొంతమంది గతంలో పట్టా పొంది ఉన్నా, అంతకంటే ఎక్కువ విస్తీర్ణం వాళ్ల యొక్క సాగులో ఉంటే దానిని rectify చేయడానికి కూడా Assignment Committees లేకపోవడం వలన అనేక భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. మీద్వారా ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే Assignment Committees పునరుద్ధరించి, ఈ భూ సమస్యలు ఏవైతే ఉన్నాయో, నియోజకవర్గాల్లో శాసనసభ్యులు అధ్యక్షులుగా, RDO garu Convener గా గతంలో ఉండేవి.. ఆవిధంగా చేస్తే ఆ సమస్యలన్నీ పరిష్కరించడానికి అవకాశం ఉంటుంది. ఇది ఆర్థికంగా కూడా ప్రభుత్వానికి భారం కాదు. MLA లు ఛైర్మన్‌లుగా ఉంటారు కాబట్టి, అన్ని సమస్యలూ పరిష్కారానికి ఒక చక్కటి వేదిక. రైతాంగం కూడా వారికి ఏ భూములు అయితే ఉన్నాయో వారికి పాసుపుస్తకం, టైటిల్ డీడ్ ఇస్తే వాళ్లు కూడా ఆనందిస్తారు, మంచి జరుగుతుంది. ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని మీద్వారా రెవెన్యూ శాఖ Assignment Committees పునరుద్ధరించాలని ఒక సూచన.

రెండవ అంశం రెవెన్యూ డివిజన్లు. రాష్ట్రంలో అవసరాన్ని బట్టి రెవెన్యూ శాఖ ద్వారా ప్రతిపాదన వచ్చి ప్రభుత్వం దగ్గర పెండింగ్ ఉంది. ఈ రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుచేస్తే పరిపాలనా సౌలభ్యం కలుగుతుంది. గతంలో కూడా మాండలిక వ్యవస్థను తీసుకురావడానికి పరిపాలనా సౌలభ్యం కోసం చేశారు. నేను వేరే రాష్ట్రాలతో పోల్చటం లేదు. జిల్లాలను ఏర్పాటుచేసి పరిపాలనా సౌలభ్యం కోసం అనేక సంస్కరణలు తీసుకొస్తున్నారు. రెవెన్యూ డివిజన్లు కూడా ఏర్పాటు చేస్తే మన రాష్ట్రంలో కూడా ఎక్కడైతే అవసరం ఉన్నాయో, ప్రభుత్వం దగ్గర సుమారు సంవత్సరనర నుంచి పెండింగ్‌లో ఉంది. ఆ విషయం కూడా క్లియర్ చేస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ప్రజల్లో కూడా పరిపాలనా సౌలభ్యం కోసం, కొన్ని డివిజన్స్‌లో 30 నుంచి 40 మండలాలు ఉన్నాయి. RDO గారిని కలవాలి అంటే సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉంది. ఈ రెండు విషయాలు రెవెన్యూ శాఖకు సంబంధించి తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తూ, సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మినిష్టరుగారు.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. సంబధిత మంత్రిగారికి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః రావెల కిశోర్‌బాబుగారు.

శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు) ః ధన్యవాదాలు అధ్యక్షా, బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారు ఈ తాడిత పీడిత దళిత వర్గాల కోసం సుదీర్ఘమైన పోరాటాలు, త్యాగాలు చేసి, రిజర్వేషన్లు అనే ఒక మంచి అవకాశాన్ని సాధించి పెట్టిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ రిజర్వేషన్లు ఏవైతే ఉన్నాయో ఇవన్నీ కూడా ఎస్సీల్లో ఉన్న ఉప కులాల వారందరికీ కూడా సమానంగా అందటం లేదనే భావన గత ఎన్నో ఏళ్లుగా భారతదేశ వ్యాప్తంగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో కూడా గత 23 సంవత్సరాలుగా మాదిగలు రిజర్వేషన్‌లో సమాన అవకాశం కోసం, సమానమైన వాటా కోసం జనాభా నిష్పత్తి ప్రకారం ఉద్యమం కూడా చేస్తున్నారు. ఇందులో భాగంగా స్వర్గీయ ఎన్‌టి రామారావుగారు పార్టీ స్థాపించినప్పుడు అరుంధతీల అభ్యున్నతికి కృషి చేస్తామని చెప్పి ఆరోజు మానిఫెస్టోలో కూడా పేర్కొనటం జరిగింది. అరుంధతీలు అంటే మాదిగలు. గతంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలను నిర్లక్ష్యం చేసినప్పుడు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దగ్గర్నుంచి నేటి వరకూ కూడా వెనుకబడిన కులాలైన మాదిగ కులాలకు ప్రత్యేకమైన శ్రద్ధ చూపిస్తూ, వారికి రాజకీయంగా అన్ని రంగాల్లో గౌరవం, గుర్తింపు ఇచ్చింది తెలుగుదేశమే. ఇందులో భాగంగా అందరికీ సమాన అవకాశాలు రావాలి. ఎస్సీల్లో ఉన్న ఉప కులాల వారందరికీ కూడా సమాన అవకాశాలు, రిజర్వేషన్లు అందాలని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారి యొక్క ఆమోదంతో నేను మంత్రిగా ఉన్నప్పుడు జి.ఒ. నంబరు 25 జారీ చేయటం జరిగింది. ఈ జి.ఒ. నంబరు 25 ఏదైతే ఉందో ఈ జి.ఒ. ఒక సామాజిక న్యాయానికి సంబంధించిన జి.ఒ. ఎస్సీల్లో ఉన్న ఉప కులాల వారందరికీ కూడా రిజర్వేషన్లలో సమాన అవకాశాలు ఇవ్వాలి, non statutory benefits అనేవి కూడా ఉప కులాల వారీగా సమానంగా ఇవ్వాలనే ఉద్దేశంతో తేదిః 01.05.2015న జి.ఒ. ఇవ్వటం జరిగింది.

12.20 PM

ఈ జీఓలో ఉన్న ఒక ముఖ్యమైన అంశమేమంటే SC, ST Sub-Plan ఏదైతే ఉందో ఆ నిధులు 33 డిపార్ట్‌మెంట్స్‌కు మనం అలాట్ చేసి ఖర్చు చేస్తున్నాం. అనేక సంక్షేమ పథకాలకు ఈ నిధులు ఖర్చు పెడుతున్నాం. నిధులు ఖర్చు పెట్టే ప్రాసెస్‌లో కూడా సమానంగా ఎస్సీలలో ఉండే మాదిగ, మాదిగ ఉప కులాలు, ఎస్టీలలో మాల, మాల ఉప కులాలు అందరికీ సమానంగా అవకాశాలు కల్పించేవిధంగా, సమ

న్యాయం జరిగేవిధంగా, సమానంగా అభివృద్ధి జరిగే దిశలో ఖర్చుపెట్టాలని ఆ జీవో నెం.25 లో పేర్కొనడం జరిగింది. SC, ST Sub-plan act ప్రకారమే చేయడం జరిగింది.

40 లక్షల మాదిగల తరఫున గౌరవ మంత్రి గారిని సభాముఖంగా అడుగుతున్నాను. అత్యంత వెనుకబడిన మాదిగలు, మాదిగ ఉప కులాలకు న్యాయం చేసే విధంగా జీవో నెం.25 ను అమలుచేయవలసిందిగా ఈ సభాముఖంగా నేను మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మంత్రి గారూ..

శ్రీ నక్కా ఆనంద బాబు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : గొల్లపల్లి సూర్యారావు గారూ..

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): సార్, ఈవేళ మన రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకం చాలా వేగవంతంగా అమలు అవుతున్న విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన దృష్టిపెట్టి గృహ నిర్మాణ పథకాన్ని ముందుకు తీసుకొవెళుతున్న ఈ తరుణంలో, Scheduled Castes, Scheduled Tribes ఈ రెండు కులాల వారు కూడా అందరితో సమానంగా అందుకొని ఆ గృహ నిర్మాణాన్ని అనుకున్న సమయంలో పూర్తిచేసుకోలేకపోతున్నారు. దానికి కారణం వారికి ఉన్న ఆర్థిక వెనుకబాటుతనం.

ఈ ప్రభుత్వం త్రికరణశుద్ధితో ఎస్సీ, ఎస్టీకు చెందిన సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా వినియోగించడమే కాకుండా Scheduled Castes, Scheduled Tribes ఈ రెండు కులాల వారు ఎక్కడైతే నివసిస్తూ ఉన్నారో, ఆ ప్రాంతాలకు ఒక ప్రత్యేకమైన నిఘాతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొని వెళుతున్నారు. అందరితో సమానంగా పరిగెత్తుకెళ్లి, అందరితో గృహాల నిర్మాణం చేసుకోలేని Scheduled Castes, Scheduled Tribes ఉన్నారో, ఈ రెండు కులాల వారి అభ్యున్నతి కోసం రాజ్యాంగం అందించిన స్ఫూర్తితో మన రాష్ట్రం పగడ్బందీగా అమలుచేస్తున్న నిధులు, తద్వారా వస్తున్న అభివృద్ధిని మనం అమలు చేస్తున్నామో, అందులో భాగంగా ఈ గృహ నిర్మాణ సందర్భంగా గృహ నిర్మాణం పూర్తిగా చేసుకోడానికి, Scheduled Castes, Scheduled Tribes ఉన్నారో, ఈ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఒక్కొక్క ఇంటికి రూ.20,000 లేదా రూ.30,000 అని గృహ నిర్మాణం చేసుకోడానికి ముందుకు వచ్చి, ప్రభుత్వం ఎవరికైతే మంజూరు చేసిందో వారికి నిధులు ఖర్చు చేసే సందర్భంలో ప్రభుత్వం దృష్టి

పెట్టాలని, ఆవిధంగా కూడా ప్రభుత్వం ఆలోచించి, ఎవరైతే ప్రభుత్వ సహాయంతో గృహాలు నిర్మించుకుంటున్నారో వారికి కాస్త వెసులుబాటుగా, అందరితోపాటు సమానంగా గృహాల నిర్మించుకొనే ప్రోత్సాహాన్ని, ఈ నిధుల నుంచి ఆర్థిక సహాయం వారికి ఇచ్చేవిధంగా ప్రభుత్వం చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మంత్రి గారూ..

శ్రీ నక్కా ఆనంద బాబు : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : కొమ్మాలపాటి శ్రీధర్ గారూ..

శ్రీ కొమ్మాలపాటి శ్రీధర్ (పెదకూరపాడు): అధ్యక్షా, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ కోసం గతంలో మొదటి విడతగా కొన్ని శాంక్షన్స్ మంత్రివర్యులు ఇచ్చారు. అదే సమయంలో అంబడిపూడి రిపేర్ల కోసం ప్రతిపాదన పంపడం జరిగింది. దానిని త్వరతగతిన మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. మూడు గ్రామాల రైతాంగానికి ఇబ్బందిగా ఉంది.

అదేవిధంగా సాగర్ చివరి భూములకు లిఫ్ట్ ఇరిగేషన్ కోసం సుమారు ఒక యాభై వేల ఎకరాల రైతులకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో ప్రతిపాదనలు, ఎస్టిమేషన్స్ పంపడం జరిగింది. వాటిని త్వరతగతిన మంజూరు చేయాల్సిందిగా మంత్రి కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మంత్రి గారూ..

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : నోట్ చేసుకున్నాం అధ్యక్షా, తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : రవికుమార్ గారూ..

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): పిటీషన్స్‌కు కూడా సభలో సమయం కేటాయించాలని గౌరవసభ్యులందరూ కోరుతున్నారు అధ్యక్షా. రేపటి నుంచి మన బిజినెస్‌లో కూడా పిటీషన్స్‌కు కొంత సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిస్టర్ గారూ..

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : నోట్ చేసుకున్నాం అధ్యక్షా, తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : తేనీటి విరామం, tea break.

(సభ మధ్యాహ్నం 12 గంటల 25 నిమిషాలకి తేనీటి విరామం కొరకై వాయిదా పడింది)

12.40 PM

(స్వల్ప విరామనంతరం సభ మరలా 12.46ని.లకు ప్రారంభమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: A Short Discussion on Health Sector. డా.మృణాళినిగారూ.

డా. కిమిడి మృణాళిని: అధ్యక్షా, ఈరోజు వైద్య, ఆరోగ్యశాఖపైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రధానంగా ఈరోజు ఈ రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా, ఒక మెడికల్ హబ్‌గా మార్చాలనే ఉద్దేశంతో అనేక సంస్కరణలు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తీసుకురావడం జరిగింది. ప్రధానంగా ప్రతీ మనిషికి ఆరోగ్యం అనేది ప్రధానమైన అంశం. ఆరోగ్యాన్ని ప్రజలకు అందచేయడంలో ఏవిధమైన చర్యలు చేపట్టాలి. ఏ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే విధంగా శ్రీకారం చేపడుతూ, అనేక కార్యక్రమాలను గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభించడం జరిగింది. ప్రధానంగా ఈరోజు ఎన్టీఆర్ వైద్య సేవలు. ఇందులో 938పరీక్షలు గత ప్రభుత్వంలో ఉంటే, ఈరోజు 1040రకాలైన అనారోగ్యాలకు వైద్య సేవలు అందించే దిశగా మన ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి నేతృత్వంలో ముందుకు వెళుతోంది. ఈ ఎన్టీఆర్ వైద్య సేవల్లో ప్రధానంగా వైద్య పరీక్షలు. బాగా చదువుకున్న వాళ్ళు, డబ్బు ఉన్నా వాళ్లు ప్రతీ మూడు నెలలకో, ఆరు నెలలకో డాక్టర్ దగ్గరికి వెళ్లి పరీక్షలు చేయించుకొని, డాక్టర్ ఏదైతే prescribe ఇస్తారో, రక్త పరీక్షలతోబాటు వైద్య పరీక్షలు చేయించుకుంటారు, దానికి సుమారు మూడు నుంచి 5వేల రూపాయల వరకు ఖర్చు అవుతోంది. సామాన్యుడు రోటీన్‌గా రక్త పరీక్షలు, వైద్య పరీక్షలు చేయించుకోవాలంటే మూడు నుంచి ఐదు వేలు ఖర్చు పెట్టడం అనేది తన స్తోమతకు తగినది కాదు. ఏదైనా అనారోగ్యం వస్తే డాక్టర్ దగ్గరకి వెళ్లే పరిస్థితి. ఈ మూడు వేలు ఉంటే ఈనెలకి కుటుంబ పోషణకి సరిపోతుందని ఆలోచిస్తారు. అలాంటి నేపథ్యంలో ప్రతీ పేదవాళ్లకికూడా వైద్య సేవలు, వైద్య పరీక్షలు అందాలనే దృక్పదంతో ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఏవైతే పిహెచ్‌సిలు ఉన్నాయో, పిహెచ్‌సి స్థాయిలో 12రకాల వైద్య పరీక్షలు. సిహెచ్‌సి స్థాయిలో 19రకాల రక్త పరీక్షలు, జిల్లా ఆసుపత్రికి

వచ్చేసరికి 44రకాల రక్త పరిక్షలు చేపట్టడం జరుగుతోంది. ఈవిధంగా ప్రతీ పేదవాడు కూడా అందుబాటులో ఉండే విధంగా అన్న సంజీవని అనేటువంటి, సంజీవనిగా ఒక ప్రాణానికి ఆధారమైన సంజీవనిగా ఎన్టీఆర్ ఆరోగ్య సేవలు అనేవి, ఈరాష్ట్రంలో కోటీ నలభైలక్షల పేద కుటుంబాలకి అందుబాటులో ఉండి వాటికి సేవలు అందించడం జరుగుతుంది.

అదేవిధంగా చూస్తే, మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాం. ప్రధానంగా ఈరాష్ట్రంలో ఉన్న మహిళలకు అనేక అంశాల్లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. సాధారణంగా పెళ్లై గర్భం ధరించిన దగ్గర నుంచి పుట్టేబిడ్డ ఆరోగ్యంగా పుట్టడం వరకు కూడా ఆ తల్లి ఆరోగ్య పరిరక్షణ కోసం అనేకమైన సేవలు ఇస్తూ, ప్రధానంగా మహిళల్లో రక్తహీనత అనేది ఉండకూడదు. డెలివరి సమయంలో రక్తహీనత ఉంటే మహిళల్లో maternal mortality rate పెరుగుతుంది.

12.50 PM

అదేవిధంగా పుట్టేబిడ్డకు రోగనిరోధక శక్తి తక్కువగా ఉండి శిశు మరణాల రేటు పెరుగుతుంది కనుక తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే చక్కని ఆరోగ్యం ఉండాలని, రక్తహీనత అనేది ఉండకూడదని మహిళ గర్భం ధరించిన సమయం నుంచి గ్రామస్థాయిలో ఎ.ఎన్.ఎమ్.లు వెళ్లి వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి, వైద్యురాలితో పరీక్షలు చేయించి తగిన మందులు, సూచనలిచ్చి ప్రసవం సమయంలో తప్పకుండా ఆసుపత్రికి వెళ్లే విధంగా ఈరోజు శ్రీ చంద్రబాబు నాయుడుగారి నేతృత్వంలో మన ప్రభుత్వం పనిచేస్తోంది. ఆవిధంగా మనం తీసుకునే చర్యలవల్ల ఈ రాష్ట్రంలో ప్రసూతి మరణాల రేటు మరియు శిశు మరణాల రేటును తగ్గించే పరిస్థితికి రావడం జరిగింది.

అధ్యక్షా, బ్రెస్ట్ క్యాన్సర్ అనే వ్యాధి మహిళల్లో అతి ప్రధానమైన, ప్రమాదకరమైన వ్యాధి. గర్భకోశ ముఖద్వారం క్యాన్సర్ కూడా మహిళలకు చాలా ప్రమాదకరమైనది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ లేదా సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలు కనిపించినా వాటిని బయటకు చెప్పుకోవడానికి సందేహించి సిగ్గుతో లేదా భయంతో గానీ ఆ వ్యాధి ముదిరేవరకూ అలాగే ఉండిపోతారు. కానీ, అటువంటి పరిస్థితులు మహిళల్లో రాకూడదు. వారిలో ఆరోగ్యానికి సంబంధించినటువంటి అవగాహన తీసుకురావాలని మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాములను ప్రవేశపెట్టి ప్రధానంగా బ్రెస్ట్ క్యాన్సర్ లేదా సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించిన అవగాహన కల్పించడానికి ఇంచుమించు ప్రతి జిల్లాలో నాలుగు సెంటర్లలో శిక్షణనివ్వడం జరుగుతోంది. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రధానంగా ప్రతి మహిళ స్నానం చేసేటపుడు వారానికి ఒకసారైనా బ్రెస్ట్‌ను పరిశీలన

చేసుకుని కందిగింజంత పెరుగుదల ఏదైనా అక్కడ కనిపిస్తే, వెంటనే డాక్టరు వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకుంటే ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడవచ్చనే విధానంలో నేడు బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన మరియు ట్రీట్‌మెంట్‌ను ఇవ్వడానికి ప్రధానంగా ఈ మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాములను రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది. అదేవిధంగా, సర్వైకల్ క్యాన్సర్లలో ప్రధానంగా పాప్‌స్మియర్ వైద్యపరీక్ష అనేది చాలా అవసరం. ఈ వైద్యపరీక్షను కమ్యూనిటీ హెల్త్ కేంద్రాల్లో కూడా పెట్టాలని అడుగుతున్నాము. ఈరోజు జిల్లాల్లో గానీ, గోషా ఆసుపత్రుల్లో గానీ, పాప్‌స్మియర్ వైద్యపరీక్ష అవకాశాన్ని ఇవ్వాలి. బయాప్సీ టెస్ట్‌ను కూడా మన ముఖ్యమంత్రిగారి చలవ వల్ల మనం ఇప్పుడు ఏర్పాటుచేసుకుంటున్నాము. ఈ రెండు అతి ప్రమాదకరమైనటువంటి వ్యాధుల నుంచి మహిళలను రక్షించడానికి ఈ మెటర్నల్ హెల్త్ ప్రోగ్రాములను ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది.

అధ్యక్షా, చాలామంది మహిళలు నేడు థైరాయిడ్ సమస్యతో ఎక్కువగా బాధపడుతున్నారు. థైరాయిడ్ వల్ల శరీరంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయి. అది తక్కువగా ఉన్నా, ఎక్కువగా ఉన్నా ప్రమాదమే. థైరాయిడ్ పరీక్షను కూడా నేడు ముఖ్యమంత్రి గారు ఎన్.టి.ఆర్. ఆరోగ్య పరీక్షలలో చేర్చడం జరిగింది. 45 సంవత్సరాల తర్వాత మహిళల్లో ఏదైతే హార్మోన్ల అసమతుల్యత వస్తుందో, దానిని కూడా గుర్తించి తగిన ట్రీట్‌మెంట్‌ను కూడా ఇవ్వడానికి ఎన్.టి.ఆర్. వైద్యపరీక్షలలో మన ముఖ్యమంత్రిగారు పెట్టడం జరిగింది. ఈ విధంగా మహిళలకు అత్యవసరమైన సేవలు ప్రభుత్వం అందిస్తూనే తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఒక మహిళ ఆసుపత్రికి వచ్చి ప్రసవం అయిన తర్వాత సేఫ్ డెలివరీతో తల్లిని, బిడ్డను వారి స్వంత ఇంటికి పంపించడం కోసం తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఏర్పాటుచేయడం జరిగింది. ఆ విధంగా మహిళలకు, ప్రజలందరికీ అవసరమైన అన్ని ఆరోగ్య కార్యక్రమాలను చేస్తూ, గ్రామాల నుంచి ఇంకా ఆసుపత్రులకు రాలేనటువంటి వారికి చంద్రన్న సంచార చికిత్స వైద్యశాలలను కూడా ఏర్పాటుచేసి పట్టణ పరిధిలో 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న 13 వేల గ్రామాలకు చంద్రన్న సంచార చికిత్స వైద్యశాలలు వెళ్లి అక్కడే డాక్టరు, ఫార్మాసిస్ట్, ఎ.ఎన్.ఎమ్. ఉండి కావలసినటువంటి చికిత్సలను రోగులకు అందిస్తూ, రోగుల రక్త నమూనాలను కూడా సేకరించడం జరుగుతోంది. ఆవిధంగా చంద్రన్న సంచార చికిత్స వైద్యశాలలు పనిచేస్తున్నాయి.

అధ్యక్షా, పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులు మరియు జర్నలిస్టులకు కూడా హెల్త్‌కార్డులను ఇచ్చి వారికి నగదు రహిత చికిత్సను అందించడంలో రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. జనరిక్ మందులను కూడా రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది. ఇది చాలా

మంచి కార్యక్రమం. ఈరోజు మనం మందులషాపుకు వెళ్లి ఏదైనా మందులు కొనాలంటే, కనీసం రూ. 500 లు నుంచి రూ. 1000 ల వరకూ ఉంటాయి. కానీ, జనరిక్ మందులను ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదవారి కోసం గౌరవ ముఖ్యమంత్రి గారు సరఫరా చేయడం వల్ల రూ. 100 ల రేటున్న మందు కేవలం రూ. 30 లకే లభ్యమవుతుంది. కానీ, చాలామందిలో ఒక అపోహ ఏమిటంటే, రూ. 100 ల రేటుండే మందు రూ. 30 లకే వస్తుంది కనుక ఏదైనా నాణ్యతా లోపం ఉందేమోనని అనుకుంటున్నారు. ఈ జనరిక్ మందులు ప్రభుత్వం డైరక్టుగా పేదవారి కోసం కంపెనీల నుంచి తీసుకోవడం, వీటిపై ఎటువంటి ట్యాక్సులు లేకపోవడం వల్ల జనరిక్ మందులను తక్కువ ధరకు ఇవ్వగలుగుతున్నామని మనం చెబుతూనే ఉన్నాము. కావున ప్రతి ఒక్కరూ జనరిక్ మందులను వినియోగించుకునే దిశగా మనం వారిని ప్రోత్సహిస్తున్నాము. అయితే, గ్రామస్థాయిలో, మండల స్థాయిలో మరియు నియోజకవర్గ స్థాయిలో ఉన్న పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు దీనిపై ఒక అవగాహన కలిగింది. ఈ జనరిక్ మందుల వల్ల మాకు గతంలో రూ. 1000 లు నెలకు ఖర్చయితే, ప్రస్తుతం అవి రూ. 300 లకే వస్తున్నాయని వారు మాతో చెబుతున్నారు.

అధ్యక్షా, ఎవరికి ఎప్పుడు అవసరమైనా వెంటనే రక్తం సరఫరా చేసే విధంగా బ్లడ్ బ్యాంకులను కూడా పెద్ద సంఖ్యలో పెట్టడం కోసం ఈ రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. నేడు ఆసుపత్రుల్లో ఎవరైనా పేదవారు చనిపోతే వారి స్వంత ఊరికి తీసుకువెళ్లడానికి వారు ఎన్నో ఇబ్బందులను పడుతున్నారు. ఎందుకంటే, ట్యాక్సీవారు డెడ్ బాడీలను తీసుకువెళ్లడానికి ఒప్పుకోరు. ఒకవేళ తీసుకువెళ్లాలంటే అత్యధిక రేట్లు చెబుతారు. దాని నుంచి పేదవారిని రక్షించడం కోసం మహాప్రస్థానం కార్యక్రమంలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆయా ఆసుపత్రుల వద్ద ప్రభుత్వ వాహనాలను ఏర్పాటుచేసి గ్రామాల్లోని వారి స్వంత ఇంటికి డెడ్ బాడీలను తరలించే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఈ కార్యక్రమం కూడా పేదలకు ఎంతో ఉపయోగపడే కార్యక్రమం అని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఉపాధి హామీ కూలీలకు ఒక కార్మికుడిగా ముఖ్యమంత్రిగారు వారి పరిస్థితిని అర్థం చేసుకుని ఎవరికైనా పనిచేసే సమయంలో చిన్నచిన్న గాయాలయితే, వెంటనే వారికి చికిత్స చేయడం కోసం మెడికల్ కిట్‌లను కూడా ఏర్పాటుచేయడం జరుగుతోంది. ఎమ్.బి.బి.ఎస్. విద్యార్థులకు నేడు ట్యాబ్‌లను కూడా సమకూర్చి వారిలో విద్యానైపుణ్యాలను పెంపొందించే దిశగా గౌరవ

ముఖ్యమంత్రిగారు పనిచేయడం జరుగుతోంది. ఆసుపత్రిలో ప్రసవం జరిగాక మహిళను, బిడ్డను తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కించే ముందే ఆ పసిపిల్ల యొక్క జనన ధ్రువపత్రం కూడా వారికి అందజేయడం జరుగుతోంది. ఎవరైనా ఆసుపత్రిలో చనిపోతే వెంటనే మరణధృవపత్రం కూడా వారికి అందజేయడం జరుగుతోంది. ఈ ధ్రువపత్రాల కోసం నెలల తరబడి ఆసుపత్రుల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా ముఖ్యమంత్రి గారు ఈ విధమైన చర్యలు తీసుకోవడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో ఉద్దానం ప్రాంతంలో గానీ, ప్రకాశం జిల్లాలో కనిగిరి ప్రాంతంలో గానీ, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులు అత్యధికంగా ఉన్నారు. వారికి సరైన చికిత్సను అందించడం కోసం రాష్ట్రస్థాయిలో 19 డయాలసిస్ యూనిట్లను ముఖ్యమంత్రి గారు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ విధంగా పేద ప్రజానీకానికి అన్నిరకాల వైద్యసేవలను ఈ రాష్ట్రప్రభుత్వం అందించడం జరుగుతోంది.

అధ్యక్షా, పేదవారిలో ఆరోగ్యంపై అవగాహన అనేది చాలా అవసరం. Prevention is better than cure. అందువల్ల వ్యాధి రాకుండా నియంత్రించుకోవడం కోసం పేదవారికి అవగాహన చాలా అవసరం. దానిలో ప్రధానంగా పరిశుభ్రత అనేది చాలా అవసరం. పచ్చదనానికి, పరిశుభ్రతకు నేడు పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అవగాహన తీసుకువస్తున్నారు. డెంగ్యూ, స్వైన్‌ఫ్లూ జ్వరాలు, మలేరియా, ఫైలేరియా, సెరిబ్రల్ మలేరియా వంటి వ్యాధుల నియంత్రణకు అవగాహన కోసం దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని కూడా రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరిలో అవగాహనను తీసుకురావడం జరుగుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా పిల్లలు భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని, మలవిసర్జన తర్వాత చేతులు కడుక్కోవాలని పాఠశాలల్లో చదివే పిల్లలకు హ్యాండ్‌వాష్ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటుచేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే మహిళలకు కూడా పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించడం జరుగుతోంది. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను ఎక్కించేముందు ఏదయితే బేబికిట్‌ను ఇస్తున్నామో, ఆ బేబికిట్‌లో హ్యాండ్‌వాష్‌ను కూడా ఇస్తున్నామంటే ప్రతి తల్లి బిడ్డకు పాలు ఇచ్చేముందు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని కూడా మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరూ మలవిసర్జన అనేది బహిరంగ ప్రదేశాల్లో చేయకుండా Open Defecation Free (ODF) రాష్ట్రంగా ఈ రాష్ట్రాన్ని తీసుకువెళ్తే తప్ప పేద ప్రజల ఆరోగ్యాన్ని మన రాష్ట్రంలో పరిరక్షించుకోలేమని మన ముఖ్యమంత్రి గారు తగిన చర్యలు తీసుకుంటూ, 2018-19 సంవత్సరానికి ఈ రాష్ట్రాన్ని ఓ.డి.ఎఫ్. రాష్ట్రంగా చేయాలనే దిశగా ఆయన ముందుకు వెళుతున్నారు.

మ.1.00

ఆవిధంగా చేస్తూ 2002లో భారత వైజ్ఞానిక లెక్కల ప్రకారం మనకున్న బడ్జెట్‌లో వైద్యఆరోగ్య శాఖకు 7శాతం నిధులు కేటాయించాలి. భారతదేశంలోని 28 రాష్ట్రాలలో కేవలం 5.4శాతం మాత్రమే ఆరోగ్యశాఖకు కేటాయిస్తుంటే గత పదిసంవత్సరాల కాంగ్రెస్ పాలనలో వైద్య ఆరోగ్యశాఖకు కేవలం నాలుగుశాతం మాత్రమే కేటాయించారు. మన ముఖ్యమంత్రిగారు వైద్య ఆరోగ్యశాఖకు పెద్ద పీట వేస్తూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ఈ సంవత్సరం ఈ శాఖకు రూ.7020కోట్లు కేటాయించి గత సంవత్సరం కంటె 15.31శాతం అధిక నిధులకు కేటాయించడంద్వారా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారు ఆరోగ్యరంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి పేదవాడికి ఆరోగ్యసేవలు అందించే దిశగా ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలందరూ ఎన్టీఆర్ వైద్యసేవలను వినియోగించుకొనే దిశగా ప్రభుత్వాసుపత్రులలోని డాక్టర్లు ఎంతో నిష్ణాతులు కాబట్టి వారి సేవలను వినియోగించుకొనేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మీద్వారా రాష్ట్ర ప్రజానీకాన్ని కోరుకుంటున్నాను. నాకు ఇలాంటి చక్కని అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

డా.బి.జయనాగేశ్వరరెడ్డి (ఎమ్మిగనూరు)ః అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత ముఖ్యమైన వైద్య ఆరోగ్యంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. రాష్ట్ర విభజన తర్వాత అభివృద్ధి సంక్షేమాలను రెండు కళ్లుగా భావించి ముందుకెళుతూ ఆనందాన్ని కీలకంగా చూస్తూ ఆరోగ్యాన్ని అత్యంత కీలక వ్యవస్థగా మారుస్తూ ముఖ్యమంత్రివర్యులు అనేక కీలక కార్యక్రమాలు, అత్యధికంగా బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇపుడు ప్రజలందరికీ ఆరోగ్యం ఉండాలని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. గత పాలకులలాగా కాకుండా ఈరోజు వినూత్నంగా అనేక కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇపుడే గౌరవ శాసనసభ్యురాలు మృణాళిని గారు చెప్పినట్లుగా ఎన్టీఆర్ ఉచితసేవ గానీ, తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ గానీ, చంద్రన్న సంచార చికిత్సగానీ, ఎన్టీఆర్ బేబీ కిట్స్‌లాంటి అనేక వినూత్న కార్యక్రమాలు తీసుకొచ్చి పేదవారికి ఆరోగ్యం అందించడంలో ఏమాత్రం రాజీ పడకుండా రాష్ట్రంలో ఆర్థికలోటుతోబాటు అనేక ఇబ్బందులున్నా పేదవారిని దృష్టిలో పెట్టుకొని వారికి వైద్యాన్ని అందించాలనే దృష్టితో ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. వైద్య రంగంలో అపార అనుభవమున్న మీరు అధ్యక్షస్థానంలో ఉండగా ఈ చర్చ జరుగుతుండడం, అందులో నేను పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు వజ్రసంకల్పంతో ప్రజలకు ఆరోగ్యాన్ని చేరువ చేయాలని ప్రయత్నిస్తున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో చాలా పెయిన్ పాయింట్లున్నాయి. క్షేత్రస్థాయిలో అత్యంత కీలకమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన అవసరముంది. క్షేత్రస్థాయిలో అత్యంత కీలకమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెడికల్ ఆఫీసర్, సూపర్‌వైజర్, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు ఉంటారు. సూపర్‌వైజర్, ఎఎన్ఎం, ఆశ వర్కర్లు నెలలో 20రోజులు ఫీల్డ్‌లో ఉంటారు. కానీ క్షేత్రస్థాయిలో

డేటాను మేనేజ్ చేసే వ్యక్తులు ఒక్కరూ కూడా లేరు. ఆశ వర్కర్ల దగ్గర సాధారణంగా ఉండవలసిన ఓఆర్ఎస్, పారాసిటమాల్ టాబ్లెట్లు సరిపోయినంత ఉండడంలేదు.

గౌరవనీయులు లోకేశ్ బాబు గారు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత అంగన్‌వాడీలను క్షేత్రస్థాయిలో బ్రహ్మాండమైన అసెట్‌గా క్రియేట్ చేస్తున్నాం. అంగన్‌వాడీ సెంటర్లను నేను ఇపుడు ఎందుకు ప్రస్తావిసున్నానంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అత్యంత కీలకమైన సబ్‌సెంటర్లు, కానీ సబ్‌సెంటర్లకు ఏ గ్రామంలో కూడా భవనాలు లేకపోవడం, ఎపిహెచ్ఎంఐడిసి ఆ విషయంలో దృష్టి పెట్టకపోవడంవల్ల సబ్‌సెంటర్లకు ఉండాల్సిన లింక్ లేకుండా పోతుంది. ఎఎన్ఎంలకు ఇస్తున్న జీతాలలోనే వారు ప్రత్యేకంగా నిర్వహించుకోవడంవల్ల చాలా ఇబ్బందికర పరిస్థితికి గురిచేస్తుంది. ఎఎన్ఎంలు ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. నేషనల్ హెల్త్ మిషన్ ఫండ్స్ ఉన్నాయి. ఎఎన్ఎంల నియామకం చేపట్టకపోవడంవల్ల క్షేత్రస్థాయిలో లోపభూయిష్టంగా ఉండడంతో ఇబ్బందులు జరుగుతున్నాయి. నిన్న కూడా ఇదే అంశంపై మాట్లాడినపుడు మంత్రిగారు సమాధానం చెబుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఫేస్ లిఫ్ట్ గానీ, బెడ్‌షీట్లు మార్చడంగానీ, పేషెంట్ యాంబియెన్స్ గానీ, రిసెప్షన్ గానీ, వాటర్ సప్లైగానీ లేకపోవడం అత్యంత దారుణం. బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అయితే శూన్యం. ఇపుడు సీహెచ్‌సీలలో ప్రతి బెడ్‌కు రూ.5ఇస్తున్నాం. Pollution Control Board with NHM ఏదైతే ఉందో, ఆ కన్సల్టెంట్‌కు కూడా మనం ఆర్డర్ ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రోగులు వెళ్లాలంటే అక్కడుండే వాతావరణం మారాలి. మనం అన్నీ చేస్తున్నాం కానీ పిహెచ్‌సీలలో సౌకర్యాలు మెరుగుపరిచే పరిస్థితి లేదు. పిహెచ్‌సీలు, సిహెచ్‌సీలలో హెచ్‌డీఎస్ మీటింగ్స్‌లో బడ్జెట్ గురించి మాట్లాడుతున్నాం. పీహెచ్‌సీలలోని హెచ్‌డీఎస్ ఫండ్ గురించి ప్రాపర్ గైడ్‌లైన్లు లేవు. ఎంత ఇస్తున్నాం, ఎంత ఖర్చుపెడుతున్నారనే విషయాలు చర్చించే పరిస్థితి లేదు. ప్రతి పిహెచ్‌సీలో లేబర్ చూడాలంటే కచ్చితంగా ఫిమేల్ మెడికల్ ఆఫీసర్‌ను పెట్టాల్సిన అవసరముంది.

ముఖ్యమంత్రిగారు స్కిల్ డెవలప్‌మెంట్ గురించి మాట్లాడుతున్నారు. ఈనాటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ఆ బాలల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఎకానమీ కూడా దీనితో లింక్ అయి ఉంది కాబట్టి అనేకార్లు ముఖ్యమంత్రి గారు చెప్పారు. పాఠశాలల్లోని విద్యార్థుల హెల్త్ విషయంలో పూర్తిగా ల్యాప్స్ ఉంది. డిస్ట్రిక్ట్ ఇంటర్వెన్షన్ ఏదైతో ఉందో అది పూర్తిగా కనుమరుగైంది. పిహెచ్‌సీలలో మెడికల్ ఆఫీసర్ ఎన్యుమరేట్ చేసి డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ మీద జిల్లాలోని ఒక్క పీడియాట్రీషియన్ కూడా లేరు. దానికి సంబధించి కంప్లీట్‌గా లింక్ మిస్సింగ్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలవరకు పిల్లల ఆరోగ్యం చాలా కీలకమైనది. ఎర్లీ ఇంటర్నైనష్షన్ స్టేజ్ లేకపోవడరతో చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది.

మామూలుగా మనకు ఎంఎంఆర్, ఐఎంఆర్ చాలా కీలకం. ఈ రాష్ట్రప్రభుత్వం ఈ దేశ చరిత్రలోనే తల్లి గర్భంలోని బిడ్డ నుంచి మరణించేంతవరకు మహాప్రస్థానంవరకు సంక్షేమ పథకాలు

పెట్టిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారని మేం గర్వంగా చెప్పుకుంటాం. ఐఎంఆర్, ఎంఎంఆర్ గురించి మాట్లాడినపుడు వైద్యులుగా మీకు తెలుసు. ఎంఎంఆర్‌లో ముఖ్యంగా అనీమియా ఉంటుంది, ప్రెగ్నెన్సీ ఇన్‌క్లూజివ్ హైపర్‌టెన్షన్. అనీమియా అన్నప్పుడు మనకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీలలో కన్వర్జెన్స్ కింద మీటింగ్‌లు పెట్టాల్సిన పరిస్థితులలో కన్వర్జెన్సీ సక్రమంగా జరగడంలేదు. అనీమియాను నివారించాలంటే ప్రొటీన్‌తోబాటు ఫోలిక్‌యాసిడ్ కలిపితేనే హిమోగ్లోబిన్. ఫోలిక్‌యాసిడ్ గురించి మాట్లాడుతున్నాం, సప్లిమెంట్లుఇస్తున్నాం కానీ ప్రొటీన్ మిస్ అయిపోతుంది. అంగన్‌వాడీలలో మీల్‌మేకర్ గానీ, కేవలం రూ.18కి దొరికే రాగి మాల్ట్ గానీ ప్రొటీన్ లేకపోవడంవలన రొటీన్‌గా ఐసిడిఎస్‌లో ఆడవారందరికీ జనరల్ మెనూ ఇచ్చినట్లుగా ఇస్తున్నారు. అనీమియాను ఎన్యుమరేట్ చేసి ఎంతమంది మహిళలున్నారు, వారికి ఏరకంగా మెనూ సెపరేట్‌గా పెట్టాలా అని చర్యలు తీసుకుంటే ఇపుడు తగ్గుతున్న ఎంఎంఆర్ ఇంకా తగ్గే అవకాశాలున్నాయి.

**1.10 PM**

అధ్యక్షా, ముఖ్యమైన విషయం ఏమిటంటే డ్రగ్స్‌కు సంబంధించి.... చాలా బాధాకరం. ముఖ్యమంత్రి గారి వజ్ర సంకల్పం క్షేత్ర స్థాయిలో పేద వారికి వైద్యం అందాలని, తక్కువ ధరకు డ్రగ్స్‌ని (జనరిక్ మందులు) ఎఫెక్టివ్‌గా అందించాలని చెప్పినప్పుడు ఇక్కడ చూస్తే కనీసం డ్రగ్ కాంబినేషన్ డ్రగ్ కూడా ఇచ్చే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా inadequate funds అంటున్నారు. ప్రైమరీ హెల్తు సెంటర్లలో ఏదైతే కేస్ లోడ్ ఉందో, ఆ లోడ్ తగినటువంటి మందులు అక్కడకు రావడం లేదు. దురదృష్టమేమిటంటే ఈరోజు ఇంత బ్రహ్మాండమైన బడ్జెట్ కేటాయింపులు, ఇచ్చినప్పుడు మనం పెంపొందించాల్సిన సమయంలో, ఈరోజు క్షేత్ర స్థాయిలో డ్రగ్స్ కూడా ఎఫెక్టివ్‌గా క్వాంటిటేటివ్‌గా, క్వాలిటేటివ్‌గా లేకపోవడం దురదృష్టం. ఈరోజు అత్యంత ముఖ్యమైన విషయం, ప్రైమరీ హెల్తు సెంటర్ నుంచి ఏదైతే కమ్యూనిటీ హెల్తు సెంటరు ఉందో అసలు ఫాలోయింగ్ మెకానిజమ్ ఎవరైనా మండల స్థాయిలో ఒక అధికారి గానీ, ఏదైతే లింకు ఉందో కనీసం ఆ లింకు ఇక్కడ లేదు. ఎవరైతే ఎన్‌టిఆర్ వైద్య సేవ కింద వైద్య మిత్రలున్నారో నేను గతంలో కూడా ఇదే సభలో ప్రస్తావించాను. వైద్యమిత్రలో అప్పుడు కోర్టు కేసుందన్నారు. ఆరోగ్యమిత్రగా ఉంటున్న వాళ్లు ఈరోజు కేవలం రాజకీయం చేసుకుంటున్నారు తప్ప నిష్ణాతులైన వ్యక్తులు వైద్య రంగం నుంచి ఉండాలన్నప్పుడు ఆ రంగానికి సంబంధించిన వైద్య మిత్రలకు ఈరోజు ఫాలోయింగ్ లేదు, స్క్రీనింగ్ లేదు.

(బెల్)

కనీసం ఫాలో అప్ లేదు. దయచేసి తమరి ద్వారా ప్రభుత్వానికి సూచించేదేమంటే వైద్యమిత్ర ఏదైతే ఉందో అటువంటిదే మండల స్థాయిలో ప్రైమరీ హెల్తు సెంటర్ నుంచి ఒక కమ్యూనిటీ హెల్తు సెంటరుకు లింకు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. లేకపోతే ఈ ఫాలో అప్ అనేది లేదు. రెఫరల్‌గా

అయిపోతుంది. ఎవరొచ్చినా కింద నుంచి వచ్చిన వాళ్లు కమ్యూనిటీ హెల్తు సెంటర్ నుంచి మరలా పైకి teritiary unit కి పంపించే అవకాశం ఉంది.

అధ్యక్షా, చివరిగా రెండు, మూడు ముఖ్యమైన విషయాలు చెబుతాను. అధ్యక్షా, మాది ఎమ్మిగనూరు నియోజక వర్గం. దీంట్లో 50 పడకల ఆసుపత్రి ఉన్నప్పుడు ఇక్కడున్న వైద్యులు ఎవరైతే ఉన్నారో నైట్ డ్యూటీస్ ఒక టైమ్ బౌండ్‌గా కాకుండా 24 గంటలూ అక్కడుండాలన్నప్పుడు కనీసం మనకు గైడ్‌లైన్స్ ప్రాపర్‌గా లేవు. కాల్ డ్యూటీగానే చేస్తున్నారు తప్ప స్టాఫ్ హాస్పిటల్‌లోనే ఉండాలని సరియైన బాధ్యత లేదు. మండల స్థాయిలో గానీ, సిహెచ్‌సిల్లో గానీ క్రిటికల్ కేర్ లేకపోవడం చాలా ఎమర్జెన్సీలను మనం హ్యాండిల్ చేయలేకపోతున్నాం. చివరిగా teritiary unit కి పంపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వైద్య మిత్రలను మనం performance incentive base గా పెట్టాలి. క్యాటరాక్ట్ ఆపరేషన్‌కు సంబంధించి National Blindness Preventive Control Programme ఏదైతే మనం రెగ్యులర్‌గా కేవలం జన్మభూమి ఉన్నప్పుడు పది రోజులు మాత్రమే చేస్తున్నాం. దీనిని మ్యాండేటరీగా వైద్యమిత్రకు లింకు చేయాలి. వైద్యమిత్రకు లింకు చేయడం వలన ఎవరైతే ఉన్నారో వీళ్లందరికి కూడా సర్జరీలు చేసుకుంటూ వైద్యమిత్ర ద్వారా ఈరోజున ఏదైతే ముఖ్యమంత్రి గారి సంకల్పం గానీ, ప్రభుత్వ సంకల్పం గానీ ఉందో క్షేత్ర స్థాయిలో అందరికీ మంచి జరిగే ఉద్దేశం. చివరిగా చంద్ర సంచార చికిత్స చాలా అద్భుతమైన పథకం. ఈ ఆలోచన రావడం చాలా అద్భుతం. కానీ కార్యాచరణలో చాలా ల్యాప్సెస్ కొన్ని ఇబ్బందులున్నాయి. ఇక్కడ ఏఎన్ఎమ్ అనే వ్యక్తి ఎవరైతే ఉన్నారో దాదాపుగా non-communicable diseases data ను మెయింటెయిన్ చేసే పరిస్థితి లేదు. ఇంతకు ముందు మాస్టర్ మహిళా హెల్తు చెకప్ పెట్టాం. అత్యంత కీలకమైంది. ఈరోజు ఏఎన్ఎమ్‌కు ఒక ట్యాబ్ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని క్షేత్ర స్థాయిలో వినియోగించాలని చెప్పారు. చాలా సంతోషం. కానీ అక్కడ చూస్తే 1 జి.బి. డేటాను నెలకు ఇస్తున్నారు. ఎన్నో వ్యాధులు గానీ, ఎంతో డేటా మనకుంటుంది. 1 జి.బి. ఎక్కడ సరిపోతుంది? 1 జి.బి. డేటాను ఇచ్చి మొత్తం క్వాంటిటీని, డేటాను మేనేజ్ చేయడం చాలా ఇబ్బంది. అదీ కాక సీనియర్ సిటిజన్ ఎవరైతే ఉన్నారో బి.పి. గానీ, షుగర్ గానీ, లిపిడ్ ప్రొఫైల్ గానీ అన్నీ మానిటర్ చేసుకుంటూ అత్యంత ముఖ్యమైన అన్ని పథకాలలో ఈరోజు ఏదైతే ముఖ్యమంత్రి గారు తలుస్తున్న క్షేత్ర స్థాయిలో వైద్యం గానీ, ఆరోగ్యం గానీ అభివృద్ధి చేసే విధంగా, ఈ ఆరోగ్యాన్ని మరలా సర్వీస్ ప్రొవైడర్లకు కొమ్ముకాసే విధంగా కాకుండా A.P.H.M.I.D.C. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా పూర్తిగా నాన్‌ఫంక్షనల్‌గా కాకుండా ఎఫెక్టివ్‌గా చేయాలి. ఈరోజు కోట్లాది రూపాయల ఆర్థిక లోటుంది. తీవ్రమైన ఇబ్బందులున్నాయి. కానీ ముఖ్యమంత్రి గారు వైద్య రంగానికి ఏ మాత్రం వెనుకాడటం లేదు. దీనిని ప్రజలకు దగ్గరకు చేర్చే విధంగా, పేదలకు చేర్చే విధంగా ఈ వైద్యాన్ని అందించాలని కోరుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చిన పెద్దలకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): ధన్యవాదాలు అధ్యక్ష. కొత్తగా ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదాయం లేకపోయినప్పటికీ, వనరులు లేకపోయినప్పటికీ ఈ ఆంధ్రప్రదేశ్

రాష్ట్రాన్ని మరలా అభివృద్ధి పథం వైపు నడపాలంటే కచ్చితంగా మానవ వనరులను ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పనిచేస్తున్న విషయాన్ని ముందుగా మనమందరం గుర్తు పెట్టుకోవాలి. గత 10 సంవత్సరాల వైఎస్ఆర్ పాలనను, కాంగ్రెస్ పాలనను మనం చూశాం. ఆరోజు ప్రత్యేకించి ప్రజారోగ్యాన్ని వ్యాపారంగా మార్చి, ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు పట్టం కట్టిన పరిస్థితి ఆరోజు చూశాం. అటువంటి పరిస్థితుల నుంచి ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వంలో గత మూడున్నర సంవత్సరాల కాలంలో బడ్జెట్ కేటాయింపులు గానీ, నిధులు ఖర్చు పెట్టే విషయంలో గానీ చాలా పారదర్శకంగా ఉండటమే కాకుండా వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించి కేటాయింపులు కూడా బాగా పెంచి ఎందుకంటే గత 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో గానీ, రోశయ్య గారి హయాంలో గానీ, కిరణ్ కుమార్ రెడ్డి గారి హయాంలో గానీ బడ్జెట్ కేటాయింపుల్లో రెండు శాతం, మూడు శాతం మాత్రమే కేటాయిస్తే, ఈవాళ లోటు బడ్జెట్ ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5 శాతం పైబడి బడ్జెట్‌లో కేటాయించడమే ఈవేళ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం చేస్తున్న కృషికి నిదర్శనమని తెలియచేసుకుంటున్నాను. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతులు పెంచాలనే ఆలోచనతో, ఎన్‌టిఆర్ ఉచిత పరీక్షలు ప్రవేశపెట్టడం జరిగింది. ఎందుకంటే గతంలో ప్రభుత్వాసుపత్రికి పోతే, ఏదైనా ఒక టెస్టు చేయించుకోవాలంటే ప్రైవేటు ల్యాబ్‌కు పోతే బ్లడ్ టెస్టు గానీ, స్కానింగ్ గానీ, ఎక్స్‌రే చేయించుకోవాలన్నా వేల రూపాయలు ఖర్చు పెట్టే పరిస్థితి గతంలో ఉండేది. కానీ ఈరోజు ఎటువంటి ఖర్చూ అవసరం లేకుండా ప్రభుత్వాసుపత్రుల్లో గానీ, పిహెచ్‌సి సెంటర్లలో గానీ ఉచితంగా పరీక్షలు చేయడం సామాన్య ప్రజానీకానికి చాలా మేలు జరుగుతుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నవ మాసాలు మోసిన తల్లి ఎవరైతే ఉన్నారో, ప్రసవ సమయంలో ఆరోగ్యం వికటించి చనిపోతే వంద సంవత్సరాలు బ్రతికే బిడ్డకు తల్లి లేకపోతే ఎట్లా ఉంటుందో మనందరికీ తెలుసు. నవ మాసాలు మోసిన తల్లి ప్రసవ సమయంలో బిడ్డ చనిపోతే, ఆ తల్లి వేదన ఏ రకంగా ఉంటుందో మనకు తెలుసు. అటువంటి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తల్లీ, బిడ్డ క్షేమంగా ఉండాలనే ఆలోచనతో తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను తీసుకుని వచ్చి ఏ మారుమూల ప్రాంతంలో నుంచైనా, ఏ గ్రామంలో నుంచైనా తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్‌కు ఫోన్ చేస్తే వారే ఇంటి దగ్గరి నుంచి ఆసుపత్రి వరకు తీసుకు వెళ్లి, ఆసుపత్రిలో పురుడు పోసిన తరువాత, తల్లీ, బిడ్డను కూడా ఇంటిదగ్గర దిగబెట్టే విధంగా తల్లి, బిడ్డ ఎక్స్‌ప్రెస్ గ్రామాల్లో గానీ, మారుమూల ప్రాంతాల్లో గానీ ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా పుట్టిన బిడ్డలకు గానీ, తల్లి ఆరోగ్య రక్షణ కోసం ఎన్‌టిఆర్ బేబి కిడ్స్, బసవతారకం మదర్ కిడ్స్ కూడా సామాన్య ప్రజానీకానికి, పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలియచేస్తున్నాను.

చంద్రన్న సంచార చికిత్స ద్వారా పట్టణాలకు దూరంగా ఉన్న పల్లెల్లో గానీ, గ్రామాల్లో గానీ చూసినట్లైతే వైద్యం కోసం 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్లు పట్టణాలకు రావాలంటే కొంత అలసత్వం

వహిస్తారు. అందులో ప్రత్యేకించి మహిళలు ఏదైనా ఆరోగ్యం కోసం ఆసుపత్రికి పోవాలంటే ముందు తండ్రితో గానీ, భర్తతో గానీ లేదా కొడుకుతో మాట్లాడి వెళ్లవలసిన పరిస్థితి, వారి సహాయం తీసుకోవలసిన పరిస్థితి. కానీ ఇవేళ అటువంటి పరిస్థితి లేకుండా ఏదైతే చంద్రన్న సంచార చికిత్సా కేంద్రాలు ఏవైతే గ్రామాలకు వస్తున్నాయో, ఎటువంటి అలసత్వం లేకుండా స్థానికంగానే వాటిని ఉపయోగించుకోవడం ద్వారా గ్రామాల్లో ఉండే ప్రజలు గానీ, మహిళల ఆరోగ్యం సక్రమంగా ఉండటానికి కూడా సంచార చికిత్స ఎంతో ఉపయోగపడుతుంది. ఈ సంచార చికిత్సలో ఉండవలసిన నర్సరీ గానీ, ఫార్మాసిస్టు గానీ, ల్యాబ్ టెక్నీషియన్ గానీ ఎవరైతే ఉంటారో వారు సిబ్బంది కొరత వలన కొన్నిచోట్ల పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండటం లేదని మేము గ్రామాలకు వెళ్లినప్పుడు మాకు తెలియచేస్తున్నారు. ఆ విషయం కూడా మీద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఎన్‌టిఆర్ వైద్య సేవ – గతంలో 938 వ్యాధులు ఈ సేవ కింద ఉంటే మరో 106 వ్యాధులను పెంచి ఈరోజు 1044 వ్యాధులకు కూడా ఎన్‌టిఆర్ వైద్య సేవను ఈ ప్రభుత్వం అందజేస్తోంది.

**1.20 PM**

అంతేకాదు గతంలో రెండు లక్షల రూపాయల వరకు మాత్రమే ఆరోగ్యశ్రీలో ఉంటే, ఇవాళ ఎన్‌టిఆర్ వైద్య సేవల ద్వారా రెండు లక్షల యాభై వేల వరకు పేద రోగులకు వైద్యం అందిస్తున్నాము. ఈ రకంగా గత మూడున్నర సంవత్సరాల్లో రూ.5700 కోట్ల వరకు ఎన్‌టిఆర్ వైద్య సేవల ద్వారా ఖర్చు చేస్తున్నాము. ఒక వేళ ఎవరైనా ఈ ఎన్‌టిఆర్ వైద్య సేవలను ఉపయోగించుకోలేకపోయినట్లయితే, ఎందుకంటే ఏదైతే ఆ 1044 వ్యాధులలో వారికి వచ్చిన వ్యాధి కవర్ కాకుండా వేరే ఇతరత్రా వ్యాధితో ఆసుపత్రిలో జాయినైనప్పుడు, వారికి చికిత్స చేయించడానికి అవసరమైన డబ్బు కోసం, ఇల్లు తాకట్టు పెట్టుకొనో, బంగారం తాకట్టు పెట్టుకొనో లేక వడ్డీకి తెచ్చుకొనో వైద్యం చేయించుకొని ఆరోగ్యం కుదుటపడినప్పటికీ కూడా, తెచ్చుకున్న అప్పు భారం నెత్తి మీద ఉండటంతో, ఆ వ్యక్తికి మనోవేదన ఉంటుంది. అటువంటి మనో వేదన ఉండ కూడదనే ఉద్దేశంతో ఎన్‌టిఆర్ వైద్య సేవ అందని వారికి కూడా, ఇవాళ ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, గతంలో ఏ ప్రభుత్వం ఏ నాయకుడు ఇవ్వని విధంగా ఇవాళ మానవతాదృక్పదంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సిఎంఆర్ఎఫ్ ద్వారా పెద్దఎత్తున పేదవారి వైద్య ఖర్చుల కోసం సహాయం చేస్తున్నందుకు ఒక మానవతావాదిగా ఇవాళ చంద్రబాబు నాయుడు గారికి ఈ సభాముఖంగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈ రకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌టిఆర్ వైద్య సేవగానీ, సిఎంఆర్ఎఫ్ గానీ ఇంత పెద్దయెత్తున అనేకమైన కార్యక్రమాలను తీసుకొని ప్రజలకు సేవలందిస్తుంటే, ఇవాళ వైసిపి పార్టీ నాయకులు విమర్శలు చేయడం చాలా అర్థరహితం. ఎందుకంటే వారు, ఆరోగ్యశ్రీని

నిర్వీర్యం చేసేశారని చెబుతున్నారు. వాస్తవాలను ఇవాళ్ల మనం గమనించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆరోగ్యశ్రీకి ఎన్‌టిఆర్ వైద్య సేవకు అసలు పొంతనే లేదు. ఆరోగ్య శ్రీ కంటే వెయ్యి రెట్లు గొప్పది ఇవాళ ఎన్‌టిఆర్ వైద్య సేవ అనే విషయాన్ని మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆరోజు వైఎస్ రాజశేఖరరెడ్డి గారు 2004వ సంవత్సరంలో ఆయన ముఖ్యమంత్రిగా రావడం జరిగింది. కానీ 2007వ సంవత్సరంలో ఆరోగ్యశ్రీని ఈ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. అంటే మొదటి మూడు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ లేదనే విషయాన్ని మనందరం గుర్తు పెట్టుకోవాలి. ఏదైతే నాలుగో సంవత్సరంలో ఆయన ప్రారంభించారో అది కూడా కేవలం 163 వ్యాధులకు మాత్రమే ఆరోజు ఆరోగ్యశ్రీలో చికిత్సను అందించారు. తర్వాత 330 వ్యాధులను పెంచారు. తర్వాత 2009లో 610 వ్యాధులను పెంచి ఆ విధంగా మొత్తం 938 వ్యాధులకు ఆరోజు చికిత్స చేశారు. అంటే రాజశేఖరరెడ్డి గారి హయాంలో కేవలం ఏడాది కాలం మాత్రమే ఆరోగ్యశ్రీలో ఆ 938 వ్యాధులకు చికిత్స ఉందని ఈరోజు మనందరం గుర్తు పెట్టుకోవాలి.

అంతేకాదు ఆ ఆరోగ్యశ్రీ అంతా అవినీతిమయంగా ఉన్న పరిస్థితి ఆరోజు మేమందరం చూశాము. ఎందుకంటే, ఆరోజు ప్రజలు ఎదుర్కొనే ముఖ్యమైన జబ్బులకు ఆరోగ్యశ్రీలో స్థానం లేకుండా ప్రజలను మోసం చేసిన పరిస్థితి. అదేవిధంగా ఆరోగ్యశ్రీ మీద ప్రభుత్వానికి సరైన నియంత్రణ లేకపోవడం వలన, కార్పొరేట్ ఆసుపత్రులు ఇష్టానుసారంగా అవసరం ఉన్నా లేకపోయినా కొన్నిచోట్ల సర్జరీలు చేసి, ఎందుకంటే ఆరోజు మేము పత్రికల్లో గానీ మీడియాలో గానీ చూశాము. కడుపు నొప్పి అంటే మోకాలికి, వేలి నొప్పి అంటే కంటికి కూడా శస్త్రచికిత్సలు చేసి డబ్బులు గుంజుకున్న పరిస్థితిని ఆరోజు కార్పొరేట్ ఆసుపత్రులది. ఆరోజు వైఎస్ రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఈ రాష్ట్రంలో మేమందరం చూడటం జరిగింది. అంతేకాదు, ఆరోజు ఈ బూటకపు ఆరోగ్యశ్రీ పై కాగ్ రిపోర్టు కూడా ఎండగట్టింది. ప్రత్యేకించి కాగ్ రిపోర్టులో, ఆరోజు అంశాలను గనుక మనం గమనించినట్లయితే, ఈ ఆరోగ్యశ్రీలో ఏవరైతే బెనిఫిషియరీ పేర్లు అటెండెన్స్ రిపోర్టులో ఉండాలో, అక్కడ ఎక్కడా కూడా ఆ బెనిఫిషియరీస్ పేర్లు అటెడెన్స్ రిపోర్టులో లేనటువంటి పరిస్థితి. అంతేకాదు, లక్షా 36 వేల కేసుల్లో చిరునామా దగ్గర నిల్ అని, నిల్ నిల్ అని, సున్నా అని రాశారు. అంతేకాదు, తెల్లరేషన్ కార్డు నెంబర్ దగ్గర గానీ, ఆరోగ్యశ్రీ కార్డు నెంబర్ వేయాల్సిన చోట, ఇష్టం వచ్చిన చోట్ల అంకెలు వేశారే తప్ప ఎక్కడా కూడా రేషన్ కార్డు నెంబర్ గానీ, ఆరోగ్యశ్రీ నెంబర్ గానీ నమోదు చేయలేదు. దాదాపు 3 లక్షల కేసుల్లో డిస్‌ఛార్జ్ డేటు కూడా ఆరోగ్యశ్రీలో వేయలేదు. ఆరోజు మేము చూశాము. 5,308 కేసుల్లో అడ్మిషన్ డేటు కంటే డిస్‌ఛార్జ్ డేటు ముందు వేశారు. ఎంత దారుణమో ఆలోచించండి. ఆ రకంగా అటువంటి

కేసుల్లో రూ.24 కోట్లకు ఆడిట్ కూడా లేని పరిస్థితిని ఆరోజు ఆరోగ్యశ్రీలో చూశాము. ఈ రకంగా రేషన్ కార్డు నెంబర్ కూడా మ్యాచ్ కాకుండా కోట్లాది రూపాయల అవినీతి పథకంగా ఆరోజు ఆరోగ్య శ్రీ ఉంటే, ఇవాళ ఎన్‌టిఆర్ వైద్య సేవ అనేది ఎంతో పారదర్శకంగా ఈరోజు ఈ రాష్ట్రంలో అమలు జరుగుతోంది. దానికి ఒకే ఒక్క ఉదాహరణ, 2007-14 సంవత్సరాల్లో అంటే 7 సంవత్సరాల కాలంలో 23 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.6,150 కోట్లను ఖర్చు చేస్తే, ఇవాళ 2014-17 మధ్య ఈ మూడు సంవత్సరాల కాలంలో 13 జిల్లాల చిన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రూ.5,700 కోట్లను ఇవాళ ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా ఖర్చు చేయడం జరిగింది. అంటే దానికి కంపేర్ చేస్తే దాదాపు రూ.25 వేల కోట్లు అదనంగా ఖర్చు పెట్టినట్లు. ఈ రకంగా ఇంత పెద్దయెత్తున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద ప్రజల కోసం ఇవాళ ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా సేవలందిస్తున్నామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా గౌరవమంత్రి గారికి ఏదైతే ఎక్కువ ప్రభుత్వ ఆసుపత్రుల్లో గానీ, పీహెచ్‌సి సెంటర్లో గానీ, మౌలిక సదుపాయాల అవసరం ఎక్కువగా ఉన్న పరిస్థితిని గమనించాలి. ప్రత్యేకించి ఆపరేషన్ థియేటర్స్, సర్జికల్ ఐటెమ్స్ ఇవన్నీ లోటుగా కనిపిస్తున్నాయి. మేము ఆసుపత్రులకు ఇన్‌స్పెక్షన్ కోసం వెళ్లినప్పుడు చుశాము. ప్రత్యేకించి డాక్టర్ల కొరత చాల ఎక్కువగా ఉంటోంది. ప్రత్యేకించి స్పెషలిస్టులు, గైనకాలజిస్టు గానీ, పీడియాట్రీషన్ గానీ, అనస్తీషియా చేసే వాళ్లు కూడా లేని మెయిన్ ఆసుపత్రులను కూడా మేము చూస్తున్నాము. ఇంకా ఎక్కువగా ట్రామా సెంటర్స్‌ని, డయాలసిస్ సెంటర్లను కూడా పెద్ద మొత్తంలో రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ మంత్రివర్యుల వారికి తమరి ద్వారా విన్నవించేదేమంటే, మా పాలకొల్లు నియోజకవర్గంలో గతంలో ముఖ్యమంత్రి గారు పర్యటించినప్పుడు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని జన్మభూమి మా ఊరు కార్యక్రమం సందర్భంగా ఆయన హామీనివ్వడం జరిగింది. తర్వాత శాంక్షన్ అని కూడా ఆయన రాయించడం జరిగింది. తర్వాత మంత్రి గారు కూడా పాలకొల్లు వచ్చినప్పుడు బహిరంగ సభలో ఆయన కూడా చెప్పడం జరిగింది. అయినా మూడున్నర సంవత్సరాలుగా కాలయాపన జరుగుతోంది. దయచేసి పశ్చిమ గోదావరి జిల్లాలో 14 ఎకరాల సువిశాలమైన స్థలం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి పాలకొల్లు. అదే విధంగా 214, 214ఏ రెండు హైవేలను క్రాస్ చేస్తూ ఉన్న ఆసుపత్రి. ఏదైనా ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోతే గుంటూరు గానీ కాకినాడ గానీ వెళ్లడానికి మూడు నుండి అయిదు గంటల సమయం పడుతుంది. 200 నుండి 300 కిలో మీటర్లు దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఉంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన

హామీని కూడా దృష్టిలో పెట్టుకొని, గౌరవ మంత్రివర్యులు ఆ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి హామీని నెరవేర్చాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) (జగ్గయ్యపేట): అధ్యక్షా, ధన్యవాదాలు అధ్యక్ష. వైద్య ఆరోగ్యం అంశం మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఆరోగ్యమే మహా భాగ్యమని పెద్దలు అన్నట్లు, మన ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ప్రజా ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ చూపుతూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ప్రత్యేకంగా ప్రభుత్వం ప్రజల వైద్యం కోసం చేస్తున్న కార్యక్రమాలను చూస్తే బడ్జెట్లో గత ప్రభుత్వాల కన్నా ఎక్కువ మొత్తాలను కేటాయించడం గానీ, అదే విధంగా గతంలో ఉన్న వ్యాధుల కన్నా ఈరోజు ప్రభుత్వం ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ ద్వారా ఎక్కువ వ్యాధులు ఇందులో కవర్ అయ్యే విధంగా చూడటం. గతంలో రెండు లక్షలు ఉంటే దానిని ఇప్పుడు రెండు లక్షల యాభై వేలకు పెంచి కేటాయించడం గానీ, ఉచిత రక్త పరీక్షలతోబాటు, ఉచితంగా ఎక్స్‌రేలు, స్కానింగ్‌లు, సిటి స్కాన్‌లు కూడా వారికి ఏర్పాట్లు చేయడం జరిగింది. అదే విధంగా ఎక్కడైతే కిడ్నీ వాధితో బాధపడుతున్న వారికి డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, చంద్రన్న సంచార చికిత్స, ఎన్‌టిఆర్ బేబీ కిడ్స్, ఎన్‌టిఆర్ ఆర్ఫనైజ్డ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా చాలా మంది పెద్దలు చెబుతారు. Prevention is better than cure అని దాని కోసం ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎందుకంటే, ఎక్కువ జబ్బులు ఎక్కడైతే పరిశుభ్రత లేదో అక్కడే అనారోగ్యానికి గురవుతున్నారని. రాష్ట్రం మొత్తంలో పరిశుభ్రతగా, పచ్చదనంగా ఉంచాలని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. అదే విధంగా మరుగుదొడ్లు, గ్రామాలలో ఎక్కువ చోట్ల స్లమ్ ఏరియాల్లో గ్రామాల్లో బహిరంగ మల విసర్జన వలన జబ్బులు వస్తున్నాయని ఓడిఎఫ్ చేయాలని ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోబాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా మరుగుదొడ్ల నిర్మాణం విషయంలో ప్రత్యేక శ్రద్ధను తీసుకున్నది.

1.30 PM

అదే విధంగా మరగుదొడ్లు. గ్రామాల్లో ఎక్కువ చోట్ల ముఖ్యంగా స్లమ్ ఏరియాల్లో, గ్రామాల్లో బహిరంగ మల విసర్జన చేయడం వల్ల జబ్బులు వస్తున్నాయని భావించి O.D.F. చేయాలని ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కూడా అందుకు జోడించి మరుగుదొడ్ల నిర్మాణం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి తీసుకుంటోంది. అదే విధంగా పట్టణాల్లో మాత్రం

garbage collection door to door జరుగుతోంది. గ్రామాల్లో garbage collection అంటూ ఏమి ఉండదు. ప్రత్యేకంగా NREGS ద్వారా ప్రతి గ్రామంలో కూడా door to door garbage collection, silt removal చేయడం, వర్మి కంపోస్ట్‌ను ఏర్పాటు చేయడం తద్వారా ప్రజల ఆరోగ్యం కాపాడంతో పాటు ఆ గ్రామానికి కూడ సంపద చేకూరే విధంగా కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. అదే విషయాన్ని గౌరవ మంత్రివర్యులు శ్రీ నారా లోకేశ్ బాబు గారు చెప్పడం జరిగింది. అదే విధంగా తాగునీటి విషయంలో కూడా ప్రజలు ప్రత్యేక శ్రద్ధవహించాల్సి ఉంటుంది. సరైన తాగునీరు లేకపోవడం వల్ల ఎక్కువ శాతం మంది ప్రజలు అనారోగ్యానికి గుర్వైతున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి ఇంటికి కూడా ఒక మంచి నీటి పంపును ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు శ్రద్ధకనబరుస్తున్నారు. అదే విధంగా " వృక్షో రక్షతి రక్షితః" రాను రాను వృక్షాలు నశించిపోతున్నాయి. ప్రతి ఇంటిలో మొక్కలుండాలి, ప్రతి ఊర్లో మొక్కలుండాలనే ఉద్దేశంతో పెద్దయెత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా ప్రభుత్వం చేపడుతోంది. అదే విధంగా ప్రతి ఇంటిలో పండ్ల మొక్కలు పెంచే కార్యక్రమం జరుగుతోంది. పోషకాలనిచ్చే పండ్లను తీసుకోకపోవడం వల్ల, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల కూడా ఎక్కువ మంది ప్రజలు అనారోగ్యానికి గురౌతున్నారు. ప్రతి ఇంటిలో పండ్ల మొక్కలను నాటించాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే పండ్ల మొక్కలను ఉచితంగా ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టింది. అదే విధంగా సేంద్రియ వ్యవసాయం. ఎందుకంటే ఈరోజున మనం చూస్తూనే ఉన్నాం. ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల, పురుగు మందులు ఎక్కువగా వాడటం వల్ల, సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల ప్రజానీకం అనారోగ్యానికి గురి కావడం జరుగుతోంది. సరైన ఆహారం అందించాలని ప్రభుత్వం భావించి సేంద్రియ వ్యవసాయానికి ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ప్రభుత్వం preventions తీసుకోవడం జరుగుతోంది. అనారోగ్యానికి గుర్వైన వారికి సరైన వైద్య సదుపాయం కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకుపోతోంది. నా ఆలోచన ఒకటే. ప్రత్యేకంగా గ్రామాల్లో అనారోగ్యానికి కారణం పరిశుభ్రత పాటించకపోవడమేనని నా ఆలోచన. ఏదైతే NREGS ద్వారా జరుగుతోన్న ఉపాధి హామీ పనులున్నాయో, ఆ పనులను పారిశుద్ధ్యానికి అనుసంధానం చేస్తే గ్రామాల్లో కూడా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పరిస్థితి ఉంటుంది కాబట్టి NREGS ను ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ ఉపాధి హామీకి కూడా ప్రత్యేకంగా పారిశుద్ధ్యం కోసం అనుసంధానం చేయాలని ప్రత్యేకించి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం తరఫున అవగాహన సదస్సులను కూడా నిర్వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఎక్కువ మందికి ఆరోగ్యం పట్ల సరైన అవగాహన లేకపోవడం వల్ల అనారోగ్యానికి గురి అవుతున్నారు కాబట్టి ఆరోగ్యం పట్ల కూడా అవగాహన సదస్సులను ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. అదే విధంగా సమాజంలో అనారోగ్యానికి గురికావడానికి గుట్కా కూడాఒక కారణంగా చెప్పుకోవచ్చు. గుట్కా నిషేధాన్ని కూడా గట్టిగా అమలుపర్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. కాబట్టి ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లను ఎక్కువ సంఖ్యలో నియామకం చేయాలి. సిబ్బందిని కూడా

ఏర్పాటుచేయాల్సిన అవసరముంది. ఒక సూచన ప్రభుత్వానికి చేయదలిచాను. ప్రత్యేకంగా ఏ స్కీమ్ అయినా సక్సెస్ కావాలంటే టీమ్ వర్క్ తప్పనిసరి. మనం ప్రతి చోట కమిటీలను ఏర్పాటుచేసుకుంటున్నాం. అది ఎథిక్స్ కమిటి కావచ్చు, పిటిషన్ కమిటీ కావచ్చు అదే విధంగా పబ్లిక్ అకౌంట్స్ కమిటి కావచ్చు, ఆ కోవలోనే వైద్యశాఖ పరంగా ఒక కమిటిని ఫార్మ్ చేసినట్లైతే ప్రయోజనం చేకూరుతుంది. మీరు డాక్టరు. వైద్య, ఆరోగ్యపరంగా ఒక కమిటిని ఏర్పాటుచేయండి. కొంత మంది ఎమ్మెల్యేలతో ఒక కమిటిని ఏర్పాటుచేసుకుని కొన్ని సలహాలు సూచనలు తీసుకుని ఎందుకంటే గ్రౌండ్ రియాల్టి అనేది తెలుస్తుంది కాబట్టి ప్రభుత్వం తరపున మంచి నిర్ణయాలు తీసుకుని అమలుచేసినట్లైతే ప్రయోజనం చేకూరుతుందనే ఉద్దేశంతో చెబుతున్నాను. అటువంటి కమిటీలను ఏర్పాటు చేయవల్సిందిగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారిని సభాముఖంగా కోరుతున్నాను. ఈ విధంగా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల చూపిస్తున్నటువంటి శ్రద్ధ, చేస్తున్నటువంటి కృషి, చేస్తున్నటువంటి ప్రభుత్వ కార్యక్రమాలకు గానూ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బగ్గు రమణమూర్తి (నరసన్నపేట): అధ్యక్షా, ఆరోగ్య రంగంపై జరుగుతోన్న చర్చపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ ప్రభుత్వానికి ఆరోగ్యం పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో బడ్జెట్ కేటాయింపులే ఒక నిదర్శనం. గతంలో రెండు నుంచి మూడు శాతం బడ్జెట్‌లో వైద్య ఆరోగ్య రంగానికి కేటాయింపులుంటే, ఇప్పుడు ఐదు శాతం మేరకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయడం జరిగింది. అదే కాదు, మనం ఇవాళ చూసినట్లైతే, సామాన్యుడికి వైద్యం అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం పి.హెచ్.సి.లను గానీ, సి.హెచ్.సి.లను గానీ ఆధునీకరిస్తూ ఒక పక్క infrastructure ను అభివృద్ధిచేస్తూ ఎప్పటికప్పుడే డాక్టర్ల నియామకాన్ని చేపట్టడం జరుగుతోంది. అదే కాదు, గతంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గత ప్రభుత్వ హయంలో, ఏడు సంవత్సరాల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రూ. 6150.00 కోట్లు సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖర్చుపెడితే, కేవలం రెండున్నర సంవత్సరాల్లో ఈ ప్రభుత్వం ఇవాళ ఎన్.టి.ఆర్. ఆరోగ్య సేవ పథకం క్రింద రూ.5700.00 కోట్లు ఖర్చుపెట్టడం జరిగింది. పేద ప్రజల పట్ల గానీ, వైద్యం పట్ల గానీ, ఈ ప్రభుత్వం చాటే చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అయితే, ఇవాళ మా శ్రీకాకుళం జిల్లా విషయానికొస్తే, అక్కడ కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి ఆ సమస్య అక్కడ ఉంది. ఆ విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిన వెంటనే కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతోన్న వారిని గుర్తించి వారికి ప్రభుత్వం నెలకు రూ.2,500/- ల పెన్షన్‌ను ఇస్తోంది. ఎవరైతే డయాలసిస్ కేంద్రాలకు వె ళ్లి, డయాలసిస్ చేసుకున్నాక వ్యాధి నిర్ధారణ అయిన తక్షణమే నెలకు రూ. 2,500/- ల చొప్పున పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. అంటే పేదవాళ్ల వైద్యం పట్ల ప్రభుత్వానికుండే చిత్తశుద్ధికి ఇదొక నిదర్శనంగాచెప్పవచ్చు. గతంలో ఉన్న ఆరోగ్యశ్రీ పథకానికి ప్రస్తుతం ఉన్న ఈ ఎన్.టి.ఆర్.వైద్య సేవ

పథకానికి అసలు పోలిక లేదు. గతంలో కొన్ని జబ్బులకే పరిమితంగా వైద్య సౌకర్యం ఉండేది. కానీ, ఇప్పుడు 1044 వ్యాధులకు ఎన్.టి.ఆర్. వైద్య సేవల ద్వారా ప్రతి ఒక్కరికి రూ. 2.50 లక్షల చొప్పున ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతోంది. అదే విధంగా అవసరమైతే మరింత మొత్తాన్ని ఇతోధికంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం చేయడమనేది చిన్న విషయం కాదు. ఇవాళ ఈ ప్రభుత్వం నిరుపేదల పట్ల అండగా ఉందనే ఆలోచనతో ప్రజలున్నారు. ఆ భరోసాతో ప్రజలున్నారు. బిడ్డ తల్లి కడుపులో ఉన్నప్పటి నుంచి ఇవాళ ప్రభుత్వం వారి పట్ల తీసుకునే జాగ్రత్తలు గానీ, తీసుకునే కార్యక్రమాలను గానీ చూసినట్లైతే ఇవాళ తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా డెలివరి తరువాత తల్లి బిడ్డను ఇంటికి క్షేమంగా పంపిండం గానీ, ఆరోగ్యానికి సంబంధించి బసవతారకం కిట్స్ పంపిణీ గానీ, బేబి కిట్స్ గానీ ఇచ్చి తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడటం జరుగుతోంది. ఆ విధంగా ఎన్ని కార్యక్రమాలు చేసినప్పటికి కూడా అన్నింటికంటే ముఖ్యమైనది ఏమిటంటే, గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ముందు జాగ్రత్తగా మనం జబ్బులు రాకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అదే ఆలోచనతో ఇవాళ ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగానే గ్రామాల్లో మరుగుదొడ్లను నిర్మించడం గానీ, గ్రామాల్లో ఉండే డ్రైనేజ్ వ్యవస్థను ఆధునీకరించడం గానీ తద్వారా గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మన రాష్ట్రాన్ని తయారుచేసి ఆరోగ్యమే మహా భాగ్యమనే సూత్రానికి కట్టుబడి ఉండి ఇవాళ పనిచేస్తోన్న ప్రభుత్వమే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. అయితే, ఇంకా మనం మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉంది. మనం ఇంకా వసతులను కల్పించుకోవాలి. అలాగే, గ్రామీణ ప్రాంతాలున్నాయి. అదే విధంగా మారుమూల ప్రాంతాలున్నాయి. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలున్నాయి. ఇంకా పి.హెచ్.సి.లను పెంచాలి. ముఖ్యంగా నా నియోజకవర్గానికి సంబంధించి గౌరవ మంత్రి గారి దృష్టిలో కూడా కొన్ని అంశాలను పెట్టడం జరిగింది. ట్రైబల్ ఏరియా కూడా నా నియోజకవర్గ పరిధిలో ఉంది. సారవకోట మండలానికి సంబంధించి ఒకే ఒక పి.హెచ్.సి. ఉంది. దాని పరిధిలో 39 ఎస్టీ గ్రామాలున్నాయి. ఆ ప్రాంతానికి ఒక పి.హెచ్.సి.ని మంజూరుచేయమని గతంలో మంత్రి గారిని కోరడం జరిగింది. అదేకాకుండా ఏవైతే క మ్యూనిటి హెల్త్ సెంటర్స్ ఉన్నాయో, నియోజకవర్గ పరిధిలో ఉన్న సెంటర్స్ పరిధిలో తల్లి బిడ్డ సురక్షితంగా ఉండాలంటే ముఖ్యంగా చిన్న పిల్లలకు సంబంధించిన Paediatrics అవసరముంటుంది, అలాగే మహిళలకు సంబంధించి Gynaecologists లను నియమించాలి. ప్రతి పి.హెచ్.సి.ల్లో Paediatrics ను, అలాగే Gynaecologists ఉండేట్టుగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా మీద్వారా గౌరవ మంత్రి గారిని కోరుకుంటూ ఇంకా మారుమూల ప్రాంతాలలో, ట్రైబల్ ఏరియాల్లో పి.హెచ్.సి.లను కొత్తగా ఏర్పాటుచేయవల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే ఒకే డాక్టర్‌తో నడిచే పి.హెచ్.సి.లు ఏవైతే ఉన్నాయో అక్కడ ఇద్దరు డాక్టర్లు ఉండేట్టుగాచూడాల్సిన అవసరముంది. అదే విధంగా వాళ్లు 24 గంటలు వైద్య సేవలు అందించే విధంగా చూడాల్సిన అవసరం కూడా ఉంది. డాక్టర్ల కొరతతో పాటు పార మెడికల్ స్టాఫ్ కొరతను ఎప్పటికప్పుడు పూరిస్తూ, ప్రభుత్వాసుపత్రుల్లో సమస్యలు లేకుండా పూర్తి కాలం పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ ఈ

ప్రభుత్వం పేదల పట్ల అలాగే ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందనేందుకు ఇదే నిదర్శనమని తెలియజేస్తూ, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

1.40 PM

మిస్టర్ స్పీకర్ ః ఈశ్వరి గారు..

శ్రీమతి జి. ఈశ్వరి (పాడేరు)ః ఈరోజు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అధ్యక్షా.. ఏదైతే గిరిజన ప్రాంతాల్లో పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రస్తుతం తీసుకుంటున్నటువంటి చర్యలను ముఖ్యమంత్రి గారే స్వయంగా ముఖ్యమంత్రి కోర్ డ్యాష్ బోర్డు అనుసంధానం చేస్తూ, అనునిత్యం పర్యవేక్షిస్తూ, సూచనలు చేస్తున్నటువంటి వారియొక్క కృషికి వారు ఆరోగ్యం పట్ల చూపిస్తున్నటువంటి గొప్ప మనస్సుకు ముందుగా ముఖ్యమంత్రి వర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(ఈ దశలో సభా నాయకులు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సభలోకి ప్రవేశించారు)

అధ్యక్షా, ఎంతో పుణ్యం చేసుకుంటేనే కాని చట్ట సభలకు వచ్చేటువంటి అవకాశం ఆ భగవంతుడు, ప్రజలు మనకు కల్పించడం ఇది పూర్వజన్మ సుకృతంగా నేను భావిస్తున్నాను. కాని దురదృష్టవశాత్తు ప్రతిపక్ష నాయకుడు తీసుకున్నటువంటి నిర్ణయానికి కట్టుబడి ఈరోజు చట్టసభల్లోకి రాలేకపోయాం. కాని ఈరోజు ఈ అవకాశాన్ని కల్పించి ఏదైతే ప్రజలు వారియొక్క సమస్యల్ని చట్టసభల్లో మాట్లాడి ఆ సమస్యకు పరిష్కారంగా అసెంబ్లియే మనకు వేదిక కచ్చితంగా మీరు అక్కడకు వెళ్లి తీరాలని ప్రజలంతా ఏదైతే కోరుకుంటున్నారో వారి కోరిక మేరకే ఈరోజు మీరు ఇచ్చినటువంటి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాను.

నిజానికి ఆరోగ్యం గురించి మాట్లాడాల్సి వస్తే ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యం పట్ల అవగాహన తక్కువగా ఉండటం వలన అనారోగ్యం పాలవుతున్నటువంటి తీరు మనం చూస్తున్నాం. అటువంటి పరిస్థితుల్లో ఈరోజు గౌరవ నీయులైనటువంటి ముఖ్యమంత్రి వర్యులు మా గిరిజన గ్రామాలపట్ల మా గిరిజనుల ఆరోగ్యం పట్ల వారు తీసుకున్నటువంటి చర్యల ప్రస్తుతం ఇప్పుడిప్పుడే మేము ఆరోగ్య దిశగా వెళుతున్నామంటే అది నిజంగా వారు చేస్తున్నటువంటి ఆకృషి వలనే అని చెప్పక తప్పదు అధ్యక్షా..

ఎందుకంటే ఏ బిడ్డ అయినా తల్లి గర్భంలో పడినప్పుడు ఆ గర్భిణీ స్త్రీకి ఆరు నెలల నుండి వైద్య పరీక్షలు చేయిస్తూ, ఆ తల్లి బిడ్డను కనే దాకా ఆ తల్లికి పౌష్టికాహారాన్ని అందిస్తూ, ఆతల్లి సుఖ ప్రసవం చేసేదాకా ఎన్నో జాగ్రత్తలు తీసుకునే లాగా, గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ దగ్గర నుండి హాస్పిటల్ లో చికిత్స జరిగేదాకా కూడా తీసుకుంటున్న చర్యలే దానికి నిదర్శనం. ఎందుకంటే తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ నిజంగా మా మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికే రోడ్లు లేనటువంటి పరిస్థితుల్లో ఈ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ చాలాచాలా ఉపయోగపడుతుంది. అటువంటి ఆ పథకాన్ని పెట్టి ఈరోజు 108 అయితే అందరికీ అది వర్తిస్తుంది. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ అయితే కేవలం ఆ తల్లి గర్భిణీగా ఉండి ఆ మారుమూల ప్రాంతం నుండి దగ్గరలో ఉన్నటువంటి హాస్పిటల్‌కు తీసుకు రావాలంటే మాకు రవాణా సౌకర్యం ఉండదు. ఈ తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ నిజంగా ఇప్పుడు మా గ్రామాలలో అందుబాటులోకి వచ్చింది. ఈ రోజు ఆ తల్లి సుఖ ప్రసవం చేయడానికి చాలాచాలా ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకున్నటువంటి గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అలాగే బిడ్డ పుట్టిన తరువాత బిడ్డకు కావాల్సినటువంటి నిత్యావసరాలు మామూలుగా అయితే గిరిజన ప్రాంతాలులో పేదరికంతో ఉన్న వాళ్లము, పూర్తిగా అవగాహన లేనివాళ్లము బిడ్డ పరిశుభ్రత గురించి కూడా కొన్ని సందర్భాలలో నిర్లక్ష్యరాస్యులం తెలుసుకోలేని వాళ్లం కనుక అటువంటి బిడ్డను పరిశుభ్రంగా ఉంచాలి ఆ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలనే నిజంగా ఈరోజు ఎన్‌టిఆర్ బేబి కిట్స్‌ను ఇచ్చి ఆ బిడ్డ .. ఆ కిట్స్‌లో ఉండే సోప్స్ కాని, డ్రసెస్ కాని, చలికాలంలో వారికి అందిస్తున్నటువంటి సామగ్రి కాని చాలాచాలా ఉపయోగపడుతోంది. ఎందుకంటే ఇది ప్రతియెక్క తల్లికి తమ బిడ్డను సంరక్షించుకోవాలంటే ఇది ఒక గొప్ప అవకాశాన్ని మన ముఖ్యమంత్రి వర్యులు కల్పిచడం నిజంగా మా అదృష్టం ఎందుకంటే తల్లి ప్రసవించిన తరువాత ఇంటికి వెళ్లేటప్పుడు ఎంతోకొంత ఆర్థిక సహాయం కూడా చేసి ఇంటికి పంపిస్తున్నటువంటి విషయం కూడా మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజుగ్రామాల్లో ముఖ్యంగా మా ప్రాంతాల్లో ఏదైనా మలేరియా, డయేరియా వంటి జ్వరాలు చెప్పకనే వస్తుంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో దూర ప్రాంతాలు అందరూ హాస్పిటల్‌కు వచ్చి వైద్యం చేసుకోలేరు కనుక కచ్చితంగా గ్రామాలకే వైద్యశాలను పంపించాలనే ఒక గొప్ప సంకల్పంతో చంద్రన్న సంచార వైద్యశాలను ఈరోజు మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ప్రారంభించడం జరిగింది. ఏవైతే చంద్రన్న వైద్యసేవలు సక్రమంగా ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నాయో అవి మా పేద గిరిజనులకు చాలా ఉపయోగకరంగా ఉంది. అ లాగే ఈరోజు మా గిరిజన ప్రాంతాల్లో కొన్ని బలహీనతలు వలన వారు సహజ మరణాలు పొందుతుంటే, సహజంగా చనిపోయినా సరే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఈరోజు చంద్రన్న బీమా అని మన ముఖ్యమంత్రి

వర్యులు సహజంగా మరణించిన వారి కుటుంబాన్ని ఆదుకోవాలని రూ.2.00 లక్షలు అ లాగే ఏదన్నా ప్రమాదంలో మరణిస్తే రూ.5.00లక్షల రూపాయలు ఇవ్వడం నిజంగా వారి పెద్ద మనసుకు మేము జోహార్లు అందిస్తున్నాం. అంతే కాదు ముఖ్యంగా గిరిజన విద్యార్థులు ఈరోజు పుట్టిన బిడ్డకు అంగన్వాడీలో సంరక్షిస్తూ, పౌష్టికాహారాన్ని అందిస్తూ, ఎలా సంరక్షిస్తున్నారో గిరిగోరుముద్దల పేరుతో వారికి అందిస్తున్న పౌష్టికాహారం వారు స్కూల్స్‌కు వెళ్లినా గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో కూడా వైద్యానికి పెద్దపీట వేస్తూ, అక్కడొక ఎఎన్ఎం ను పెట్టి ఈరోజు గిరిజన సంక్షేమస పాఠశాలల్లో కూడా వారికి మంచి పౌష్టికాహారాన్నిఅందించాలని గొప్ప ఆలోచన చేశారు.

అయితే ఇప్పటికీ కూడా గిరిజన పాఠశాలల్లోని విద్యార్థులు అకారణంగా మరణిస్తున్నారు. అందుకు కారణాలు దాదాపు ఎక్కువగా రక్త హీనత, Sickle cell anemia వంటి మా ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నందునే జరుగుతున్నాయని తెలుస్తుంది కనుక గౌరవ ముఖ్యమంత్రివర్యులకు ఈ సభ ద్వారా మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. విద్యార్థుల మరణాలపై వైద్య పరంగా స్టడీ చేయించి ఆ మరణాలను ఆపగలిగితే గిరిజన విద్యార్థులు భవిష్యత్తును కాపాడినందుకు మిమ్మల్ని ఇంకా దేవుడిగా చూసుకుంటారని ఈ సందర్భంగా మీకు తెలియజేసుకుంటున్నాను.

1.50 PM

అంతే కాదు అధ్యక్షా, కిశోరి బాలికలు. ఒక ఆడపిల్ల పెరుగుతున్న కొలది వారికి ఇంటిలో సరైన తిండి లేకపోతే పేదరికంతో వారు అలమటిస్తే, కిశోర బాలికలకు కూడా ఈరోజు అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు.

CM Relief Fund నుంచి నిన్ననే ముఖ్యమంత్రివర్యులు చెప్పారు. నిజంగా సిఎం రిలీఫ్ ఫండ్ అన్నది ప్రతీ ఒక్క కుటుంబానికి వారి యొక్క స్థోమతును, వారియొక్క శక్తికి మించి ఖర్చు అయితే, అది వారియొక్క పెద్ద మనసుతో వారు ఇచ్చే ఈ సిఎం రిలీఫ్ ఫండ్ అనేది కచ్చితంగా ఆ పేద కుటుంబాలకి, ముఖ్యంగా మా గిరిజన కుటుంబాలకు చాలా చాలా ఉపయోగపడుతుంది.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

నిజంగా ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులకు మా గిరిజనుల తరఫున నేను ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను.

ఇకపోతే మరొక్కటి గౌరవ ముఖ్యమంత్రివర్యులను అడగాలని అనుకుంటున్నాను. ఈరోజు ఏ చిన్న యాక్సిడెంటు జరిగినా, కాలు విరిగిపోయినా, చేయి విరిగిపోయినా, ఇంకా ఏదైనా సరే, పెద్ద యాక్సిడెంటు అయితే సిహెచ్‌సిల్లో వైద్యం అందించలేకపోతే వెంటనే కెజిహెచ్‌లకు, 11 మండలాల్లో అరకు, పాడేరు నియోజకవర్గాల్లో ఉన్న ప్రజలు ఏ చిన్నది వచ్చినా కెజిహెచ్‌కే వెళ్లవలసి వస్తోంది. అందుకనే తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రివర్యులకు తెలియజేసుకుంటున్నాము. మా గిరిజన ప్రాంతాలైన పాడేరు, అరకు ప్రజల కోసం కచ్చితంగా ఒక వైద్య శాలను, ఒక సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్‌ను కూడా ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రివర్యులను కోరుకుంటున్నాను.

అదేవిధంగా పిహెచ్‌సిల్లో, సిహెచ్‌సీల్లో పరిశుభ్రత కొంత కూడా లేకుండా పోయింది. ఆ పిహెచ్‌సీలో, సిహెచ్‌సీల్లో పరిశుభ్రతకై అక్కడ సిబ్బంది కూడా తక్కువగా ఉంటున్నారు. అలాగే వైద్య సిబ్బంది కూడా మా గిరిజన ప్రాంతంలో తక్కువగా ఉంటున్నారు. వారిని కూడా పూర్తిగా భర్తీ చేసి, ఇప్పుడు పనిచేస్తున్న డాక్టర్లు ఎవరైతే ఉన్నారో వాళ్లకి ఉద్యోగ భద్రతను కూడా కల్పించాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఈరోజు ఈ మలేరియా, డయేరియాకు సంబంధించి ప్రజల్లో ఒక అవగాహనా సదస్సులను ఏర్పాటుచేసే విధంగా, ఇందాక గౌరవ సభ్యులు చెప్పినట్లుగా వైద్యానికి ఒక కమిటీలాగ పెట్టి, ఈ అవగాహనా సదస్సులు పెట్టి ప్రజల్లో ఆరోగ్యం పట్ల వాళ్లకు ఒక భరోసా కల్పించేవిధంగా, ఎందుకంటే ఈరోజు మంచినీరు కలుషితమైపోయినందువల్లే ఇటువంటి అనారోగ్యంపాలు అవుతున్నారు గనుక ముఖ్యంగా మా గిరిజన ప్రాంతాల్లో అటువంటి అవగాహనా సదస్సులను పెట్టి, అందరికీ రక్షిత మంచినీరును కూడా అందించగలిగితే కచ్చితంగా రాబోయే కాలంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఏదైతే గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఆశిస్తున్నారో అది కచ్చితంగా నెరవేరుతుందని, మనం ఆ లక్ష్యాన్ని చేరుకోడానికి కూడా దగ్గర్లో ఉంటామని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇది మా గిరిజనుల మనోభావాలకు సంబంధించిన విషయం. ఈరోజు గిరిజనులంతా ఏదైతే మేము ఆశిస్తున్నామో, ఈ బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా ఆరోజు పెన్నా ప్రతాపరెడ్డి తెచ్చుకున్న జీ.ఒ.లను కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు రద్దు చేసి, ఈరోజు మా గిరిజనుల మనోభావాలను వారు గుర్తు ఎరిగి, అటువంటి జోలికి నేను వెళ్లను అని వారు మాకు భరోసా ఇవ్వడం, ఈ అసెంబ్లీ సాక్షిగా వారికి నేను ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

అలాగే గతంలో కంటే ప్రస్తుతం NREGS రోడ్లు విషయమైతేనేమి, మంచినీటి గ్రావిటీ పథకాలైతేనేమి, ఇంకా ఇస్తున్నారు. ఇంకా పూర్తి స్థాయిలో గిరిజన ప్రాంతాలంతా అభివృద్ధి జరగాలంటే ముందుగా రోడ్లను నిర్మించుకుని, రవాణా సౌకర్యాలు కల్పించుకుని, రక్షిత మంచినీటిని అందిస్తే, ఇక మా గిరిజన గ్రామాలన్నీ కూడా, మా గిరిజనులంతా కూడా వారి తపనకు, వారు పడుతున్న కృషికి, మా గిరిజన ప్రజలంతా కూడా వారి వెంటే మేము నడుస్తామని ఈ అసెంబ్లీ సాక్షిగా నేను తెలియజేస్తున్నాను. ఈరోజు ఏదైతే ఇంత గొప్ప అవకాశాన్ని... ఒక ఉపాధ్యాయుడు పాఠశాలకు వెళ్లకపోతే ఎంత నేరమో ప్రజలు మనల్ని ఎన్నుకున్న తర్వాత అసెంబ్లీకి వెళ్లకపోతే కూడా అంతే నేరంగా భావించి.. ప్రజల మధ్యకు వెళ్లకుండా, మనల్ని చట్ట సభలకు పంపిస్తున్న..

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

ఈరోజు ఇంత గొప్ప అవకాశాన్ని నాకు కల్పించినటువంటి పెద్దలు ముఖ్యమంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, నేను మనసా వాచా కర్మణా గిరిజన బిడ్డను, కష్టపడే తత్వం ఉన్నదానిని. అంతేకాదు, మా గిరిజనులంతా కూడా కష్ట జీవులం. మా గిరిజనులకు, గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేసేటటువంటి ఒక గొప్ప సంకల్పం, గొప్ప మనసున్న ముఖ్యమంత్రివర్యులకు నేను పూర్తిగా మద్దతును ఇస్తూ వారు చేసే కార్యక్రమాలను గ్రామ గ్రామానికి, ఇంటింటికీ తీసుకెళ్లి ప్రతీ వారికి కూడా వారి యొక్క ఆశయాలను, లక్ష్యాలను తీసుకెళ్లి కచ్చితంగా వారి వెంట మేము నడుస్తామని, వారిని సమర్థిస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఈ అవకాశం కల్పించిన పెద్దలందరికీ కూడా నేను ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రావెల కిశోర్ బాబుగారు.

శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు): ధన్యవాదాలు అధ్యక్షా, ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలనే ఒక లక్ష్యంతో, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రజలందరికీ కూడా అందించాలనే ఒక మహత్తరమైనటువంటి మానవతావాదంతో కూడిన ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రివర్యులు చేస్తున్న కృషి, వారు పడుతున్న తపన నిజంగా హర్షణీయం. అనేక వినూత్నమైన పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారిదేనని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. గతంలో ఎప్పుడూ విననటువంటి, కనబడనటువంటి, ఆలోచించనటువంటి పథకాల్ని నూతనంగా ఆలోచించి, ఒక లక్ష్యంతో, ఒక ఉద్దేశంతో, ఒక విజన్‌తో నూతనంగా ఏర్పడిన ఈ రాష్ట్రానికి చెందిన ప్రజలందరూ కూడా పేద, ధనిక, గ్రామ, పట్టణ అనే బేధాలు లేకుండా ప్రతీ ఒక్కరికి

కూడా క్వాలిటీ హెల్త్‌కేర్ ఇవ్వాలని చెప్పి ఒక ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్‌ని నిర్మించాలనే ఉద్దేశంతో చేస్తున్న ప్రయత్నంలో భాగంగా అనేక నూతనమైన పథకాలను ప్రవేశపెట్టారు. తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్ గాని, Hospital Sanitation Monitoring System గాని, ఎన్‌టిఆర్ వైద్య పరీక్షల పథకం గాని, చంద్రన్న సంచార చికిత్స పథకం గాని.. చంద్రన్న సంచార చికిత్స పథకం అంటే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన అవకాశం మేరకు నేను మంత్రిగా ఉన్నప్పుడు "చంద్రన్న" అనే ఒక బ్రాండ్ ఇమేజ్‌ని ప్రజల్లోకి తీసుకెళ్లటానికి నాకు వారు మొట్టమొదటిగా అవకాశం కల్పించారు. అందుకు వారికి నేను ఎప్పుడూ కృతజ్ఞుడై ఉంటానని తెలియజేస్తున్నాను. చంద్రన్న సంచార చికిత్స గాని, National free dialysis programme గాని, Master Health check up programme గాని, Tele radiology గాని, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను నడపటం గాని, Bio Medical Equipment Maintenance System గాని, out of pocket expenditure ను తగ్గించడం గాని జరుగుతున్నాయి.

**2.00 PM**

ఈ విధంగా అనేకమైన వినూత్నమైన నూతనమైన పథకాలను రూపొందించి, అమలుచేయడాన్ని ప్రజలందరూ చూస్తున్నారు. ఈ సందర్భంలో చిన్న ఉదాహరణ చెప్పాలనుకుంటున్నాను.

నా నియోజకవర్గంలో చిన్న స్లమ్ ఏరియా ఉంది. ఆ మురికివాడలో నివసించే ఒక వ్యక్తి heart transplantation కోసం నా దగ్గరికి వచ్చాడు. Heart transplantation చేసుకోవాలని ఒక పేద వ్యక్తి వస్తే.. అతను జీవితంపై ఆశ కోల్పోయాడు. మరణానికి సిద్ధపడ్డాడు. జీవిస్తానో లేదో అనే ఒక అపనమ్మకం ఏర్పడింది. చాలా నిరాశ, నిస్పృహ, నిస్సహాయతతో కూడిన పరిస్థితుల్లో ఆల్మోస్ట్ ఆయన డిప్రెషన్‌లో వెళ్లిపోయాడు. వైద్యం కోసం దాదాపు రూ.15 నుంచి రూ.20 లక్షలతో కూడుకున్న విషయం. ఆయన రాగానే నేను ఒక లెటర్ ముఖ్యమంత్రి గారికి రాసి, Chief Minister Relief Fund (CMRF) కు సంబంధించిన advanced letter ఒకటి రాసి ఆ కాపీని Guntur Medical Hospital Superintendent కు మంజూరు కాకముందే శాంక్షన్ వస్తుందనే ఉద్దేశంతో ముందుస్తుగానే చర్య తీసుకొని చేసిన heart transplantation.. తరువాత ఆ వ్యక్తికి మరలా పునరుజ్జీవనం వచ్చింది. నాకు పునర్జన్మ ప్రసాదించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి నా జీవితమంతా అంకితం చేస్తానని ఫొటో పెట్టుకొన్న విషయం..

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ఒక్క విషయం చాలు అధ్యక్షా, ఈవాళ రాష్ట్రంలో పేద ప్రజలకు ఏవిధంగా వైద్యం అందుతుంనదో, చాలా ఖరీదైన వైద్యం చాలా సులభంగా, ఖర్చు లేకుండా అందుతోంది అనే దానికి ఇది చిన్న ఉదాహరణ.

అలాగే గౌరవ మంత్రి గారు డా.కామినేని శ్రీనివాస్ గారు స్వయాన మంత్రిగా ఉంటూ ప్రజలకు ఒక ఆదర్శవంతమైన మెసేజ్ ఇవ్వాలని, ప్రజలలో ఒక నమ్మకాన్ని, భరోసాను కల్గించాలని, ఆయనే స్వయంగా మోకాలి చికిత్స ప్రభుత్వ వైద్యశాల, గుంటూరులో చేసుకోవడం కూడా ఒక మంచి సంఘటన. వారికి నేను మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రజలకు మనం ఒక భరోసాను ఇవ్వగలిగాం.

ప్రజలకు సంబంధించిన ఆరోగ్యం, పేద, మధ్యతరగతి, గ్రామాల్లో నివసించే వారు, మురికివాడల్లో నివసించేవారు, అన్ని రకాలుగా బాధలు, ఇబ్బందులు పడేటటువంటి వారందరికి కూడా కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించే ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు మీకున్నారు అనేటటువంటి ఒక పూర్తిస్థాయి నమ్మకాన్ని భరోసాను ఇవ్వగలిగామంటే నిజంగా ప్రజలందరూ కూడా ఆరోగ్యానికి సంబంధించిన విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారికి ఋణపడి ఉంటారని నేను తెలియజేస్తున్నాను.

ఈ విషయంలో నాదొక సూచన, సలహా ఏమిటంటే..

(బెల్)

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ యాక్ట్‌లో ఒక పదం ఉంది. Gaps in development ను గుర్తించి, వాటిని తగ్గించి, వాటిని దృష్టిలో పెట్టుకొని ఆ నిధులు ఖర్చు పెట్టాలని ఉంది. అదేవిధంగా హెల్త్‌కు సంబంధించిన విషయాల్లో కూడా కొంత గ్యాప్ ఉన్న మాట వాస్తవం. దానికి సంబంధించిన ఇండికేటర్స్‌ను గౌరవ మంత్రివర్యులు .. నాకు చెప్పడానికి సమయం లేదు .. గానీ వాటిపై మంత్రి గారు దృష్టి సారించి అంటే gaps in development with reference to health care in Andhra Pradesh amongst various Social Groups. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేకమైన వారి పరిస్థితులు ఏమిటి, ఎక్కువమంది గ్రామాలలో ఉంటారు, పోలాల్లో పనిచేస్తారు, వానకు నానుతూ, ఎండకు ఎండుతూ, కష్టపడి పనిచేస్తారు, stressful conditions లో పనిచేస్తారు, సరైన సానిటేషన్ ఉండదు, సరైన ఇళ్లు ఉండవు, ఆరోగ్యంపై సరైన అవగాహన ఉండదు, rate of literacy తక్కువగా ఉంటుంది, ఇగ్నోరెన్స్ తక్కువగా ఉంటుంది, వారికొచ్చే ఆదాయ వనరులు health care కు సరైన ఆదాయ వనరులు కూడా ఉండవు. వీటన్నింటికీ అనేక స్కీముల ద్వారా మనం వాళ్లకు మంచి ఆరోగ్యాన్ని ఇస్తున్నాం. అయినా కూడా కొంత లోతైన విశ్లేషణ

జరగాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే percentage of incomes spent by various Social Groups, that is in tabular form లో ఉంది, దానిని చూస్తే వీళ్లు ఎక్కువగా ఖర్చు పెడుతుంటారు. వారికి రూ.100 ఆదాయం వస్తుందని అనుకుంటే 15 శాతం ఖర్చు పెడుతుంటారు, ధనికులు కేవలం ఒక్క శాతం మాత్రమే ఖర్చు పెడతారు, ఎందుకంటే వారి volume of income ఎక్కువగా ఉంటుంది. వీరికి ఇన్‌కం తక్కువగా ఉంటుంది, ఎక్కువ ఖర్చు పెడతారు. So, percentage of incomes spent on health care is quite high sir. ఇలాంటి ఇండికేటర్స్‌ను చూసి.. IMR, MMR లు కూడా ఉన్నాయి. మన భారతదేశంలో కేరళ రాష్ట్రం అన్నింటికంటే అగ్రస్థానంలో ఉంది. అతి తక్కువ IMR, MMR ఉన్న రాష్ట్రం కేరళ. మనం కూడా India average కంటే మనం చాలా తక్కువగా ఉన్నాం. చాలా అభివృద్ధి సాధించాం. మన ప్రభుత్వం వచ్చిన తరువాత IMR, MMR rates చాలా గణనీయంగా తగ్గింది. ఇంకా కేరళా స్థాయికి వెళ్లాల్సిన అవసరం ఉంది. IMR, MMR calculate చేసేటప్పుడు కూడా Social Groups లో ఆ డిఫరెన్స్ ఎంతో చూడాల్సిందిగా గౌరవ మంత్రివర్యులకు నేను అప్పీల్ చేస్తున్నాను. IMR, MMR dataను కొద్దిగా re-classify చేయాల్సిన అవసరం ఉంది. దాని ద్వారా ఎస్సీలు, ఎస్టీలు, గ్రామీణ ప్రాంతాలలో, సుదూర ప్రాంతాలలో.. ఇందాక గౌరవ సభ్యురాలు శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారు చెప్పారు, కొండల్లో, గుహల్లో, లోయల్లో, సుదూర ప్రాంతాలలో రోడ్లు లేని పరిస్థితుల్లో, ఎక్కడో ట్రాన్స్‌పోర్ట్ లేని పరిస్థితుల్లో ఉన్న గిరిజనులు ఎవరైతే ఉన్నారో వారిల్లో IMR, MMR రేటు ఎంత ఉంది, అంటే యావరేజ్ కంటే ఇంకా ఎంత తక్కువగా ఉంది, ఈ గ్యాప్‌ను ఏవిధంగా ఫిల్‌అప్ చేయాలి. ఈ గ్యాప్స్‌ను గుర్తించి unequal access to health care అనేదాన్ని ఒక సబ్జెక్ట్‌గా తీసుకొని, gaps in health care అనేదాన్ని కూడా ఒక సబ్జెక్ట్‌గా తీసుకొని కొంత లోతైన అనాలసిస్ చేసి.. మనకు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పుష్కలంగా ఉన్నాయి. ఈ నిధులను Health Department కు ఏవైతే అలాట్ చేస్తున్నామో, వాటిని ఉపయోగిస్తూ, ఆ గ్యాప్స్‌ను తగ్గించడానికి చర్యలు తీసుకోవాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

అంతేకాకుండా ముఖ్యంగా ఒక సమస్య ఏమంటే, మనం ఇన్ని పథకాలను ప్రారంభిస్తున్నాం, అమలు చేస్తున్నాం, చక్కగా Health Care System ను అభివృద్ధి చేస్తున్నాం, ముఖ్యమంత్రి గారు పదేపదే ఆలోచిస్తున్నారు, తపన పడుతున్నారు, సమీక్షలు చేస్తున్నారు, చాల స్కీములు వస్తున్నాయి. అయితే delivery mechanism, delivery system దగ్గర lacunae ఏదైతే ఉందో కొంత ఇమ్‌ప్రూవ్ చేయగలిగితే fool proof delivery mechanism చేయాల్సిన అవసరం ఉంది.

ముఖ్యంగా డాక్టర్స్ కొరత ఉంది. ట్రైబల్ ప్రాంతాలలో నెలకు లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు ఇచ్చినా గానీ డాక్టర్ అక్కడ పనిచేయడానికి సిద్ధంగా లేరు. మనం జీతం ఎంత పెంచినా గానీ, ఎన్ని రెట్లు పెంచినా గానీ, ఆ కండీషన్స్‌లో వచ్చి అక్కడ పనిచేయడానికి డాక్టర్లు సుముఖంగా లేరు కాబట్టి ఆ విషయంలో లోతైన అధ్యయనం చేసి..

(బెల్)

ఏవిధంగా ఈ సమస్యను పరిష్కంచాలనే దానిపై కొద్దిగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అంతే కాకుండా సెలవులు ఎక్కువగా పెడుతున్నారు, గైర్హాజరు ఎక్కువగా అవుతున్నారు, ప్రయివేట్ ప్రాక్టీసులు చేస్తున్నారు, అటెండెన్స్ చాలా పూర్‌గా ఉంటుంది, ఈ సమస్యలను ఎలా అధిగమించాలి అనే దానిపై లోతైనా అధ్యయనం చేసి, totalగా overhaul చేయాల్సిన అవసరం ఉంది, total reforms తీసుకొరావల్సిన అవసరం ఉంది.

పేద, బడుగు, బలహీన వర్గాలు ఎవరైతే ఉన్నారో, వారికి సంబంధించిన సమస్యలు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించిన ఈ పథకాల ద్వారా తప్పకుండా వారందరికి న్యాయం జరుగుతుంది. వారందరూ ఆరోగ్యంగా ఉంటారు, మెరుగైన ఆరోగ్య సదుపాయాలు అందుతాయి. కొద్దిగా delivery mechanism, staffing pattern, Doctors availability, HRD Management of Doctors దగ్గర ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అది మనం సరిచేసుకుంటే ముఖ్యమంత్రి గారు ఏ కల అయితే కంటున్నారో, ఏ విజన్‌తో ముందుకు వెళుతున్నారో, ఏ లక్ష్యాన్ని, ఉద్దేశాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంత తపన పడుతున్నారో, సంపూర్ణ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చూడాలని, ప్రజలందరూ కూడా ఆరోగ్యంగా, ఆనందంగా, సంతోషంగా ఉండాలనే కల తప్పకుండా నెరవేరుతుందని నేను పూర్తిగా విశ్వసిస్తూ, మరొక్కసారి ముఖ్యమంత్రివర్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

MR.SPEAKER : Now, let us take up the Government Bill. I shall now request the Minister for Transport to move the motion for leave on behalf of the Deputy Chief Minister (Revenue, Registration & Stamps) to withdraw the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill, 2017.

SRI K.ATCHANNAIDU, MINISTER FOR TRANSPORT (DEPUTISING THE DEPUTY CHIEF MINISTER (REVENUE, REGISTRATION & STAMPS) : Sir, I beg to move:

"That leave be granted to withdraw the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill, 2017."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to withdraw the Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement (Andhra Pradesh Amendment) Bill, 2017."

(PAUSE)

The motion was adopted and the Bill was withdrawn.

2.10 PM

MR.SPEAKER : Now, we will continue with the Short Discussion.

శ్రీ వాసుపల్లి గణేష్: అధ్యక్షా, గొప్ప ప్రపంచ శక్తిగా ఆవిర్భవించాలంటే న్యూక్లియర్ వెపన్స్ గానీ, war ships గానీ అవసరం లేదని చెప్పి ప్రపంచ దేశాలన్నీ కూడా భావిస్తున్నాయి. దానికి ఆరోగ్య దేశం అనేది అవసరం. దాంట్లో ప్రధానంగా ఆరోగ్య రాష్ట్రం అయ్యి ఉండాలి. దానికి నిరంతరం ఒక కవచం మాదిరిగా సిఎం చంద్రబాబునాయుడుగారు అనేక రకాల సంస్కరణలు తీసుకురావడం మనందరం కూడా తలెత్తుకొని ప్రజల దగ్గరకు వెళ్లగలుగుతున్నాం. కొన్ని సమస్యలు hub of the horizons వెళ్లిపోతుంటాయి, అటువంటి సమయంలో మినిస్టర్ గారు దీనిని పరిష్కారం చేస్తే బాగుంటుందని ఒకసారి మంత్రివర్యులకు తెలియజేస్తున్నాను. మొన్న Harvard university వాళ్లు 2010వ సంవత్సరంలో జన్మించిన పిల్లలు ఒక పదికోట్ల ముప్పై లక్షల మంది ఉంటే దాంట్లో ప్రతీ పదిమందికి భారతదేశంలో పుట్టినవాళ్లని ముగ్గురు పిల్లలు వారి ఆరోగ్యం క్షీణించిన విషయం. ఎందుకంటే, తక్కువ నెలల్లో పుట్టడం గానీ లేదనుకుంటే వాళ్లు సకాలంలో మందులు వాడకపోవడం గానీ లేకపోతే తల్లిపాలు సరిపోకగానీ ఇవన్నీ కూడా విశ్లేషణ చేసి ఇటువంటి పిల్లలు ఎదిగేటప్పుడు గానీ, వాళ్లు పడిన కష్టాలు గానీ లేదనుకుంటే ఉద్యోగం సంపాదించుకోవడం పడిన కష్టాలు గానీ, తక్కువ ఆర్జించడంలోగానీ రాష్ట్రానికి, భారతదేశానికి నష్టం వస్తుంది. ఆ రకంగా 2010వసంవత్సరంలో జన్మించిన పిల్లల వల్లే సుమారు రెండు లక్షల 52వేల కోట్లరూపాయలు ఆ పిల్లల్ని సరిగా మనం చూసుకోకపోతే ఈదేశానికి నష్టం వస్తుందని చెప్పి Harvard University ఇచ్చింది. ప్రతీ రూపాయి మనం ఖర్చు చేస్తే, ఒక మూడు రూపాయలు ఆదాయంగా తిరిగి వస్తుందని చెప్పింది. దీంతో ప్రధానంగా మా విశాఖపట్నంలో పిల్లల ఆసుపత్రి (గోశాల ఆసుపత్రి) ఉంది. ఈరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తీసుకున్న సంస్కరణల వలన

ప్రతి సంవత్సరానికి పదివేలమంది పిల్లలు జన్మించి వస్తుంటే ఇంకొక వెయ్యో, రెండువేల మంది పెరిగారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ గానీ, కిట్‌గానీ తీసుకున్న సంస్కరణల వల్లగానీ, లోకల్ మినిస్టర్లు ఎప్పటికప్పుడు వెళ్లి పర్యవేక్షిస్తున్నారు.

మొన్ననే ఒక నిమ్స్ ఆసుపత్రి పెట్టారు. Very good. కొన్ని సిఎం గారికి తెలియవు... మన మినిస్టర్‌గారికి కూడా కొన్ని విషయాలు తెలియవు... అక్కడ 72మంది స్టాఫ్ నర్సులు ఉండవలసి ఉంది. కానీ, ఆన్‌రోల్స్ 38మంది ఉన్నారు. ఇప్పుడు డెప్యూటేషన్ మీద ఇంకొక నలుగురు స్టాఫ్ నర్సులను తీసుకువెళ్లి ఆ నిమ్స్ ఆసుపత్రికి కేటాయించారు. ఎవరైనా వైద్యానికి కార్పొరేట్ ఆసుపత్రికి గానీ, ప్రభుత్వాసుపత్రికి వెళ్లినా గానీ, డాక్టర్ పిలుస్తారా లేదా మన సమస్యని ఏరకంగా చెప్పాలని కేవలం డాక్టరు రెండే రెండు నిమిషాలు కేటాయిస్తారని ఆ బ్రిటీషు జనరల్ మ్యాగజైన్ రిలీజు చేసింది. ఈరెండు నిమిషాలు కూడా ఇప్పుడు చేస్తున్న చర్యల వల్ల ఈ స్టాఫ్ నర్సుని తీసుకువెళ్లి అక్కడ అటాచ్ చేస్తారు. DMER తో చెబితే చాలా క్యాజువల్‌గా ఆన్సర్ ఇచ్చారు. పిల్లలు ఆరోగ్యంగా ఎదగాల్సిన బాధ్యత మన మీద ఉంది లేకపోతే ఆ పిల్లలకే ప్రమాదం వస్తుంది. ఈరోజు ఔషధాలు 80శాతం హిమాచల్‌ప్రదేశ్‌లో తయారు అవుతున్నాయి. మిగతా 20శాతం కూడా మిగతా రాష్ట్రాల్లో తయారు అవుతున్నాయి. ఎక్కువగా హిమాచల్‌ప్రదేశ్‌లోనే నకిలీ ఫార్మాసూటికల్ కంపెనీలు తయారవుతున్నాయి. ఏ మెడిసిన్, ఏ బ్యాచ్ నెం, ఎప్పుడూ మార్కెట్‌లోకి వెళుతుందని తెలుసుకొని, అదే బ్యాచ్ నంబర్‌తో డూప్లికేట్‌ని తయారు చేసి మార్కెట్‌లోకి పంపిస్తున్నారు. ముఖ్యంగా పెయిన్‌కిల్లర్, జాండిస్ లేదా షుగర్ మందులు ఆ రకంగా దీర్ఘకాలికంగా సమస్య వచ్చినవి, స్కిన్ రోగాలు ఎన్ని రకాల మందులు వాడిన తగ్గవో అలాంటి మెడిసిన్స్ అక్కడ నకిలీగా తయారై ఆ బ్యాచ్ నంబర్‌తో రిలీజు అవుతున్నాయి. ఇటువంటి నకిలీ ఔషధాలను తయారు చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. కానీ, వాళ్లు జనరిక్ ఔషధాలను మాత్రం కల్తీ చేయని పరిస్థితి కనిపిస్తోంది కాబట్టి, మనం 40రూపాయలు ఉన్న ఔషధాన్ని 10రూపాయలకు అమ్ముతున్నాం కాబట్టి జనరిక్‌లో కల్తీ లేని పరిస్థితి కన్పిస్తుంది కాబట్టి మన రాష్ట్రంలో ఏమైనా కంట్రోలింగ్ మెజర్స్ తీసుకున్నారా? ప్రత్యేకంగా హిమాచల్‌ప్రదేశ్ నుంచి వచ్చే కల్తీ ఔషధాలను మనం ఎందుకు స్టాప్ చేయలేం? ఇక్కడ జనరిక్ మందులను వాడుకలో ఎందుకు పెట్టలేమని మంత్రిగారిని దీనిపై ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అలాగే కిడ్నీ రోగులకి సంబంధించి, ముఖ్యంగా గ్రామీణ పేదరికం నిర్మూలన వ్యవస్థపై ఒక లిస్ట్ తయారు చేశాను. ఎందుకంటే, మన హెల్త్ మినిస్టర్ దగ్గర నుంచి వారికి సరైన గైడ్‌లైన్స్ వెళ్లకపోవడం వలన ఎవరూ eligibility criteria లో ముఖ్యంగా దీంట్లో ఉన్నారు. ప్రధానంగా 2500మంది పెన్షను

ఇస్తామని చెప్పాం కాబట్టి ఆ గైడ్‌లైన్స్ సరిగా లేకపోవడం వల్ల 2286 మందిని మాత్రమే పరిగణించడం జరిగింది. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రి డయాలసిస్ చేస్తున్న వారికి వర్తిస్తుందా? ప్రైవేటు డయాలసిస్‌లో చేస్తున్న వారికి కూడా వర్తిస్తుందా? ప్రతీ రేషన్ కార్డు ఉన్న వాళ్లకి వర్తిస్తుందా? దీనికి సంబంధించిన గైడ్‌లైన్స్ వారికి డిటేయిల్స్ పంపిస్తే బాగుంటుంది. ధన్యవాదాలు సర్.

మిస్టర్ స్పీకర్ః విష్ణు కుమార్ రాజుగారూ.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, సమయం రెండు గంటల పదహారు నిమిషాలు అయ్యింది. I don't want take much time. అందరికీ ఆకలి అవుతూ ఉంటుంది. నేను మంచిగా మాట్లాడినా తప్పుగా కనబడుతోంది.

(సభలో నవ్వులు)

అందుకని నేను చాలా క్లుప్తంగా మాట్లాడతాను. గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన కార్యక్రమాలు ఈదేశంలో..

(మైకు కట్ చేయబడింది)

(ఆ సందర్భంలో శాసనసభ వ్యవహారాలశాఖామంత్రి లేచి వారి స్థానంలో నిలబడి మాట్లాడసాగారు)

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ అఫైర్స్ ..

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి)ః అధ్యక్షా, ఆయన తప్పుగా మాట్లాడితే మేము మంచిగా అర్థం చేసుకుంటాం.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా, మొట్టమొదటిసారి ఈ సభలోకి వచ్చాం. ఏదైనా తప్పులు మాట్లాడినప్పుడు పెద్దలు ఎప్పుడూ కరెక్టు చేయవలసిన అవసరం ఉంది. తప్పనిసరిగా మీరు కరెక్టు చేయకపోతే ఎలా?

మిస్టర్ స్పీకర్ ః కరెక్టు చేస్తాం.

(ఆ సందర్భంలో సభ్యులు సభలో నవ్వసాగారు)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, దయచేసి కరెక్ట్ చేయండీ. గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన కార్యక్రమాల మూలాన మన రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అక్కడ ఆరోగ్యశాఖమంత్రివర్యులు వచ్చి ఇక్కడ ఏవిధంగా ఫాలో అవుతున్నాము, ఏవిధమైన సంస్కరణలు తీసుకువచ్చామని చూసి వారు కూడా ఫాలో అవడానికి ప్రయత్నం చేయడం అంటే మన రాష్ట్రం ఎంత బ్రహ్మాండంగా కార్యక్రమాలు నిర్వహిస్తుందనేది ఒక భాగం. నేను చెప్పినవి మళ్లీ రిపీట్ చేసేందుకు సమయం లేదు కాబట్టి we are really appreciate the sincere efforts of the Hon'ble Minister and Hon'ble Chief Minister for bringing Andhra Pradesh into the national lime light, which has been recognised by the entire country. కొన్ని కొన్ని సూచనలు చేయవలసిన అవసరం ఉంది. ఎంతో కష్టపడి మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దామని మిగిలిన రంగాల్లో ఎంత అభివృద్ధి అయ్యిందనేది అందరికీ తెలిసిన విషయం. ఉదాహరణకి జలవనరుల శాఖ పట్టిసీమ గానీ, పోలవరంగానీ, పవర్ సెక్టారు గానీ ఇవన్నీ కూడా అద్భుతమైన ప్రోగ్రాం పెట్టి చేశారు. అలాగే చంద్రన్న బీమా అద్భుతమైన స్కీం there is no doubt about it. ప్రజలందరూ కూడా అభినందిస్తున్నారు. అలాగే డాక్టర్ల రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి కెజిహెచ్‌లో డాక్టర్ల కొరత ఉంది. నేను విశాఖపట్నం నుంచి వచ్చాను కాబట్టి అక్కడ విషయాలు కూడా కొంత ప్రస్తావన చేయవలసిన అవసరం ఉంది. One or two doctor's short fall ఉంది. ప్రొఫెసర్ల కొరత ఉంది. కానీ ఈనర్సింగ్ స్టాఫ్‌కి సంబంధించి చాలా దారుణంగా ఉంది. గతఅసెంబ్లీ సమావేశాల్లో నర్సింగ్ స్టాఫ్ గురించి నేను మాట్లాడుతూనే ఉన్నాను, మాట్లాడి మాట్లాడి ఇంకా ఎక్కువ మాట్లాడితే ఏదో అరిగిపోయిన టెప్‌రికార్డరులాగా ఉంటుందని చెప్పి ఈ మధ్య మాట్లాడటం మానేశాను.

2.20 PM

అధ్యక్షా, వెయ్యి మంది నర్సుల కొరత ఉందని చెప్పినపుడు మన మంత్రిగారు ఆ వెయ్యిమందిని శాంక్షన్ చేయడం జరిగిందని చెప్పారు. కానీ, ఆ వెయ్యిమంది నర్సులు విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రికి అని నేను అనుకుంటే, మొత్తం ఆంధ్ర రాష్ట్రానికి కలిపి వెయ్యిమంది నర్సులను మంజూరుచేశారు. కింగ్ జార్జ్ ఆసుపత్రికి మాత్రం 170 మంది నర్సులను మాత్రమే కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఇప్పుడు సభలో ఉన్నారు. కింగ్ జార్జి ఆసుపత్రికి వచ్చే రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కేవలం రోగులే కాకుండా డాక్టర్లకు సపోర్టింగ్ స్టాఫ్ మరియు నర్సింగ్ స్టాఫ్ లేకపోవడం వల్ల ఆ డాక్టర్లు ఎంతో అనుభవం కలిగినప్పటికీ వారు చాలా ఇబ్బంది

పడుతున్నారు. దయచేసి ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని నేను తమరిద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఎఫ్.ఎన్.ఓ.లు గానీ, ఎమ్.ఎన్.ఓ.లు గానీ, స్వీపర్లు గానీ కొన్ని వందల పోస్టుల కొరత ఉంది. ఇది చదివితే చాలా పెద్ద లిస్టు. నా మనవి ఏమిటంటే, ఈసారి ముఖ్యమంత్రి గారు విశాఖపట్నం వచ్చినపుడు కింగ్ జార్జి ఆసుపత్రి మరియు గోషా ఆసుపత్రులకు ప్రత్యేకంగా, especially KGH, because KGH is the lifeline for all the three coastal districts కాబట్టి వారు కనీసం నాలుగైదు గంటలు కింగ్ జార్జి ఆసుపత్రిలో సమయాన్ని కేటాయించవలసిందిగా వారిని నేను తమరిద్వారా రిక్వెస్ట్ చేస్తున్నాను. దీనిని బాధ్యతగా తీసుకుని గౌరవ ముఖ్యమంత్రి గారు కింగ్ జార్జి ఆసుపత్రిని సందర్శించినట్లయితే నూటికి నూరు శాతం we can find the improvement. మా మంత్రిగారు ఆ ఆసుపత్రిని సందర్శిస్తున్నారు కానీ, ముఖ్యమంత్రి గారు కూడా వస్తే ప్రత్యేకంగా నిధులను మంజూరుచేయడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. నర్సింగ్ స్టాఫ్ విషయంలో నిధులు ఎందుకు తక్కువగా మంజూరుచేస్తున్నారో నాకు అర్థం కాలేదు. కింగ్ జార్జి ఆసుపత్రిలో అంతర్గత రహదారులు సరిగా లేవు. అక్కడ ఎలక్ట్రికల్ సౌకర్యం కూడా సరిగా లేదు. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంటు ఎప్పటినుంచో నిర్మాణం జరుగుతోంది తప్ప పెద్దగా ఏమీ చేయలేదు.

అధ్యక్షా, మంత్రిగారు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు వచ్చిన తర్వాత గత 30 సంవత్సరాల నుంచి కింగ్ జార్జి ఆసుపత్రిలో పనిచేయని లిఫ్టులను మళ్లీ ఆయన వాడుకలోకి తీసుకువచ్చారు. వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ ఆసుపత్రికి చాలామంది రోగులు వస్తున్నారు. ఉదాహరణకు ఒక రోగి చెయ్యి విరిగి ఆ ఆసుపత్రికి వెళితే, ఓ.పి. విభాగంలో ఆ రోగిని చూసిన తర్వాత సంబంధిత వార్డుకు ఆ రోగిని పంపిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత ఆ ఆసుపత్రికి వెళితే, తర్వాత రోజు వరకూ ఎక్స్‌రే కూడా రోగికి తీయరు. ఎందుకంటే, తర్వాత రోజు ఉదయం గం. 9 ల నుంచి మధ్యాహ్నం గం. 12 ల వరకూ ఎక్స్‌రే తీస్తారు. ఎక్స్‌రే గురించి కూడా ఎవరో ఒకరు సిఫారసు చేయాలి. విశాఖపట్నం జిల్లా ప్రజలందరి తరపున నా వినయపూర్వకమైన మనవి ఏమిటంటే, ఒక సిస్టమేటిక్ ప్రొసీజర్‌ను కింగ్ జార్జి ఆసుపత్రిలో ఫాలో అవ్వాలి. ఎందుకంటే, రోగి ఆసుపత్రిలో జాయిన్ అయిన తర్వాత వారు వెళ్లి ఎక్స్‌రే కోసం క్యూలో నిలబడి, వారి టర్న్ రాకపోవడంతో మళ్లీ వెనుకకు వచ్చిన కేసులు కూడా ఉన్నాయి. తర్వాత రోజు వరకూ అంటే ఎక్స్‌రే కోసం 24 గంటలకు పైగా వారు వేచి ఉండాలి. ఒక ప్రాపర్ ప్రొసీజర్‌ను అమలుచేస్తే తప్పనిసరిగా పేదరోగులకు మంచి వైద్యం అందుతుంది. అదేవిధంగా, రక్తపరీక్ష చేయించుకోవాలంటే మళ్లీ 24 గంటలు వేచియుండవలసి వస్తుంది. So, for X-Ray you have to wait for 24 hours, for blood test you have to wait

for 24 hours, till 48 hours the patient can't get proper treatment. అక్కడ ఆవిధంగా జరుగుతోంది. దయచేసి ఈ అంశంపై మనం ప్రత్యేకమైన శ్రద్ధను పెట్టవలసిన అవసరముంది. ఏదిఏమైనా కింగ్ జార్జి ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ అర్జున్‌గారు ఆసుపత్రిలో ఎక్స్‌లెంట్ సర్వీసును చేస్తున్నారు. ఎప్పుడు ఏ పేషెంటు మనకు ఫోన్ చేసినా వారికి మనం ఫోన్ చేసి దయచేసి ఆ పేషెంటుకు సహాయం చేయాలని మేము చెబుతున్నాము. వారు దాని ప్రకారం పేదరోగులకు సహాయం చేస్తున్నారు.

అధ్యక్షా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో కూడా ఓ.పి. మూడు లేదా నాలుగు రోజులు మాత్రమే ఉంటోంది. ఓ.పి. విభాగంలో కూర్చున్న వారికి సరైన సౌకర్యాలు లేవు. అక్కడ ఒకే డాక్టరు ఉంటారు. కాబట్టి ఇవన్నీ కూడా పూర్తిగా ప్రక్షాళన చేయవలసిన అవసరముంది. బయట నుంచి ఒక స్పెషల్ కమిటీని నియమించి ఏవిధంగా కార్పోరేట్ ఆసుపత్రుల్లో ట్రీట్‌మెంట్ జరుగుతుందో అదే విధమైన ట్రీట్‌మెంట్‌ను మనం కింగ్ జార్జి ఆసుపత్రిలో గానీ, ప్రభుత్వ ఆసుపత్రిలో గానీ ఎందుకు చేయలేము? What is the protocol they are following and what is the present existing protocol we are following అనేది ఆ డిఫరెన్స్ గ్యాప్‌ను భర్తీచేసినట్లయితే చాలామంది పేదవారికి మనం మేలు చేసినవారమవుతాము. దయచేసి ఈ విషయాన్ని మనం గుర్తించవలసిన అవసరముంది.

అధ్యక్షా, మన రాష్ట్రంలో దాదాపు 1900 ఎమ్.బి.బి.యస్. డాక్టర్ల పోస్టులు మంజూరై ఉన్నాయి. కానీ, మనవద్ద కేవలం 1600 మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారు. వారందరికీ పదవీవిరమణ వయస్సు గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం స్పెషలిస్టు డాక్టర్లకు 63 సంవత్సరాలు, ఎమ్.బి.బి.యస్. డాక్టర్లకు 60 సంవత్సరాలుగా ఉంది. కర్నాటక మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో డాక్టర్ల పదవీవిరమణ వయస్సు 65 సంవత్సరాలుగా ఉంది. In all the Central Government Organizations, they have increased the retirement age upto 65 years. కానీ, ఎమ్.బి.బి.యస్. చదివిన మన డాక్టర్లకు మాత్రం పదవీవిరమణ వయస్సు 60 సంవత్సరాలుగా ఉంది. స్పెషలిస్టు డాక్టర్లకు పదవీవిరమణ వయస్సు 63 సంవత్సరాలుగా జి.ఓ.నెం. 86 ను ప్రభుత్వం జారీచేయడం జరిగింది. ఈ జి.ఓ.ను ఎమ్.బి.బి.ఎస్. డాక్టర్లకు కూడా తప్పనిసరిగా వర్తింపచేయాలి. వారిలో చాలామంది రిటైర్మెంట్ స్టేజ్‌కు వచ్చారు. మిగిలిన 100 మంది డాక్టర్లకు మాత్రమే ఇంకా కొంత సర్వీసు ఉంది. ఈ అంశాన్ని కూడా గౌరవ మంత్రిగారు ఆలోచించవలసిన అవసరముంది.

అధ్యక్షా, ఈమధ్య వార్తాపత్రికలలో చూస్తున్నాము. టెలిమెడిసిన్ మాయ, సర్వీసు ప్రొవైడర్లకు కోట్లాది రూపాయలు దోచిపెడుతున్న ఆరోగ్యశాఖ, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో ప్రహసనంలా టెలి వైద్యచికిత్స లాంటి వార్తలు నేడు వార్తాపత్రికలలో చూస్తున్నాము. వీటిలో ఎంతో కొంత వాస్తవం లేకపోలేదు. ఎందుకంటే, ఈ వార్తలు మన ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలో వచ్చాయి. అలాగే, ఆగుతున్న ఆరోప్రాణం – 104 అంటే వార్తాపత్రికలో వచ్చిన వార్తలు కరెక్టు కానప్పటికీ కూడా నేను స్వయంగా తయారుచేసి చదవాలంటే కనీసం 3 గంటల సమయం నాకు అవసరమవుతుంది. అందువల్లనే నేనేమీ తయారుచేయడం లేదు. ఈ వార్తాపత్రికలలో వచ్చిన వార్తల్లో ఎంతో కొంత వాస్తవం ఉందని నా అభిప్రాయం.

అధ్యక్షా, మన ప్రభుత్వం 278 అంబులెన్సులు తీసుకున్నప్పుడు 202 బేసిక్ లైఫ్ సపోర్టు కోసం 76 అంబులెన్సులు అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు సర్వీసెస్ అంబులెన్సులుగా తీసుకోవడం జరిగింది. ఈ రెండింటికీ బి.ఎల్.ఎస్. మరియు ఎ.ఎల్.ఎస్.కు only medical equipment in the ambulance డిఫరెన్స్ తప్ప బాడీ అయితే ఏమీ తేడా ఉండదు. టెండర్లు పిలిచినపుడు 202 అంబులెన్సులకు ఒక్కొక్కటి రూ. 12.60 లక్షలకు టాటామోటార్స్ సంస్థకు, మిగిలిన 76 అంబులెన్సులకు M/s. Instramed India Limited అనే సంస్థకు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఒక్కొక్క అంబులెన్సుకు సుమారు రూ. 7 లక్షలు అదనంగా ఇచ్చారు. దీనిపై కూడా మంత్రిగారు ఒకసారి ఆరా తీయవలసిన అవసరముంది.

అధ్యక్షా, మెడ్‌టెక్ జోన్ విషయంలో ఎవరో జితేంద్ర శర్మ ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. Of course, it is totally prerogative of the government, prerogative of the officers, prerogative of the ministers; that I know very well but when there are some issues raised by the public, as an MLA and as an elected representative, definitely it is my responsibility to bring the same to the notice of the Hon'ble Chief Minister and the concerned Hon'ble Minister. ఈ మెడ్‌టెక్ జోన్ విషయంలో కూడా జితేంద్ర శర్మ గారి పాత్ర చాలా ఎక్కువగా ఉందనే భావన మాత్రం ప్రజల్లో చాలా ఎక్కువగా ఉంది. ఆయన విద్యార్హత ఎం.బి.ఏ. లేదా పి.హెచ్.డి. చేసి ఉండవచ్చు. But, how has he been appointed as a Managing Director? ఈ రాష్ట్రంలో ఐ.ఏ.యస్.లు లేదా ఐ.పి.యస్.లు లేరా? Is he a Doctor? I don't have anything personal against him. Probably, I might have seen him only once during inauguration time.

మ.2.30

గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి సదుద్దేశంతో ఎ.పి.మెడ్‌టెక్ ప్రోగ్రామ్‌కు తూట్లు పెట్టినట్లుగా కనిపిస్తుంది. ఇటువంటి ప్రధాన కార్యక్రమాల కింద పోస్టులను నియమించేటపుడు అధికారులు కూడ కొంత జాగ్రత్తగా చూడవలసిన అవసరముందని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. నాకు అవకాశమిచ్చినందుకు మీకు కూడా ధన్యవాదాలు. నేను ప్రభుత్వాన్ని విమర్శించడంలేదు. ఎక్కడెక్కడ సరిచేసుకోవచ్చో వాటికి మాత్రమే నేను సూచనలు చేస్తున్నాను. అది నా భావన. నమస్కారం.

డా.కామినేని శ్రీనివాస్ (కైకలూరు): అధ్యక్షా, ఈరోజు ఆరోగ్యంపై చర్చలో డా.మృణాళిని గారు, డా.జయనాగేశ్వరరెడ్డిగారు, డా.రామానాయుడుగారు, శ్రీరాం రాజగోపాల్‌గారు, బగ్గు రమణమూర్తి, గిడ్డి ఈశ్వరిగారు, రావెల కిశోర్ బాబుగారు, గణేశ్‌కుమార్ గారు, విష్ణుకుమార్‌రాజుగారు చాలా విషయాలు మాట్లాడారు. ఇప్పటికే చాలా సమయమైంది. ఈ అంశంలో ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడతారు. ఇపుడు ఈ సభలో మాట్లాడిన వారందరితో ఒక సమావేశం నిర్వహించి వారికి పూర్తి వివరాలు తెలియజేస్తాను. నాకు వారు అడిగిన అన్నింటిపైన పూర్తి అవగాహన, సమాచారం ఉంది. కానీ ముఖ్యమంత్రిగారు సభకు తెలియజేస్తారు. నేను చెప్పే సమాధానంలో అన్ని కవర్ అవుతాయి. అందరూ అప్రాప్రియేట్‌గా మాట్లాడారు. కానీ విష్ణుకుమార్ రాజు గారు మాత్రం కొన్ని సార్లు నవ్వుతూ మాట్లాడుతారు, కొన్ని సార్లు కోపంగా మాట్లాడతారు. రాజుగారు చెప్పిన విషయాలు గుర్తున్నాయి కాబట్టి వాటన్నింటికీ సమాధానం చెబుతాను. ఈ సభకు గత మూడున్నరేళ్లుగా వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన విషయాల గురించి క్లుప్తంగా చెబుతాను. నేను వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరవాత నేను సంతోషంగా లేను. దేశంలోనే అత్యున్నత ఐఎంఆర్, ఎంఎంఆర్‌లలో దక్షిణ భారతదేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది. రెండో కలెక్టర్ల సమావేశంలో నేను ముఖ్యమంత్రిగారిని ఒక విషయం కోరాను. కొత్త ప్రభుత్వం వచ్చిన మూడు నెలలకే విద్యుత్ రంగం సమస్య పరిష్కారమైంది. ఆ తరవాత పట్టిసీమను ప్రారంభించబోతున్నారు. విద్యుత్ రంగంలోనూ, నీటిపారుదల రంగంలోనూ చేసిన విధంగా వైద్య ఆరోగ్యశాఖలో కూడా ముఖ్యమంత్రిగారు ఇన్‌వాల్వ్ అయితే దాని ఫలితం బాగుంటుంది కాబట్టి మీరు ఇన్‌వాల్వ్ కావాలని కోరాను. అపుడు ముఖ్యమంత్రిగారు మాట ఇచ్చిన ప్రకారం వారు రెగ్యులర్‌గా ఇన్‌వాల్వ్ అయ్యారు కాబట్టే ఇవాళ ఈ స్థాయికి వచ్చాం. గత మూడు సంవత్సరాలలో బడ్జెట్‌లో నాలుగువేల కోట్లు వైద్య ఆరోగ్యశాఖకు కేటాయిస్తే ప్రస్తుతం దానిని ఏడువేల కోట్లరూపాయలకు పెంచారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెరుగుదల లేదు. ఓ.పి. 33శాతం పెరిగింది. ప్రస్తుతం ఓ.పి. 1,64,000.

ఇన్‌స్టిట్యూషనల్ డెలివరీలు బాగా పెరిగాయి. ప్రైవేట్ మెడికల్ కళాశాలలవారు మాకు ఎంసీఏ ఇన్‌స్పెక్షన్ ఉంది, డెలివరీలు లేవని గొడవ చేస్తున్నారు. అలాగే ప్రైవేట్ డాక్టర్లు కూడా గొడవ చేస్తున్నారు. ఆరోగ్య రంగం చాలా సున్నితమైనది. ఏ ఒక్క రోజు చూసినా ఏ సంఘటన జరగలేదు అనుకొన్నా ఎక్కడో ఒక చోట ఒక చిన్న సంఘటన జరిగితే అని హైలైట్ అవుతుంది. కాకినాడలో డ్రగ్ లిస్టు 440 ఉంటే

దానిలో ఒక్కటి లేదు, 439 ఉంటే అక్కడ మందులు లేవని అంటున్నారు. ఏలూరి నుంచి పంపించాం.అంత సెన్సిటివ్ సబ్జెక్‌కాబట్టి తప్పకుండా మేం చేస్తున్నాం. ముఖ్యమంత్రిగారు ఆర్‌టీజీఎస్‌లో శాటిస్‌ఫ్యాక్షన్ లెవల్స్ ఎలా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రిగారి సహకారం, కేంద్ర ప్రభుత్వంలోని నరేంద్ర మోదీగారి సహకారం బాగుందని ఈ సభలోని ప్రజా ప్రతినిధులందరితో చెప్పదలచుకున్నాను. ఈ ప్రభుత్వంలోని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, శాఖాధికారలు, డాక్టర్లు కాకుండా చివరకు నాల్గవ తరగతి ఉద్యోగులవరకు సక్రమంగా పనిచేస్తేనే ఆసుపత్రులలో పరిశుభ్రత ఉంటుంది. డాక్టర్లు రోగితో 5 నిమిషాలే ఉంటారు. నర్సులే రోగితో ఎక్కువ సేపు ఉంటారు. అందువలన టెక్నికల్ స్టాఫ్ అందరూ కలిసి చేస్తేనే ఒక యూనిట్‌గా అది విజయవంతమవుతుంది. కానీ స్థానిక శాసనసభ్యులు ఎక్కడ చురుగ్గా పాల్గొంటున్నారో అక్కడ మంచి ఫలితాలు వస్తున్నాయి. చాలామంది స్థానిక శాసనసభ్యులు ఆసుపత్రులకు వెళ్లి చూస్తున్నారు. దానివలన అక్కడ డాక్టర్లు, సిబ్బందిలో బాధ్యత పెరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో ఎన్‌జీవోల సహాయంతో అన్ని జిల్లా ఆసుపత్రితోబాటు పిహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో డెలివరీ రూములు, వార్డులు ఎ.సి. చేయడం జరిగింది. ఏలూరు ఆసుపత్రిలో సూర్యారావుగారు అలా చేస్తున్నారు. అనకాపల్లిలోని ఆసుపత్రి ఉత్తమ ఆసుపత్రిగా వచ్చింది. శాసనసభ్యులు ఇన్‌వాల్వ్ అయినచోట ఆసుపత్రులలో సౌకర్యాలు బాగున్నాయి. కాబట్టి స్థానిక శాసనసభ్యులు ఇన్‌వాల్వ్ కావాలని కోరుతున్నాను.

ఒక ఆసుపత్రిలో ఒక డాక్టరును నియమించడమే గాకుండా అక్కడ ఆసుపత్రి బాగుంటే ఆ క్రెడిట్ స్థానిక శాసనసభ్యుడికే దక్కుతుంది. ఈ రాష్ట్రంలో ఆరోగ్య రంగంలో చేపట్టిన సంస్కరణలు ఏ రాష్ట్రమూ చేపట్టలేదు. 2016లో కొత్త ఇనీషియేషన్స్ తీసుకొన్నాం. ఐఎంఆర్, ఎంఎంఆర్ విషయంలో మన సభ్యసమాజం సిగ్గుపడేట్లు మనం అత్యధిక స్థానంలో ఉన్నాం. డెలివరీ సమయంలో తల్లి చనిపోవడం జరుగుతున్నది. డెలివరీ అంటే అది పునర్జన్మ. వందేళ్లు బతకాల్సిన పిల్లలు వారంలోనే చనిపోవడం జరిగింది. 2015-16లో మన రాష్ట్రానికి హైయస్ట్ డిక్లైన్ స్టేట్ కింద మన రాష్ట్రానికి అవార్డు వచ్చింది. 16,000 మందికి ఒక్కొక్కరికి రూ.11వేలతో ట్యాబ్‌లిచ్చాం. దానితో రియాలిటీకి బాగా దగ్గరగా వచ్చాం. చాలా చోట్ల కొత్త బిల్డింగ్‌లు కట్టించాం.

ఫేస్ లిఫ్ట్ అని పెట్టి అన్ని పిహెచ్‌సీలు, 193 సీహెచ్‌సీలలో, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులలో అన్ని శుభ్రంగా ఉంచుతున్నాం. పూర్వం ఆసుపత్రులకు వెళితే చెడువాసన వచ్చేది. దానితో కొత్త శానిటేషన్ విధానం తీసుకొచ్చి మూడు విభాగాలుగా చేశాం. ఇటీవలే సభ్యులు వల్లభనేని వంశీ నాకు ఫోన్ చేసి అన్నా, నాలుగేళ్ల క్రితం నేను ఆసుపత్రికి వెళితే ముక్కు మూసుకున్నాను, ఇపుడు చాలా బాగుందన్నారు. ఒకప్పుడు అలా అభిప్రాయం ఉంది. ఆ విధంగా కొత్త విధానాలు తీసుకొచ్చాం, మందులు అందుబాటులో ఉంచుతున్నాం. మా శాఖకు కేటాయించిన బడ్జెట్ మూడు త్రైమాసికాలంలోనే ఖర్చు అయిపోయింది. అందుకే ఇటీవల ఆర్థికశాఖ మంత్రిగారిని కలిశాం. ఓపి, ఐపి

పెరగడంతో మందుల వాడకం పెరిగి నిధులు ఖర్చు అయ్యాయి. డాక్టర్లను కూడా రిక్రూట్ చేశాం. ఇంకా చేయాల్సిన అవసరం కూడా ఉంది అదే విధంగా బయోమెట్రిక్ విధానం తీసుకొచ్చాం.

అదే విధంగా ఎన్టీఆర్ బేబీ కిట్స్ తీసుకొచ్చాం. దానివలన చాలా ప్రయోజనం కలిగింది. తొందరలోనే మదర్ కిట్ కూడా అందించబోతున్నాం. తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ మీద ముఖ్యమంత్రిగారు చెబుతారు. చంద్రన్న సంచార చికిత్స చికిత్స విషయానికొస్తే గతంలో 104 ఉన్నది పూర్తిగా డిఫంక్ట్ అయితే ఇపుడు వాటిని మరలా ఫంక్షన్‌లోకి తీసుకొచ్చి ప్రాపర్‌గా ప్రతి గ్రామానికి నెలకు ఒకసారి వెళ్లేట్లు చేశాం, వాటిలో క్రానిక్ డిసీజెస్‌కు ఓ.పి. చేస్తున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్టీఆర్ వైద్య పరీక్షలు 1400 ఆసుపత్రులలో ఉచితంగా చేస్తున్నారు. రోగుల చేతినుంచి ఖర్చు అయ్యే మొత్తం తగ్గిపోయింది. ఎన్టీఆర్ వైద్యసేవను ఒకప్పుడు రాజీవ్ ఆరోగ్యశ్రీ అనేవారు. దానిని కార్పోరేట్ ఆసుపత్రులకు దోచిపెట్టడానికి, వారి సొంత లాభాలకోసం చేశారు. దానిని పేరు మార్చి తెలుగు జాతి ఉన్నంత కాలం గుర్తుంచుకొనే మహనీయుడు ఎన్టీఆర్‌గారి పేరు పెట్టి ఎన్టీఆర్ వైద్య పరీక్షలని పేరుపెట్టి హాస్పిటల్స్ పెంచి, రోగాల సంఖ్యను పెంచడంతో రోగులు చాలా లాభం పొందుతున్నారు. గతంలో సర్వీస్ ప్రొవైడర్‌గా ఒక ఇన్సూరెన్స్ కంపెనీకి ఇచ్చారు. వారు ఆరోగ్యమిత్ర అని పేరు పెట్టారు. అలా నియమించినవారికి మెడికల్ వైపు అసలు అనుభవమే లేదు. వారికి లివర్ ఎక్కడుంటుందో, దాని పనివిధానం ఏమిటో తెలియదు. దానిని తీసివేసి డి.ఫార్మసీ చేసిన, నర్సింగ్ చదివిన పిల్లలను ఇపుడు వైద్యమిత్ర పేరుతో నియమించాం. ప్రస్తుత ఆ విషయం కోర్టులో ఉంది. కోర్టు తీర్పు వెలువడిన తర్వాత దానిపై చర్యలు తీసుకుంటాం.

30 ఏళ్లు దాటిన మహిళందరికీ ఎడు రకాల మాస్టర్ మహిళా హెల్త్ చెకప్ 12,000 మంది ఏఎన్ఎంలకు శిక్షణ కల్పించి చేయిస్తున్నాం. నేషనల్ ఫ్రీ డయాలిసిస్ సెంటర్లు పదమూడు జిల్లాలలో పదమూడు ఉన్నాయి. అన్ని జిల్లాలకు అదనంగా మరో నేషనల్ ఫ్రీ డయాలిసిస్ సెంటర్లు ఇచ్చాం. ఉద్దానం లాంటి ప్రాంతాలకు డయాలసిస్ కేంద్రాలు కావాలని ముఖ్యమంత్రిగారు కేంద్ర మంత్రి నడ్డాగారికి లేఖ రాస్తే మరో 19 సెంటర్లు ఇచ్చారు. పూర్వం 170 యూనిట్లు ఉంటే ప్రస్తుతం 620 యూనిట్లు అయ్యాయి. ఆసియాలో ఎక్కడా లేని విధంగా స్విమ్స్‌లో ఒక్క రూంలో 100 డయాలసిస్ యూనిట్లు ఉన్నాయి. రాయలసీమ మొత్తానికి అది ఉపయోగపడుతుంది. ఇంకా చాలా చోట్ల డయాలసిస్ సెంటర్లు పెడుతున్నాం. మ్యాపింగ్ చేసి రోగులందరికీ దగ్గరగా వెళ్లడానికి వీలుగా ఉంది. పెన్షన్ కూడా కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే ఇస్తున్నారు. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి త్వరలో ఒక నిర్ణయం తీసుకుంటాం. ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలనేవి ఈ దేశంలో ఎక్కడా లేవు. గతంలో పట్టణ ఆరోగ్య కేంద్రాలున్నా అవి ఎక్కడా పనిచేయడంలేదు. పేరుకు మాత్రమే ఉండేవి, ఎన్జీవోలు నడిపేవారు. మెజారిటీ బాగాలేవని రిపోర్టు వచ్చింది. దానిమీద ఒక కొత్త మోడల్‌ను దేశంలోనే మనం ఏర్పాటుచేసి 60వేల జనాభాపైన ఉన్న పట్టణాలలో 222 ప్రారంభించాం. దానివలున ఆసుపత్రులలో ఓ.పి. పెరిగింది. చిన్న జబ్బుకు పేదవాడు ఒక రోజు పని మానుకొని వెళ్లాల్సి వచ్చేది.

**2.40 PM**

విజయవాడ ఆసుపత్రిలో రూ.3000 ఒ.పి. ఉంది. పేదవాళ్లు వెళితే రెండు గంటలు, మూడు గంటలు ఓ.పి.లో ఉండాల్సి వచ్చేది. నేను గౌరవ శాసనసభ్యులు అందరికీ చెబుతున్నాను. పట్టణాల్లో ఉన్న వారందరికీ అవగాహన కల్పిస్తే మోడల్ ఆసుపత్రులను ఎక్కువ మంది వాడుకుంటారు. దీనికి సెలవు లేకుండా ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు పెట్టి వచ్చిన వాళ్లందరికీ 30 పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైతే ఐదుగురు స్పెషలిస్టులకు టెలి కన్సల్టెన్సీ మోడ్ పెట్టి అక్కడే మందులు ఇచ్చి పంపించే కార్యక్రమాలు చేస్తున్నాం. చాలా శుభ్రంగా ఉన్నది. దాని నాలెడ్జ్ పార్ట్‌నర్ కూడా ఇది చేస్తున్నామని చాలా మెచ్చుకున్నారు. టెలి రేడియాలజీ మొదలు పెట్టాం. గిరిజనుల్లో ఎనీమియా చాలా ఎక్కువగా ఉంది. ఆ ఎనీమియా కంట్రోల్ చేయడానికి బుధవారం నాడు ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ మందులను ఇస్తున్నాం. అధ్యక్షా, నేను ఒక వారం రోజులు ట్రైబల్ ఏరియాలో ఉన్నాను. అక్కడ పిల్లలందరూ రెసిడెన్షియల్ స్కూళ్లలోనే ఉన్నారు. తప్పకుండా పిల్లలకు పౌష్టికాహారం ఇస్తున్నారు. తొందరలోనే ఐటిడిఎ పి.ఒ.లు అందర్నీ పిలిచి సంబంధిత శాఖలు గిరిజన సంక్షేమం, ఎడ్యుకేషన్, పంచాయతీరాజ్ శాఖలతో కలిపి ఒక వర్క్‌షాపును తొందరలోనే పెడతాం.

అధ్యక్షా, స్వస్థ విద్యా వాహిని అని దేశంలో ఎక్కడా లేదు. All related medical students i.e. Dentists, Ayush, Nursing వీళ్లందరూ గ్రామాలకు వెళ్లి 10 అంశాల మీద గ్రామాల్లో అవగాహన కల్పించే కార్యక్రమం మన రాష్ట్రంలోనే తీసుకున్నాం. అలాగే పంచాయతీరాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలతో దోమల మీద దండయాత్ర కార్యక్రమం తీసుకున్నాం. Every day changing bed sheets కార్యక్రమం టీచింగ్ ఆసుపత్రుల్లో పెడితే ముఖ్యమంత్రి గారు బాగుంది కింది స్థాయిలోని సి.హెచ్.సీల దాకా తీసుకు వెళ్లమన్నారు. త్వరలోనే అది నెరవేరుస్తాం. దేశంలో మనం చేసిన ఈ మహా ప్రస్థానం అంటే వ్యక్తి చనిపోయినప్పుడు దగ్గరి వాళ్లు అంటే తల్లి గానీ, తండ్రి గానీ ఉంటారు. అప్పుడు పదివేలిస్తావా, పదిహేను వేలు ఇస్తావా అని కాకుండా గౌరవప్రదంగా సూపరింటెండెంట్ గానీ, ఆర్.ఎమ్.ఒ. గానీ వెళ్లి చనిపోయిన వాళ్లకు దండేసి, వాళ్లను ఇంటి దగ్గర దింపి వచ్చే విధంగా పెట్టాం. అలాగే మదర్ కిడ్ ప్రోగ్రామ్ చేస్తున్నాం. RBSK Programme కూడా త్వరలోనే 450 వాహనాలు, ఇద్దరు డాక్టర్లతో మొదలు పెడతాం. తొందరలోనే టెలిఆప్తమాలజీ అని ఒకటి మొదలు పెట్టాం. ట్రైబల్ ఏరియాలో అంబులెన్స్‌లు వెళ్లడానికి రోడ్ల సౌకర్యం లేదు కాబట్టి ఫీడర్ అంబులెన్స్ తీసుకు వస్తున్నాం. సన్న రోడ్లైనా రావడానికి వీలుగా ఉండే అంబులెన్సులు కాబట్టి అవి మొదలు పెడుతున్నాం. In sourcing of Specialists అని ప్రభుత్వం కొత్తగా తీసుకున్నది. దాని వలన ఎవరైనా స్పెషలిస్టులు వచ్చి మన ఆసుపత్రుల్లో చేస్తే వాళ్లకు ఎన్‌టిఆర్ వైద్య సేవలో ఎంతిస్తారో, అంత ఇస్తాం. దానిని గుంటూరు ఆసుపత్రిలో పెడితే ఇప్పటికి దాదాపు 300 పైన గుండె ఆపరేషన్లు పూర్తయ్యాయి. ఇండియాలో కేవలం మూడు ఆసుపత్రుల్లోనే గుండె మార్పిడి ఆపరేషన్లు జరుగగా, మన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు కేసుల్లో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు. అన్ని టీచింగ్ ఆసుపత్రుల్లో, జిల్లా ఆసుపత్రుల్లో ఎంఆర్ఐ,

సిటి స్కాన్ పరీక్షలను ఉచితంగా చేయాలని ఈ ప్రభుత్వం భావిస్తున్నది. ఈ సబ్ సెంటర్లకు కూడా టెండర్లు పిలిచాం. 1400 ఆసుపత్రులలో సోలార్ ప్యానల్స్ పెట్టి, సోలార్ ఎనర్జీ ద్వారా చేయాలని నిర్ణయించాం. తప్పకుండా అన్ని ఆసుపత్రులలో హాట్ వాటర్ కూడా ఇస్తాం. దాని వలన గర్భిణీ స్త్రీలకు చాలా రిలీఫ్ ఉంటుంది. గౌరవ సభ్యులు అన్న సంజీవని, జనవర్ధిణి గురించి చెప్పారు. ఇవేళ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో కెమికల్ పేరు మాత్రమే రాయాలి. బ్రాండెడ్‌లో కాంబినేషన్ ఆఫ్ డ్రగ్ ఉంటుంది. జనరిక్‌లో కాంబినేషన్ ఆఫ్ డ్రగ్ ఉండదు కాబట్టి తప్పకుండా అది 50 శాతం నుంచి 80 శాతం వరకూ తక్కువ ఉంటుంది. గవర్నమెంటు ఎప్పటి నుంచో చేస్తున్నది. కానీ ఈ రకంగా రిజల్ట్ రావడం లేదు. ఎందుకంటే ఒకసారి ఎంప్లాయ్‌మెంటు ఉంటే వాళ్లే ఎంప్లాయిస్. కానీ పబ్లిక్ ప్రైవేటు పార్ట్‌నర్‌షిప్పులో 13 సర్వీసులను నేషనల్ ఈ-టెండర్ల ద్వారా ట్రాన్స్‌పరెంట్‌గా వాటిని పిలిచి చెబితే గాదు, మన దగ్గర ఒక నోడల్ ఆఫీసు పెట్టి నాలెడ్జ్ పార్కును... నేషనల్, ఇంటర్నేషనల్ లెవల్లో రెప్యూటెడ్ కంపెనీలను నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా పెట్టుకుని ఆ నాలెడ్జ్ పార్ట్‌నర్ యొక్క రోల్ ఏమిటంటే దీంట్లో పబ్లిక్ శాటిస్ఫేక్షన్ ఎట్లా ఉంది, రూట్ లెవల్లో ఈ స్కీము ఎట్లా అమలవుతుంది అని ఎనలైజ్ చేయడమే కాకుండా గ్యాప్స్ ఏమి ఉన్నాయి, వీటిని how to make it better on more effect అనేది వాళ్లు చేస్తున్నారు. ఆ రికమెండేషన్స్ అన్నీ ఇచ్చారు. ముఖ్యమంత్రి గారి దగ్గర ఉన్నాయి. అన్నీ వారు చెబుతారు. దీనితోబాటు తప్పకుండా నేషనల్ లెవల్లో హెల్తు డిపార్ట్‌మెంటుకి చాలా అవార్డులు వచ్చాయి. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఫాలో కావడమే కాదు, నీతి ఆయోగ్ మొన్న ఒక రిపోర్టు ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో 2014 కన్నా హెల్త్ యాస్పెక్ట్‌లో అన్ని ఇండికేటర్లు బాగున్నాయని చెప్పారు. Disease Adjusted Life Years (DALY) అనేది ఆంధ్రప్రదేశ్‌లో చాలా బాగుంది అని ఇచ్చింది. ఇది నేను అల్టిమేట్ అని చెప్పడం లేదు. హాస్పిటల్ సర్వీసులు బాగున్నాయి. ఇంకా చేయాలి. తప్పకుండా దీనికి బడ్జెట్ పెంచి దీనిని ఐ.టి.కి, రియల్‌టైము గవర్నెన్స్‌కు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు చెబుతున్నాను.

అధ్యక్షా, ఏ ఆసుపత్రికి వెళ్లి అటెండెంట్‌ను, పేషెంటును అడిగినా అక్కడున్న వాళ్లు చాలా పాజిటివ్‌గా చెబుతున్నారు. కానీ బయట వాళ్లు చెప్పలేరు. ఒక రోడ్డు ఎలా ఉందో చెప్పగలరు గానీ ఒక హాస్పిటల్‌కు వెళ్లి సర్వీసు వాడుకున్న వాళ్లను అడిగితే బాగుంటుంది. జేబులో రూపాయి లేనివాళ్లే ఆ హాస్పిటల్‌కు వెళుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఆర్‌టిజిఎస్‌లో అవన్నీ ఎప్పటికప్పుడు తెప్పిస్తున్నారు. తప్పకుండా ఈ సర్వీసులన్నీ ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారి ఉద్దేశం పేషెంట్ ఫస్ట్. పేషెంటు ఉంటేనే ఈ వ్యవస్థ అంతా ఉంటుంది. లేకపోతే ఎవరూ అక్కర లేదు. చివరి వ్యక్తి వరకూ ఈ వైద్యం అందాలి. అది ట్రైబల్ ఏరియా అయినా, రిమోట్ ఏరియా అయినా, ఎస్సీ అయినా, ఎస్టీ అయినా last mile కి అందాలని, ఇది ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా ఉండాలని ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రయత్నం చేస్తున్నది. కమిటీ కూడా కానిస్టిట్యూట్ చేయమన్నారు. ముఖ్యమంత్రి గారు, మీరు అనుకుంటే లెజిస్లేటర్స్‌తో ఒక కమిటీ వేస్తే తప్పకుండా ఉంటాను. లెజిస్లేటర్స్ అడిగిన సమస్యలకు నేను తప్పకుండా, క్లియర్‌గా వాళ్లకు

ఏరోజు చెబితే ఆరోజు అన్నింటికీ తప్పకుండా సమాధానం చెబుతాను. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు డీటెయిల్డ్‌గా అందరికీ చెప్పవలసింది చెప్పాలి. హెల్తుకు సంబంధించి అన్ని కార్యక్రమాలు చాలా బాగా జరుగుతున్నాయి. కానీ చెప్పుకోవలసినంత ప్రజలకు చెప్పడం లేదు. చిన్న చిన్న ప్రోగ్రాములు చేసి హడావుడిగా ఆర్భాటాలు చేశారు. ఇవేళ ఇన్ని కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు చెప్పవలసిన అవసరముంది. ముఖ్యమంత్రి గారు ఇన్వాల్వ్ అయితేనే అది ప్రజల దగ్గరకు బాగా వెళుతుంది. అందుకనే ముఖ్యమంత్రి గారిని ఈ మూడు సంవత్సరాలుగా ఏ రకంగా ఇన్వాల్వ్ అయ్యారో అదే రకంగా ఇన్వాల్వ్ అయ్యి ప్రజలకు ఏమి జరుగుతుందనేది తెలియచేస్తే దీని వలన ప్రభుత్వానికి, ప్రజలకు చాలా ఉపయోగముంటుంది.

అధ్యక్షా, కమ్యూనిటీ హెల్తు సెంటర్లు మనకు రాష్ట్రంలో 193 లో 120 Director of Health వద్ద, 73 వైద్య విధాన పరిషత్తు వద్ద ఉన్నాయి. ఆ 120 ని కూడా వైద్య విధాన పరిషత్తుకు మార్చాలని ఇన్ ప్రిన్సిపుల్ ఒప్పుకున్నాము. అలాగే సభ్యులు విమ్స్ గురించి కూడా అడిగారు. విమ్స్‌ను కట్టి 7 సంవత్సరాలైనా అది నిరుపయోగంగా ఉంటే ముఖ్యమంత్రి గారు దానికి ఇంకా స్టాఫ్ రాకపోతే... ఇవేళ ఒ.పి. రూ.800 అయింది. దానిని తిరుపతిలోని స్విమ్స్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని దానిని ఎన్‌టిఆర్ హెల్తు యూనివర్సిటీ కింద పెట్టి డెవలప్ చేయాలని ముఖ్యమంత్రి గారు ఆలోచనలో ఉన్నారు. త్వరలోనే మీ అందరితో మాట్లాడి.....

శ్రీ ఐతాబత్తుల ఆనందరావు (మైకు లేకుండా)ః సార్, ఏరియా హాస్పిటల్స్ గురించి చెప్పండి.

MR.SPEAKER: Please.... Any individual issues, you can discuss with the Minister.

DR.KAMINENI SRINIVAS : I request all the Members, on 04.12.2017 or any day convenient to you, I will be available in my Office. అందరూ వస్తే, ఇండివిడ్యువల్‌గా అన్ని చెబుతాం. సభకు కూడా మనం ప్రెస్‌లో చెబుదాం. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు మాట్లాడిన తరువాత నాకు జరిగే అభివృద్ధి ప్రజల్లోకి వెళ్లాలనేది నా ఆకాంక్ష. అది ముఖ్యమంత్రి గారు మాట్లాడితేనే చాలా ఎఫెక్టివ్‌గా ఉంటుంది. విష్ణుకుమార్ రాజు గారు కె.జి.హెచ్ గురించి అడిగారు. తప్పకుండా అది చాలా ఇంపార్టెంట్. కెజిహెచ్ విశాఖపట్టణానికి ఒక సింబల్. గతంలో అది నిర్లక్ష్యానికి గురైంది. రూ.75 కోట్లు పెట్టి అక్కడ సిఎస్ఆర్ యాక్టివిటీలో హాస్పిటల్‌కు కొత్త బిల్డింగులు కడుతున్నాం. తప్పకుండా అన్ని ఇంప్రూవ్ చేస్తాం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, ఈరోజు మనమందరం పేద ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడుకుంటున్నాం. ఈరోజు ఒక మహనీయుడి వర్ధంతి. రెండు నిమిషాలు అందరం ఆయన స్ఫూర్తిని తీసుకోవలసిన అవసరముంది. మహాత్మా జ్యోతిరావు పూలే 127వ వర్ధంతి

ఈరోజు. బడుగు, బలహీన వర్గాల కోసం అను నిత్యం ఉద్యమాలు చేసిన వ్యక్తి. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసాధారణమైన పట్టుదలతో ఒక మహాత్ముడిగా పేరు తెచ్చుకున్నారు. 182 సంవత్సరాల కంటే ముందు ఇదే రోజు జన్మించడం, 63 సంవత్సరాల వయస్సులో చనిపోవడం, 50 సంవత్సరాలు ఉద్యమాల్లోనే గడపడం జరిగింది.

**2.50 PM**

ఒక ప్రవక్తగా, ఒక మహర్షిగా, ఒక మహాత్యాగిగా, ఒక మానవతా వాదిగా, కర్మయోగిగా, సామాజిక విప్లవ కారుడిగా, సాక్షాత్తు మహాత్మా గాంధీనే అతన్ని మహాత్ముడని ప్రశంసించారు. అదేమాదిరిగా 19వ శతాబ్ధంలో జన్మించిన బుద్దుడు, కబీర్, జ్యోతిరావుపూలే త్రిమూర్తులుగా పిలువబడ్డారు. వారు సమాజం కోసం పని చేశారని అంబేడ్కరే ప్రశంసించే పరిస్థితికి వచ్చారు. ఆయన జీవితాంతం సాంఘిక అసమానతల తొలగింపు కోసం, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అవసరమని ఆరోజే చాటి చెప్పాడు. రైతులకు కార్మికులకు బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి. ఇలాంటి సందర్భంలో అలాంటి వ్యక్తులు మనందరికీ ప్రజా సేవకి ఒక స్ఫూర్తిదాయకంగా ఉంటారు. ఆ మహనీయుడికి గణనీయమైన నీవాళ్లు అర్పిస్తున్నానని నేను మీకు తెలియజేస్తున్నాను.

అదే మాదిరిగా, ఈరోజు చాలా మంది మాట్లాడారు. చాలా సమస్యలను చెప్పారు. అతి ముఖ్యమైన సమస్య ఏమంటే, ఇప్పుడే కాకుండా భవిష్యత్తులో కూడా, ప్రతి ఒక్క వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటాం. అనారోగ్యం వచ్చినప్పుడు ఎంతైనా పర్వాలేదు బ్రతకాలని ఆశిస్తాం. అందుకే ఆయన గానీ కుటుంబ సభ్యులు గానీ ప్రతి ఒక్కరికీ కూడా ఆ సెంటుమెంటు ఉంటుంది. ఎవర్ని చూసినా ఈరోజు ఎమ్మెల్యేలు కూడా మా నియోజకవర్గంలో ఆసుపత్రి బాగుండాలి, ఇక్కడ డాక్టర్లు లేరు అంటున్నారు. రాజుగారైతే.. నాకు ఎందుకో గానీ కామినేని శ్రీనివాస్ గారిని విష్ణుకుమార్ రాజు గారిని చూస్తే ఒకటి జ్ఞాపకం వస్తుంది. రెండు మూడు సార్లు ఈ రాజు మంత్రి కథ చర్చకు వచ్చింది. విష్ణు కుమార్ రాజు గారు రాజు, కామినేని శ్రీనివాస్ గారు మంత్రి అంటూ రెండు మూడు సార్లు డిస్కషన్ జరిగింది. ఇక్కడ రాజులు లేరు మంత్రులు లేరు. అంతా ప్రజా సేవకులమే. కాబట్టి మనందరం కూడా ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని కోరుకోవాలి తప్ప ఇంకొకటి కాదు. అయితే, మంత్రి గారు ఇప్పుడు కొన్ని విషయాలు చెప్పారు. ఎందుకంటే, ఆరోగ్యం అనేది ఒక్కసారి చూస్తే శానిటేషన్. పరిశుభ్రమైన ప్రదేశాలు ఉంటే మెరుగైన ఆరోగ్యం ఉంటుంది. ఈ communicable diseases అన్నీ తగ్గుతాయి. ఈరోజు మస్కిటోస్ పెరిగినా, ఈగలు తోమలు వచ్చినా, మనం ఉండే పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే చాలా సమస్యలు వస్తుంటాయి. ఈరోజు అంటు వ్యాధులన్నీ రావడానికి ఇదే

కారణం. ఇందాక కొంత మంది చెప్పారు. త్రాగే నీరు. నీళ్లు సరిగ్గా లేకపోతే, ఆ నీళ్లను త్రాగితే ఆటోమేటిక్‌గా, మొన్నైతే చాలా బాధేస్తోంది, ఈస్ట్ గోదావరి జిల్లాలో పైన నీళ్లొచ్చాయి, ఊరులో ఉండే నీళ్లను త్రాగకుండా, పైన పశువులు చనిపోయి contamination అయిన ఆ నీళ్లను త్రాగి ప్రాణాలను పోగొట్టుకునే పరిస్థితికి వచ్చారు. ఇలాంటి సమస్యలు ఉంటాయి.

ఇంకొకటి మనం తినే ఆహారం కూడా చాలా ముఖ్యం. కొన్ని ప్రాంతాల్లో స్వీట్స్ బాగా తింటారు. కార్బోహైడ్రేట్స్ ఎక్కువ తింటారు. డయాబెటిస్ పెరుగుతుంది. డయాబెటిస్ ఉంటుంది అయినా స్వీట్స్ తింటారు మళ్లా మందులు వేసుకుంటూ ఉంటారు. మన ఆహారపు అలవాట్లు మన న్యూట్రీషన్ గురించి చూస్తే, మాల్-న్యూట్రీషన్ ఎక్కువగా ఉంది. కొంత మంది పిల్లలైతే ఎదుగుదల లేని పరిస్థితి వస్తుంది. చాలా సమస్యలు మనం తీసుకునే ఆహారం వల్ల వస్తున్నాయి. అంటే ఒక్కొక్కసారి ఫుడ్ కూడా ఉంటుంది కానీ బ్యాలెన్స్‌డ్ డైట్‌ని తీసుకోకపోవడం లేక న్యూట్రీషియస్ ఫుడ్‌ని తీసుకోకపోవడం వల్ల చాలా సమస్యలు వస్తున్నాయి.

అదే విధంగా, నా లెక్క ప్రకారం మనం ఆలోచించే విధానం కూడా చాలా ముఖ్యం. ఒక్కొక్కసారి కొంత మంది చిన్న సమస్యను పెద్ద సమస్య చేసుకుంటాము. సమస్య లేకపోయినా సమస్యను సృష్టించుకుంటాం. అక్కడ నుంచి స్ట్రెస్ పెట్టుకుంటాము. స్ట్రెస్ పెట్టుకొని అన్ని సమస్యలు వస్తుంటాయి. చాలా మందికి నేను చూస్తున్నాను. థింకింగ్ ప్రాసెస్‌లో కూడా ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ఇది కూడా చాలా ముఖ్యమని నా అభిప్రాయం. ఇంకొకటి, వారసత్వంగా కొన్ని సమస్యలు వస్తుంటాయి. జెనిటికల్ సమస్యలు కొన్ని వస్తుంటాయి. కొంత మంది మనం అంటుంటాము తండ్రికి హార్ట్‌ఎటాక్ ఉంటే కొడుకులకు వస్తుందని లేక తండ్రికి క్యాన్సర్ వస్తే పిల్లలకు కూడా క్యాన్సర్ వస్తుందని. ఇవన్నీ కూడా కొన్ని కొన్ని జెనెటిక్ సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో కొత్తగా టెక్నాలజీ ప్రాబ్లంను కూడా రాబోతున్నాయి. అందరూ సెల్‌ఫోన్ పట్టుకొని 24 గంటలు మాట్లాడటం. బ్లూవెల్ గేమ్‌ని చూశాం. అది చూడాల్సిన అవసరం లేదు. ఆ గేమ్‌ని చూస్తూ ఎట్లా ఆత్మహత్యలు చేసుకోవాల్నో నేర్చుకునే పరిస్థితికి వచ్చామంటే, ఎంత టెన్షన్ ఫీలవుతున్నారో అది కూడా ఒక ఉదాహరణ. అయితే ఇవన్నీ కూడా, ఆరోగ్య సమస్యలు అనేక రకాలుగా ఉంటాయని సెన్సిటైజ్ చేయడానికి చెబుతున్నాను.

అయితే communicable diseases అనేవి మన చేతుల్లో ఉండేవి. పూర్తిగా communicable diseases ని నివారించడానికి అవకాశం ఉంది. దానికి శానిటేషన్ అనేది అవసరం. అందుకే మీరు చూస్తున్నారు ఓడిఎఫ్ ద్వారా ఎట్టి పరిస్థితుల్లో మార్చి లోపల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హండ్రెడ్ పర్సెంట్

ఓడిఎఫ్‌కి పోవాలని దృఢసంకల్పంతో ముందుకు పోతున్నాము. ఆ విషయం నిన్న కూడా నేను చెప్పాను. అది సాధిస్తాము. అది సాధిస్తే ఇంకొకటి ఓడిఎఫ్ ప్లస్‌కి కూడా వెళ్లాలి. అంటే మరుగుదొడ్డి ఉండటం అవసరం, దానిని వాడటం చాలా ముఖ్యం. మరుగుదొడ్డిని పెట్టుకొని దానిని వాడకపోతే, బ్యాంక్ అకౌంటు ఉండి కూడా ఆ అకౌంటులో డబ్బు లేనట్లు అవుతుంది. ఆ విషయం మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విషయంలో పంచాయితీలు, మునిసిపాలిటీలు పరిశుభ్రమైన క్లీన్లీనెస్‌ని మెయింటైన్ చేస్తే డ్రెయిన్స్ పర్‌ఫెక్ట్‌గా ఉంటే గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే, చాలా వరకు ఈ communicable diseasesని తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుంది.

ఈ సంవత్సరంలో వచ్చిన communicable diseases వివరాలను ఒక్కసారి చూసుకొని, ఎక్కడెక్కడ ఉన్నాయో పరిశీలన చేసుకొని, భవిష్యత్తులో వాటిని పూర్తిగా ఏ విధంగా కంట్రోల్ చేయాల్నో అవి చేస్తాం. ఈ సంవత్సరం మలేరియా మీరు చూస్తే, మన రాష్ట్రంలో 15,541 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరం 19,614 కేసులు నమోదయ్యాయి. 21 పర్సెంటు తగ్గింది. అయినా కూడా దీనిని పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉంది. ఏజన్సీ ఏరియాలో దాదాపు 21,50,000 long lasting insecticide treated nets ఇచ్చాము. డెంగ్యూ అయితే దేశం మొత్తంలో 1,26,376 కేసులు నమోదై 199 మంది చనిపోయారు. మన రాష్ట్రంలో చూస్తే ఈ సంవత్సరం మొదటి తారీకు నుంచి 3,750 కేసులు నమోదయ్యాయి. డెత్‌లు రిపోర్టు కాలేదు. వీటన్నింటినీ ఏ విధంగా చేయాలి? అనే దాని పైన ఎప్పటికప్పుడు అధ్యయనం చేసుకుంటూ ముందుకు పోతున్నాము. అలాగే స్వైయిన్‌ఫ్లూ, ఇది కూడా మీరు చూస్తే జనవరి నుంచి 475 కేసులు మన రాష్ట్రంలో నమోదయ్యాయి. కర్నాటకలో 3,251 కేసులు, కేరళలో 1,410 కేసులు, తమిళనాడులో 3,283 కేసులు నమోదయ్యాయి. దీనికి కావాల్సిన డ్రగ్స్ గానీ, డయగ్నోస్టిక్స్ గానీ, మాస్క్‌గానీ, వెంటిలేటర్స్ గానీ ఇవన్నీ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాము. అదే మాదిరిగా స్వైయిన్‌ఫ్లూ టెస్ట్ ఫెసిలిటీని కూడా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచడం జరిగింది. దీని వల్ల కొంత వరకు కంట్రోల్ అయ్యే పరిస్థితి వచ్చింది. దీనికి సంబంధించిన బృందాలను అందుబాటులో ఉంచడం. పంచాయితీరాజ్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌ని అలర్ట్ చేయడం కూడా జరిగింది. దీని పైన మనందరం ఆలోచించాల్సింది ఏమంటే, లార్వా సోర్స్‌ని పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉంది. అదే మాదిరిగా cleaning of drains, stagnation of water ఇవన్నీ కూడా ఎక్కడికక్కడ కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉంది. ఒక్కొక్క దగ్గర ఒక్కొక్క మస్కిటో వస్తోంది. Fresh Water Stagnation ఉంటే ఒక రకమైన మస్కిటో వచ్చి డెంగ్యూ

ఇలాంటివి వచ్చే పరిస్థితి ఉంది. అదే మాదిరిగా stagnation polluted water ఉంటే అక్కడ మలేరియా ఇవన్నీ వచ్చే అవకాశం ఉంది. దీనిని ఎప్పటికప్పుడు మనం కంట్రోల్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. అదే మాదిరిగా నేను డిపార్ట్‌మెంటును కూడా ఇప్పటి నుంచే యాక్టివేట్ చేస్తున్నాను. రాబోయే సంవత్సరం మళ్లీ అప్పటికప్పుడు ఎతుక్కోవడం కాకుండా ఇప్పటినుంచే మలేరియా ఇన్సిడెంట్స్ ఎక్కడెక్కడ వచ్చాయో, లేక Mosquito based సమస్యలు ఎక్కడెక్కడ వచ్చాయో, water bound diseases ఎక్కడైతే వచ్చాయో ఆ వివరాలన్నీ తీసుకొని, వాటిని జీరో చేయడానికి ఏమేమి చర్యలు తీసుకోవాలో ఇప్పటి నుంచే తీసుకొని, రాబోయే సంవత్సరం దీనిని పూర్తిగా కంట్రోల్ చేసే మెకానిజానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది.

3.00 PM

నేను చెప్పిన ఐదారు కారణాల వల్ల ఒక పక్క హెల్త్ and well being index ను కూడా తయారుచేశాం. ముందు ఎమ్మెల్యేలందరూ అందుకు తయారుకావాలి. మీ ఆరోగ్యం బాగుండాలి. మీ తరువాత మీ నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి. మీ కుటుంబంలోని సభ్యుల ఆరోగ్యాన్ని బాగుగా చూసుకోవాలి. ఆ తరువాత ప్రజల ఆరోగ్యం కూడా బాగు చేసే బాధ్యత మీరు తీసుకోవాల్సిన అవసరముంది. నా లెక్క ప్రకారం మనిషి ఆనందంగా బతకాలి. ఆనందంగా బతకాలంటే ఆరోగ్యంగా ఉంటేనే ఇది సాధ్యం.

అధ్యక్షా, ఇందులో కూడా మీరు చూస్తే maternal health. Anaemia, under weight , ado centre births వీటి అన్నింటి వల్ల ఈ సమస్యలు వస్తుంటాయి. ఇంకోపక్క Child health. Under nutrition, అదే విధంగా vesting, Anaemia ఇలాంటివన్ని వస్తుంటాయి. Communicable diseases గురించైతే నేను ఇంతకు మునుపే చెప్పాను. డయేరియా, లివర్‌క్లోసిస్ గానీ, మలేరియా వంటి వాటి గురించి చెప్పాం. లైఫ్‌స్టైల్ అసోషియేట్ క్రింద illness, obesity, diabetes, hyper tension వంటివన్నీ వస్తున్నాయి. Climate and Weather sensitive illness క్రింద malaria, dengue and heart stroke వంటివన్నీ వస్తున్నాయి. Mental health and accidents క్రింద traffic accidents గానీ, injuries గానీ, abuse women గానీ, children గానీ వంటి వాటివల్ల కూడా అనేక విధాలుగా ఆరోగ్య సమస్యలు వచ్చే పరిస్థితి వస్తుంది. ఇందులో కూడా నా దగ్గర ఉండే డేటా అంతా కూడా తీసుకుని రాష్ట్రం మొత్తం analyse చేస్తున్నాం. రాష్ట్రం మొత్తం చూస్తే maternal health condition క్రింద గుంటూరు,కృష్ణా జిల్లాల్లో ఎక్కువగా ఉన్నాయి. Child health domain సమస్యలు ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళం ఉన్నాయి. Climatic sensitive illness domain వై.ఎస్.ఆర్. కడప, నెల్లూరులో ఉన్నాయి. Mental health domain చూస్తే ఈస్ట్ గోదావరి, శ్రీకాకుళంలో ఉన్నాయి. Chronic disease domain చూస్తే కర్నూలు, శ్రీకాకుళం ఉన్నాయి. Governance domain చూస్తే

అనంతపురం, కృష్ణా జిల్లాలు ఉన్నాయి. Culture domain చూస్తే చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలున్నాయి. Environment domain కూడా కడప, గుంటూరు ఉన్నాయి. ఈ విధంగా మొత్తం causes, reasons కూడా analyse చేస్తున్నాం. నా ఉద్దేశమేమిటంటే, ఇవన్నీ కంట్రోల్ కావాలంటే నేను మూడు, నాలుగు స్టెప్స్ ఆలోచిస్తున్నాను. ఒకటి Communicable diseases complete గా కంట్రోల్ చేయాలి. రెండు, ఈరోజు ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రతి ఒక కుటుంబం గానీ, వ్యక్తి గానీ, లేకపోతే ఆ గ్రామంలో గానీ, ఆ మండలంలో గానీ ప్రైమరీ హెల్త్ సెంటర్ వారీగా health profile వస్తుంది. ఎక్కడ ఎక్కువగా heart problems ఉన్నాయి, kidney problems ఉన్నాయి లేకపోతే cancer గానీ, hyper tension గానీ, diabetes గానీ ఏవైతే prominent diseases ఉన్నాయో classification అంతా వచ్చే పరిస్థితి వస్తుంది. దీన్ని బేస్ చేసుకుని నా ఉద్దేశం various efforts ద్వారా ఎట్లా నివారించాలి, ముందు ఏ విధంగా బాగుచేయాలి, ఆ తరువాత మళ్లీ భవిష్యత్తులో రాకుండా preventive గా ఏమి చేయాలి, ఆ తరువాత curative గా ఏమి చేయాలనే విధంగా మూడు, నాలుగు స్టెప్స్ గురించి ఆలోచిస్తున్నాం. ఇది జరగాలంటే, first of all మనలో ఒక చైతన్యం రావాలి. రాష్ట్ర ప్రజానీకంలో ఒక చైతన్యం రావాలి. Health awareness రావాలి. ఒకసారి health awareness వస్తే మనమనుకున్న సమస్యను పరిష్కారం చేయడమనేది పెద్ద కష్టమేమి కాదు. ఇప్పుడే కొంత మంది చెప్పారు. మనం ఎంతసేపు ఆసుపత్రుల్లో నర్సులు లేరు, డాక్టర్లు లేరనే విధంగా మాట్లాడుతున్నారు. కానీ, ఇవి కూడా అవసరం. వాటితో పాటు అదే సమయంలో infrastructure ఇచ్చినా, human resources provide చేసినా వాళ్లు పనిచేస్తున్నారా, బాధ్యత తీసుకుంటున్నారా, accountability పెడుతున్నామా అనే వాటిని కూడా మనం ఒకసారి workout చేసుకుంటే చాలా వరకు సమస్యలకు పరిష్కారం వస్తుంది. ఈరోజు ఈ హౌస్‌లో ఉండే మీరే కాకుండా రాష్ట్రం మొత్తం కూడా అభినందిస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నటువంటి health reforms వల్ల సామాన్య ప్రజానీకానికి ఖర్చు పెట్టే డబ్బు బాగా తగ్గిందని రాష్ట్రం మొత్తం నమ్ముతోంది. ఇది వాస్తవమని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

(ఆ సందర్భంగా సభ్యులు బల్లలు చరిచారు)

నేను దీన్ని కూడా ఇంకో పక్కన ఆర్టీజి ద్వారా, పరిష్కార వేదిక ద్వారా ఇన్ఫర్మేషన్ కూడా తెప్పించాను. అది కూడా మీకు ఒకసారి చదివి వినిపిస్తాను. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ గురించి ఇంతకు మునుపే మినిస్టర్ గారు చెప్పారు. ఇక్కడ రెండు విధాలుగా మేం ముందుకు పోయాం. మనకు infrastructure ఉంది. కమ్యూనిటి హెల్త్ సెంటర్స్ గానీ, లేకపోతే District Hospitals గానీ, Teaching Hospitals గానీ లేకపోతే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ గానీ మంచి ప్లేసెస్‌లో ఉన్నాయి. కొన్ని కొన్ని బిల్డింగ్స్ కూడా బాగానే ఉన్నాయి. కొన్ని బిల్డింగ్స్ అయితే మెయింటైన్ చేయలేక, అక్కడ శానిటేషన్ లేకుండా భయంకరమైన పరిస్థితిని క్రియేట్ చేశారు. అక్కడ ఒక బాత్‌రూమ్ ఉంటే ఆ బాత్‌రూమ్‌ను క్లీన్ చేయకుండా, ఒక మంచం ఉంటే ఆ మంచాన్ని మెయింటైన్ చేయకుండా అక్కడకు పోతే ఎంత భయంకరమైన పరిస్థితిని

క్రియేట్ చేశారంటే మళ్లీ ఈ ఆసుపత్రికి రాకూడదు అనే పరిస్థితికి తీసుకువచ్చారు. దాన్ని ప్రక్షాళన చేశాం. దీనికి మార్గాన్ని ఆలోచించింది పి.పి.పి. మాడల్ చేశాం. Public Private Partnership క్రిందకు తీసుకున్నాం. సర్వీస్ ప్రొవైడర్స్‌ను తీసుకున్నాం, నాలెడ్జ్ పార్టనర్‌ను తీసుకున్నాం. ఎప్పటికప్పుడు supervision పెట్టాం. అదే మాదిరిగా నేను కూడా ఆర్టీజి ద్వారా random క్రింద public satisfaction on various issues మీద ఎప్పటికప్పుడు పరిస్థితిని బేరీజు వేసుకుంటున్నాను. ఇంకా మేం చేయాల్సింది చాలా ఉంది. ఈ ప్రయత్నం ప్రారంభమైంది. ఇప్పుడిప్పుడే ఫలితాలు వస్తున్నాయి. ఇంకా integrate చేయాల్సిన అవసరముంది. Ultimate గా ఈ రాష్ట్రంలో old age సమస్యలు తప్ప, ఇక్కడ ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం చేయాలంటే ప్రజల్లో awareness, ప్రభుత్వ చర్యలు, మనం కూడా ఎప్పటికప్పుడు పాలసీలను తీసుకురావడమనేది చాలా అవసరం. ఇక్కడ మీరు చూస్తే First reform ఈ గవర్నమెంట్ తీసుకువచ్చింది తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్. 24X7 సర్వీసులు పెట్టాం. 30 నిమిషాల request లో నేరుగా వెహికల్ వచ్చి ఆసుపత్రి నుంచి వాళ్లను తీసుకుని ఇంటి దగ్గర వదిలిపెట్టే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇప్పటి వరకు ఆ విధంగా సర్వీస్‌ను ఉపయోగించుకున్న వారి సంఖ్య 4,34,701 మందిని తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఇంటికి చేర్చాం. 22,538 post metal women transport చేశారు. ఒక్క అక్టోబర్ మాసంలో మాత్రమే చేయడం జరిగింది. 279 vehicles దీని కోసం నిరంతరం అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ అవసరమైతే ఇంకా ఏ విధంగా చేయాలనేది workout చేస్తాం. విజయనగరం లాంటి చిన్న జిల్లాలో 14 నుంచి 30, 33 vehicles ఆ జిల్లాలో ఉన్నాయి. మొత్తం 50 నుంచి 90 నిమిషాల టైమ్ తీసుకుంటుంది. ఇంకో పక్కన per day ముగ్గురిని డ్రాప్ చేసే పరిస్థితి కూడా ఉంది. అదే విధంగా ఎన్.టి.ఆర్. బేబి కిట్స్‌ను అందించాం. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో బసవతారకం మదర్‌కిట్‌ను ఇచ్చాం. అటు తల్లి ఆరోగ్యం, ఇటు బిడ్డ ఆరోగ్యం కాపాడటానికి ఈ రెండు కిట్స్‌ను కూడా ఇచ్చాం.

అధ్యక్షా, ఇటీవల చూస్తే ఒక విషయం తెలుస్తోంది. దీనికి సంబంధించిన feed back తెప్పిస్తే 97% బాగుందని ప్రభుత్వాన్ని appreciate చేశారు. అందుకు నేను చాలా happy గా గర్వపడుతున్నాను. నేను వేరేవాళ్ల దగ్గర తెప్పించింది కాదు. ఎవరైతే ఈ సర్వీస్ ఉపయోగించుకున్నారో వాళ్లను అడిగితే, వాళ్లల్లో 97% మంది చాలా బాగుందని ప్రభుత్వాన్ని అభినందించే పరిస్థితికి వచ్చారు. Safe transportation జరిగిందంటే 98% మమ్మల్ని సురక్షితంగా ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చారని కూడా చెప్పే పరిస్థితికి వచ్చారు.

అధ్యక్షా, రెండవదేమిటంటే, ఈరోజున "చంద్రన్న సంచార చికిత్స". దీంట్లో కూడా మేం చేసిన పనే కాకుండా ఇంకోపక్కన మీరు చూస్తే పి.ఎం.ఐ.,పి.జి.ఐ. ఎం.ఇ.ఆర్., చండీఘర్ అనేది Government of India organization. ఆ ఆర్గనైజేషన్‌ను నాలెడ్జ్ పార్టనర్‌గా పెట్టాం. ఎప్పటికప్పుడు వాళ్లు కూడా analyse చేస్తున్నారు. ఆ రిపోర్ట్ తెప్పించి ఆ రిపోర్ట్స్‌ను బేస్ చేసుకుని వీళ్లకు డబ్బులు పే చేసే పరిస్థితికి వచ్చాం. చంద్రన్న సంచార చికిత్స – ఇది ఈరోజు Primary Medial care on wheels.

ఐదు కిలోమీటర్ల రేడియస్‌లో కనుక ఆసుపత్రి లేకపోతే అక్కడకు వెహికల్ వెళ్తుంది. 12 వేల గ్రామాలను, సెంటర్స్‌ను ఇప్పటి వరకు ఐడెంటిఫై చేశారు. దాని పైన మీరు చూస్తే diabetes గానీ, hyper tension గానీ, ఇంకా మిగిలిన common diseases అన్ని ఇక్కడ ట్రీట్ చేస్తున్నారు. ఇప్పటి వరకు 2,44,843 clinics ను conduct చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 70,41,319 మందికి ట్రీట్‌మెంట్ ఇచ్చారు. గత మాసం అక్టోబర్‌లోనే 4,63,376 మందిని ట్రీట్ చేశారు. ఇందులో 277 vehicles mobile clinics క్రింద ఇవన్నీ workout అవుతున్నాయి. దీనికి టి.ఐ.ఎస్. నాలెడ్జ్ పార్టనర్‌గా ఉన్నారు. వాళ్లు కూడా వాళ్ల రిపోర్ట్‌ను ఇచ్చారు. అదే విధంగా ఈరోజున చూస్తే ఇది very good retention మళ్లీ reputation ఒకసారి చూసిన పేషంట్‌ను మళ్లీ మళ్లీ చూస్తున్నారు. దాని వల్ల వాళ్లల్లో కూడా ఒక satisfaction వస్తుంది. Pocket expenditure కూడా తగ్గిందని 96% మంది చెప్పే పరిస్థితికి వచ్చారు. Public satisfaction క్రింద చూసినప్పుడు 98% బాగుందని పబ్లిక్ appreciate చేసే పరిస్థితికి వచ్చారు. ఇంకోపక్కన మూడవ అంశం. ఎన్.టి.ఆర్. వైద్యపరీక్ష. ఇది Laboratory services క్రిందకు వస్తుంది. First of all మీకందరికి clarity ఉంటే, రేపొద్దున ఈ సర్వీసెస్ అన్ని సరిగ్గా జరుగుతున్నాయా, లేదా అనేది తెలుస్తుంది. ఎవరైనా మీకు కంప్లైంట్ చేస్తే, ఆ feed back కూడా మీరు మాకు ఇస్తే ఇంకా మేం దీన్ని improve చేస్తాం. అందుకనే ఇది కూడా మీరు చూస్తే మొత్తం 105 ల్యాబ్ టెస్ట్‌లు నిర్వహించడం జరుగుతుంది. Deferent areas లో టెస్ట్‌లు చేసే సౌకర్యాన్ని మనం ప్రజానీకం కోసం ఏర్పాటుచేసుకున్నాం. ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌లో అదే మాదిరిగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో లేకపోతే District Hospitals నందు total గా అన్ని కలిపి 105 రకాల lab tests లను మనం నిర్వహిస్తున్నాం. ఒక్క పైసా తీసుకోకుండా మొత్తం ఉచితంగా టెస్ట్‌లను చేసే పరిస్థితి ఉంది.

3.10 PM

మొత్తం 105 ల్యాబ్ టెస్ట్‌లు వివిధ ప్రాంతాల్లో మనం పెట్టుకున్నాం. ప్రైమరీ హెల్త్ సెంటర్స్‌ల్లోనూ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లోనూ జిల్లా ఆసుపత్రుల్లోనూ అన్నీ కలిపి 105 ల్యాబ్ టెస్ట్ సర్వీసెస్‌ను ఏర్పాటు చేశాం. ఒక్క పైసా తీసుకోకుండా సర్వీసు చేసే పరిస్థితి ఉంది. ఇందులో 55 నుండి 60 రకాల టెస్ట్‌లు ఉన్నాయి. దీనిని WHO వారు వర్క్ అవుట్ చేశారు. వారు కూడా ఇందులో Knowledge Partner గా ఉన్నారు. వీరైతే చాలా బాగుందని Government Frame work లో మంచి Robust Monitoring Mechanism ఉందని దీనికి కారణం High level political and administrative commitment ఉందని Rapid roll out of Services జరుగుతుందని చెప్పారు. మొత్తం ఇప్పటి వరకు మీరు చూస్తే 88,78,632 మంది రోగులకు 2,65,25,264 టెస్ట్‌లు చేశారు. ఒక్క అక్టోబర్ నెలలోనే 15,93,003 టెస్ట్‌లు జరిగాయి. ఇవన్నీ క్లియర్‌గా ఆన్ లైన్ చేశాం.

దీనిపై మీరు ఇచ్చిన Feed back తీసుకుని డాక్టర్స్‌ను, ముఖ్యమైన అధికారులను ఈరోజు రమ్మన్నాను. ఏ విధంగా Intigrade చేయాలి తదుపరి ఏవిదంగా మనం ముందుకు పోవాలి.. ప్రతి ఒక్క రోగికి వైద్య పరీక్ష పూర్తి కాగానే ఆటోమెటిక్‌గా ఆన్‌లైన్‌లో ఉంచుతారు. అవసరం అయితే వెరిఫై చేసుకునేందుకు కూడా అవకాశం ఉంది. అటువంటి ఒక మెకానిజం అంటే Information Technology ని ఉపయోగించుకుని Perfect service standards Base చేసుకుని... ఇప్పుడు రాజు గారు ఒక మాటన్నారు. .. 24 గంటలు బ్లడ్ టెస్ట్ తీసుకుంటున్నారు, 24 గంటలూ ఎక్స్‌రే అని... కాదు. ప్రతి ఒక్క సర్వీసుకు సర్వీసు స్టాండర్డ్స్ ఉన్నాయి. ఒక టెస్ట్ అయితే మూడు గంటలులో, ఒక రోజులో, రెండు రోజుల్లో అది టెస్ట్ చేసే విధానం సమయం ఎంత పడుతుందో దానికి స్పష్టంగా సర్వీస్ స్టాండర్స్ ఫిక్స్ చేశాం.

Online లోనే ఆ Service Standards Concern People కు రావాలి. రేపు అవసరం అయితే వీళ్లకు కూడా Degital Locker ఇచ్చి Patients వాళ్ల లాకర్ ద్వారా all parameters కూడా చెప్పే పరిస్థితికి వస్తుంది అటువంటి పద్ధతికి శ్రీకారం చుడుతున్నాం. రియల్ టైంలో ఎక్సెస్ట్ ఎంత టైం టెస్ట్‌కు అవసరం అవుతుందో అంత టైం తప్ప దానికంటే ఎక్కడా కూడా డిలే అయ్యే పరిస్థితి రాదు. ఒకసారి సిస్టమ్స్ పెట్టాం. ఇప్పుడిప్పుడే .. దానిపై ఇప్పుడు... నాకు కూడా 24 గంటలే టైం ఉంది, ఇప్పుడే శ్రీనివాస్ కూడా చెప్పారు, ముఖ్యమంత్రి గారు దీనిని తీసుకుంటే చాలా ఉపయోగం ఉంటుంది గట్టిగా చెప్పాలి అని చెప్పారు. నేను కూడా దీనిని స్టడీ చెయ్యాలి దీనికి టైం ఇవ్వాలి. ఒక డిపార్టుమెంట్ కాదు అన్నీ డిపార్టుమెంట్‌లు చూడాలి. అందులో పొలిటికల్.. ఇవన్నీ ఉంటాయి.

ఈ ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో దేనిదేనికి ప్రాధాన్యత ఇవ్వాలనో దానికి ప్రాధాన్యతను ఇస్తాం. నూరుశాతం సామాన్య ప్రజానీకానికి ఆరోగ్యం కాపాడటం ఈ ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని చెప్పి తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

(ఈ దశలో సభలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు )

ఇంకొక ప్రక్క National free dialysis programme ఈ రోజు మనం చూస్తున్నాం కొన్ని సమస్యలు వచ్చాయి. దీనిపై 13 జిల్లాల్లో పి.పి.పి మోడల్‌లో National Health Mission కింద ఈ కార్యక్రమం state చేశాం. 94,000 Sessions Conduct చేశారు. ఒక్క అక్టోబర్‌లో 11,344 Sessions Conduct చేశారు. ఇంకొక ప్రక్కన చూసుకుంటే 18 Functional free dialysis centres 13 జిల్లాల్లో ఏర్పాటు చేశారు. ఏ జిల్లాలో ఎన్ని చేశారు ఎన్ని నిమిషాల్లో చేశారో మొత్తం ఉన్నాయి.

George Institute of Global Health దీనిని చూస్తున్నారు. ఎక్కడన్నా అవసరం అయినప్పుడు Nephrologist ఐతే once in 15 days visit చేస్తున్నారు. Patients satisfaction 92.2 percent ఉంది. ఇటీవల ఉద్దానంలో కూడా సెపరేట్ ప్రాజెక్టు ఇచ్చాం. అంతే కాకుండా ఎక్కడ అయితే సీరియస్‌గా ఉందో వారికైతే మొట్టమొదటి సారిగా పెన్షన్ కూడా ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(చప్పట్లు)

ప్రత్యేకంగా వారికి పెన్షన్లు కూడా ఇస్తున్నాం వారిని ఆదుకుంటున్నాం. ఈరోజు ఫీడ్ బ్యాక్ చూస్తే 98 శాతం Free dialysis service మీద తృప్తిగా ఉండే పరిస్థితి వచ్చింది. మహిళా మాస్టర్ హెల్త్ చెకప్ .. చాలామంది సకాలంలో టెస్ట్ చేపించుకోకుండా తద్వారా క్యాన్సర్ రావడం, రొమ్ము క్యాన్సర్ వంటివి రావడం జరుగుతున్నాయి. అందుకనే ఈరోజు 30 సంవత్సరాలు పైన ఉన్న వారందరి కోసం Early detection కోసం 7 Major non-communicable diseases మీద, Cancer,cervical cancer, breast cancer, diabetis, hypertention, vision, harmonial disorder.. ఇవన్నీ పరీక్షలు చేయిస్తున్నాం. 12,000 ఏఎన్ఎంలను ట్రైన్డ్ చేశాం. మరో ప్రక్కన రూరల్ హాస్పిటల్స్‌ను కూడా రెఫరల్ హాస్పిటల్స్ కింద 57 హాస్పిటల్స్‌ను గుర్తించాం. మొత్తం 8,92,679 మహిళలకు screening చేశారు. 45,725 మంది దీనిలో ఉన్నారు. 94 శాతం మహిళలకు fully screened. 30 మంది క్యాన్సర్ పేషంట్స్ కూడా ఇందులో detect చేశారు.

ఇంకొక ప్రక్క ఆరవ సంస్కరణను మీరు చూస్తే, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు ఒకప్పుడు అన్నీ ఆరోగ్య కేంద్రాలు ఎక్కడకక్కడ పట్టణ ప్రాంతాల్లో defunct అయిపోయాయి. అడ్రస్సే లేకుండా ఉండే పరిస్థితి నుండి ఈరోజు 50 వేల జనాభా కంటే ఎక్కువుగా ఉన్న పట్టణాలన్నింటిని కూడా తీసుకున్నారు. సుమారు 220 సెంటర్స్‌ను ఐడెంటిఫై చేశారు. ఇవన్నీ కూడా 365 రోజులు వచ్చేట్లుగా 30 Diagnosis tests పెట్టి మొత్తం Streem line చేయడం జరిగింది. ఇది కార్పోరేట్ హాస్పిటల్ స్థాయిలో వారికే అప్పగించి వారికే అప్పగించి సర్వీసు స్టాండర్స్ ప్రకారం ముందుకుపోతున్నారు. ఇందులో కూడా 28,48,092 మందికి ట్రీట్‌మెంట్ ఇచ్చారు. మరో ప్రక్క Teli-consultancies.. ఇవన్నీ 1,69,381 మందికి ఇచ్చారు. Immunisation 5,33,754 మందికి ఇచ్చారు. ఇవన్నీ కూడా చూస్తే ఒక క్రమ పద్ధతిలో చేయగలిగారు. PGIMER, Chandigarh దీనికి Knowledge Partner గా ఉన్నారు. 99 శాతం ఈ కేంద్రాలు బాగున్నాయని సెంటర్స్ అన్నీ పనిచేస్తున్నాయని ప్రశంసించే పరిస్థితికి

వచ్చారు. అంటే ఫీడ్ బ్యాక్ కూడా చాలా పాజిటివ్ గా ఉంది. దీనిని ఇంకా మెరుగుపరచేందుకు మీరు కూడా శ్రద్ధ పెట్టడం అసెంట్‌కు వెళ్లడం, ప్రజలతో ఇంట్రాక్ట్ కావడం ఆ ప్రాబ్లమ్ చెప్పగలిగితే ఇంకా ఇంప్రూవ్ చేసే పరిస్థితి వస్తుంది. Teliradiology ఇవి కూడా సెంటర్స్‌పెట్టాం దీనికి కూడా ఒక సర్వీసు సెంటర్ పెట్టాం. 113 లొకేషన్స్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ కాని ఏరియా మరియు డిస్ట్రిక్ హాస్పిటల్స్‌లో పెట్టడం జరిగింది.. దీనికి కూడా CDAC, GGIMER వాళ్లే Knowledge partners గా ఉన్నారు. ఇది కూడా 7,74,2 54 మంది రోగులకు చికిత్స చేశారు. ఇది కూడా బాగా జరుగుతోంది. దీనిపై 8,12,433 ఎక్స్‌రేస్ క్యారీఅవుట్ చేశారు. అక్టోబర్‌లోనే 41,196 మంది ఎక్స్‌రే తీసుకున్నారు.

సీటీ స్కాన్.. ఇది ఎనిమిదవ సంస్కరణ. టెక్కలి, గూడూరు, చీరాల, ప్రొద్దుటూరులలో పెట్టారు. 5 Teli Reporting CT Scanners.. అనకాపల్లి, రాజమహేంద్రవరం, ఏలూరు, హిందూపురం, నంద్యాలల్లో పెట్టారు. ఇవి కూడా CADC, CGIMER వీళ్లు చేసే పరిస్థితికి వచ్చారు. ఇందులో ఇప్పటి వరకు 59,612 మందికి ట్రీట్‌మెంట్ ఇచ్చారు. అక్టోబర్‌లో 5,219 మంది సీ.టీ స్కాన్ తీసుకున్నారు. ఎప్పుడూ కూడా గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ పనిచేసేది కాదు. ఒకవేళ ఎక్విప్‌మెంట్ బాగుంటే అందుకు కావల్సిన స్పేర్స్ ఉండేవి కాదు. ఇవన్నీ ఉంటే విద్యుత్ ఉండేది కాదు. ఈరోజు ఇవన్నీ కూడా స్ట్రీమ్‌లైన్ చేశాం. అందుకే ఒక One more reform – bio medical equipment maintenance service తీసుకువచ్చాం. ఇది 24x7 పెట్టాం. ఇది కూడా జిల్లా ఆసుపత్రుల్లో 95 శాతం బోధనాసుపత్రుల్లో 90 శాతం కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్‌లో 80 శాతంతో ఎక్కడికక్కడ streamline చేశాం. ఇవన్నీ 4,424 ఉన్నాయని టోటల్ అసెట్స్ అన్నీ ఆడిట్ చేశాం, నూరు శాతం జియో ట్యాగింగ్ చేశాం. ఎక్కడికక్కడ టైం కూడా కొన్ని 7 రోజుల్లోగా చేయాలి అంతకన్నా ఎక్కువ అయిన వాటికి సర్వీసు స్టాండ్స్ పెట్టాం. ఆ సర్వీసు స్టాండర్డ్స్ ప్రకారం ఇవన్నీ స్ట్రీమ్ లైన్ చేస్తున్నాం. ఇంకా strict గా చేయడానికి అవకాశం ఉంటే అవి కూడా చేపిస్తాం. దీనికి CSIR, CISO ఈరెండు కూడా నాలెడ్జ్ పార్టనర్‌గా పని చేస్తున్నాయి. ఇంకోక ప్రక్కన 10వ సంస్కరణ మీరు చూస్తే, దీనివలన ఆసుపత్రుల్లో ఎక్విప్‌మెంట్ ఎప్పటికప్పుడు రిపేర్లు అవుతుంది, ఒకవేళ రిపేర్ కాకపోతే, ఎప్పుడు రిపోర్టు చేశారు, ఎప్పుడు రిపోర్టు అయింది ఎప్పుడు రిపేరు అయింది, ఎన్ని గంటల్లో అయింది on the basis of that... వాళ్లకు Service Standards లో పే చేస్తాం.

3.20 PM

ఇంకొకటి అధ్యక్షా, 10వ reform మీరు చూస్తే, దీనివల్ల హాస్పిటల్‌లో ఎక్విప్‌మెంట్ ఎప్పటికప్పుడు రిపేర్లు అవుతుంది. ఒకవేళ గాని రిపేరు కాకపోతే ఎప్పుడు రిపోర్టు చేశారు, ఎప్పుడు

రిపేరు అయింది, ఎన్ని గంటల్లో అయింది, ఇవన్నీ పరిగణలోకి తీసుకుని చెల్లించడం జరుగుతుంది. ఇంకోపక్క 10వ రీఫార్మ్ చూస్తే, Hospital Sanitation Monitoring System. ఒకప్పుడు హాస్పిటల్స్ అన్నీ చాలా వరకు గందరగోళంగా ఉండేవి మీరందరూ చూశారు. Pest control ఇష్టానుసారంగా, ఎలుకలు.. మన గుంటూరు హాస్పిటల్‌లో ఎలుకలు ఒక బాబును తినేశాయంటే, ఆరోజు చాలా.. నాకు ఎంత బాధ కలిగిందంటే, మన ఇంట్లో ఎవరికైనా ఒక పిల్లవాడికి జరిగితే ఎంత బాధ పడతామో అంత బాధ కలిగింది. మన హాస్పిటల్స్ గురించి నేషనల్ మీడియాలో పాములు చూపించే పరిస్థితికి వచ్చారు. ఎంత దారుణంగా అంటే, భయంకరంగా. అదీ కూడా Intensive Care లో పాములు చూపించడం, ఇవన్నీ చూసిన తర్వాత చాలా బాధేసే పరిస్థితి వచ్చింది. ఈరోజు Hospital Sanitation Monitoring System ను introduce చేశాము. ఈరోజు మీరు చూస్తే 11 టీచింగ్ హాస్పిటల్స్‌లో, 11 స్పెషాల్టీ హాస్పిటల్స్‌లో, 8 డిస్ట్రిక్ట్ హాస్పిటల్స్‌లో, 33 ఏరియా హాస్పిటల్స్‌లో, మూడు MCH Centres లో, రెండు CHC centres లో ఇవన్నీ కూడా.. మొత్తం 3,976 సానిటరీ వర్కర్స్ ప్రైవేటువాళ్లు పనిచేస్తున్నారు. 2,011 మంది సెక్యూరిటీ వర్క్ ఫోర్స్ చేస్తున్నారు, 250 మంది pest rodent control కోసం పనిచేస్తున్నారు. మొన్న కూడా నేను విజయవాడ వెళ్లి చూశాను. చూస్తే స్టాండర్డ్స్ బాగా ఇంప్రూవ్ అయ్యాయి. Cleanly గా కనపడుతుంది. అయితే దీంతో సాటిస్‌ఫై అయ్యామూ అంటే అది కరెక్ట్ కాదు. ఖర్చు కూడా తగ్గుతూ ఉంది. మామూలుగా పెట్టే ఖర్చు కంటే CGH sanitation వల్ల రూ.29 కోట్లు మిగిలే పరిస్థితి వచ్చింది. అంటే ప్రతీ ఒక్క దాంట్లో సేవింగ్స్ ఉన్నాయి, impact బాగుంది. ఇంకొకపక్కన చూస్తే నార్మ్స్ కూడా.. ఇవన్నీ చూసిన తర్వాత 95 శాతం satisfaction public లో వస్తోంది. సెక్యూరిటీ మీద 82 శాతం వచ్చింది. Pest rodent control పైన కూడా 84 శాతం వచ్చే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ కూడా.. ఒక సర్వే చేశాము. ఒక SERP పెట్టి 26 గ్రామాలు, 14 అర్బన్ ఏరియాలు, 13 జిల్లాల్లో సర్వే చేసి, 10,803 మంది households ను ఈ క్వశ్చన్ అడిగాము. వాళ్లు ఇచ్చిన సమాచారం తీసుకుని మొత్తం ఒక ప్రాసెస్ చేశారు. ఇది ప్రాసెస్ చేస్తే, అధ్యక్షా, చాలా వరకు ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఘననీయంగా ఈ యొక్క per capita expenditure తగ్గే పరిస్థితి వచ్చింది. ఈరోజు out patient expenditure per capita in Health care లో ఒకప్పుడు రూ. 5,770లు ఉంటే, అది రూ.1205 లు అయిందంటే అదీ ఈ ప్రభుత్వం చేపట్టిన చర్య.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

దానివల్ల ఘననీయంగా బీదవాడికి ఆరోగ్య ఖర్చులు తగ్గాయి. ఇంకోపక్కన ఏదైతే out patient expenditure on laboratory tests లో 861 ఉంటే అవి ఈరోజుకి 388కి వచ్చింది. అదేమారుగా

Medicines & Consumables 2,531 నుంచి 486కు తగ్గే పరిస్థితి. ఇవి overall గా వచ్చింది. అదే గవర్నమెంట్ హాస్పిటల్స్‌కు వస్తే ఇంకా ఘణనీయంగా per capita out patient expenditure per capita on health care చూస్తే 213 నుంచి 31కి తగ్గింది. Laboratory test రూ.32 నుంచి రూ.6లకు వచ్చింది. Medicines & Consumables 92 నుంచి 21కు వచ్చింది. అదే ప్రైవేటు హాస్పిటల్‌లో 4,554 నుంచి 1073కు వచ్చింది. Laboratory tests 850 నుంచి 381 కు వచ్చింది. Medicines & Consumables అయితే 2140 నుంచి 479 కు వచ్చింది. ప్రైవేటు హాస్పిటల్స్‌లో కాంపిటీషన్‌లో తగ్గించారు. గవర్నమెంట్ హాస్పిటల్‌లో drastic గా తగ్గే పరిస్థితి వచ్చింది.

ఇంకోపక్కన average OPD చూస్తే 200 గవర్నమెంట్ ఫెసిలిటీలో బాగా తగ్గే పరిస్థితి వచ్చింది. 9292 నుంచి IPD 7,392 కు 200 గవర్నమెంట్ ఫెసిలిటీ తగ్గింది. Normal delivery అయితే 795 ఉంటే 336కు వచ్చింది. సిజేరియన్ అయితే 1451 నుంచి 641కు వచ్చింది. అదే ప్రైవేటు ఫెసిలిటీలో నార్మల్ డెలివరీ 7,500 నుంచి 12,000 లకు పోయింది. అంటే వీళ్లు అక్కడికి పోయినప్పుడు ఇంకా ఎక్కువ చార్జ్ చేసే పరిస్థితికి వచ్చారు. అదేమారు సిజేరియన్ అయితే 37,494 నుంచి 24,386 కు వచ్చింది. అంటే గవర్నమెంట్‌లో ఘణనీయంగా తగ్గించగలిగాము. దానికి కారణం మెరుగైన సర్వీసెస్ అన్నీ పెట్టాము.

ఇవి కాకుండా ఎన్‌టి ఆర్ వైద్య సేవ. I am very happy. నిన్న కూడా నేను చెప్పాను. ఈరోజు చూస్తే 1044 సర్వీసెస్, రూ.2.50 లక్షల వరకూ పెట్టాము. అది ఎక్కడా లేని విధంగా మనం ఇవ్వగలుగుతున్నాము. దీనిని సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను.

అది కాకుండా సిఎం రిలీఫ్. దగ్గర దగ్గర 75,000 మందికి.. నిన్నే నేను చెప్పాను. వారందరికీ కూడా అవసరమైతే.. ఇప్పుడే చెప్పారు. కొన్ని కొన్ని deceases మనకు ఊహించని విధంగా వస్తున్నాయి. ఒక్కొక్కరు వచ్చి రూ.20 లక్షలు, రూ.30 లక్షలు అవుతుందని చెప్పే పరిస్థితికి వస్తున్నారు. ఈరోజు transplantation. Kidney, Lungs, Liver, Heart అన్నీ కూడా transplantation చేసి మనుషులను బ్రతికించే పరిస్థితికి వస్తున్నారు. కానీ అదే సమయంలో డబ్బులు కూడా విపరీతంగా అవుతున్నాయి. చిన్న పిల్లలకి Heart transplantation చేసే పరిస్థితికి వస్తున్నారు. Liver transplantation చేసే పరిస్థితి వస్తోంది. మామూలుగా ఇంట్లో కూలి పని చేసుకునే వారు రూ.20 లక్షలు, రూ.30 లక్షలు అంటే వాళ్లకు ఊహకు అందని పరిస్థితి. అదే సమయంలో ఆ పాపను కాపాడుకోవాలనే

తపన. ఆ బిడ్డను కాపాడుకోవాలనే తపన. ఆ కార్యక్రమంలో నేను కొంతవరకు ఉపయోగపడుతున్నానని ఆనందంగా ఉంది.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

ఎక్కడికక్కడ లిబరల్‌గా నా దృష్టికి వచ్చిన వెంటనే నేను సహాయం చేస్తూ ముందుకుపోతున్నానని కూడా మీకు తెలియజేస్తున్నాను.

ఇంకోపక్కన 108 సర్వీసు కూడా streamline చేశాము. చాలావరకు అర్బన్ ఏరియాల్లో అయితే 16 నిమిషాలు, 13 నిమిషాలు తీసుకుంటుంది. రూరల్ ఏరియాలో 28 నిమిషాల 82 సెకెండ్లు తీసుకుంటూ ఉంది. ఇవన్నీ ఇంకా కూడా streamline చేసి ఎక్కడికక్కడ ప్రజలకు అందుబాటులో పెడతామని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకోపక్కన ఈరోజు Maternity dies. ఇవి కూడా మీరు చూస్తే, బాగా తగ్గించాల్సిన అవసరం ఉంది. ఎప్పుడూ కూడా, నాగరిక ప్రపంచంలో infant mortality, maternity mortality ఈ రెండూ కూడా బాగా తగ్గాల్సిన అవసరం ఉంది. ఈరోజు down one trend maternity mortality చూస్తే బాగా తగ్గుతూ వస్తుంది. 2013 లో 92 ఉంటే ఈరోజు 74కు వచ్చాము. దానిని 63 చేయమన్నాము. రాబోయే రెండు సంవత్సరాల్లో 43కు తీసుకుపొమ్మంటున్నాము. ఇది 43కు తీసుకుపోగలిగితే భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే MMR లో మనం ముందు ఉంటాము. ఆ విధంగ ఆ కంట్రోల్ చేసేందుకు అవకాశం వస్తుంది. అది చేయమని చాలా స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాను.

చైల్డ్ మ్యారేజ్, దీనికి కూడా కారణం. ఈ significant గా child marriages ను reduction చేస్తున్నాము. 56 శాతం నుంచి 32 శాతానికి తగ్గింది. Adolescent pregnancies conducted 40% తగ్గించాము. దానిని చూస్తే 18 నుంచి 11శాతం తగ్గించడం జరిగింది. ఇంకోపక్కన U five MR. Under five years mortality rate 63 నుంచి 43 చేశాము. IMR గురించి ఇంతకుమునుపే చెప్పాను. 53.5 నుంచి 34కు వస్తున్నాము. అదేమారుగా neonatal mortality rate అంటే 28 రోజుల కంటే ముందు చనిపోయిన పిల్లల సంఖ్య చూస్తే బాగా తగ్గే పరిస్థితి వచ్చింది. ఇంకోపక్క infant mortality 39 ఉంటే 2016 కు 34కు తీసుకొచ్చాము. కానీ ఒక సర్వే చేస్తే 16కు వచ్చింది. With data తో సహా ఇవన్నీ చేస్తున్నాము. దీనికి నేను ఏమి చెప్పానంటే, అన్ని నేమ్స్‌తో సహా మీరు పెట్టి, ఈరోజు కేరళ రాష్ట్రం నంబరు 1 లో ఉంది. కేరళను కూడా అధిగమించే పరిస్థితి రావాలి. ఇది ANM లు గాని, మన డాక్టర్లు గాని వీళ్లందరూ జాగ్రత్తగా చేస్తే బ్రహ్మాండమైన ఫలితాలు వచ్చే పరిస్థితి వస్తుంది.

అదేమారుగా ట్రైబల్ ఏరియా. ఇది కొంతవరకు concerned. ఇంతకుమునుపే ఎమ్మెల్యేగారు కూడా చెప్పారు. ఎందుకంటే అన్ని చర్యలూ తీసుకుంటున్నాము. ఈరోజు 122 ఫీడర్ అంబులెన్స్‌లను ట్రైబల్ ఏరియాలో ప్రొవైడ్ చేశాము. అదేమారుగా మొత్తం చూస్తే, అక్కడ డాక్టర్ల అందర్నీ రిక్రూట్ చేస్తున్నాము. Round the Clock. 24 గంటలూ సర్వీసెస్ పెడుతున్నాము. 153 ప్రైమరీ హెల్త్ సెంటర్స్ ఉంటే 24 X 7 సర్వీసెస్ పెట్టి ITDA మొత్తం streamline చేశాము. 604 మంది సిబ్బంది కావాలంటే, డాక్టర్లు గాని, మిగిలిన స్టాఫ్ గాని అవన్నీ కూడా రిక్రూట్ చేశాము. మెడికల్ ఆఫీసర్స్ 84, స్టాఫ్‌నర్సెస్ 208, నర్సింగ్ ఆర్డర్లీ ఉండేదానికి, ఇంకోపక్కన Sanitation cum Watch & Ward 104 మంది, వీళ్లందర్నీ రిక్రూట్ చేయటం కోసం ముందుకు పోయాము. ఇంకోపక్కన effective గా ఇవన్నీ పని చేయడానికి 48 స్పెషలిస్టులను, 17 మంది మెడికల్ ఆఫీసర్స్‌ను, 66 మంది స్టాఫ్ నర్సులును, 188 ఎఎన్ఎంలను, 41 మంది MPHA, 67 మంది ఫార్మాసిస్టులు, 2,652 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కావాలంటే పర్మిట్ చేశాము. కాంట్రాక్టు మీద తీసేసుకోమని చెప్పాము. ఇమ్మీడియట్‌గా చేసి ఎట్టి పరిస్థితిలో కూడా గిరిజన ప్రాంతంలో ఉండే పేదవాళ్ల ఆరోగ్యం కాపాడాలనేది ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం.

3.30 PM

ఎంత డబ్బులైన పరవాలేదు, వారి ఆరోగ్యం కాపాడాలి.

(సభ్యులు బల్లలు చరిచారు)

మీరు ఏమి చేస్తారో చేయమని చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. ఇది కాకుండా చాలావరకు ఈ హాస్పిటల్స్ అన్నీ కూడా ఇంకా streamline చేయడానికి చాలా నిర్ణయాలు కూడా చేశాం.

విద్యలో కూడా చాలా ముందుకు పోతున్నాం. ప్రభుత్వంలో 11 ఉన్నాయి, 25 attached teaching hospitals ఉన్నాయి, ప్రయివేట్‌లో 18 కాలేజీలు ఉన్నాయి, దానికి కూడా teaching hospitals ఉన్నాయి, 12 National level కాకుండా Dialysis centres, teaching hospitals ఇవ్వడం జరిగింది. ఇలాంటి నిర్ణయాలు మనం చేసుకుంటూ ముందుకు పోతున్నాం. ఇవే కాకుండా చాలా చర్యలు తీసుకున్నాం.

12వ రిఫాంలో 'స్వస్థ విద్యా వాహిని' కార్యక్రమం పెట్టి పిల్లలందరినీ స్కూల్స్‌కు పంపిస్తున్నాం. 11,610 మంది పిల్లలు, 130 ప్రయివేటు, ప్రభుత్వ కాలేజీలకు సంబంధించిన పిల్లలందరూ కూడా

5,805 గ్రామాలకు వెళుతున్నారు. ప్రజల్లో అవేర్‌నెస్ తీసుకొస్తున్నారు. మనం అనుకున్న అవగాహనను కల్పించడానికి ముందుకు పోయి ట్రీట్‌మెంట్ ఇచ్చే పరిస్థితికి వచ్చారు.

'తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్' ఇంతకు ముందు చెప్పాను, ఇప్పుడు మహాప్రస్థానం. తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ కార్యక్రమంలో ఏదైనా డెలివరి అయితే, ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా గర్భిణీ స్త్రీ నుంచి, గర్భిణీ అని తెలిసిన తరువాత మూడో నెల enumerate అయితే అక్కడ నుంచి శ్రద్ధపెడుతున్నాం. హాస్పిటల్‌కు తీసుకొపోవడం, టెస్ట్ చేయడం, పౌష్టికాహారం ఇవ్వడం, హాస్పిటల్‌లో కాన్పు అవుతూనే 'తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్' పెట్టి ఇంటిలో వదలిపెట్టడం. ఎవరైనా యాక్సిడెంట్‌లో చనిపోతే.. హాస్పిటల్‌లో నేను కొన్నిసార్లు చూశాను, చాలా బాధాకరం, టాక్సీలు రారు, వచ్చినా డబ్బులు ఎక్కువగా అడుగుతారు, exploit చేస్తారు. అలాంటి సమయంలో 'మహాప్రస్థానం' తీసుకొచ్చాం. దీని ద్వారా ఎవరైనా ఫోన్ చేస్తే చనిపోయిన డెడ్‌బాడీని ఇంటికి తీసుకొపోయి, ఇంటి దగ్గర వదలిపెట్టే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటోంది. ఇప్పటివరకు 5,490 మందిని 'మహాప్రస్థానం' ద్వారా ట్రాన్స్‌పోర్ట్ చేశాం. అది ఈ ప్రభుత్వం యొక్క విశిష్టత. మనిషి బ్రతికి ఉన్నప్పుడే కాదు, చనిపోయిన తరువాత కూడా గౌరవం ఇవ్వాలని, అదే సమయంలో ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చాం.

ఇటీవల ఇంకొక రిఫాంను తీసుకొచ్చాం. Linen Laundry Service, 23 teaching hospitals లో 14,232 బెడ్స్‌ని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడానికి తీసుకొచ్చాం. రోజుకు ఒక కలర్‌ను దానిపై పెట్టాం. ఒకవేళ మళ్లీ మళ్లీ పాతవి పెట్టి మోసాలు చేస్తారనే ఉద్దేశంతో డేట్స్ పెట్టి, వారం మాదిరిగా కలర్స్ పెట్టి, దానికి కూడా రూ.11 కోట్లు అవుతుంది. దీనివల్ల చాలావరకు infections తగ్గే పరిస్థితి వస్తుంది. ఇది ఒక పెద్ద రిఫాం తీసుకొచ్చాం. ఇక్కడ సక్సెస్ అవుతూనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ఈ సర్వీసెస్సులను పొడగించడానికి ప్రయత్నం చేస్తామని నేను తెలియజేస్తున్నాను.

Clinical specialists ని, మీకు నచ్చిన డాక్టర్‌ను తీసుకొని నేరుగా ప్రభుత్వ వైద్యశాలలో ట్రీట్‌మెంట్ తీసుకొనే, ఆపరేషన్ చేసే పరిస్థితిని కల్పించాం. ఎవరైనా సరే ఎన్‌ఆర్‌ఐలు గానీ, ఫారినర్స్ గానీ, బయట ఉండే డాక్టర్లు గానీ, మన రెఫరల్ హాస్పిటల్స్‌లో వచ్చి, మన హాస్పిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగించుకొని ట్రీట్‌మెంట్ ఇచ్చే పరిస్థితిని కల్పించాం. ఇప్పటివరకు 42 మంది ముందుకు వచ్చారు. వారికి ఈ వర్క్‌ను entrust చేస్తున్నట్లు మీకు తెలియజేస్తున్నాను.

ఎంబీబీఎస్ విద్యార్థులందరికీ ట్యాబ్స్ ఇచ్చాం. Swine Flu Test అన్ని teaching hospitals లో పెట్టాం. All India Institute of Medical Sciences అయితే ఇప్పటివరకు 50 మంది విద్యార్థులను సిద్ధార్థలో చేర్చారు. వాటిని కూడా ఏవిధంగా చేయాలో ముందుకు తీసుకొపోతూ తొందరలోనే పూర్తి చేయడానికి ముందుకు పోతున్నాం. Andhra Pradesh Medical Services and Infrastructure Development corporation కూడా యాక్టివ్‌గా పనిచేస్తోంది.

అన్న అమృత హస్తం, గోరుముద్దలు, గిరి గోరుముద్దలు, Sabla, nutrition, take home ration, ఇలాంటి పథకాలు కూడా పెట్టి nutrition balance చేయడానికి కూడా ముందుకు పోతున్నాం. ఇక్కడ ఒక satisfaction level ఉంది.

'తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్' ఇంతకు ముందు చెప్పాను, in this scheme 99% people are happy, not only one service sir, ఎంతమందిని సర్వే చేశామంటే 10,033 మందిని అడిగాం. ఇంకోపక్క 'చంద్రన్న సంచార చికిత్స' 41,367 మందికి ఫోన్లు చేశాం. ఇక్కడ సంతృప్తిగా ఉన్నారంటే 96 శాతం సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. అందులో 579 మంది అసంతృప్తిగా ఉన్నారో వారికి రీజన్ అడిగాం, అందులో వైద్యులు, సిబ్బంది సరిగా స్పందించలేదని 158 మంది, సమయానికి మందులు అందుబాటులో లేవని 247 మంది, చాలా జాప్యం చేస్తున్నారని 37 మంది, పరికరాలు సరిగా లేవని 97 మంది చెపితే డెస్క్‌కు వెళుతున్నాం. డిపార్ట్‌మెంట్‌కు సమాచారాన్ని ఇస్తున్నాం. ఇది వచ్చే నెలలో సిస్టంను కరెక్ట్ చేయాలి. ఒకవేళ వ్యక్తులు ఉంటే ట్రైనింగ్ ఇవ్వాలి. మరలా రిపీట్‌గా చేస్తే యాక్షన్‌ను కూడా ఇనిషియేట్ చేస్తాం. ఒక బాధ్యత, పద్ధతి ఉండాలి. ఏ వ్యక్తి ఏ నిమిషం ఏవరితో మాట్లాడింది మనకు సమాచారం ఉంటుంది కాబట్టి కరెక్ట్ చేసే బాధ్యతను ఆ డిపార్ట్‌మెంట్ మంత్రులకు అప్పచెబుతున్నాం.

సర్వే ప్రకారం, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు కూడా పరిశుభ్రంగా పరిసరాలు ఉన్నాయంటే 97 శాతం చాలా బాగుందని ఉన్నాయని, ఎంతమంది ఉపయోగించుకుంటున్నారంటే 63 శాతం వారి దగ్గరుండి ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలను ఉపయోగించుకొనే పరిస్థితికి వచ్చారు. 37 శాతం ఇంకా ఉపయోగించుకోవడం లేదు. ఇంకా వివరాలు అడుగుతున్నాం. డాక్టర్లు అందుబాటులో ఉన్నారంటే 96 శాతం బాగున్నారని, హాస్పిటల్‌కు సకాలంలో వస్తున్నారా అంటే 96 శాతం వస్తున్నారని, మందులు ఉచితంగా ఇస్తున్నారా అంటే 96 శాతం 'యస్' అని లాంటి సమాచారం వస్తోంది. దీనిని కూడా తీసుకొని ముందుకు పోతున్నాం.

98% dialysis patients are happy sir. ఇవన్నీ కూడా చేసి.. విష్ణుకుమార్ రాజు గారు ఒక విషయం చెప్పారు, ఆయనకు ఎవరు చెప్పారో తెలియదు. Jitendra Sarma, ఇతను మంచి డాక్టర్, డబ్ల్యూహెచ్‌ఓలో పనిచేశారు. Government of India Advisor గా పనిచేశారు. ఆ తరువాత నా దగ్గరకు వస్తే, అరగంట అతనితో మాట్లాడిన తరువాత సరుకుంది, చేయగలుగుతాడు అనే అభిప్రాయంతో అతన్ని రమ్మన్నాను. అతను వచ్చిన తరువాత ఇవన్నీ conceive చేశారు. public, private partnership conceive చేసింది అతనే, Med Tech Park conceive చేసింది అతనే, ఆ తరువాత Med Tech Park అక్కడ ఇచ్చాం. ఎక్కడ చూసినా కొన్ని vested interests ఉంటాయి. అయితే అతను పనిని బ్రహ్మాండంగా చేశాడు. ఏదైనా మీకు ఫీడ్‌బ్యాక్ ఉంటే ఇవ్వండి కానీ ఎవరో చెప్పింది వెంటనే వెరిఫికేషన్ కూడా చేయకుండా పనిచేసే వారిపై ఎక్కువగా రాళ్లు వేస్తుంటారు. చెట్లకు పండ్లు ఉంటేనే రాళ్లు పడతాయి. అసలు పనులే చేయకపోతే అక్కడ Med Tech Park రాకపోతే మీరూ మాట్లాడరూ, నేను మాట్లాడను. ఇవన్నీ పెట్టకపోతే ఎవరూ మాట్లాడరు. ఈ విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అభివృద్ధి ఎలా చేస్తున్నాం, దీనివల్ల లాభాలు ఎలా వస్తున్నాయి అనే విషయాలు మనం గుర్తు పెట్టుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉందని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఈరోజు కొన్ని సూచనలు ఇచ్చారు. నర్సుల కొరత ఉందన్నారు. ప్రోటోకాల్స్ ఎక్కడికక్కడ తయారుచేస్తే బాగుంటుందని అన్నారు. Doctors age కూడా మీరు చెప్పారు, ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకొన్నాం. అయితే ఈరోజు మీరు ఒక్కటి గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అన్ని వ్యవస్థలలో మార్పులు తీసుకొచ్చాం. అన్ని వ్యవస్థల్లో అభివృద్ధి తీసుకొస్తున్నాం. సంక్షేమ కార్యక్రమాలు saturation కు వెళుతున్నాయి. ఎందుకంటే తాత్కాలికంగా ఇబ్బందులు ఉన్నప్పుడు వారిని ఆదుకోకపోతే ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతో పోయాం.

పేద వారికి ఖర్చు తగ్గించడం కోసం ఆరోగ్య విషయంలో, విద్య విషయంలో, ముఖ్యమైన అవసరాలు ఉన్నాయో అవన్నీ కూడా తగ్గించడానికి అనేక విధాలుగా పనిచేస్తున్నాం. అదే సమయంలో డాక్టర్స్ కావాలి, నర్సులు కావాలి, స్టాండర్డ్స్ పెంచాలి. ఎంతమంది కావాలో ఎప్పటికప్పుడు ఇస్తున్నాం. సర్వీస్‌లో ఉండే వారందరినీ డాక్టర్స్, టీచర్స్, ప్రభుత్వ స్కూల్స్‌లలో స్టాండర్డ్స్ ఇవన్నీ వేస్తున్నాం. అందుకే నేను కోరేది, మీరు ఇచ్చిన ఫీడ్‌బ్యాక్ తీసుకుంటాం, మేము కూడా ఎంత డబ్బులు పెట్టగలుగుతామో పెట్టుకుంటూ అత్యవసరాలు ఏమున్నాయో ప్రాధాన్యతా క్రమంలో చేసుకుంటూ.. మీరు చెప్పింది KGH, Yes 100% చేయాలి. అది ఉత్తరాంధ్రాలో బ్రహ్మాండమైన హాస్పిటల్, దానిని అన్ని విధాల అభివృ ద్ధి చేయాల్సిన అవసరం ఉందని నేను ఆరోజే చెప్పాను. VIMS ను తిరుపతిలోని SVIMS గా

తయారుచేయడానికి Medical University కి అప్పజెప్పి one of the best hospital ఒక కాలేజీని కూడా తేవడానికి ఆలోచిస్తున్నాం. ఇంకా మంచి ఆలోచనలు ఉంటే ఇవ్వండి.

3.40 PM

ఆల్టీమెట్‌గా చాలా దేశాలు హెల్త్ విషయంలో ఫెయిల్ అయ్యారు. చాలా దేశాలు హెల్త్ విషయంలో ఒత్తిడికి లోనైయ్యారు. ఒకప్పుడు మనకు మూఢనమ్మకాలు ఉండేవి. ఎవరైనా హఠాత్తుగా చనిపోతే ఇతనికి దయ్యం పట్టిందనో, చేతబడి చేశారనో, ఈవిధంగా మూఢ నమ్మకాలతో సరిపెట్టుకునేవాళ్ళు, ఇప్పుడు ఎవ్వరూ కూడా సరిపెట్టుకోవడం లేదు. ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ఏ స్పెషలిస్ట్ ఉంటే వాళ్లని reach అయ్యే పరిస్థితికి వస్తున్నారు, Diagnose చేస్తున్నారు, దానివలన 20లక్షల, 30లక్షలు ఖర్చు అయినా ఆశ వదులుకోవడం లేదు. ఎక్కడికక్కడ నమ్మకం పెట్టుకొని ముందుకు పోయే పరిస్థితికి వస్తున్నారు. అలాంటి సందర్భంలో మనందరం కూడా గుర్తు పెట్టుకోవాల్సింది. దీనిని ఒక సిస్టమ్యాటిక్‌గా చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అన్ని విధాలా మేము ముందు ఉంటాం. మీరు కూడా తగిన సూచనలు ఇవ్వండీ కానీ, ప్రపంచానికి ఆంధ్రప్రదేశ్ ఒక మార్గదర్శకం కావాలి. Cost effective medicines ఇచ్చే పరిస్థితికి రావాలి, ఆరోగ్యం కూడా Cost effective గా ఉండాలి లేకపోతే విచ్చలవిడిగా ఒకొక్కరికి 50లక్షలు, కోటి రూపాయలు ఖర్చు పెట్టి ఏదో వచ్చినప్పుడు మానవతా దృక్పదంతో చేయాలి. అదేసమయంలో అందరికీ ఎంతైనా పెడతామంటే దానికి మనం పర్మిట్ చేసే పరిస్థితి రాదు, ఆ విషయాన్ని మీరందరూ గుర్తు పెట్టుకోవాలని తెలియజేస్తున్నాను. ఇవాళ మనం చూశాం. కొన్ని దేశాల్లో అయితే వంద సంవత్సరాలు బ్రతుకుతున్నారు. మన దేశంలో కూడా life expectancy భాగా పెరుగుతుంది. మొన్ననే ఒక రిపోర్టు చూశాను. ఆల్ ఇండియా కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో life expectancy 6,7 సంవత్సరాలకి పెరిగింది. ఇది శుభపరిణామం, ఇంకా పెరుగుతుంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

దానికి కారణం better health care facilities వస్తున్నాయి. ఒకప్పుడు మన దగ్గర చూస్తే 6,7 మెడికల్ కాలేజీలు ఉండేవి. నేను ముఖ్యమంత్రిగా ఆరోజు కంబైన్డ్ ఆంధ్రప్రదేశ్‌లో ఫైల్‌ని తీసుకుపోయి ఒక్కపైసా టీ, కాఫీ కూడా తాగకుండా మొత్తం అన్ని మెడికల్ కాలేజీలు తెప్పించానంటే ఆరోజు నేను చూపించిన చొరవ, ఈరోజు హెల్త్‌కి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా తయారు అయ్యే పరిస్థితికి వచ్చింది.

(సభ్యులు బల్లలు చరిచారు)

మారుమూల ఆదిలాబాదులో మెడికల్ కాలేజీ.. కొన్ని రోజులు రాలేదు.. కానీ వచ్చేవరకు ప్రయత్నం చేస్తూ వచ్చాం. ఆవిధంగా జిల్లాకొక మెడికల్ కాలేజీని పెట్టాం. రెవిన్యూ డివిజన్‌కొక ఇంజనీరింగ్ కాలేజీని పెట్టాం. మండలానికికొక జూనియర్ కాలేజీని పెట్టాం. మూడు, ఐదు కిలోమీటర్లో ఎలిమెంటరీ స్కూల్, హైస్కూల్, అప్పర్ ప్రైమరీ స్కూల్ అన్ని పెట్టాం. దాని పరిణామం ఈరోజు చూస్తే హెల్త్ అండ్ ఎడ్యుకేషన్‌లో మనం ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం. ఇంకొక పక్కన ఫ్రీ diagnose చేసినందున టైమ్‌లీ వాళ్లకు సమాచారం రావడం, preventive గా curative గా వెళ్లడం ఇవన్నీ చూసే పరిస్థితికి వస్తున్నారు.

ఇంకొకపక్కన wide spread education to public in preventive measures of diseases. ఈ రోజు ఏదైతే మనం అనుకుంటున్నామో దీనిపైన మనకు ఒక నాలెడ్జ్ రావాలి. అవసరమైతే నియోజకవర్గం వారీగా, మండల వారీగా మూడునెలలకొకసారి మేము ఒక హెల్త్ బులెటిన్ ఇస్తాం. ఏ మండలంలో ఎలాంటి రోగాలు ఉన్నాయి. దీనికి కారణం historical reasons ఇవి, ఈ నిర్ణయాలు చేస్తే ఇవన్నీకూడా prevent చేయచ్చు. ఇలాంటి బులెటిన్ కూడా ఇస్తాం, మీరు వర్క్అవుట్ చేయండి, రాష్ట్రానికి, జిల్లాకి మండలానికి, ఇస్తాం. ఎమోషనల్‌గా పది మంది ఉంటే ఇంకొక ఐదారు మంది కూడా ఎమోషనల్‌గా తయారు అవుతారు. వీళ్ల ప్రభావం వాళ్ల పైన పడుతుంది.

ఒక్క దగ్గర అందరు రైస్ తినేవాళ్లు.. ఒకప్పుడు మన రాష్ట్రంలో రాగి, సజ్జ, జోన్న తినేవాళ్లం. మన నాయకుడు ఎన్టీరామారావు గారు వచ్చిన తరువాత రెండు రూపాయలకు కేజీ బియ్యం అని పెట్టారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

అందరూ డబల్ పాలీష్ రైస్ తప్ప అది కూడా తెల్లగా కనిపించాలి, దాంట్లో న్యూట్రియన్ లేకపోయినా పర్వాలేదు, డబుల్ పాలీష్ చేయాలి, సన్నగా ఉండాలి, తెల్లగా ఉండాలి, అది తినే పరిస్థితికి వచ్చారు. డబ్బులు ఉన్న వాళ్లు రైస్ తినడం మానేశారు. పేదవాళ్లు మాత్రం రైస్ తినడం మొదలు పెట్టారు. ఇలాంటివి కూడా ఉన్నాయి. మనం కూడా disease prevention కి వెళ్లాలి. ఇంకొకపక్కన SSJ గానీ, పంచాయతీ రాజ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వీళ్లు కూడా ఆరోగ్యంపైన దృష్టి పెట్టాలి. మొన్న ఇటీవల కాలంలో ఒక గ్రామాన్ని చూశాను. పంచాయతీ ప్రెసిడెంట్ అయితే మొత్తం ఆర్గానిక్ వెజిటేబుల్స్ పండించి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు ఇచ్చే పరిస్థితికి వచ్చారు. ఇది మంచి నిర్ణయం. ఇలాంటివి వస్తే తప్ప, ఆరోగ్యం పైన స్థానిక సంస్థలు శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. ఈరోజు మరి మీరు చూస్తే గర్భిణీ

స్త్రీకి గానీ, postnatal care గానీ, ఇంకొక పక్క lactating mothers గానీ వాళ్లని కూడా better knowledge ఇవ్వాలో అవన్నీ కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది. వాళ్లని కూడా ఆదుకోవాల్సిన అవసరం ఉందని నేను తెలియజేస్తున్నాను. అల్టీమెట్‌గా క్లీన్ డ్రింకింగ్ వాటర్ అండ్ other social infrastructure. ఇప్పుడే రావెల కిశోర్‌బాబుగారు ఒక మాట చెప్పారు. ఎస్సీ, ఎస్టీలు ఎవరైతే ఉన్నారో వాళ్లలో కూడా ఈ ఇష్యూలు ఏవైతే వస్తున్నాయో, ఆ ఇష్యూలమీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలి, Gaps and development, gaps and health care ఇవి కూడా తీసుకుంటే మామూలు వాళ్లకి ఆరోగ్యం ఎట్లా ఉంది, అదే ఎస్సీలకు,ఎస్టీలకు ఆరోగ్యం ఎట్లా ఉంది, గ్యాప్ ఎంత ఉంది, ఆగ్యాప్‌ని తగ్గించడానికి ఏమి చేయాలి, ప్రత్యేకమైన యాక్షన్ ప్లాన్ తయారు చేస్తే బాగుంటుందనే సూచన ఇచ్చారు. ఇది కరెక్టు. ఆర్థిక అసమానతలు, ఆరోగ్య అసమానతలు, సాంఘిక అసమానతలు ఇవన్నీ తగ్గాలంటే, అప్పుడే మనం అనుకున్న నిజమైన సమాజం వచ్చే అవకాశం ఉంటుంది. దానిని కూడా కన్సిడర్ చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా శ్రీమతి గిడ్డి ఈశ్వరి గారు ఒక మాట చెప్పారు. ఏజెన్సీ ఏరియాల్లో చాలా వరకు అనారోగ్య సమస్యలకు కారణం చైతన్యం.. ఏజెన్సీ ఏరియాల్లో one of the best area nature. మంచి ఆర్గానిక్ ఫుడ్. అదేమారిగా మంచి ప్రకృతి, అక్కడే ఉండే గిరిజనులకు అవగాహన లేకపోవడం, nature కి expose అవుతున్నారు, ఆ ప్రకృతినుంచి వచ్చే వాటర్‌ని తాగడం, లేకపోతే దోమలు కూడా vulnerable గా తయారు కావడం, ఇలాంటి సమస్యలతో అక్కడ ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. అవసరమైతే ఏజెన్సీ ఏరియాలో ప్రత్యేకమైన శ్రద్ధ పెడతాం. ఒకవేళ అవసరమైతే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లాంటిది మన అరకు ప్రాంతంలో పెట్టి రెండు విధాలా కూడా, ఒకపక్కన కొంతమంది మెడికల్ టూరిస్ట్ వచ్చే పరిస్థితి ఉంటుంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

స్థానికులకు అందుబాటులో ఉంటుంది. ఇలాంటివన్నీ కూడా పెట్టి, ఈ రాష్ట్ర ప్రభుత్వం తరఫున మీకు ఒక్కటే హామీ ఇస్తున్నాను. ఎవరైతే పేదవాళ్లు ఉన్నారో వాళ్ల మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెడతాం. రాష్ట్రంలో ఒక్కరూపాయి ఖర్చు లేకుండా హ్యాపీ ఆదివారం అని ఒక ప్రోగ్రాం పెట్టాం. ప్రతీ హ్యాపీ ఆదివారం రోడ్డు మీదకు వచ్చి పిల్లలు బ్రహ్మాండంగా డాన్సులు చేస్తున్నారు, కల్చరల్ ప్రోగ్రామ్ చేస్తున్నారు, సంతోషంగా గడుపుతున్నారు, వాళ్లు ఆడుతూ పాడుతూ ఉంటే మిగిలిన వాళ్లు కూడా చూసి

ఆనందిస్తున్నారు. మూడు గంటలు బయటకి వచ్చి ఆనందంగా గడిపే పరిస్థితికి వచ్చారు. అందుకే ఇలాంటి కార్యక్రమాలతో ముందుకి పోతున్నాం. భవిష్యత్తులో అన్ని సమస్యలకంటే ఆరోగ్యంపైన ఎక్కువ నేను శ్రద్ధ పెడుతున్నాను. ఆంధ్రప్రదేశ్ అంటేనే care of address ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తయారు చేసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు.)

ఇదేకాదు, ఓడిఎఫ్ సాధిస్తాం. రాబోయే రోజుల్లో పొల్యూషన్‌ని కంట్రోల్ చేస్తాం. పొల్యుషన్‌కి ఇప్పటి నుంచే ప్రణాళికలు తయారు చేశాం. పొల్యూషన్ ఎక్కడెక్కడ ఏ standards లో ఉంది. Wind ఏ డైరెక్షన్‌లో వస్తుంది. అవసరమైతే వెహికల్స్‌ని ఎలక్ట్రికల్ వెహికల్స్‌గా convert చేస్తాం. ఒకసారి డీజిల్, పెట్రోల్ వెహికల్స్‌ని తగ్గించి, ఎలిక్ట్రికల్ వెహికల్స్‌ని పెంచితే మూడు లాభాలు వస్తాయి. ఒకటి పొల్యుషన్ తగ్గుతుంది, రెండు consumption పెరుగుతుంది, రేటు తగ్గుతుంది, మూడవది రవాణాలో కూడా పెను మార్పులు వస్తాయి. వాతావరణంలో కూడా ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ బ్రహ్మాండంగా చేసే పరిస్థితికి వస్తుంది. ఎందుకంటే average procurement power price చూస్తే ఒక యూనిట్ 1.50పైసలు. అదేమీరు ఎలక్ట్రిసిటీ సోలార్‌ని చూస్తే రూ.2.50పైసలు నుంచి రూ.3లు అంటే మీరు ఎంత పవర్ వినియోగిస్తే, రాబోయే రోజుల్లో అంత average cost of procurement తగ్గుతుంది. అదేసమయంలో ఈగ్యాస్ గానీ, వచ్చిన పవర్‌ని బస్సుకి వాడితే రూ.22లు as on today diesel or petrol వాడుతున్నారు, అది ఒక కిలోమీటర్‌కి 10, 12రూపాయలకి వస్తోందని అంటున్నారు, గణనీయంగా అక్కడ తగ్గుతుంది. దానివల్ల ఎక్కువ కరెంటు వాడితే.. దేవుడు మనకు సన్‌లైట్ ఇచ్చాడు. ఎందుకు పెట్టానని దూరదృష్టితో ఆలోచించి, సన్‌రైజ్ ఆంధ్రప్రదేశ్ అని పెట్టాం. సన్ ఇక్కడే ఆంధ్రప్రదేశ్‌లో పుడుతున్నాడు, దానికి కారణం మనం ఈస్ట్ కోస్ట్‌లో ఉన్నాం, ఇండియాలో సెంట్రల్‌ల్లో ఉన్నాం. కాబట్టి ఈస్ట్ కోస్ట్‌కి ఇది సెంటర్ అని పెట్టాను. ఈరోజు ఆ సూర్యుడే పెద్ద ఆస్తిగా తయారై అయ్యే పరిస్థితికి వస్తోంది. ఎనర్జీలో ఒక revolution రాబోతుంది. This is the biggest disrupt technology వచ్చే పరిస్థితి ఉంది. ఇలాంటి వినూత్నమైన కార్యక్రమాలతో ముందుకి పోతే ఆరోగ్యం బాగుపడుతుంది. మనం ఇంకొకపక్కన చూస్తే కాస్ట్ తగ్గుతుంది better living standards వస్తాయని కూడా మీకు తెలియజేస్తున్నాను.

3.50 PM

ప్రతిరోజు రెండు నిమిషాలు మీ ఆరోగ్యం గురించి ఆలోచించండి. మీరు తినే ఆహారం, మీరు నివసించే పరిసరాలు, మీరు త్రాగే నీరు, మీరు ఆలోచించే విధానం, ప్రభుత్వం చేసే పనులను మీరు ఉపయోగించుకుని మీ ఆరోగ్యాన్ని మెరుగుచేసుకోమని ప్రజలను కోరుతూ, వారికి నాయకత్వం వహించాలని శాసనసభ్యులందరినీ నేను కోరుతున్నాను. ఏ నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యసమస్యలు తక్కువగా ఉంటే ఆ శాసనసభ్యులు బాగా పనిచేసినట్లవుతుంది. అదేవిధంగా, శాసనసభ్యులకు కూడా ప్రజలు దగ్గరవుతారు. ఎక్కువరోజులు బ్రతికే అవకాశముంటుంది. మీరు ఇచ్చే వినూత్న ఆలోచనలన్నీ ప్రభుత్వం తీసుకుంటుంది. ప్రతి సమస్యను ఒక సవాలుగా తీసుకుంటాము. నేడు టెక్నాలజీ కూడా అందుబాటులోకి వచ్చింది. ఇంకా బ్రహ్మాండంగా చేయడం కోసం అన్నివిధాలా ప్రయత్నం చేస్తామని మరొక్కసారి మీ అందరికీ హామీనిస్తూ, పూర్తిగా సహకరించాలని అందరినీ కోరుతూ, అందరికీ నమస్కారాలు, జైహింద్, జై జన్మభూమి.

MR.SPEAKER: Now the House is adjourned to meet again at 9.00 a.m tomorrow.

(The House then adjourned at 3.51p.m. to meet again at 9.00 a.m. on Wednesday, the 29th November, 2017)

**“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati”.**